01-12Pg1exHMNWJQEBT:Layout 1 12/1/22 12:29 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-12-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 301, పేజీలు : 10+6 వెల : 6.50

**జమ్ము కాశ్మీర్‌లో 14 చోట్ల సిబిఐ సోదాలు** 5లో

**భారత్‌లో 17 లక్షల యూట్యూబ్ వీడియోలు తొలగింపు**



## ప్రపంచ దేశాలకు భారత్ ప్రేరణ

**నేడు జి-20 అధ్యక్ష బాధ్యతల స్వీకరణ**

**పర్యావరణహిత పరిష్కారాలకు వేదిక**

**క్రియాశీలకంగా భారత్ అజెండా**

**న్యూఢిల్లీ, నవంబరు 30:** జి 20కి అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన 17 దేశాలు చెప్పుకోదగిన ఫలితాలు అందించాయి. వాటిలో స్థూల ఆర్థిక స్థిరత్వానికి పూచీ, అంతర్జాతీయ పన్నుల విధానాన్ని హేతుబద్ధీకరించడం, దేశాలకు రుణభారాన్ని ఉపశమింపచేయడం సహా అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ కార్యసాధనలకు సంబంధించిన లాభాలను మనం అందుకోవడంతో పాటు మరిన్ని విజయాలు సాధించాలని భారతప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. భారతదేశం తనకు అప్పగించిన ఒక ముఖ్యమైన పదవిని స్వీకరిస్తున్న తరుణంలో జి20 మరింత ముందుకు పోగలుగుతుందా, విశాల మానవాళికి ≫2

# బోధనేతర బాధ్యతలుండవ్

## ఎన్నికల విధులనుంచీ మినహాయింపు

## ఆరోగ్య విషయంలో బాధ్యతగా వ్యవహరించాలి

## మహిళా టీచర్లకు శెలవులు అమలు కావాలి

## దిశ యాప్, చట్టంపై అవగాహన పెంచండి: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయుల విధులనిర్వహణ విషయంలో ప్రభుత్వం సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా కీలక నిర్ణయం తీసుకుంది.గతంలో మాదిరిగా ఉపాధ్యాయులు ఇకపై బోధనేతర విధులకు హాజరు కాకుండా చర్యలు చేపట్టింది.ఇందుకు సంబంధించి సిఎం జగన్ చొరవతో కార్యాచరణ చేపట్టింది. ఉపాధ్యాయులు విధులకు సంబంధించి పలు సవరణలను చేసింది. ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెప్పడానికే పరిమితమైనప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించవచ్చునన్నది సిఎం జగన్ అభిప్రాయం.అందుకు అనుగుణంగా ఆయన అధికారులకు పలు కీలకాదేశాలను జారీచేసి పలు ఉపాధ్యాయుల విధులు తదితర అంశాలపై సంస్కరణలను తీసుకుని వచ్చారు.ఈ సంస్కరణలను అనుసరించి సాధ్యమైనంత వరకు ఉపాధ్యాయులు పాఠశాలల్లో బోధన,ఇతర విద్యా సంబంధిత కార్యకలాపాల్లోనే పాల్గొనాలి. విద్యేతర కార్యక్రమాల్లో పాల్గొనకూడదు.

ప్రభుత్వం ఈ విద్యాసంవత్సరం నుంచి విద్యా విధానంలో విప్లవాత్మక సంస్కరణలను తీసుకుని వచ్చింది.దీనివలన పూర్వ ప్రాథమిక విద్య నుంచే విద్యార్థి రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాయ పరిణామాలకు అనుగుణంగా జ్ఞానం, విజ్ఞానం అందే విధంగా ప్రభుత్వం చర్యలుతీసుకుంది.ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టింది.నూతన విద్యా విధానంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులకు పునశ్చరణ అవసరమవుతుంది.అంతే కాకుండా బోధనేతర విధులు ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ పరిస్థితుల్లో ఉపాధ్యాయుల విధుల్లో కీలక సంస్కరణలను తీసుకోవాలని సిఎం జగన్ ఆదేశించారు.అందులో భాగంగానే ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా స్థాయిలను మెరుగుపర్చడానికి ఉపాధ్యాయులు తమ సమయాన్ని కేంద్రీకరించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను జారీచేసింది. ఏదైనా అనివార్య పరిస్థితుల్లో విద్యేతర కార్యక్రమాలకు ఉపాధ్యాయులను వినియోగించాల్సి వస్తే, మొదట ప్రభుత్వ శాఖల్లోని సిబ్బంది అవసరం ఉందనుకున్నప్పుడే వినియోగించారు. దీనిపై ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తే, ప్రత్యామ్నాయం లభిస్తే పాఠశాలల్లో బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని సీఎం జగన్ అధికారులను సూచించారు. సిఎం జగన్ సూచనలకు అనుగుణంగా రాష్ట్రంలోని ఉన్నత,పాఠశాల విద్యా శాఖలు ఉపాధ్యాయులను ఎన్నికల విధులనుంచి తప్పించింది.తదనుగుణంగా ఏపీ ఉచిత,నిర బ్బంద విద్య (విద్యాహక్కుచట్టం) నియమావళి-2010కి సవరణలు చేసింది. విద్యాహక్కు చట్టం అమలుకు అనుగుణంగా 2011 మార్చి 3న రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సవరించింది.

విద్యాహక్కు చట్టపరిధిలో తాజాగా 185 సంఖ్యతో ఉత్తర్వును జారీ చేసింది.ఇందుకు సంబంధించి సిఎం జగన్ ఆదేశాలు జారీచేసిన వెంటనే విద్యాహక్కు చట్టం నియమాలు-2010ని సవరించేందుకు ప్రభుత్వానికి ఈ-ఫైల్ పంపివారి సంతకాలు తీసుకుంది.ఇందుకు సంబంధించి స్పష్టతను ఇస్తూ నేడు సీఎంవోకార్యాలయం, విద్యాశాఖ, సమాచార, పౌరసంబంధాల శాఖ నుంచి పూర్తి వివరాలు అందుబాటులోకి వచ్చాయి. విద్యాహక్కు చట్టం2009లోని సెక్షన్ 27 ప్రకారం జనభా గణన. విపత్తు, సహాయ విధులు, స్థానిక సంస్థలు రాష్ట్ర శాసనసభలు, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన విధులు ≫2



## గ్రామ స్థాయికి 'సంక్షేమం'

**కొత్త సిఎస్‌గా జవహర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ**

**సచివాలయం, నవంబం30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన డాక్టర్ సమీర్ శర్మ పదవీకాలం నవంబర్ 30వ తేదీతో పూర్తి కావడంతో ఆయన స్థానంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జవహర్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా జవహర్ రెడ్డి మాట్లాడుతూ తనకు సీఎస్ పనిచేసే అవకాశం కల్పించి ≫2

## ఎపి సర్కారు 1500కోట్లు రుణం

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిజర్వుబ్యాంకు సెక్యూరిటీ వేలం ద్వారా రూ.1500కోట్లు రుణం తీసుకుంది.మూడు విభాగాలుగా ప్రభుత్వం ఈ రుణం తీసుకుంది.ఇందులో రూ.500కోట్లు 11 ఏళ్ల కాలపరిమితిలో తీర్చేవిధంగా 7.64 శాతం వడ్డీకి తీసుకుంది. ఏడేళ్ల కాలపరిమితిలో తీర్చే విధంగా రూ.500 కోట్లు రుణాన్ని 7.55శాతం వడ్డీపై తీసుకుంది. ఆరేళ్లకాలంలో కాలపరిమితిలో తీర్చే విధంగా రూ.500కోట్లు 7.55 శాతం వడ్డీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంది. దీంతో ఇప్పటి వరకు ఏపీ మార్కెట్టు రుణం రూ.45,300కోట్లు ≫2

## పొంచిఉన్న 'అల్పపీడన' ముప్పు

**విశాఖపట్నం, నవంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రానికి డిసెంబర్ మొదటి వారంలో అల్పపీడన ముప్పు పొంచి ఉందని వాతావరణశాఖ తెలిపింది. డిసెంబర్ 4 లేదా 5వ తేదీల్లో అండమాన్ సముద్రంలో అప్పపీడన ద్రోణి ఏర్పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని స్పష్టం చేసింది. దీనిప్రభావంతో 6 నుంచి దక్షిణ కోస్తా ప్రాంతంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ముఖ్యంగా ప్రకాశం, తిరుపతి,నెల్లూరు, జిల్లాల్లో ≫2

# మూడున్నరేళ్లలో 55వేల కోట్ల వ్యయం

**పిల్లలకు మనం ఇవ్వగలిగిన ఆస్తి చదువులే**

**విద్యావ్యవస్థలో సంస్కరణలు మార్పులకు చర్యలు**

**మదనపల్లె బహిరంగ సభలో సిఎం జగన్**

**మదనపల్లె, నవంబరు 30 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని టిప్పుసుల్తాన్ మైదానంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యాదీవెన బటన్ నొక్కే కార్యక్రమంలో భాగంగా బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభలో ఆయన బుధవారం మాట్లాడుతూ పిల్లలకు మనం ఇవ్వగలిగిన ఆస్తి చదువులేనని, విద్యావవస్థలో సంస్కరణలు మార్పులకు చర్యలు తీసుకొన్నామన్నారు. మూడున్నరేళ్లలో విద్యమీద ఖర్చు రూ.55వేల కోట్లు పెట్టామని తెలిపారు. గొప్పగా చదవండి మీ చదువులకు నేను పూచినని ముఖ్యమంత్రి విద్యార్థులకు భరోసా ఇచ్చారు. మీలో ఒకడిగా..మీవాడిగా మీతో దేవుడి దయతో మనందరి ప్రభుత్వం మీ అన్న మీతమ్ముడు, మీ బిడ్డ ప్రభుత్వం అధికారంచేపట్టి ఈరోజుకు సరిగ్గా మూడున్నరేళ్ళు అయ్యిందన్నారు. పిల్లలకు చదువులే మనం ఇవ్వగలిగే ఆస్తిగా కొనియాడారు. పేద కుటుంబాలు పేదరికం నుంచి బయటకు రావాలన్నా ఆ కుటుంబాల తలరాతలు మారాలన్నా అది సాధ్యామయ్యేది ఎప్పుడంటే చదువనే ఆస్త్రం ఆ పిల్లల చేతుల్లోకి వచ్చినపుడేనని అన్నారు. దివంగత రాజశేఖర్‌రెడ్డి(నాన్నగారు) మొట్టమొదటి సారిగా దేశంలో ఎక్కడా కనీవిని ఎరుగని విధంగా పూర్తి ఫీజురీయంబర్‌సమెంటు పథకాన్ని తీసుకొచ్చారు. ప్రతి పేదవాడి జీవిత చర్తి మార్చాలని తపన పడ్డారన్నారు. అలాంటి గొప్ప పథకాన్ని ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలన్నీ నీరుగార్చుతూ వచ్చాయి. అరకొరగా ఫీజులిస్తూ, అవికూడా సంవత్సరాల తరబడి బకాయిలు పెడుతూ చివరకి ఈ పథకాన్ని కూడా మొత్తంగా నీరుగార్చే కార్యక్రమం చేశాయి.

నేను చేసిన పాదయాత్రలో అలాంటి పరిసితులు నా కళ్ళారా 3648 కిలో మీటర్లు సాగిన పాదయాత్రలో ప్రతిజిల్లాలోనూ, ప్రతి నియోజకవర్గంలో చూశానని, వారు చెప్పిన గాధలను నా చెవులారావిన్నాను. ఆరోజు నేను అన్నాను నేను విన్నాను. నేను ఉన్నాను అని చెప్పిన మాటలు నాకు గుర్తున్నాయన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితులను అన్నింటిని మార్చే అడుగులు మన ప్రభుత్వంలో పడ్డాయి. మనం అధికారంలోకి వచ్చిన వెంటనే జగనన్న విద్యాదీవెన పేరుతో పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంటు అంటే వందశాతం ఫీజులన్నింటిని కూడా మీ ప్రభుత్వం నేరుగా భుజస్కందాలపై మోస్తుంది. మూడున్నర సంవత్సరాలుగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఇదొక్కటే కాకుండా పిల్లలు బాగుండాలని ఆ చదువులను చదివించేందుకు తల్లిదండ్రులు ఇబ్బంది పడే పరిస్థితి రాకూడదని హాస్టల్ ఖర్చులు కోసం ఏడాదికి రూ.20వేలు ప్రతి పాపకు, పిల్లాడికి మేలు జరిగేలా జగనన్న వసతి దీవెన పథకాన్ని తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో ప్రతి బిడ్డా పోటీ ప్రపంచంతో నిలవాలని, గెలవాలని మంచిఆలోచనలతో మొత్తం విద్యావ్యవస్థలోనే సంస్కరణలు తీసుకొచ్చాం. వాటిలో భాగంగానే ఈరోజు ఇక్కడ పూర్తి రీయంబర్స్‌మెంటు పథకాన్ని పేదవర్గాల పిల్లలు పేద చదువులు చదువుకోవడం ఒకహక్కుగా పొందగలిగే పరిస్థితిన తీసుకువచ్చాం.

# ప్రజా చైతన్యంతోనే వైఎస్సార్సీ పాలనకు అంతం

**బాబాయ్ వివేకాని హత్య చేసినంత ఈజీ కాదు**

**ఇప్పుడు లోకేష్‌ని లక్ష్యంగా చేసుకున్నారంట..**

**పోలీసు శాఖ మెడపై కత్తిపెట్టి పనిచేయిస్తున్నారు**

**విజయరాయి బహిరంగ సభలో చంద్రబాబు ఆగ్రహం**

**ప్రభాతవార్త-ఏలూరు:** నాకు కొత్త చరిత్ర అవసరం లేదు..40 ఏళ్ల రాజకీయాల్లో తిరుగులేని చక్రంతిప్పిన తనకు పదవి అవసరం లేదు..రాష్ట్ర ప్రజల్లో చైతన్యం, తిరుగుబాటు రావాలి..ప్రజా చైతన్యంతోనే వైఎస్సార్సీ అరాచక పాలనకు అంతం..బాబాయ్‌ని అంతమొందించినంత ఈజీ కాదు నన్ను అంతమొందించడం..ఇప్పుడు వాళ్ళ లక్ష్యం లోకేష్ అంట..తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదు..తాను తలుచుకుని వుంటే సిఎం జగన్ ఇంట్లో నుండి బయటకు వచ్చే వాడే కాదు.. వివేకానంద రెడ్డి హత్య కేసును తెలంగాణ రాష్ట్రానికి మార్చుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయంతోనే ఈ ప్రభుత్వం చేస్తున్న పాలన బట్టబయలైంది.. పోలీసుల మెడపై కత్తిపెట్టి పనిచేయిస్తున్నారు.. లండన్ నుండి దెందులూరుకు వచ్చిన బాబును తిరిగి అక్కడికే పంపుతాం..ప్రజలకు అండగా నిలబడాలని వస్తుంటే మీ విన్యాసాలు ఏమిటి..ఏ పార్టీతో పెట్టుకుంటున్నావో గుర్తు పెట్టుకోండి.. డ్వాక్రా సంఘాలు నా మానసపుత్రిక..ఇదే విషయాన్ని ఇటీవల ప్రధాన మంత్రి ≫2



విజయరాయి గ్రామంలో బుధవారం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

## జెసి ప్రభాకర్‌రెడ్డి ఆస్తులు జప్తు

**బస్సుల కొనుగోళ్లలో అక్రమాలపై ఇడి ఝలక్**



**అనంతపురం, నవంబరు 30 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా తాడిపత్రి టిడిపి నేత, మున్సిపల్ చైర్మన్ జెసిప్రభాకర్‌రెడ్డికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాక్ ఇచ్చింది. బస్సుల కొనుగోలు కుంభకోణం కేసులో ప్రభాకర్‌రెడ్డి, ఆయన అనుచరుడు చవ్వా గోపాల్‌రెడ్డి ఆస్తులను బుధవారం ఈడి అటాచ్ చేసింది. దివాకర్‌రెడ్డి రోడ్‌లైన్స్, జఠాదర ఇండస్ట్రీస్‌కు చెందిన 22.10 కోట్ల ఆస్తులను అటాచ్ చేసింది. బిఎస్-4 వాహనాల రిజిస్ట్రేషన్‌లో అవకతవకలు జరిగినట్లు ఈడి గుర్తించింది. అశోక్ లేలాండ్‌నుంచి తక్కువ ధరకు వాహనాలు కొన్నట్లు తెలిపింది. స్క్రాప్ వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్లతో కొత్త వాహనాలు నడిపినట్టు ఈడి పేర్కొంది. బిఎస్-4 వాహనాల స్కాంలో రూ.38.36 కోట్ల కుంభకోణం జరిగినట్లు తెలిపింది.

రూ.6.31 కోట్ల విలువైన నగదు, ఆభరణాలు, బ్యాంక్ డిపాజిట్లు సీజ్ చేశారు. 15.79 కోట్ల విలువైన 68 చరాస్తులను సీజ్ చేశారు. టిడిపి సీనియర్ నేతలు జెసి దివాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి బ్రదర్స్ సుప్రీం కోర్టు నిషేదించిన బిఎస్-3 కేటగిరికి చెందిన 154 లారీలు, బస్సులను తుక్కు కింద జటాధర ఇండస్ట్రీస్ పేరున 50, సి.గోపాల్ రెడ్డి అండ్ కో పేరున 104 వాహనాలను కొన్నారు. నకిలీ పత్రాలతో వాటిని బిఎస్-4 వాహనాలుగా చలామణిలోకి తీసుకొచ్చారు. అనంతరం వాటిని నాగాలాండ్ రాజధాని కోహిమాలో రిజిస్ట్రేషన్ చేయించి, ఎన్‌ఓసి పొందారు. ఆ తర్వాత 15 రోజుల్లోనే వాటిని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌ఘడ్‌లలో మళ్లీ రిజిస్ట్రేషన్ చేయించారు. ఆంధ్రప్రదేశ్ ≫2



# నేటి నుండి విఐపి బ్రేక్ దర్శనం

## ఉదయం 8 గంటలనుంచే ప్రారంభం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని సాఫీగా, ప్రశాంతంగా ఆనందనిలయంలో కులశేఖరపడి వద్దనుంచి వీక్షిస్తున్న విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో తిరుమల తిరుపతి దేవస్థానం మార్పు చేసింది. ఈ నూతన విధానం గురువారం(నేటి నుంచి)ఉదయం నుండే ప్రయోగాత్మకంగా మొదలుపెడుతోంది. డిసెంబర్ 1వతేదీ నుండి ఉదయం 8గంటలకు విఐపి బ్రేక్ దర్శనాలు మొదలైతే మధ్యాహ్నం 12గంటల వరకు భక్తులను అనుమతించి తిరుమలేశుని దర్శనం చేయించేలా ప్రణాళికలు రూపొందించారు.మధ్యలో గంటసమయం వరకు కల్యాణోత్సవసేవ భక్తులను అనుమతించేలా చూస్తారు. ఇదివరకు తెల్లవారుజామున 5.15గంటలకు ప్రోటోకాల్ విఐపి బ్రేక్‌దర్శనాలు, ఆ తరువాత శ్రీవాణి బ్రేక్ (ఉదయం 5.30,-5.45 గంటల ప్రాంతం)తదుపరి సిఫార్సులేఖలపై విఐపి బ్రేక్ దర్శనాల భక్తులను (ఉదయం 6.15-7.15గంటల మధ్య ప్రాంతంలో)అనుమతిస్తున్నారు. దీనివల్ల విఐపి బ్రేక్ దర్శనం భక్తుల దర్శనాలతో రాత్రంతా గంటలతరబడి వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో వేచివుండే భక్తులు ఉదయంవేళ వెంకన్న దర్శనం ఆలస్యమవుతుండటం, విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు పొందిన భక్తులు ముందురోజు ఉదయం తిరుమలకు చేరుకుని గదులు పొంది మరుసటిరోజు మధ్యాహ్నం సమయంలో ఖాళీ చేస్తుండటం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. వీటన్నిటినీ కొంతవరకు నియంత్రించి, వెంకన్న దర్శనార్థం విచ్చేస్తున్న సామాన్య భక్తులకు మరింత సంతృప్తిగా, త్వరగా స్వామివారి దర్శనం చేయించేలా అధికారులు కసరత్తుచేపట్టారు. దర్శనాల సమయం మార్పుతో తెల్లవారుజామున సుప్రభాతం, తోమాల,అర్చన సేవల తరువాత ఏకంగా సామాన్యభక్తుల దర్శనాలు అనుమతిస్తారు. తిరుమల ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పు, అమలువిధానంపై ఇప్పటికే టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్ బాబు, సీనియర్ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు,ఆలయ వర్గాలతో కూడా చర్చించి తగిన మార్పులు చేసేలా సూచించారు. (నేటి నుంచి)డిసెంబర్ 1వతేదీ నుంచి నెలరోజులపాటు విఐపి బ్రేక్‌దర్శనాలను ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అనుమతించనున్నారు. ఈ నెలరోజులు సాధ్యాసాధ్యాలు, ప్రోటోకాల్ విఐపి భక్తుల నుంచి వచ్చే సూచనలు, సలహాలు తీసుకుని తదుపరి ఈ సమయాన్ని నిరంతరాయంగా కొనసాగించనున్నారు.

**బ్రేక్‌లో గంటకు వెయ్యిమందికి దర్శనం!:**

సాధారణంగా తిరుమల ఆలయంలో సామాన్యభక్తుల క్యూలైన్‌లో స్వామివారి దర్శనాలను గంటకు 4వేలమందివరకు చేయిస్తుంటే, విఐపి బ్రేక్‌లో గంటకు వెయ్యిమంది భక్తుల వరకు దర్శనం చేయిస్తున్నారు. ఇలా రోజుకు దాదాపు నాలుగైదువేలమంది వరకు భక్తులను విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆనంద నిలయంలో కులశేఖరపడి వరకు (శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన సన్నిధికి 10 అడుగుల ముందుకు)భక్తులను అనుమతిస్తారు. ఇదే విధానం ప్రస్తుతం అమలుచేస్తున్నారు. ఇలా చేయడం వల్ల గంటకు వెయ్యిమంది నుంచి 1200 మంది వరకు భక్తులకు దేవదేవుని ప్రశాంతంగా దర్శనం చేయిస్తున్నారు. ఇలా ఏకంగా నాలుగైదువేలమంది భక్తులు వరకు విఐపి బ్రేక్ దర్శనాలు చేసుకొంటుండటంతో అమాంతం మూడున్నరగంటల నుంచి నాలుగు ≫2

**చైనా మాజీ అధ్యక్షుడు జియాంగ్ జెమిన్ కన్నుమూత** 5లో

01-12Pg2exHMNWJQE:Layout 1 12/1/22 12:15 AM Page 1






గుజరాత్‌లోని కెవాడియా ఏక్తానగర్‌లో మియావాకి పార్కును ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

# బ్రేక్ దర్శనం

≫ గంటల సమయం ఈ దర్శనాలకే సరిపోతుంది. ఆలయంలోపల ప్రస్తుతం సర్వదర్శనం భక్తులతోబాటు కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలం కారసేవ భక్తులతోబాటు ఆన్‌లైన్ 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాలు, సుపథం దర్శనాలు, ప్రత్యేక దర్శనాల భక్తులను జయవిజయులవరకే మహాలఘులో అనుమతించి మూలమూర్తి వెంకన్నను అల్లంత దూరంగానే దర్శనం చేసుకోవాల్సి వస్తోంది. వడ్డీ కాసుల వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న సామాన్యభక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతోంది. ఈ నేపథ్యంలో వీరందరికీ సకాలంలో మరింత సంతృప్తికరంగా ఆ దేవుని దర్శనం చేయించడానికి విఐపి బ్రేక్ దర్శనంలో మార్పులు చేశారు. గతఆరునెలలుగా సామాన్యభక్తులు సరాసరి 70 నుంచి 80వేలమంది వరకు ఉంటున్నారు. ఈసంఖ్య లక్షమంది వరకు చేరినా సాఫీగా దర్శనం చేయించేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

# బాధ్యతలుండవ్

≫ మినహా విద్యేతర పనులకు ఉపాధ్యాయులను వినియోగించకూడదు. సీఎం జగన్ ఈ చట్టాన్ని సమగ్రస్థాయిలో అమలు పరిచే దిశలో ఇచ్చిన సెక్షన్-27లో మరిన్ని కీలక సవరణలు చేసిన ప్రభుత్వం యాక్ట్‌ను మరింత బలోపేతం చేసింది. ఉపాధ్యాయుల ఆరోగ్యవిషయంలో పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు అందజేసారు. ఇదే సందర్భంలో ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల మరింత బాధ్యతగా వ్యవహరించాలని సీఎం జగన్ ఆదేశించారు. ప్రతి పాఠశాలల్లోను విద్యార్థులకు మత్తుమందుల వలన కలిగే అనర్ధాలు, ఇతర ప్రమాదాలపైన. ఫ్యోక్సో చట్టంపైన అవగాహన కల్పించాలన్నారు. ఆరు కేటగిరిల్లో ఈ విద్యావిధానం ఉంటున్నందున ఉపాధ్యాయులు విద్యార్ధులను తీర్చిదిద్దాలన్నారు. ఉపాధ్యాయులకు నూతన విద్యావిధానానికి అనుగుణంగా అవసరమై బోధనా విధానాలపై మార్గదర్శనం అందుబాటులో ఉండాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

నూతన విద్యావిధానానికి అనుగుణంగా అధికారులు స్కూళ్ల మ్యాపింగ్ పూర్తి చేస్తున్నారన్నారు. అందుకు అనుగుణంగా విద్యాసంవత్సరంతో మొదలై, 2023 జూలై,. 2024 జూలై ఇలా దశలవారిగా ఆరు కేటగిరేల స్కూళ్లు అందుబాటులోకి వస్తాయన్నారు .ప్రతి పాఠశాలకు విధిగా ప్రహరీ ఉండాలన్నారు. విద్యా విధానం విధి విధానాలపై ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ ఉండాలన్నారు. మహిళా ఉపాధ్యాయినీలకు వారికి ప్రభుత్వం కల్పించిన హక్కులను అనుసరించి శెల వులు అందుబాటులో ఉండే విధంగా సక్రమైన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు. అంతే కాకుండా ఉపాధ్యాయులకు పిల్లల సంరక్షణకు నిర్దేశించిన శెలవులను పెంచి నందున తదనుగుణంగా కార్యచరణ ఉండా లన్నారు.

మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినీలకు కచ్చితంగా దిశ యాప్‌పై అవగాహన కల్పిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రతి మహిళా పోలీసుకు విద్యావ్యవస్థలలో నిర్వర్తించాల్సిన విధులుపై ప్రత్యేకంగా మార్గదర్శకాలు జారీ చేస్తున్నామన్నారు.

ప్రతి పాఠశాలల్లోను విద్యార్థులకు మత్తుమందుల వలన కలిగే అనర్ధాలు, ఇతర ప్రమా దాలపైన. ఫ్యోక్సో చట్టంపైన అవగాహన కల్పిస్తామ న్నారు. నాణ్యమైన విద్య, నాణ్యమైన బోధన, నాణ్యతతో కూడిన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా నూతన విద్యావిధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. విద్యార్థుల నివృత్తికి తగినట్టుగా ఉపాధ్యాయులు ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేశారు.



గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల తొలిదశ పోలింగ్‌కోసం సమాయత్తమవుతున్న పోలింగ్ సిబ్బంది

# నేడు గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

**అహ్మదాబాద్:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ గురువారం జరగనున్నది. గుజరాత్ అసెంబ్లీలో మొత్తం 182 స్థానాలుండగా, తొలి విడత 89 స్థానాలకు పోలింగ్ జరగనున్నది. తొలి విడత ఎన్నికల బరిలో మొత్తం 788మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. తొలి విడత ఎన్నికలు జరిగే 19 జిల్లాల్లో 2,39, 76,670మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఆ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి తెలిపారు. తొలి విడత పోలింగ్ కోసం 25,430 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. పోలింగ్ ఉదయం 8గంటలకు మొదలై సాయంత్రం 5 గంటలకు ముగియనున్నది. తొలి విడత ఎన్నికలు జరిగే స్థానాల్లో ప్రధాన పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌లు మొత్తం 89 నియోజకవర్గాల నుంచి తమ అభ్యర్థులను బరిలోకి దించగా, ఆమ్ ఆద్మీ పార్టీ 88 స్థానాల్లో పోటీ పడుతోంది. తొలి విడత ఎన్నికల్లో మొత్తం 70మంది మహిళలు బరిలో నిలిచారు. బిజెపి నుంచి 9మంది, కాంగ్రెస్ నుంచి ఆరుగురు, ఆప్ నుంచి ఐదుగురు మహిళలు తొలివిడత పోటీ పడుతున్నారు. తొలి విడత ఎన్నికలబరిలో 339మంది స్వతంత్రులు నిలిచారు. చివరిది, రెండో విడత పోలింగ్ డిసెంబర్ 5న జరగనున్నది. డిసెంబర్ 8న ఓట్లు లెక్కించి, ఫలితాలు వెల్లడిస్తారు. గుజరాత్ ఎన్నికలు ఈసారి ఆసక్తికరంగా మారాయి. గతంలో బిజెపి, కాంగ్రెస్ మధ్యే ముఖాముఖి పోటీజరిగేది. ఈసారి కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ నుంచి ఆ రెండు పార్టీలు గట్టి పోటీనిఎదుర్కోనున్నట్లు చెబుతున్నారు.

# 1500కోట్లు రుణం

≫ వరకు తీసుకున్నట్లు స్పష్టమైంది. ఈ ఏడాది ఇప్పటి వరకు బహిరంగ మార్కెట్ నుంచి ఇంత మొత్తం రుణం తీసుకుంది. ఇదే సందర్భంలో ధాన్యం సేకరణకు వీలుగా జాతీయ సహకార అభివృద్ధి సంస్థ(ఎన్‌సీడీసీ) ఇతర ఆర్థిక సంస్థల నుంచి రూ.3200 కోట్లు రుణం తీసుకునేందుకు ఏపీ మార్క్‌ఫెడ్ ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది మొత్తం రూ.5వేల కోట్లుకు అనుమతినిచ్చింది. మార్క్‌ఫెడ్ రూ.1800కోట్లును తీసుకుంది. అందులో రూ.1,371,99 కోట్లును సివిల్ సప్లయిస్ సంస్థ చెల్లించింది.

# భారత్ ప్రేరణ

≫ ప్రయోజనాన్ని అందించడంలో మనం ఒక ఉత్ప్రేరకంగా రూపొందగలుగుతామా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుందన్నారు. అయినా సాధించగలమని ప్రధాని మోడీ ధీమా వ్యక్తం చేశారు. మనకున్న పరిస్థితులే మన ఆలోచనా విధానాలను రూపొందిస్తాయి. చరిత్రను నిశితంగా పరిశీలిస్తే మానవజాతి లోటుపాట్ల మధ్య మనుగడ సాగిస్తూ వచ్చింది. పరిమితంగా ఉన్న వనరులకోసం పరస్పరం పోట్లాడుకుంటున్నాం. ఇందుకు కారణం మన అస్తిత్వం. వనరులను ఇతరులకు దక్కకుండా చూడటం, ఆలోచనలు, సిద్ధాంతాలు, గుర్తింపుల మధ్య ప్రతిఘటనలు, పోటీలు ప్రమాణాలుగా మారాయన్నారు. అయితే మనం ఇప్పటికీ శూన్యభావ మనస్తత్వంలో చిక్కుకుంటున్నాం. ప్రదేశాలు, వనరుల కోసం దేశాలు పోట్లాడుకుంటున్నాయి. నిత్యావసర వస్తువుల సరఫరాలను ఆయుధాలుగా వాడుకోవడం, టీకా మందుల కోసం కోట్లాది మంది ప్రజలు అల్లాడుతుంటే కొంత మంది టీకా మందులను అక్రమంగా నిలువ చేయడం వంటివే ఈ కోవకే చెందుతాయి. ఘర్షణ, అత్యాశ అనేవి మానవ స్వభావమని కొంత మంది అన్నప్పటికీ ఈ వాదనతో తాను ఏకీభవించనని మోడీ స్పష్టం చేశారు. అంతేగాక మనుషులు స్వతహాగా స్వార్థపరులు అయితే గనుక అందరిలో మౌలికంగా ఏకత్వాన్ని చూడాలని ఆధ్యాత్మిక సంప్రదాయాలు ఘోషిస్తున్నాయి. అటువంటి ఒక సంప్రదాయమే భారత్‌లో ప్రజాదరణ పొందింది. ప్రాణం ఉండి, ప్రాణం లేని వాటిని సైతం పంచతత్వాలతో ఏర్పడినవిగానే చూస్తున్నాయన్నారు. నేల, నీరు, నిప్పు, గాలి, ఆకాశం పంచతత్వాలు భౌతిక, సామాజిక, పర్యావరణహితానికి అవసరమని మోడీ హితవు పలికారు. జి20 అధ్యక్ష స్థానంలో ఉండే భారత్ ఏకత్వంతాలూకు సార్వత్రిక భావను ప్రోత్సహిస్తుందన్నారు. అందుకే ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు అనే ఇతివృత్తంగా ఉంటుందన్నారు. ఇది ఒక నినాదం మాత్రమే కాదు. ఇది మానవ స్థితిగతులలో ఇటీవల వచ్చిన మార్పులను గురించి తెలుసుకోవడంలో మనం విఫలం కావడాన్ని లెక్కలోకి తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో ప్రజలందరి కనీస అవరాలను తీర్చడానికి తగినంత ఉత్పాదన చేయడానికి తగిన వనరులు మన దగ్గర ఉన్నాయి. మనుగడ కోసం పోరాడాల్సి అవసరం లేదని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, ఉగ్రవాదం, మహమ్మారులు వంటి సవాళ్లను కలిసికట్టుగా ఉండి పరిష్కరించుకోగలమన్నారు. అదృష్టవశాత్తు ప్రస్తుతమున్న సాంకేతిక పరిజ్ఞానం మానవాళి ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారాలకు సాధనాలను ప్రసాదిస్తున్నవన్నారు. మనం జీవిస్తున్న సువిశాల వర్చువల్ ప్రపంచం డిజిటల్ టెక్నాలజీ ఎంతగా వ్యాప్తి చెందిందో చాటిచెబుతున్నదన్నారు.

అనేక భాషలు, మతాలు, ఆచారాలు, విశ్వాసాలను ఇముడ్చుకొన్న మనదేశం ప్రపంచ లఘురూపంగా ఉందన్నారు. ప్రాచీన సంప్రదాయాలకు నిలయమైన భారత్ ప్రజాస్వామ్య మూలస్తంభ స్వరూపానికి తోడ్పాటునిస్తున్నదన్నారు. ప్రజాస్వామ్యానికి మాతృకగా ఉన్న భారత్‌లో జాతీయ ఏకాభిప్రాయం డిమాండ్ ద్వారా రూపొందినది కాదు లక్షల కొద్దీ స్వేచ్ఛాయుత గళాలు ఆలపించే శ్రావ్యమైన సంగీత బాణి అంటూ వివరించారు. భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. పౌర ప్రధాన పరిపాలన, నిరాదరణకు గురైన పౌరులపై శ్రద్ధ తీసుకోవడంతో పాటు ప్రతిభగల యువత సృజనాత్మకతను ప్రోత్సహిస్తున్నది. దేశాభివృద్ధిని సంప్రదాయ పరిపాలనా పద్ధతుల్లో కాకుండా ప్రజలే నాయకత్వం వహించే ప్రజా ఉద్యమంగా రూపొందిస్తున్నది. అన్ని వర్గాలను కలుపుకుంటూ డిజిటల్ పబ్లిక్ గూడ్స్ తయారు చేసేందుకు సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నాం. ఇవి సామాజిక భద్రత, ఆర్థిక సమ్మిళితం, ఎలక్ట్రానిక్ పేమెంట్స్ వంటి విభిన్నమైన రంగాలలో విప్లవాత్మక ఫలితాలు సాధించాము. ఈ కారణాల వల్లే భారత్ ప్రపంచస్థాయి సమస్యలకు పరిష్కార మార్గాలను సూచిస్తున్నది. జి20 ప్రాథమ్యాలను రూపొందించేందుకు భాగస్వామ్య దేశాలను మాత్రమే కాకుండా ప్రపంచంలోని పేద దేశాలను కూడా సంప్రదిస్తామన్నారు. భూమిని రక్షిస్తూ, కుటుంబ సామరస్యాన్ని సాధిస్తూ, భవిష్యత్తుపై ఆశతో ఉండడమే మన ప్రాథమ్యాలుగా ఉంటాయంటూ మోడీ స్పష్టం చేశారు. భూమిని కాపాడుకునేందుకు ప్రకృతి విషయంలో ధర్మకర్తృత్వ భూమికను పోషిస్తూ భారత్ తన సంప్రదాయాలకు తగినట్లుగా దీర్ఘకాల మనుగడలో ఉండే పర్యావరణ జీవన సరళులను ప్రోత్సహిస్తుందన్నారు. మానవ పరివారంలో సఖ్యతను పెంపొందించడం, ఆహారం, ఎరువులు, ఔషధ ఉత్పత్తుల సరఫరాలో రాజకీయాలు చోటు చేసుకోకుండా కృషి చేస్తుందన్నారు. అందువల్ల భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు సంక్షోభాలకు దారి తీయవన్నారు. భవిష్యత్ తరాలకు ఆశను కల్పించడం, సామూహిక విధ్వంసక ఆయుధాల వల్ల కలిగే దుష్పరిణామాలు తగ్గించడం, దేశాల మధ్య నిజాయితీగల సఖ్యతను ప్రోత్సహిస్తామన్నారు. భారత్ జి20 ఎజెండా సమ్మిళితంగా, ప్రతిష్టాత్మకంగా, ఆచరణాత్మకంగా, నిర్ణయాత్మకంగా ఉంటుందన్నారు. భారత్ జి20 అధ్యక్ష బాధ్యత కాలంలో స్వస్థత, సామరస్యానికి ప్రాధాన్యత కల్పించేలా మనమంతా ఏకమవ్వాలన్నారు.

# 'అల్పపీడన' ముప్పు

≫ తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని, ఆంధ్రా, యానాంలో దిగువ ట్రొపోస్పిరిక్ స్థాయిలలో తూర్పు, ఆగ్నేయ దిశలోగాలులు వీస్తున్నాయి. దక్షిణ కోస్తా ఆంధ్రాలో పొడివాతావరణం ఏర్పడే అవకాశం ఉందని, తేలిక పాటి నుంచి ఒకమోస్తరు వర్షాలు ఒకటి లేక రెండు చోట్ల కురిసే అవకాశముందని వాతావరణశాఖ పేర్కొంది. రెండు రోజుల తరువాత తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముందన్నారు.

## వారం - వర్జ్యం

**1-12-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి అనూరాధ
అష్టమి ఉ.11-16; శతభిషం ఉ.10-35
వర్జ్యం సా.04-41 ల 06-12
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:30/11/22

DAY - SINGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 829842
2nd Prize Rs.7000/- 42926
3rd Prize Rs.3500/-
06265 09158 13083 52610 53385
62346 67967 77695 92207 99974
4th Prize Rs.200/-
0217 3889 4122 6358 7050 7384 8448
8771 9375 9717
5th Prize Rs.100/-
0656 1754 1928 2081 4419 5088 6245
7151 8075 9240
6th Prize Rs.50/-
0021 2199 3094 4806 6369 7543 9282
0023 2205 3135 4827 6371 7628 9306
0135 2281 3151 4848 6378 7766 9418
0156 2359 3421 4916 6510 8099 9690
0460 2418 3457 5043 6534 8102 9896
0671 2546 3472 5044 6550 8177 9899
0799 2594 3745 5068 6554 8187 9952
0834 2612 3783 5348 6591 8201 9955
0930 2624 4022 5380 6669 8377 9976
1087 2679 4166 5672 6934 8501 9983
1241 2779 4345 5697 7122 8533
1593 2992 4409 5780 7246 8544
1669 2999 4538 5841 7335 8919
1673 3033 4645 5908 7453 9091
2054 3088 4675 6291 7527 9277

DAY - KUIL SERIES Dr No:163
1st Prize Rs.100000/- 926671
2nd Prize Rs.7000/- 59091
3rd Prize Rs.3500/-
07391 09524 15516 16198 16904
34458 35361 37351 77783 89546
4th Prize Rs.200/-
0313 1191 1369 3999 5641 5960 6020
7189 7303 7578
5th Prize Rs.100/-
0420 0722 0817 5800 6006 6702 6973
8763 9052 9906
6th Prize Rs.50/-
0006 1566 4697 5762 7309 8290 9302
0047 1587 4748 5932 7323 8336 9444
0148 1811 4974 6158 7337 8432 9549
0278 1943 4978 6161 7397 8487 9577
0439 2306 5014 6202 7457 8534 9654
0527 2578 5110 6231 7594 8785 9658
0531 2934 5170 6365 7655 8790 9740
0562 3258 5189 6407 7663 8870 9832
0889 3422 5199 6408 8061 8877 9847
1042 3503 5412 6553 8080 8904 9911
1116 3685 5488 6581 8123 9093
1286 3963 5622 6658 8173 9119
1288 4278 5631 6773 8207 9139
1323 4390 5677 6833 8269 9145
1540 4669 5728 7251 8273 9214

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:30/11/22

DAY - ROSA SERIES Dr No:163
1st Prize Rs.100000/- 981765
2nd Prize Rs.7000/- 01677
3rd Prize Rs.3500/-
07034 11779 26603 26879 31715
55787 67086 76953 80248 85316
4th Prize Rs.200/-
0536 2403 3064 3198 4911 5120 6653
6780 7261 7419
5th Prize Rs.100/-
0200 1049 1674 3032 4333 4625 5216
6519 8828 9525
6th Prize Rs.50/-
0202 1211 2656 4857 6763 8150 9163
0223 1265 2765 4944 7021 8218 9186
0250 1299 2908 4973 7141 8270 9211
0278 1399 3244 5023 7359 8361 9546
0285 1552 3252 5034 7436 8430 9554
0301 1591 3530 5073 7445 8578 9569
0331 1784 3580 5096 7464 8639 9686
0407 1821 3666 5853 7678 8730 9724
0491 1937 3733 5859 7714 8769 9739
0562 2059 3755 5983 7771 8854 9999
0650 2091 3799 5987 7833 8915
0658 2214 4197 6030 7839 9110
0780 2345 4270 6069 8109 9119
0861 2467 4347 6559 8117 9130
0936 2497 4368 6677 8126 9153

DAY - DEER SERIES Dr No:163
1st Prize Rs.100000/- 459838
2nd Prize Rs.7000/- 76238
3rd Prize Rs.3500/-
06270 06390 09953 15483 40781
44831 58635 61814 62676 77068
4th Prize Rs.200/-
1452 3227 3687 3719 4302 4922 5173
5668 6079 7675
5th Prize Rs.100/-
2930 3299 4410 4891 5201 7011 7098
7737 8156 9378
6th Prize Rs.50/-
0246 0998 2625 4305 5868 7641 8924
0359 1057 2635 4417 6000 7679 8951
0453 1284 2673 4795 6035 7686 9276
0464 1337 2782 4859 6084 7688 9642
0483 1339 2916 4881 6149 7750 9737
0489 1356 2922 4954 6215 7763 9747
0510 1390 3153 4978 6291 7886 9748
0627 1399 3257 5047 6354 7912 9764
0639 1616 3401 5112 6379 7958 9848
0676 1673 3437 5324 6654 7983 9997
0688 1747 3724 5455 6698 8187
0734 1848 3823 5461 6749 8275
0786 2139 3923 5524 6801 8581
0904 2238 4108 5670 6910 8659
0942 2277 4195 5721 7451 8866

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:30/11/22

DAY - THANGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 574624
2nd Prize Rs.7000/- 13216
3rd Prize Rs.3500/-
00481 02462 06542 15875 28282
38093 46231 53012 65046 81992
4th Prize Rs.200/-
0966 1188 1763 3991 4370 5080 5160
5951 9894 9926
5th Prize Rs.100/-
0753 1305 2067 2785 5258 7034 8795
8914 8956 9880
6th Prize Rs.50/-
0249 2233 3411 5184 6511 7715 9162
0367 2418 3414 5279 6589 7744 9400
0480 2746 3699 5318 6598 7899 9409
1096 2777 3798 5389 6712 7906 9552
1146 2798 3813 5531 6750 7977 9569
1262 2887 3859 5576 6800 8117 9718
1277 2907 3946 5801 6901 8163 9735
1314 3003 4141 5833 7045 8231 9931
1390 3017 4143 5851 7241 8331 9976
1779 3067 4385 5931 7265 8338 9995
1782 3195 4830 6119 7390 8523
1869 3218 4975 6161 7436 8555
2078 3240 5058 6312 7479 8713
2084 3241 5132 6352 7544 9130
2136 3254 5139 6429 7571 9136

DAY - VAIRAM SERIES Dr No:22
1st Prize Rs.50000/- 642589
2nd Prize Rs.7000/- 78606
3rd Prize Rs.3500/-
19055 19568 46413 47873 48407
52359 54769 64704 68986 87111
4th Prize Rs.200/-
0312 0908 2299 2749 4613 5400 7002
7540 8015 8288
5th Prize Rs.100/-
0756 1056 1147 1996 2781 3734 5050
5135 8963 9254
6th Prize Rs.50/-
0094 1188 2891 4154 6038 8258 9424
0253 1225 3428 4166 6416 8313 9440
0286 1493 3454 4169 6879 8363 9450
0381 1753 3501 4393 6967 8460 9504
0462 1782 3531 4442 7175 8537 9516
0496 1895 3625 4462 7272 8547 9574
0548 2015 3627 4511 7392 8795 9579
0602 2031 3745 4735 7405 8855 9665
0623 2083 3765 5094 7443 9022 9720
0703 2135 3768 5180 7577 9037 9991
0755 2192 3804 5210 7921 9041
0767 2284 3821 5237 7944 9081
0797 2291 3856 5676 8064 9099
0944 2377 3966 5722 8146 9259
1023 2681 4016 5832 8243 9300

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:30/11/22

DAY - NALLANERAM SERIES Dr No:163
1st Prize Rs.50000/- 236949
2nd Prize Rs.7000/- 24631
3rd Prize Rs.3500/-
02378 07092 22998 30312 36227
46413 53655 63196 74735 87059
4th Prize Rs.200/-
1573 3471 4038 4975 5176 5764 5907
7112 7218 8966
5th Prize Rs.100/-
0521 0600 1526 2456 2977 3771 6269
6540 7575 9664
6th Prize Rs.50/-
0057 0723 2990 4940 6067 7468 8837
0069 0868 3245 4942 6155 7511 8938
0104 1056 3409 4972 6247 7871 8944
0118 1140 3488 5008 6337 8133 8993
0205 1450 3657 5084 6375 8184 9063
0253 1709 3659 5139 6393 8197 9137
0315 1786 3728 5342 6498 8286 9251
0321 1836 3860 5362 6760 8331 9288
0348 2173 4034 5377 6863 8401 9295
0503 2372 4078 5425 6910 8589 9316
0549 2517 4103 5500 7007 8615
0564 2708 4214 5527 7024 8672
0597 2713 4294 5578 7119 8695
0618 2759 4566 5579 7142 8704
0720 2985 4775 5789 7323 8800

DAY - MANI SERIES Dr No:22
1st Prize Rs.50000/- 692443
2nd Prize Rs.7000/- 70462
3rd Prize Rs.3500/-
04100 15390 23155 31713 40771
43886 60542 64812 94000 98890
4th Prize Rs.200/-
0163 2437 2750 3210 4044 5344 5363
7956 8018 8340
5th Prize Rs.100/-
3201 3231 3668 5076 5097 5200 5907
7072 7357 9610
6th Prize Rs.50/-
0081 1217 3659 5634 6756 7955 9386
0137 1259 3787 5686 6926 7970 9419
0171 1276 3794 5713 6977 8009 9543
0341 1307 3915 5803 7063 8167 9559
0430 2165 3963 5840 7126 8501 9597
0494 2171 3981 5905 7285 8528 9642
0608 2354 4076 5937 7487 8576 9690
0618 2416 4194 5940 7521 8715 9719
0651 2674 4218 5944 7658 8781 9766
0747 2814 4315 6007 7673 8799 9776
0798 3207 4457 6060 7709 9105
0822 3565 4969 6089 7831 9129
1125 3571 5088 6292 7917 9164
1161 3606 5266 6309 7941 9229
1175 3635 5375 6539 7942 9296

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:30/11/22

DAY - KUMARAN SERIES Dr No:163
1st Prize Rs.50000/- 125245
2nd Prize Rs.7000/- 47741
3rd Prize Rs.3500/-
28683 44296 49647 58152 59017
62664 68435 79363 83604 84342
4th Prize Rs.200/-
0608 0642 3025 4307 6606 6912 7726
9362 9525 9632
5th Prize Rs.100/-
0712 2003 3381 3389 5266 7330 7943
9039 9406 9432
6th Prize Rs.50/-
0038 1892 3227 4407 5767 7352 8395
0235 2309 3447 4448 5865 7384 8444
0489 2320 3453 4458 5970 7574 8621
0682 2345 3461 4543 6006 7637 8718
0740 2366 3502 4671 6016 7779 9268
0884 2385 3652 4777 6160 7899 9461
1328 2537 3722 4881 6226 7932 9480
1405 2712 3741 4948 6365 7987 9574
1464 2834 3836 5037 6374 8015 9724
1468 2859 3870 5238 6493 8060 9838
1522 2944 3905 5322 6579 8185
1554 2980 4101 5384 6643 8293
1576 3098 4283 5495 6741 8361
1726 3108 4320 5679 6950 8367
1809 3211 4402 5716 7044 8390

DAY - VISHNU SERIES Dr No:163
1st Prize Rs.50000/- 954801
2nd Prize Rs.7000/- 34579
3rd Prize Rs.3500/-
13773 29672 33218 34558 34709
41289 74308 87810 90342 96050
4th Prize Rs.200/-
2076 3260 3495 3900 4300 4366 5690
6179 7527 9743
5th Prize Rs.100/-
0920 1927 2539 2878 5962 6291 7023
7495 7893 8508
6th Prize Rs.50/-
0075 1850 3066 5061 6100 7541 9227
0081 1877 3187 5153 6265 7577 9297
0157 2013 3405 5165 6501 7704 9371
0326 2014 3506 5238 6612 8104 9624
0445 2171 3517 5406 6636 8135 9715
0664 2227 3694 5444 6799 8145 9751
0680 2354 3711 5507 6856 8155 9818
0828 2389 3989 5629 6942 8192 9896
0860 2424 4112 5661 7078 8197 9957
0947 2525 4294 5748 7227 8584 9985
1266 2529 4356 5765 7278 8784
1312 2638 4439 5897 7280 8814
1600 2666 4485 6051 7387 8980
1664 2898 4730 6094 7452 9134
1673 3061 4949 6095 7483 9152

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:30/11/22

SWARNALAXMI SERIES Dr No:163
1st Prize Rs.50000/- 436717
2nd Prize Rs.7000/- 71756
3rd Prize Rs.3500/-
14641 25505 36199 47203 47812
58318 69306 71538 82510 93646
4th Prize Rs.200/-
1135 3886 4043 4623 4633 5784 8124
9139 9618 9963
5th Prize Rs.100/-
0074 1065 1198 1545 3350 5414 7306
8290 8406 8901
6th Prize Rs.50/-
0131 2404 3790 5910 7137 8351 9483
0391 2420 3915 5912 7149 8417 9549
0728 2671 3961 5999 7165 8640 9573
0807 2970 4095 6330 7268 8865 9611
0860 2982 4103 6340 7719 8897 9791
0892 3003 4113 6364 7744 8955 9799
0931 3206 4138 6736 7755 8963 9824
1084 3209 4834 6761 7813 9009 9901
1244 3299 4835 6788 7910 9132 9982
1470 3330 4957 6847 8062 9172 9990
1774 3390 5178 6881 8119 9236
1903 3440 5293 6945 8158 9250
2340 3547 5538 6975 8213 9253
2349 3549 5555 7018 8225 9334
2392 3559 5772 7022 8236 9343

DAY - LION SERIES Dr No:22
1st Prize Rs.50000/- 768462
2nd Prize Rs.7000/- 24315
3rd Prize Rs.3500/-
13626 24564 35254 35713 46119
57382 68166 79340 81237 92193
4th Prize Rs.200/-
0646 0935 1797 2609 4458 4805 6016
8143 8700 9339
5th Prize Rs.100/-
0040 1021 1185 2750 3079 3807 4180
6136 6280 8035
6th Prize Rs.50/-
0051 2523 4008 4948 6273 7557 8660
0226 2706 4046 5018 6282 7633 8973
0251 2811 4092 5210 6338 7739 9019
0409 2936 4206 5235 6432 7821 9099
0438 2964 4271 5262 6581 7842 9274
0458 3125 4346 5289 6619 7883 9321
0658 3129 4477 5423 6621 7898 9873
0817 3154 4500 5441 6701 7935 9887
0966 3180 4551 5625 6894 8086 9965
1404 3436 4649 5798 6895 8087 9982
1584 3561 4651 5824 6901 8098
1886 3607 4773 5834 6985 8136
2038 3657 4841 5917 7203 8415
2356 3748 4862 6011 7291 8463
2409 3800 4896 6093 7314 8477

# వైఎస్సార్సీ పాలనకు అంతం

≫ నరేంద్ర మోడీ కూడ చెప్పారంటే తెలుగుదేశం పార్టీ ముందు చూపుతో ఎటువంటి కార్యక్రమాలు చేపడుతుందనేది గ్రహించండి..అంటూ టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సంచలన వ్యాఖ్యలు చేస్తూ వైఎస్సార్సీ పాలనను తీవ్ర దుయ్యబట్టారు. బుధవారం ఏలూరు జిల్లాలోని దెందులూరు నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా టిడిపి నూతనంగా చేపట్టబోతున్న 'ఇదేమి కర్మ రాష్ట్రానికి' కార్యక్రమాన్ని దెందులూరు నియోజకవర్గంలోని విజయరాయి గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ తన జీవితంలో ఎప్పుడూ చూడని స్పందన దెందులూరు నియోజకవర్గంలో ప్రజల నుండి చూస్తుండటం ఆనందంగా వుందన్నారు. తన పర్యటనకు వైఎస్సార్సీ అడ్డంకులు సృష్టిస్తుంటే తెలుగు తమ్ముళ్ళు జవాన్లను తలపిస్తూ నా పోరాటానికి అండగా వుండి ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచకాలు రాజ్యమేలుతున్నాయన్నారు. జగన్ సిఎంగా గెలిస్తే అమరావతి వుండదని, పోలవరం ప్రాజెక్టును ముంచేస్తాడని తాను ముందుగానే చెప్పిన విషయం ప్రజలు గుర్తెరగాలన్నారు. వైఎస్.వివేకానంద రెడ్డి హత్యని గుండెపోటుగా చిత్రీకరించారని, కోడికత్తి డ్రామా కూడా జగన్ కావాలని ఆడిన నాటకమేనని విమర్శించారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో వివేకా కుమార్తె సునితను మోసం చేస్తూ ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని, అయినప్పటికీ ఎన్నో ధైర్య సాహసాలతో సునిత సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో వైఎస్.వివేకానంద రెడ్డి కేసును తెలంగాణ రాష్ట్రానికి మార్చాలని కోరడంతో సుప్రిం అందుకు అనుగుణంగా తీర్పునిచ్చిందన్నారు. దీనిని బట్టి వైఎస్సార్సీ ప్రభుత్వంపై ఎంతటి అపనమ్మకం వుందో ప్రజలే గ్రహించాలని అన్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో ముగ్గురు నిజాలు చెప్పి సిబిఐ రక్షణలో వున్నారని మరొక సిఐని మభ్యపెట్టి కేసును సిబిఐ మీదకు మరలించారని విమర్శించారు. పోలీసుల మెడ మీద కత్తి పెట్టి ప్రభుత్వం పనిచేయిస్తుందన్నారు. అలాగే పోలీసులు సైతం అవమానాన్ని దిగమింగి విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ఒక వేళ ఎవరైనా ప్రభుత్వానికి సహకరించకపోతే విఆర్‌లోకి పంపుతారేమోనన్న భయంతో మనసు చంపుకుని పోలీసులు పని చేస్తున్నారన్నారు. 2029వ సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌ని పేదరికంలేని రాష్ట్రంగా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నానన్నారు. తమ టిడిపి హయాంలో పోలవరం ప్రాజెక్టుపై అందరినీ మెప్పించి, కేంద్రాన్ని ఒప్పించి 72 శాతం పనులు పూర్తి చేసి డయాఫ్రం వాల్, కాఫర్ డ్యాం నిర్మాణంతో పాటు 42 గేట్లను ఏర్పాటు చేశామన్నారు. అదే సమయంలో పోలవరం కుడికాల్వ పనులకు అడ్డంకిగా మారిన భూసేకరణ విషయంలో అప్పటి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో రైతులను ఒప్పించి కోర్టులో కేసులను విత్‌డ్రా చేయించి రైతుల నుండి భూమి సేకరించి ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీలో భూములకు సొమ్ములు చెల్లించి కుడికాల్వ పనులు పూర్తి చేశామన్నారు. అయితే వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టును రివర్స్ టెండర్స్ పేరుతో సొమ్ముల కోసం పనులు నిలుపుదల చేసి కాంట్రాక్టర్లను మార్చి ఇంజనీర్లను మార్చి గోదావరి వరద ముంపునకు గురయ్యేలా చేసి డయాఫ్రం వాల్ దెబ్బతినేలా చేసిందన్నారు. ఇప్పుడు క్రొత్తగా ఒక మంత్రి వచ్చారని ఆయనకు డయాఫ్రం వాల్ అనేది ఎక్కడుంటుందో తెలీదని, ఆకాశంలో వుంటుందని అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు గిరిజనులకు పునరావాసంగాని, ఆర్‌అండ్ఆర్ గాని ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.

# 'సంక్షేమం'

≫ నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను గ్రామ స్థాయి వరకు తీసుకువెళ్లి చివరి వ్యక్తి వరకు వెళ్లేలా అధికారులను నడిపిస్తానన్నారు. 1990 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన మాస్టర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్‌లో విశ్వవిద్యాలయం టాపర్‌గా నిలిచి, ఆరు బంగారు పతకాలు సాధించారన్నారు. కోవిడ్ సమయంలో వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిగా ప్రజలకు సేవలు అందించడంలో ప్రభుత్వ అధికారులను సమర్ధవంతంగా నడిపించడం నా పరిపాలనా జీవితంలో సంతృప్తిని ఇచ్చిందన్నారు. మరి ముఖ్యంగా టిటిడి ఈవోగా పనిచేసిన తరుణంలో పలు మార్పులు చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పెద్ద మొత్తంలో భక్తులు దైవ దర్శనానికి వచ్చేందుకు పూర్తి సహకారాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, కరికల వలవన్, బీ రాజశేఖర్, ఎస్ఎస్ రావత్, జీ సాయి ప్రసాద్, ముఖ్య కార్యదర్శులు ఎంటీ కృష్ణబాబు, సీఈవో ముఖేష్ కుమార్ మీనా, ముత్యాల రాజు, ఎం రవిచంద్ర పలువురు కార్యదర్శులు, ఉన్నతాధికారులు సీఎస్ జవహర్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

# ఆస్తులు జప్తు

≫ 101 వాహనాలు, తెలంగాణలో 33 వాహనాలు, కర్ణాటకలో 15 వాహనాలు, తమిళనాడులో ఒకటి, చత్తీస్‌గడ్‌లో ఒక బస్సు నిర్వహిస్తున్నారు. ఆ వాహనాల లైసెన్సులకు కూడా ఫోర్జరీ పత్రాలు సమర్పించారు. అంతేకాక వాహనాల బీమాలోనూ వీరు ఫోర్జరీకి పాల్పడ్డారు. వీటిని కొద్ది రోజులపాటు తిప్పి ఆ తర్వాత పోలీసుల నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లతో ఎన్‌ఓసి వాటిని ఇతర రాష్ట్రాల వారికి విక్రయించేశారు. కానీ వీటిని కొనుగోలు చేసిన వారు తాము మోసపోయామని గుర్తించి ఫిర్యాదు చేశారు. సమగ్ర సమాచారం కోసం పోలీసులు నేషనల్ ఇన్సురెన్స్ కార్పోరేషన్ (ఎన్ఐసి) రికార్డులను పరిశీలించారు. జేసి కుటుంబం సమర్పించిన బీమా పత్రాలు నకిలీవని తేలింది. దీంతో అనంతపురం డిప్యూటీ రవాణా శాఖ కమిషనర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు 2020 జూన్‌లో జెసి ప్రభాకర్‌రెడ్డి, అస్మిత్‌రెడ్డిలతోపాటు 23 మందిపై వివిధ సెక్షన్ల కింద 35 కేసులు నమోదు చేశారు. ప్రభాకర్‌రెడ్డి, అస్మిత్‌రెడ్డిలను అరెస్టు చేశారు. అనంతరం బెయిల్‌పై విడుదలయ్యారు.

## వార్తాఫలం

**మేషం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. వాహన యోగం.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధగమిస్తారు. వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**మిథునం:** సంతానాభివృద్ధి ఆనందం కలిగిస్తుంది. ధార్మిక చింతన అలవడుతుంది.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఊహించని వార్తలు వింటారు.

**సింహం:** దేశాంతర ప్రయాణ సూచన. వ్యాపారులకు అనుకోని నష్ట సూచన.

**కన్య:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**తుల:** ఉద్యోగులకు స్థాన చలనం. కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది.

**వృశ్చికం:** స్త్రీలకు స్థిరాస్తి కలిసొస్తుంది. ఆర్థిక ఇబ్బందులుంటాయి. ఓర్పు అవసరం.


**ధనుస్సు:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**మకరం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. బాల్య మిత్రులను కలుసుకుంటారు.

**కుంభం:** ఆలోచనలు ఫలిస్తాయి. ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు.

**మీనం:** విద్యార్థులకు శుభ యోగం. ఉద్యోగ ప్రయత్నం ఫలించే సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
65కోట్లు
మరణాలు-66.39 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 277
మరణాలు - 3

**తెలంగాణలో**

తాజా కేసులు- 4
మృతులు -0

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో గాడితప్పిన పాలన



## రెగ్యూలర్ ఇఒ నియామకమే దిక్కు

**శ్రీకాళహస్తి,నవంబర్ 30 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెగ్యూలర్ ఇఒను నియమించకుంటే పరిపాలన ఇంకా గాడి తప్పుతుందనే అభిప్రాయం వ్యక్తమౌతుంది. సుమారు ఏడాదిగా ఇక్కడి ఆలయానికి తిరుపతి ఆర్‌జెసి నిఫుల్ అడిషనల్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన 13 జిల్లాల్లో దేవాదాయ శాఖకు సంబంధించిన పరిశీలించాల్సి ఉంది. దాంతో ఆయన శ్రీకాళహస్తీశ్వరాలయం పరిపాలన మీద పూర్తిస్థాయి దృష్టి సారించలేక పోతున్నారు. ఇక్కడ గతంలో పని చేసిన ఇఒను వారి పేరెంట్ డిపార్టుమెంట్ రెవెన్యూ శాఖకు బదిలి చేసారు. దాంతో ఇక్కడ ఆలయానికి ఫుల్ అడిషనల్ చార్జి ఇఒగా తిరుపతి ఆర్‌జెసిని నియమించారు.

**ఆలయంలో గాడితప్పుతున్న పాలన:**

శ్రీకాళహస్తీశ్వరాలయ పాలన గత ఆర్నెల్లుగా గాడి తప్పుతుంది. ఇక్కడ రెగ్యూలర్ ఇఒ లేకపోవటంతో సిబ్బంది మొక్కుబడిగా పని చేస్తున్నారు. ఇక ఇక్కడ గతంలో ఎన్నడూ లేని విధంగా పరిపాలన గాడి తప్పుతుంది, దళారుల ఇష్టారాజ్యంగా మారింది. ఇక నెలలో రెండు సార్లు అంతర్గత బదిలీలతో పరిపాలన పూర్తిగా అస్తవ్యస్తంగా మారుతుంది. ఇక్కడ దళారులు రోజూ కనీసం రూ.4-5వేలు అక్రమ సంపాదనకు పాల్పడుతూ సంస్కరణలు అమలు జరగటం లేదు. ఒకప్పుడు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పరిపాలిస్తే నేడు ఆలయాన్ని దళారుల పాలన రెగ్యూలర్ ఉద్యోగులకు సవాలుగా మారింది. ఇక్కడి ఆలయంలో 'దళారులను నియంత్రించే శక్తి శివయ్య రెగ్యూలర్ ఉద్యోగులకు, అధికారులకు ఇవ్వలేదు.' ఎవరైనా దళారులను ప్రశ్నిస్తే దాడులకు పాల్పడుతున్నారు.

ఇక్కడ సమస్య దళారులు. వారికి అండ రాజకీయ నాయకులు. సమస్య వస్తున్నది దళారులతో. అయితే ఏదైనా జరిగితే రెగ్యూలర్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు బలి అవుతున్నారు. ఇందుకు ఉదాహరణ శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నారదపుష్కరిణిలో ఓ రాజకీయ పార్టీ జెండాలు కట్టారు.బ్యానర్లు ఏర్పాటు చేసారు. ఇక్కడ కార్యక్రమాలు ఏర్పాటుచేసుకున్నట్లు రాజకీయ పార్టీ ప్రకటించింది.కానీ ఎవ్వరూ స్పందించలేదు.తీరా ఈ అంశం వివాదాస్పందం కావటంతో ఓ సెక్యూరిటిని అక్కడ నుంచి పంపించి చేతులు దులుపుకున్నారు.రెగ్యూలర్ ఇఒ లేక పోవటంతో ఖచ్చితమైన నిర్ణయాలు తతీసుకోలేక పోతున్నారు. ఇక సిబ్బంది కూడా తెంపుగా పని చేయాలేక పోతున్నారు.

**పాలకులు చొరవ చూపాలి:**

సుమారు పది నెలల నుంచి ఇక్కడ ఫుల్ అడిషనల్ చార్జి ఇఒ లేదు. పాలకులు ఎందుకో స్పందించటం లేదు. తిరుపతి ఆర్‌జెసినే రెగ్యూలర్‌గా నియమిస్తే ఆయన కఠిన చర్యలు తీసుకుంటారు.గతంలో ఇక్కడ పని చేసిన ఇఒనే కొనసాగించాలని పాలకులు భావించారు.కానీ ఎందుకో ఆ ప్రయత్నం ఫలించలేదు.

దాంతో ఆయన ఇటీవల బ్యాంకులోని బంగారు నగలను అప్పగించారు.ఇక్కడ ఆర్‌జెసిని రెగ్యూలర్‌గా ఇఒగా నియమిస్తే ఆయన ఇక్కడే తిష్ట వేస్తారు.పరిపాలన సరి చేస్తారు. కానీ ఆర్‌జెసిని ఫుల్ అడిషనల్ చార్జిగా నియమించటంతో ఆయన ద్వితీయ పాత్రాభినయం చేస్తున్నారు. రద్దీ రోజుల్లో ఇఒ క్యాంపులకు వెళ్లటంతో ఇక్కడ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది. దళారుల ఇష్టారాజ్యంగా మారుతుంది.



# శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు తిరుపతిలోనే

## మాధవంలో ప్రత్యేక కౌంటర్ ప్రారంభం

**తిరుమల, నవంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవాణి ట్రస్ట్‌కు విరాళాలిచ్చి,విఐపి బ్రేక్ దర్శనాలు కోరుకునే భక్తులకు ఆఫ్‌లైన్‌లో టిక్కెట్ల జారీని ఇకపై(నేటి నుంచి)తిరుపతిలోనే అందుబాటులోకి తీసుకువచ్చారు. తిరుపతి శ్రీనివాసంలోని మాధవం విశ్రాంతి గృహంలో ఈ శ్రీవాణి టిక్కెట్లు ప్రత్యేక కౌంటర్లు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిర్వహిస్తుంది. ఈ కౌంటర్లను బుధవారం ఉదయం తిరుపతి జెఇఒ వీరబ్రహ్మం లాంఛనంగా ప్రారంభించారు. ఇది వరకు తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో ఈ కౌంటర్లుఉండేవి. అయితే ఆఫ్ లైన్‌లో టిక్కెట్లు కొనుగోలుచేసే భక్తులు తిరుమలకు చేరుకుని అవసరమైన ఆధారాలతో దరఖాస్తుచేసుకుని, గదులు లభించకుంటే ఇబ్బందులు పడుతున్నారు. దీంతో టిటిడి పాలకమండలి, అధికారులు ఈ శ్రీవాణి బ్రేక్ టిక్కెట్ల కౌంటర్లను తిరుపతిలోని మాధవంకు తరలించారు.ఇక్కడ కౌంటర్ల ద్వారా ఉదయం 8గంటల నుంచి రాత్రి 10గంటల వరకు టిక్కెట్లుజారీచేస్తారు. తిరుమలలో సామాన్య భక్తులకు వసతి ఇబ్బందులు ఎదురవుతున్నాయనే కారణంగా కూడా డిసెంబర్ 1వతేదీ (నేటి)నుంచి ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి ట్రస్ట్ విఐపి బ్రేక్ టిక్కెట్లును భక్తులకు తిరుపతి మాధవం విశ్రాంతి నిలయం (శ్రీనివాసం ఆవరణలో ఉన్న)లోనే జారీచేసేలా కౌంటర్లుప్రారంభించారు. గదులు కూడా ఇందులోనే భక్తులకు కేటాయిస్తారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ నాగేశ్వరరావు, యుబిఐ రీజనల్ అధికారి శ్రీరాంప్రసాద్, చీఫ్‌మేనేజర్లు బ్రహ్మయ్య, నగేష్ కుమార్, విజిఓ మనోహర్, డిప్యూటీ ఇఒ పార్వతి, ఇఇ కృష్ణారెడ్డి,ఎఇఒ ధనంజయులు పాల్గొన్నారు. కాగా తొలిటిక్కెట్లను గుంటూరుకు చెందిన ఎన్. లక్ష్మీహరీష్, జి.రూపసింధుకు జెఇఒ వీరబ్రహ్మం అందజేశారు. తిరుపతిలో ఆర్టీసి బస్టాండు, రైల్వే స్టేషన్‌కు చేరుకున్న భక్తులు మాధవంకు వచ్చి ఆఫ్ లైన్‌లో (10వేలరూపాయలు విరాళం, 500 రూపాయలు టిక్కెట్)శ్రీవాణి బ్రేక్‌దర్శనంటిక్కెట్లు అందుకోవచ్చు. ఈ ట్రస్ట్‌కు ఇచ్చే విరాళాల ద్వారా 1500 ఆలయాలు నిర్మించేందుకు టిటిడి అనుమతించింది.



# రూ.7లక్షల విలువైన సైకిళ్లు విరాళం

**తిరుమల, నవంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం సిబ్బందికి అవసరమైన 50 సైకిళ్లను తమిళనాడు చెన్నై దాత విరాళంగా ఇచ్చారు. బుధవారం ఉదయం 7లక్షల రూపాయలు విలువైన ఈ సైకిళ్లను తిరుమల ఆలయం ఎదుట చెన్నైకి చెందిన మురుగప్ప గ్రూప్ టిఐ సైకిల్స్ ఆఫ్ ఇండియా సీనియర్ అసోసియేట్ ప్రెసిడెంట్ ప్రశాంత్ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి అందజేశారు. పూజలు చేసిన అనంతరం సైకిల్ పనితీరును ఛైర్మన్ సుబ్బారెడ్డి తొక్కి చూశారు. సైకిల్ తొక్కడం వ్యాయామంతో సమానమని, ఇదో ఆరోగ్యానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు సౌరభ్, చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, విజిఒ బాలిరెడ్డి, టిఐ సైకిల్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు ప్రభాకర్‌బాబు, భారతి, అభిషేక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# గురజాడ పురస్కారమే నాకు ఆశీస్సులు



## ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు

**విజయనగరం, ప్రభాత వార్త :** గురజాడ పురస్కారాన్ని ఆశీర్వచనంగా భావిస్తున్నానని ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని గురజాడ సంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో చాగంటి కోటేశ్వరరావుకు బుధవారం గురజాడ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ గురజాడ గ్రాంధికానికి దూరంగా జరిగి వ్యవహారిక భాషలో రచనలు చేయడం ఆరోజుల్లో అతిపెద్ద విప్లవమని కోటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. గురజాడ అప్పారావును వాల్మీకితో పోల్చుతూ మహర్షి ఎలాగైతే ఆవేదన చెంది రక్తం నిండిన నయనాలతో రచనలు చేసారో, గురజాడ కూడా అలనాటి సమాజంలోని దురాచారాల పట్ల గుండె రగిలిపోయే రచనలు చేసారని చాగంటి కొనియాడారు. గురజాడ పురస్కారం చాగంటికా అన్న వివాదాన్ని సున్నితంగా ఖండిస్తూ తాను గురజాడ పురస్కారాన్ని చేతులతో స్వీకరించి తలపై గురజాడ ఆశీస్సుగా భావించినట్లు పేర్కొన్నారు. గురజాడ పురస్కారం తనకు అందజేయడంలో సమాఖ్య వారికి ఇబ్బందిగా ఉన్నట్లయితే రద్దు చేసుకోవచ్చునని తాను సూచించినట్లు చాగంటి వివరించారు. ఎవరికీ పురస్కారం ఇచ్చినా తాను కార్యక్రమానికి హాజరై గురజాడ పట్ల తన గౌరవాన్ని చాటుకుంటానని ఆయన చెప్పారు. గురజాడ రచనలు గురించి కోటేశ్వరరావు ప్రస్తావిస్తూ ఏదో రాత్రిళ్ల నిద్రపట్టని సమయంలో వచ్చిన ఆలోచనల నుంచి మహాకవి రచనలు పుట్టలేదని... సమాజాన్ని ఏకాగ్రతతో పరిశీలించి సమస్యలపై పూర్తి అవగాహన ఏర్పరుచుకుని రచనలు చేసినందునే అవి శాశ్వతత్వాన్ని పొందాయని ఆయన అభివర్ణించారు. గురజాడ అత్యంత గంభీరంగా తన రచనలు ద్వారా దేశ భక్తిని ప్రకటన చేసారని చాగంటి ప్రస్తుతించారు.

అలాగే ప్రకృతిని నిశితంగా పరిశీలించి రచనలుగావించారన్నారు. గురజాడ స్పృశించని అంశం లేదని... ఆయన కవిత్వాన్ని ఆస్వాదించని మనిషి ఉండరన్నారు. నిజానికి సాహిత్యంలో గురజాడకు నోబెల్ బహుమతి ఇవ్వాలని పేర్కొన్నారు. గురజాడ స్ఫూర్తిని ప్రకాశం పంతులు, ఘంటసాల వంటి వారు ప్రదర్శిస్తూ సొంత లాభం కొంత మానుకొని పొరుగువారికి సాయపడవోయ్ అన్న తీరున వ్యవహరించారన్నారు. గురజాడ మొత్తం భారత జాతికి ముత్తాత వంటివారన్నారు. గురజాడ రాసిన దేశభక్తి గేయాలను పిల్లలకు నేర్పిస్తే గొప్ప దేశభక్తులుగా తయారవుతారన్నారు. తాను ఆయన దేశభక్తి గేయాలపై మాట్లాడి ఆయన పాదాలకు సమర్పించుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మీ, గురజాడ సమాఖ్య సభ్యులు, పలువురు రచయితలు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆనందనిలయం బంగారుతాపడం

## ఫిబ్రవరి 23నుంచి బాలాలయం నిర్మాణం

**తిరుమల, నవంబరు 30ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ఆనందనిలయం బంగారుతాపడం పనులు చేపట్టేందుకు ఫిబ్రవరి 23నుంచి బాలాలయం నిర్మాణం ప్రారంభించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకోసం 1957-58 సంవత్సరంలో ఆనందనిలయం బంగారుతాపడం పనులు చేసేందుకు టిటిడి అనుసరించిన విధానాన్నే అనుసరించాలని తీర్మానించారు. యధావిధిగా భక్తులను అనుమతించి వెంకన్న దర్శనం కొనసాగేలా చూస్తారు. ఆనందనిలయం బంగారుతాపడానికి భక్తులు సమర్పించిన బంగారాన్ని వినియోగించాలని నిర్ణయించారు. బుధవారం సాయంత్రం 3గంటలకు తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలకమైన అంశాలు చర్చించి, తగిన నిర్ణయం తీసుకుని ఆమోదించారు. సాయంత్రం మీడియాప్రతినిధులకు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి బోర్డు తీర్మానాలను వెల్లడించారు. దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయాన్ని బంగారుతాపడం ఆగమం ప్రకారం చేపట్టేందుకు నిర్ణయించారు. 2023ఫిబ్రవరిలో ఈ పనులు చేపట్టేందుకు బాలాలయం నిర్మించి ఆ తరువాత ఆరునెలల్లో బంగారుతాపడం పనులు పూర్తిచేయనున్నారు. ఆధ్యాత్మికనగరం తిరుపతి అలిపిరి వద్ద స్పిరిచ్చువల్‌సిటీ నిర్మాణపనులకు డిజైన్లు ఖరారుచేశారు.త్వరలో మొదటిదశ టెండర్లు పిలవనున్నట్లు ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు.

# 2024 ఎన్నికల్లో మిషన్ 294

## తెలుగురాష్ట్రాల్లో అన్ని స్థానాల్లో యుగతులసీ పోటీ

**తిరుమల, నవంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** మునుగోడు ఎన్నికల్లో పోటీచేసిన యుగతులసీ పార్టీ 2024 ఎన్నికల్లో మిషన్ 294 నినాదంతో తెలుగురాష్ట్రాల్లోన్ని అన్ని స్థానాల్లో పోటీచేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు కె.శివకుమార్ తెలిపారు. రాజకీయ పార్టీగా సంచలనం సృష్టించబోతున్నామని, అన్ని స్థానాల్లో తమపార్టీ అభ్యర్థులను పోటీకి నిలబెడుతుందని అన్నారు. రాజకీయమంటే ప్రజలకు మంచి చేసేవిధంగా ఉండాలని, తెలుగుప్రజలేగాక దేశంలోని హిందువులు గోమాతను జాతీయప్రాణిగా గుర్తించాలని కోరుతున్నారని అన్నారు.

# అల్లూరి జిల్లాలో ప్రభుత్వ ఇళ్ల నిర్మాణ పనులు

## జిల్లా పిడి బి.హెచ్.శ్రీనివాస్

**రాజవొమ్మంగి, నవంబరు 30, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో రూ.288 కోట్లు వ్యయంతో 15,969 వై.యస్.ఆర్., పియంఎవై గ్రామీణ్ పథకంలో 2021..22సం.లో భాగంగా ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని గృహ నిర్మాణశాఖ జిల్లా పిడి. బి.హెచ్.శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ మర్రిపాలెం గ్రామంలో పి.యం.ఏవై., వైయస్.ఆర్ గ్రామీణ్ పథకంలో మడకం బాబ్జీదొరఅనే గిరిజనుడు ద్వారా నిర్మించుకుంటున్న ఇంటిని పిడి శ్రీనివాస్, డిఇ యం.వి. నరసింహారావు, ఏఇ చలపతి పరిశీలించారు. ఇంటి నిర్మాణంపై పిడి శ్రీనివాస్ లబ్ధిదారుని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో 58 వేల గిరిజన కుటుంబాల వారు ఇంకా ఇళ్లు కావాలని అర్జీలను చేసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో 15,969 గృహాల్లో 2,500 కుటుంబాల వారు 49 జగనన్న లేఅవుట్‌ల్లో ఇళ్లను నిర్మించుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే 1,000 ఇళ్లననిర్మాణాలకు రూ.15 కోట్లు బిల్లులను సంబందిత లబ్ధిదారుల ఖాతాలో జమచేసినట్లు వెల్లడించారు. గత 2016 సం. నుండి 2020 సం.వరకూ ప్రభుత్వ పథకంలో ఇళ్ళను నిర్మించుకున్న 4,508 మంది లబ్ధిదారులకు రూ.9 కోట్లు బిల్లులు రావాల్సి ఉందన్నారు. ఈవిషయాన్ని పాడేరు, రంపచోడవరం ఎమ్మెల్యేలు బాగ్యలక్ష్మి, ధనలక్ష్మిలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారన్నారు. వై.యస్.ఆర్, పియంఎవై గ్రామీణ్ పథకంలో 2021.22సం.లో భాగంగా ఒక్కో ఇంటికి రూ.1.80 లక్షలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇదే కాకుండా మహిళా సంఘాల ద్వారా పావలావడ్డీకి రూ.35 వేలు, ఉపాధిహామీ 90 రోజులు పనిదినాలు ద్వారా పెరిగిన ధరలు ప్రకారం రూ.5వేలు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా ఇళ్ల నిర్మాణానికి ఇసుక ఉచితంగా వాగులు నుండి తెచ్చుకోవడానికి అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అనుమతులు ఇచ్చారన్నారు. చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాల్లో ఇళ్ళనిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మర్రిపాలెం గ్రామానికి చెందిన చోడి ఆదినారాయణ తను 2017..18సం.లో ప్రభుత్వ పథకంలో ఇంటిని నిర్మించుకోగా, రూ.65 వేలు మాత్రమే బిల్లులను ఇచ్చారని, ఇంకా రూ.1లక్షా 25 వేలు ప్రభుత్వం నుండి రాలేదని పిడి దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఇ. యం.వి.నరసింహారావు, ఏఇ ఏవివి చలపతి, వర్క్ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ టి.రామ్‌ప్రసాద్, మాజీ సర్పంచ్ మడకం లక్ష్మి, తోలాటి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



మర్రిపాలెంలో లబ్దిదారుని వివరాలను అడుగుతున్న జిల్లా పిడి బి.హెచ్.శ్రీనివాస్

# నేడే వైయస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ

## డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు

**విశాఖపట్నం(అల్లిపురం), నవంబర్ 30, ప్రభాతవార్త:** వైయస్ఆర్ పెన్షన్ కానుక కింద 62.31 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం సర్వం చేసినట్లు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ నెల పెన్షన్ మొత్తాలను డిసెంబర్ 1వ తేదీన నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దే వారి చేతికి అందించాలన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పంలో భాగంగా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. గురువారం తెల్లవారుజుము నుంచే వాలంటీర్లు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అన్నారు. ఈ మేరకు పెన్షన్ల కోసం ప్రభుత్వం రూ. 1584. 87 కోట్ల రూపాయలను ఇప్పటికే విడుదలచేసిందని తెలిపారు. నవంబరు 2022 నుంచి 17,173 అమరావతి భూమిలేని పేదల పింఛన్లు వైయస్ఆర్ పింఛను కానుకతో ఏకీకృతం చేయబడ్డాయి అన్నారు.ఈ పింఛనలను గ్రామ వార్డు వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయబడుతుందన్నారు.

# సర్పంచ్‌ల డిమాండ్లు నెరవేర్చాలి

## ముఖ్యమంత్రికి సద్బుద్ధిని ప్రసాదించాలని వేడుకున్నాము :తిరుమలలో రాష్ట్ర సర్పంచ్‌లు



**తిరుమల,నవంబరు 30 ప్రభాత వార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సర్పంచ్‌ల 12 డిమాండ్లు నెరవేర్చే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సద్బుద్ధిని ప్రసాదించాలని దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్ ,సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి తెలిపారు. మాగ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించాలని, సర్పంచ్‌ల ఉద్యమం, ఆందోళన కార్యక్రమాలు విజయవంతం చేయాలని స్వామివారిని కోరామని చెప్పారు. రాష్ట్రంలో గ్రామాలు బాగుపడటానికి, సర్పంచ్‌లకు నిధులు మంజూరుచేసేలా ప్రభుత్వానికి మంచిమనసు కలిగించాలని వేడుకుంటూ రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా సర్పంచ్‌లు మంగళవారం తిరుపతికి చేరుకుని అలిపిరి మెట్లమార్గంలో కాలినడకన తిరుమలకు వచ్చేందుకు ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకుని బలవంతంగా అరెస్టులు చేశారన్నారు. నిన్న రాత్రివరకు నిర్బంధించి పోలీసు కేసుల తరువాత బయటకు వచ్చామన్నారు. ఆ శ్రీనివాసుడే తమకు దిక్కని, విడుదలైన తరువాత ఎట్టకేలకు ఆటుపోట్లను దాటి తిరుమలకు చేరుకున్నామని వైవిబి రాజేంద్రప్రసాద్, లక్ష్మీముత్యాలరావు ,సర్పంచ్‌లు తెలిపారు. పట్టుదలతో బుధవారం తిరుమలకు చేరుకుని సర్పంచ్‌లతో కలసి వెంకన్నను దర్శించుకున్నామన్నారు. తమ పంతం నెగ్గించుకుని స్వామివారికి సర్పంచ్‌ల మొర వినిపించామన్నారు. అంతా మంచిజరిగేలా ఏడుకొండల స్వామి ఆశీస్సులుంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆలయం వెలుపల సర్పంచ్‌ల సంఘం నాయకులు బిర్రుప్రతాప్‌రెడ్డి, సింగంశెట్టి సుబ్బరామయ్య, కొత్తపు మునిరెడ్డి, రావల్ల సుధాకర్, ఏరుక నాయుడు, శ్రీనివాస్‌యాదవ్, కొండయ్య, దేగల కృష్ణమూర్తి, పార్థసారథిరెడ్డి, ముత్యాలరావు, నాగరాజు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

# రాష్ట్రంలో ఎయిడ్స్ తగ్గుతుంది

## ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.యస్.నవీన్ కుమార్

**సచివాలయం. నవంబర్ 30. ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటైన తరువాత రాష్ట్రంలో హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణకు చేసిన కృషితో ఎయిడ్స్ బారిన పడిన వారి సంఖ్య, మరణిస్తున్న వారి సంఖ్య గణనీయంగా తగ్గిందని ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.యస్.నవీన్ కుమార్ తెలిపారు. దేశంలోనే హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణ అమలులో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచిందన్నారు. 1988 నుండి ప్రపంచ ఆరోగ్య సంస్థ సలహా మేరకు ప్రతి సంవత్సరం డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినం పాటిస్తున్నారన్నారు. ఈ సంవత్సరం ఈక్వలైజ్ అనే థీమ్‌ను యుఎన్ ఎఐడిఎస్ ప్రకటించిందన్నారు. ఈ కార్యకలాపాల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, అంతర్జాతీయ మరియు జాతీయ సంస్థలు, స్థానిక ఎన్‌జివోలు భాగస్వాములు అవుతారన్నారు. సాధారణ జనాభాలో హెచ్ఐవీ పాజిటివిటీ 6.74 శాతం (2010-11) నుండి 0.87 శాతం (2022-23)కి తగ్గిందన్నారు.

అలాగే గర్భిణీలలో హెచ్ఐవీ పాజి టివిటీ 0.46 శాతం (2010-11) నుండి 0.05 శాతం (2022-23)కి తగ్గిందన్నారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ 1992 నుండి వివిద ఫేసులలో అనేక కార్యక్రమాలు చెపట్టి హెచ్ఐవీ పరీక్ష కేంద్రాలను, ఎఆర్‌టి మందులు ప్రాథమిక ఆరోగ్య స్థాయి వరకు అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. అదేవిధంగా ఎక్కువమందులు ఇచ్చే స్థాయి నుండి ఒక్క మాత్ర తీసుకునే విధంగా అతి తక్కువ కాలంలో శరీరంలో వైరస్ స్థాయిని తగ్గించేటట్లు చేస్తుందన్నారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారు ఎలాంటి వివక్షకు గురికాకుండా ఉండేందుకు హెచ్ఐవీ, ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ యాక్ట్-2017 తీసుకురావడం జరిగిందన్నారు. 2021-2026 యుఎన్ఎఐడిఎస్ లక్ష్యం 95-95-95లో భాగంగా హెచ్ఐవీ పాజిటివీతో ఉన్న వారిలో 95 శాతం మందికి వారి స్థితి వారికి తెలియాలని, ఈ 95 శాతం మంది ఏఆర్‌టి మందులు తీసుకుంటూ ఉండాలని, వీరిలో 95 శాతము మందికి వైరస్ అణిచివేయబడిన స్థితికి చేరాలని నిర్ణయము తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో 113 రక్తనిల్వ కేంద్రాలు, 185 రక్త నిధి కేంద్రాలతో అనుసంధానమై రక్త సేకరణ మరియు సరఫరా జరుగుతుందన్నారు. స్వచ్ఛంద రక్త దాన శిబిరాలు ఏర్పరిచి అక్కడ నుండి బ్లడ్ బ్యాంక్స్‌కు రక్తం తీసుకురావడం కొరకు 13 రక్త సేకరణ మరియు రవాణావ్యానులు పనిచేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 2,09,888 హెచ్ఐవీ వ్యాధి గ్రస్తులు చికిత్స పొందుతున్నారన్నారు. హెచ్ఐవీ పట్ల వివ క్షను తొలగించి యువతీ, యువకులలో అవగాహన కల్పించడం కోసం సేఫ్ లైఫ్ (సురక్షితమైన జీవితం) ప్రచార కార్యక్రమాన్ని అన్ని విద్యా సంస్థలలో ప్రారభించడం జరిగిందని ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.యస్.నవీన్ కుమార్ ప్రకటనలో తెలిపారు.

# ఇడబ్ల్యుఎస్‌పై తీర్పును పునఃసమీక్షించాలి

## బిసిల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు

**విజయవాడ.నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీం కోర్టు ధర్మాసనం ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లపై చెప్పిన తీర్పును పునఃసమీక్షించాలని ఎపి బీసీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు కోరారు.ఈ విషయంలో బిజెపి నాయకులు వ్యవహార సరళి బాగోలేదన్నారు.వారు తీర్పును స్వాగతించడం సరికాదన్నారు.హిందుత్వం గురించి మాట్లాడే బిజెపికి బిసిల సంక్షేమం విషయంలో ఏ నాడు చిత్తశుద్ధి లేదన్నారు.దీర్ఘకాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్‌కు బిసిపట్ల చిత్తశుద్ధి లేదన్నారు. సుప్రీం తీర్పు నేపథ్యంలో డిసెంబరు1వ తేదిన విజయవాడ అలంకార్ కాంప్లెక్స్‌లోని సమావేశ ప్రాంగణంలో రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. అన్ని రాజకీయపార్టీలు, సామాజిక సంఘాలకు చెందిన బిసి నేతలు ఈ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. మేథావులు,విశ్రాంత న్యాయమూర్తులు.విశ్రాంత ఐఎఎస్‌లు పాల్గొంటారని తెలిపారు.

# పోలవరం ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు ఇవ్వాలి

## డాక్టర్ శ్యామ్‌పాల్ కొలకలూరి

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు ఇవ్వాలని,ఈ విషయంలో కేంద్రం ఎటువంటి అభ్యంతరాలు పెట్టకూడదని జాతీయ క్రైస్తవ మండలి(ఎన్‌సిసి) వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యామ్‌పాల్ కొలకలూరి డిమాండ్ చేసారు.ప్రాజెక్టులు అభివృద్ధికి సూచికలు అన్నారు.విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై ఆశించిన స్థాయిలో ఆసక్తిని కన్పర్చడం లేదన్నారు.అదే తరహాలో ఏపీకి జీవనాడి పోలవరం ప్రాజెక్ట్టుకు సవరించిన అంచనాలకు అనుగుణంగా నిధులు ఇవ్వాలన్నారు.ఈ ప్రాజెక్టును నిర్మాణానికి సంబంధించి కేంద్రప్రభుత్వం ఎప్పటికప్పుడు నివేదికల పేరిట నిధుల విడుదల విషయంలో జాప్యం చేస్తోందన్నారు.నిర్మాణ పనులకు అవసరమైన అడ్‌హాక్ నిధులను విడుదల చేయడంలో మళ్లీ నిబంధనలు, నివేదికలు ఎందుకన్నారు.ఈ విషయమై ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాసినట్లు తెలిపారు.ఏపీ ప్రభుత్వం క్రైస్తవాలయాల అభివృద్ధికి,స్మశాన వాటికల నిర్మాణానికి రూ.152కోట్లు నిధులను కేటాయించడాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు తప్పుపట్టడం సరికాదన్నారు. వీర్రాజు క్రైస్తవులు హిందు సమాజంలో అంతర్భాగంగా ఉన్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు.

ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరుడు హిందువన్నారు.ఎంపీ ల్యాడ్స్ అభివృద్ధి నిధులు కేటాయింపుకు మతాలను ఆపాదించడం సరికాద న్నారు. రాజకీయాంశాల్లో తరచు క్రైస్తవుల ప్రస్తావన సరికాదన్నారు. సామాజిక అంశాలపై ఎన్‌సీసీ పరంగా స్పందిస్తామన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అనుసరించి ప్రశ్నించడం మతాలకు, సామాజిక వర్గాలకు ఆపాదించడం సరికాదన్నారు, పోలవరంతో సహా ఏపీకి ప్రత్యేక హక్కును కల్పిం చాలన్నారు.

1-12Pg4 :Layout 1 12/1/22 12:12 AM Page 1



వార్త

అవినీతి అనేది ఊబి వంటిది.
అంటుకుంటే వదలదు.
-కార్లైల్

# పశుప్రవృత్తికి పగ్గాలేవి?

భారతదేశం సంస్కృతీ,సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటాము. దానికి సమాజంలో పూజ్యనీయులైన మహిళల ధన,ప్రాణ,మాన రక్షణ విషయంలో చెప్పుకోదగిన గౌరవమర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. చట్టసభల్లో మహిళాబిల్లును ఏనాడో అటకెక్కించారు. దేశంలో రానురాను మహిళా రక్షణ విషయంలో విఫలమవుతున్నామేమోననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. చట్టం తనపని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నారో అలాగే మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగే కొద్దీ, విజ్ఞానం ఆర్జించే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. సంస్కారం, సభ్యతలు మరింత పెరగాలి. మంచిఏదో, చెడు ఏదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. మహిళలపై పెరుగుతున్న వేధింపులు, అత్యాచార సంఘటనలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. మొన్న హైదరాబాద్ నడిబొడ్డులో జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఒక యువతిపై సామూహిక మానభంగం జరిగిన దారుణ సంఘటన మరిచిపోకముందే తాజాగా నిన్న నగరశివారులో పదోతరగతి చదువుతున్న బాలికపై అదే పాఠశాలలోని తోటి నలుగురు విద్యార్థులు సామూహికంగా అత్యాచారానికి పాల్పడిన సంఘటన విస్తుగొల్పిస్తున్నది. ముఖ్యంగా నిత్యం స్మార్ట్‌ఫోన్‌లలో అశ్లీల చిత్రాలు చూడడం అలవాటు చేసుకున్న ఆ నలుగురు మైనర్లు తమతో చదివే ఒక బాలికపై కన్నేసి మొన్న ఆగస్టు పదిహేడో తేదీన ఆమె ఇంటికి వెళ్లి ఎవరూ లేని సమయంలో ఆ బాలికను భయపెట్టి, బెదిరించి సామూహిక అత్యాచారానికి తెగబడ్డారు. ఈ దురాఘాతాన్ని అంతా వారిలో ఒకరు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. ఈ సంఘటన గూర్చి ఏమాత్రం బయటకుచెప్పినా సెల్‌ఫోన్‌లో తీసిన వీడియో బయటపుఎడతామని బెదిరించడంతో ఆ బాలిక పెదవి విప్పలేకపోయింది. ఈ వీడియోను చూపి బెదిరిస్తూ మళ్లీ ఒకటి, రెండుసార్లు అత్యాచారానికి పాల్పడ్డారు. వరుస దారుణాలు తట్టుకోలేకపోయిన ఆ బాలిక తనపై జరిగిన ఈ ఆకృత్యాలను తల్లిదండ్రులకు వివరించింది. అయితే కొందరు పెద్దలు దీనిని రాజీచేసేందుకు ప్రయత్నాలు చేసినట్లు కూడా ఆరోపణలు వస్తున్నాయి. ఆ వీడియో బయటికి రావడంతో తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఫోక్సో చట్టంతోపాటు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు. ఇటీవల చిన్న వయ సులోనే నేరాలబాట పడుతున్న యువకుల సంఖ్య రాను రాను పెరిగిపోతున్నది.మొన్న వికారాబాద్ జిల్లా పుదూరు మండలానికి చెందిన ఒక బాలిక తన కోరిక తీర్చేందుకు అంగీకరించలేదనే కోపంతో చెట్టుకేసి కొట్టి అపస్మారకస్థితి లోకి చేరుకున్నాక అత్యాచారం చేసి చంపేశాడు ఇరవైఏళ్ల యువకుడు. అంతకుముందు రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో పదిహేడేళ్ల మైనర్ యువకుడు అదే వయసులో ఉన్న ఒక బాలికపై అత్యాచారం చేశాడు. దేశవ్యాప్తంగా పరిశీలించినా ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. జాతీయ నేరగణాంకాల సంస్థ (ఎన్ఎస్ఆర్‌బి) గణాంకాల ప్రకారం 2020లో తెలంగాణ రాష్ట్రంలోనే దాదాపు 1266 మంది వివిధనేరాల్లో అరెస్టు అయ్యారు. ముఖ్యంగా మద్యం, డ్రగ్స్, అశ్లీల చిత్రాలు ఇవన్నీ లేతవయసులోని పిల్లలను నేరాలబాట పట్టిస్తున్నాయి. తెలిసీతెలియని వయసులో యువతలో పెరిగిపోతున్న విశృంఖలత్వం ఫలితంగా ఘోరాలు పెరిగిపోతున్నాయి. మద్యం, డ్రగ్స్‌కు అలవాటుపడ్డ వారు ఆ మత్తులో హత్యలు, అత్యాచారాలకు పాల్పడడం సాధారణమైపోయింది. దీనికితోడు అంతర్జాలం సదుపాయం అందుబాటులో ఉండడం, స్మార్ట్‌ఫోన్లు తోడుకావడంతో అశ్లీల చిత్రాలకు అతుక్కుపోతున్నారు. ఇవన్నీ కలిపి నేరాలవైపు నడిపిస్తున్నాయి. ఇక దారుణా లకు గురైన బాలికలు కొందరు బయటకు చెప్పుకోలేక తమలోతాము కుమిలికుమిలి ఆత్మహత్యల వైపు మొగ్గు చూపుతున్నారు.తాజాగా హైదరాబాద్‌లో జరిగిన దారుణ సంఘటన కూడా నిందితులు తమ సెల్‌ఫోన్‌లో తీసిన వీడియో బయటపెట్టడంతోనే వెలుగుచూసింది. చాలా కేసులు పోలీసులకు, పోలీసు రికార్డులకు ఎక్కడం లేదు. ఏయువతీ తాను వేధింపులకు గురవుతున్నానని, లేక ఇలా మోసపోయానని పోలీసు స్టేషన్ మెట్లెక్కి ఫిర్యాదు చేయడానికి సాహసించడంలేదు. పోలీసులు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పడం, సాక్ష్యాలతో రుజువు చేయడం సాధ్యమయ్యేపనికాదు. ఒకవేళ అన్నీ సమకూర్చినా తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం బాధితుల్లో లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే పోలీసులను ఆశ్రయిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన షీటీమ్స్ కొంతమేరకు ఫలితాలు సాధిస్తున్నాయి. కానీ అవి కేవలం నగరాలకే పరిమితమవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. నిర్భయ చట్టంతో వీటిని కొంతవరకైనా నియంత్రించవచ్చునని ఆశించారు. కానీ అది నిరాశే అయింది. ఆ తర్వాత కూడా ఈ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు చట్టాలు చేసి చేతులు దులుపుకోకుండా త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి. అప్పుడే ఈ పశుప్రవృత్తికి కొంతవరకైనా పగ్గాలు వేయగలుగుతాం. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భారతావనిలో మహిళల భద్రత ప్రశ్నార్థకమే అవుతుంది. ఇదిదేశానికి ఏమాత్రం క్షేమంకాదు.

> అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.
>
> జార్జి ఆర్వెల్



> రాజకీయవేత్తలు ఎక్కడైనా ఒక్కటే. నదులు లేని చోట వంతెనలు నిర్మిస్తామని హామీ ఇస్తారు.
>
> నికిటా కృశ్చేవ్



## ప్రజావాక్కు



### గొత్తి కోయల వాక్కులు కాపాడాలి

భద్రాద్రిజిల్లా బెండాలపాడు అడవుల్లోని గొత్తికోయలకు చెందిన 40 కుటుంబాలను అడవి ఖాళీచేసి వెళ్లాలని అటవీ అధికారులు నోటీసులు ఇవ్వడం సరికాదు. ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చి ఎర్రబోడులో దశాబ్దాలుగా అడవిని నమ్ముకొని బతుకుతున్న 200 మంది పట్ల నిర్బంధంగా వ్యవహరించడం బాధాకరం. అటవీరేంజర్ శ్రీనివాసరావును వారే హత్య చేశారన్న ఆరోపణలున్నాయి. దానిపైపోలీసులు దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి. అంతేకానీ వాళ్లని అటవీ నుంచి వెళ్లిపోవాలనడం దేశంలోపౌరులు ఎక్కడైనా జీవించవచ్చని రాజ్యాంగం కల్పించినహక్కును హరించడమే.అంతేగాక గ్రామనుంచి గుత్తికోయలను బహిష్కరించాలని తీర్మానించిన తీరు స్థానికుల్లోని కక్షపూరిత పక్షవాతాన్ని తెలియచేస్తోంది. ఈ విషయంలో వారిపై చట్టం,న్యాయపరంగా చర్యలుతీసుకోవాలి. రాజ్యాంగానికి లోబడి ప్రభుత్వం, అధికారులు నడుచుకోవాలి. తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించి ప్రజాస్వామ్యాన్ని ధర్మాన్ని కాపాడాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### టీచర్లు బోధనకే పరిమితం

ఎపిలో ఉపాధ్యాయులను ఇకనుంచి విద్యేతర కార్యక్రమాల విధుల నుంచి మినహాయించి బోధనకే పరిమితం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రఉచిత, నిర్బంధ విద్యాహక్కు 2010చట్టాన్ని సవరిస్తూ ఈ మేరకు ఉత్తర్వు 185తో పాటుగెజిట్ ప్రకటన వెలువరించారు. ఈనిర్ణయం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బోధనాభ్యసన ప్రక్రియ, విద్యాసంబంధిత కార్యక్రమాలు సమగ్రంగా కొనసాగి,విద్యాప్రమాణాలు పెరుగుదలకు దోహదపడనుంది. ఉన్నత చదువులు చదివి వృత్తిలో ప్రవేశించిన ఉపాధ్యాయుల్లో పాఠశాలల్లో అమలు పరుస్తున్న బోధనేతర కార్యక్రమాలను చూసి తమను పాఠాలు చెప్పనీయడం లేదనే బాధఉంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### కార్యాలయాల నిర్మాణం చేపట్టాలి!

రాష్ట్రరాజధాని అమరావతిలోగతప్రభుత్వం కేంద్రప్రభుత్వ కార్యాలయాలకు, సంస్థలకు జాతీయ బ్యాంకులకు ఆయా కార్యాలయాల నిర్మాణానికి వారుకోరిన భూమిని కేటాయించడంజరిగింది. కేటాయింపులు జరిగి అయిదు సంవత్సరాలుగడిచినా ఆ సంస్థలు నిర్మాణాలు చేపట్టకపోవడం పాలకులబాధ్యతారాహిత్యానికి అద్దంపడుతున్నది. ప్రధాని శంకుస్థాపన చేసిన రాజధానిలో పూర్తికాని అన్ని నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ధర్మకర్తలా? అధర్మకర్తలా?

తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతే రాజధానిగా ఉంటుందని మరింత శరవేగంగా అభివృద్ధి చేస్తామని వైకాపా నేతలు ఎన్నికలకుముందు చట్టసభల్లోనూ బహిరంగ వేదికలపై నుంచి నమ్మబలికారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని పాడుబెట్టి మూడు రాజధానులంటూ వికృత విన్యాసాలు మొదలెట్టారు. చట్టసభల్లో ఒకరకంగా, న్యాయస్థానాలకు మరో రకమైన భిన్నవాదనలు వినిపిస్తారు. చట్టసభల్లో చేసిన తీర్మానాలనువెనక్కి తీసుకుని న్యాయస్థానాలకు తప్పుడు సంకేతాలు ఇస్తారు. మూడున్నర సంవత్సరాలుగా ఖరీదైన న్యాయవాదులను నియమించుకొని రాజధానుల సమస్యను మరింత జటిలం చేశారు. ప్రజాధనం పూర్తిగా దుర్వినియోగం చేశారు. ప్రతిఅంశానికి వక్రభాష్యాలు చెప్పడం వికేంద్రీకరణ పేరుతో న్యాయస్థానాల చుట్టూ పాలనను కేంద్రీకృతం చేశారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### జోనల్ కార్యాలయాల ఏర్పాటు ఎప్పుడు?

రాష్ట్రంలోని కోస్తా ప్రాంతం ప్రజలసౌలభ్యం కొరకు విజయవాడ,విశాఖపట్నంలో లోకాయుక్తజోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి సంవత్సరం కాలం గడిచిపోయింది. అయినా ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి స్పందన లేదు.లోకాయుక్త కోరినలోకాయుక్త జోనల్ కార్యాలయాలనే ఏర్పాటు చేయలేని పాలకులు మూడు రాజధానులనిర్మిస్తారా?మూడురాజధానులు, పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను ఎందుకు విజయవాడ, విశాఖలో ఏర్పాటు చేయలేకపోయారో ప్రజలకుచెప్పాలి. రాష్ట్రఆర్థిక పరిస్థితి కూడా బేషుగ్గా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ఇంకా ఆలస్యం చేస్తే ముఖ్యమంత్రి విశ్వసనీయత మరింత తగ్గే ప్రమాదంఉంది.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ర్యాగింగ్ భూతాన్ని తరిమివేయాలి

సీనియర్ల వేధింపులు తట్టుకోలేక అస్సాంలోని డిబ్రూగఢ్ యూనివర్సిటీలో ఒకవిద్యార్థి ఆత్మహత్యచేసుకోవడం విచారకరం. అడపాదడపా ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి.భవిష్యత్తును గూర్చిఎన్నో కలలుగనే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇలాంటి సంఘటనల వల్ల తీవ్ర మనోవేదనకు గురవుతారు.ర్యాగింగ్‌కు పాల్పడేసీనియర్ విద్యార్థుల భవిష్యత్తు, ర్యాగింగ్‌కు బలి అయ్యే జూనియర్ విద్యార్థుల జీవితాలు నాశనమవుతాయి.

-రాచమడుగు శ్రీనివాసులు, అనంతపురంజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# స్వదేశీ విద్య ద్వారా 'భారతీయత'

**ఇంతపెద్ద దేశాన్ని చెరబట్టిన తెల్లదొరలు, ఇక్కడి విద్యావిధానాన్ని తమ మనుగడకు అనువుగా మార్చేశారు. ఫలితంగా మనది కాని ఆంగ్లం,ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసేందుకు మాత్రమే అనువైన బోధనా విధానాలు బడులను ఆక్రమించాయి. ఈ చట్రంలో ఇరుక్కున్న స్వదేశీవిద్య శతాబ్దాల పోరా టంతో దాస్యశృంఖలాలను తెంచుకుని స్వతంత్ర ప్రస్థానం ఆరం భించింది.ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని కొనసాగుతుంది. ఆధు నిక విద్యావిధానంలో కేవలం ప్రతిభకే ప్రాధాన్యం, వ్యక్తి, వ్యక్తి త్వంతో నిమిత్తం లేకుండాపోయింది. గురువులు, తల్లిదండ్రులు కూడా పరోక్షంగా దీనినే ప్రోత్సహిస్తున్నారు. అందుకే రక్షక భటుడు అవుతాడు కాని విలువలు ఉండవు. న్యాయవాది అవుతాడు న్యాయం కోసం పోరాడరు. వ్యాపారి అవుతాడు కాని వినియోగదారుడి గురించి ఆలోచించరు. ధనార్జనే అందరికీ ప్రధానంగా మారిపోతుంది. నూతన విద్యావిధానం ద్వారానైనా భారతీయతకు ప్రాధాన్యం వస్తుందని ఆశిద్దాం.**

పిన్నింటి బాలాజీరావు

భారత్ ఒకప్పుడు ప్రపంచ దేశాలకు విద్యాధామం. గణితం, ఖగోళం, ఆయుర్వేదం, తత్వం వంటి శాస్త్రాలకు కేంద్ర బిందువు. చైనా, ఇండోనేషియా, కొరియా, జపాన్, పర్షియా (ఇరాన్) మయన్మార్ (బర్మా), టర్కీ (తుర్కియే) తదితర దేశాల విద్యార్థుల కలలకు గమ్యస్థానం. వేల సంవత్సరాలు పరాయి పాలనకు చిక్కి ఈ వైభవం చరిత్రగా మిగిలిపోయింది. ప్రాచీన భారతీయ విద్యావిధానంలో ముఖ్యమైనవి ప్రకృతి, జీవరాశులు, సంఘం, కుటుంబవ్యవస్థ, మానవ సంబంధాలు. భారతీయులు ఎన్ని పరిశోధనలు చేసినా ఏ ఆచారాలు, సంస్కృతులు సంప్రదాయాలు పాటించినా ఇవి ముఖ్య భూమికగా ఉండేవి. వాటి మనుగడకు ప్రమాదం కలిగించేవి ఏవి అమలు చేసేవారు కాదు. క్రీస్తు పూర్వమే ప్రపంచ ఖ్యాతి పొందిన విశ్వ విద్యాలయాలు భారతదేశంలో ఉన్నాయి. పాశ్చాత్యులు కేవలం వ్యాపార దృక్పథంతోనే విదేశాలలోకి కాలు పెట్టారు. పాశ్చాత్య ప్రభావం వల్ల ప్రకృతి, జీవరాశులు, సంఘం, కుటుంబ వ్యవస్థ, మానవ సంబంధాల మీద గట్టి దెబ్బ తగిలిందని చెప్పొచ్చు. పాశ్చాత్య విజ్ఞానం మనిషిని సంఘ జీవనం నుంచి వెలివేసింది. మనిషి మానసికంగా, శారీరకంగా శక్తిని, మానవ సంబంధాలని కోల్పోతున్నాడు. భారతదేశ జీవన విధానానికి ఆయువుపట్టు కుటుంబ వ్యవస్థ, విద్యా విధానం. విద్యా విధానంలో మార్పు కుటుంబ వ్యవస్థ మీద పడి దాని ప్రభావం సమాజంపైన, దాని ప్రభావం ప్రకృతి పైనా పడుతుంది. భారతదేశ నాగరికత అతి ప్రాచీనమైనది. గణితం, ఖగోళశాస్త్రం, రత్నశాస్త్రం, పరిపాలన కళలు, జీవశాస్త్రం, న్యాయశాస్త్రం వంటి అనేక వాటిలో ఎంతో అభివృద్ధి చెందారు.భారతదేశంలో ఈ విజ్ఞానాన్నంతా నిగూఢంగా ఉంచి ఆచారాలు, సంప్రదాయాలలో నిక్షిప్తం చేసి అందరు ఆచరించేలా ప్రచారంచేశారు. భారతదేశ విద్యావిధానం పూర్వం గురు శిష్యుల పరంపరగా ఉండేది.ఆశ్రమ ధర్మాలలో మొదటిదైన బ్రహ్మచర్యం తీసుకొని శిష్యుడు గురువు సేవచేస్తూ విద్య అభ్యసించేవాడు. ఇవి విలువలతో కూడిన విద్య ఉండేది. శాంతి, సహనం, సత్ప్రవర్తన లాంటివి విద్యాభ్యాసంలో అంతర్భాగంగా ఉంటాయి. అన్ని విద్యలు అందరికి పూర్తిగా అందించేవారు కాదు. ప్రతిభని బట్టి మాత్రమే కాకుండా వారి వ్యక్తిత్వానికి మొదటి ప్రాధాన్యత ఉండేది. శిష్యుడు గురు సేవ చేస్తూ విద్యనభ్యసించేవాడు. దీని వలన వారిలో సేవా దృక్పథం ఏర్పడుతుంది. విద్య పూర్తిగా ఉచితంగా చెప్పేవారు. విద్యాభ్యాసం అనంతరం మాత్రమే గురు దక్షిణ ఇచ్చేవారు. ఉదా. భారతంలో అర్జునుడు అందరికి తెలుసు. తన గురువైన ద్రోణాచార్యుడు బ్రహ్మాస్త్ర ప్రయోగం తన సొంత కుమారుడైన అశ్వత్థామకు కాకుండా అర్జునుడికి మాత్రమేనేర్పాడు. అశ్వత్థామ ఎన్నిసార్లు తండ్రి వెంటపడ్డా నేర్పలేదు.దానికి కారణం అశ్వత్థామకు ప్రతిభ లేకపోవడం కాదు. తను చాలా ఆవేశపరుడు. ఆవేశపరుడు విచక్షణ కోల్పోతాడు. దానివల్ల తన విద్యని దుర్వినియోగం చేస్తాడు అందుకని నేర్పలేదు. ఏకలవ్యుడి విషయంలో కూడా ఇదే విషయం అర్థం అవుతుంది. శతాబ్దాలుగా సంస్కృత విద్యకు దూరమయ్యాం. సంస్కృత భాషలో ఉన్న ఉపనిషత్తులు,



భగవద్గీత, ఇతిహాసాలను చదువుకోకుండా వదిలేశాం. ఫలితంగా భారతీయ ధర్మానికి దూరమయ్యాం. భగవద్గీతలో ఎన్నో ఆధునిక విషయాలున్నాయి. అంతెందుకు మన సుమతీశతకం, వేమన శతకాల్లో ఎన్నో అద్భుతసత్యాలు దాగి ఉన్నాయి. పూర్వం పెద్దవారు పిల్లలకు ఈ శతకాల్నంటినీ చెప్పేవారు. ఇతిహాసాలను కథలుగానైనా చెప్పేవారు.ప్రతిఇంట్లో భగవద్గీత నిత్యపారాయణ గ్రంథంగా ఉండేది. ఈ కాలం వారిని శతకాలు చదవమన్నా, రామాయణ, భారతాలు చదవమన్నా ఇదేం చాదస్తం!అంటారు. సంస్కృత భాష విషయానికి వస్తే పూర్వం సంస్కృత భాష ఆసేతు హిమాచలం అనుసంధాన భాషగా ఉండేది. 17వ శతాబ్దం వరకు సంస్కృతమే వ్యావహారిక భాషగా ఉండేది. ఫలితంగా సంస్కృత భాషలో అపారమైన సాహితీ సంపద సృష్టిజరిగింది.ఆంగ్లేయులరాకతో సంస్కృత భాషకు దూరమయ్యాం. కాలక్రమంలో భారతదేశానికి వచ్చిన ఎందరో ఇతర ఖండాలవారికి భారతదేశ సంస్కృతీ సంప్రదాయాలు అనాగరికంగా అనిపించాయి. ఎందుకంటే వాటి ప్రాముఖ్యం కాని వాటిలో ఉన్న అర్థంకాని వారికి తెలియనివి. ఉదాహరణకు ఇక్కడి ప్రజలు నుదుటిన తిలకం ధరిస్తారు. అలాగే ఆడవారు కాళ్లకు రాసుకునే పసుపు, ఇవి ఏమీ వారికి తెలియని విద్యలు. ఈ ప్రపంచంలో ఇలాంటివి మరి ఎక్కడా జరగనివి ఇక్కడ జరుగుతాయి. మహమ్మదీయులు, ఆంగ్లేయులు సుదీర్ఘకాలంపాటు మనల్ని పాలించడం భారతీయ విద్యావ్యవస్థ కుంటుపడడానికి ప్రధాన కారణం. కాగా భారతీయ విద్యా పరిరక్షణకు ఒక వ్యవస్థ అంటూ ఏదీ లేకపోవడం మరో ప్రధాన కారణం. భారతీయుల బలం వారి సనాతనధర్మం. అందుకే మన ధార్మిక, సాంస్కృతిక మూలాల్ని దెబ్బతీయడం ప్రారంభించారు ఆంగ్లేయులు. అనంతమైన మన సాహితీ సంపద చూసి వాళ్ల కళ్లుచెదిరిపోయాయి. ఆ విజ్ఞాన భాండాగారాలే ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా భారతదేశాన్ని సమున్నతంగా ఉంచుతున్నాయి. భారతీయ ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని, ఆ సంపదను వారికి దూరంచేస్తే తప్ప వారు బలహీనపడరని భావించారు.వ్యూహాత్మకంగా అన్నివైపులనుంచి మనసంస్కృతి, సాహిత్యం, ధర్మం మీద దెబ్బకొట్టడం ప్రారంభించారు. ఇన్ని దెబ్బలు తిన్నవారు మరో దేశమైతే ఏనాడో కుప్పకూలిపోయేది. బలమైన సనాతన ధర్మం పునాదుల మీద నిర్మితమైంది. కాబట్టి భారతీయ సమాజం ఆ దాడుల్ని తట్టుకుని నిలబడగలిగింది. బ్రిటిష్ పాలన ఆరంభమయ్యే వరకూ మనదైన విద్యావ్యవస్థ సలక్షణంగా కొనసాగింది.ఇంతపెద్ద దేశాన్ని చెరబట్టిన తెల్లదొరలు, ఇక్కడి విద్యావిధానాన్ని తమ మనుగడకు అనువుగా మార్చేశారు. ఫలితంగా మనది కాని ఆంగ్లం,ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసేందుకు మాత్రమే అనువైన బోధనా విధానాలు బడులను ఆక్రమించాయి. ఈ చట్రంలో ఇరుక్కున్న స్వదేశీవిద్య శతాబ్దాల పోరాటంతో దాస్యశృంఖలాలను తెంచుకుని స్వతంత్ర ప్రస్థానం ఆరంభించింది.ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని కొనసాగుతుంది. ఆధునిక విద్యావిధానంలో కేవలం ప్రతిభకే ప్రాధాన్యం, వ్యక్తి, వ్యక్తిత్వంతో నిమిత్తం లేకుండాపోయింది. గురువులు, తల్లిదండ్రులు కూడా పరోక్షంగా దీనినే ప్రోత్సహిస్తున్నారు. అందుకే రక్షక భటుడు అవుతాడు కాని విలువలు ఉండవు. న్యాయవాది అవుతాడు న్యాయం కోసం పోరాడరు. వ్యాపారి అవుతాడు కాని వినియోగదారుడి గురించి ఆలోచించరు. ధనార్జనే అందరికీ ప్రధానంగా మారిపోతుంది. నూతన విద్యావిధానం ద్వారానైనా భారతీయతకు ప్రాధాన్యం వస్తుందని ఆశిద్దాం. ●

# ఎయిడ్స్ గురించి అవగాహన అవసరం

రామకిష్టయ్య సంగన భట్ల

మానవాళి మనుగడకు పెను సవాలుగా మారిన ఎయిడ్స్ గురించి ఎన్నో అపోహలు, అనుమానాలు, భయాలు చోటు చేసుకుంటున్నాయి. హెచ్ఐవి ఇప్పటికీ చాలా దేశాలను వణికిస్తోంది. దీనిబారిన కోట్లాది మందిపడగా, తద్వారా లక్షల మంది హెచ్ఐవి సంబంధిత వ్యాధుల కారణంగా చనిపోయారు. డిసెంబర్ 1, ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఎయిడ్స్ గురించి తెలుసుకొని సందేహ నివృత్తి చేసుకోవాలి. సంభోగాల వల్ల ముఖ్యంగా ఒకరి కంటే ఎక్కువ మందితో సంభోగంలో పాల్గొనడం వల్ల, రక్తమార్పిడి వల్ల, తల్లి నుండి బిడ్డకు, కలుషిత సిరంజిలవల్ల, ఎయిడ్స్ అనేవ్యాధి సంక్రమిస్తుంది.ముందు ఈ వ్యాధిని ప్రాణాంతక వ్యాధిగా పరిగణించేవారు. కాని శక్తివంతమైన మందులు, ఎయిడ్స్ వల్ల వచ్చే రుగ్మతలను నయం చేసేవి ఉన్నందున ఇప్పుడు ఈ వ్యాధిని మధుమేహం, హైపర్ టెన్షన్ (రక్తపోటు) లాంటి వ్యాధుల లాగే ఈ వ్యాధిని కూడా దీర్ఘకాలికంగా నియంత్రించడానికి వీలు కలిగే వ్యాధిగా వ్యవహరిస్తున్నారు. ఇది హెచ్.ఐ.వి (హ్యూమన్ ఇమ్యునో డెఫిసియెన్సీ వైరస్) అను వైరస్ వలన వస్తుంది. ఎయిడ్స్ అనేది ఎక్వైర్డ్ ఇమ్యూన్ డెఫిసియన్సీ సిండ్రోంకు పొట్టిపేరు. శరీరంలో రోగ నిరోధక శక్తి బాహ్యకారణాలవల్ల తగ్గడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయి.హెచ్ఐవి వైరస్ మనుషులకు మాత్రమేసోకుతుంది. హెచ్ఐవి వైరస్ మనుషులలో చేరిన వెంటనే రోగనిరోధక శక్తిని దెబ్బతీస్తుంది. తద్వారా వ్యాధిగ్రస్తులు జలుబు తదితర అంటు రోగాలబారిన త్వరగా పడతారు. అంతేకాక వ్యాధి నిరోధకత తగ్గిన కొద్దీ ఎయిడ్స్ ఆహ్వానిత వ్యాధులు రావడం మొదలు పెడతాయి. మనుషులలో సహజంగా రోగనిరోధక శక్తి ఎన్నో రోగాలను అడ్డుకుంటుంది. ఆ నిరోధక శక్తి నశించినప్పుడు రుగ్మతలు శరీరంలోకి చేరుకుంటాయి. ఎయిడ్స్ కలిగించే రుగ్మతలు సాధారణంగా,ఆరోగ్యవంతులెవరికీ రావు. జ్వరం, నోటి పూత, చర్మవ్యాధులు, నీరసం, నీళ్లవిరేచనాలు, ఆకలి తగ్గిపోవుట,అలసట, పదిశాతం బరువుని కోల్పోవడం, గ్రంథుల వాపు, మొదలగునవి హెచ్ఐవి వ్యాధి ప్రధాన లక్షణాలు.కేవలం అపోహ కారణంగానే చాలా ఏళ్లపాటు హెచ్ఐవి బాధితులపై వివక్ష చూపారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో అవగాహన కార్యక్ర



మాలు నిర్వహించినప్పటికీ 2016 యూకెలో నిర్వహించిన ఓ సర్వే ప్రకారం 20 శాతం మంది ప్రజలు లాలాజలం ద్వారా లేదా ఒకరి నొకరు తాకడం ద్వారా హెచ్ఐవి సోకుతుందని నమ్ముతున్నట్లు తేలింది.కానీ తాకడం వల్లనో, కన్నీళ్లు, చెమట, లాలాజలం,మూత్రం ద్వారానో హెచ్ఐవి సోకదు. ఒకే గాలిని పీల్చడం ద్వారా, కరచాలనంల ద్వారా, ఒకే కంచంలో తినడం ద్వారా, ఒకే షవర్ కింద స్నానం చేయడం ద్వారా, వ్యక్తిగత వస్తువులను పంచుకోవడం ద్వారా, జిమ్‌లో ఒకే పరికరాలు వాడడంద్వారా, టాయిలెట్ సీటు, డోర్ హ్యాండిళ్లను ముట్టకోవడం ద్వారా హెచ్ఐవి సోకదు. హెచ్ఐవి శరీర ద్రవాల ద్వారా అంటేరక్తం, వీర్యం, తల్లిపాల ద్వారా వ్యాపిస్తుంది. కేవలం హెచ్ఐవి సోకిన వారిలోనే ఎయిడ్స్ ఉందని గుర్తించడానికి సాధ్యపడుతుంది. ఆ వైరస్ లేకపోతే, ఎయిడ్స్‌ను గుర్తించడానికి వీలుకాదు. సంప్రదాయ వైద్యం ద్వారా హెచ్ఐవి నయం కావడం అనేది అపోహమాత్రమే. హెచ్ఐవి రక్తంద్వారా వ్యాపించినప్పటికీ దోమల ద్వారా లేదా రక్తాన్ని పీల్చే పురుగుల ద్వారా అది సంక్రమించదు. దానికి కారణం దోమలు కుట్టినప్పుడు అవి రక్తాన్ని పీలుస్తాయి తప్ప విడుదల చేయవు. హెచ్ఐవి వైరస్ కొద్దిసేపు మాత్రమే వాటిలోపల జీవించగలుగుతుంది. అందుకే దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ దాని వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం హెచ్ఐవి ఉన్న ప్రతి నలుగురిలో ఒకరికి తమకు హెచ్ఐవి సోకినట్లు తెలీదు. దాంతో ఇతరులకు కూడా అది వ్యాపించే అవకాశాలు చాలా ఎక్కువ.ఎలాంటి హెచ్ఐవి లక్షణాలు బయటపడకుండానే ఓ మనిషి 10-15 ఏళ్లు జీవించే అవకాశం ఉంది. జ్వరం, తలనొప్పి, గొంతులో పుళ్లు లాంటి లక్షణాలు వైరస్ సోకిన తొలి వారంలో కనిపించొచ్చు. ఇన్ఫెక్షన్ రోగనిరోధక శక్తిని తగ్గించే కొద్దీ ఇతర లక్షణాలు బయటపడతాయి. సరైన చికిత్స లేకపోతే అది టిబి,క్రిప్టోకాకల్ మెనింజైటిస్, కేన్సర్లకు కూడా దారితీయవచ్చు. తమకు హెచ్ఐవి ఉన్న విషయం తెలుసుకొని సరైనచికిత్స తీసుకుంటున్నవాళ్లు ఆరోగ్యకరంగా ఎక్కువ కాలంపాటు జీవిస్తున్నారు. హెచ్ఐవి సోకిన 47 శాతం మంది రక్తంలో ఆ వైరస్ చాలా తక్కువ స్థాయిలో ఉంటుందని, రక్త పరీక్షల్లో కూడా అది బయటపడదని యూఎన్ఎయిడ్స్ చెబుతోంది. ప్రతిసారీ వైరస్‌తల్లుల నుంచి పిల్లలకు సోకాలని లేదు. వైరస్ సప్రెస్డ్ దశలో ఉన్న తల్లులు దాన్ని వ్యాపింపచేయకుండా కూడా పిల్లలకు జన్మనివొచ్చు. ●

# ఆమ్ ఆద్మీ పోరు స్ఫూర్తి తెలుగు రాష్ట్రాల్లో ఏది?

ఆడపా నాగదుర్గారావు

గుజరాత్‌లో ఆమ్ ఆద్మీపార్టీ ఈసారి ఎన్నికల్లో బలంగానే కనిపిస్తోంది. ప్రస్తుతానికి బిజెపి ఇక్కడ ఢోకా లేదు. కానీ ఆమ్ ఆద్మీ పార్టీ ఓటర్లలో తీసుకొస్తున్న విధానపరమైన మార్పు ఆ పార్టీ ఓటింగ్ శాతాన్ని పెంచే అవకాశం ఉందంటున్నారు గుజరాత్‌లోని తెలుగు ఓటర్లు.గతంలో ఆ పార్టీ సృష్టించిన సంచలనాలు, విజయాలు ఈ రోజు ప్రధాని మోడీ స్వరాష్ట్రంలో మౌత్ పబ్లిసిటీతోనే చాలా బలంగా ఆమ్ ఆద్మీ చాపకిందనీరులా పనిచేసుకుంటూపోతోంది. బిజెపికి బలమైన కీలకమైనగుజరాత్‌లో ఈస్థాయి పోటీకి ఆమ్ ఆద్మీ ఎదగడంలో ఆ పార్టీ అధినేత, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ చేసిన నిర్మాణాత్మకమైన శ్రమ,ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌లో వచ్చిన శూన్యతను ఒడిసిపట్టడంలో చూపించిన చాణక్యం, అధికార పార్టీ వైఫల్యాలను ఎత్తిచూపడంలో గత ఐదు సంవత్సరాలుగా చేస్తున్న కృషి నేడు ఆపార్టీ బలమైన పక్షంగా అక్కడ ఎదగడానికి దోహదం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. నెంబర్ గేమ్‌లో వెనకబడచ్చేమో కానీ బలంగానే ఓటింగ్ శాతం పెంచుకునే పరిస్థితి అక్కడ కనిపిస్తోంది. గతంలో ఎన్నడూలేని విధంగా గుజరాత్‌లో ముక్కోణపు పోటీ జరుగుతుంది. బిజెపి, కాంగ్రెస్‌తోపాటు ఆమ్ ఆద్మీ సవాల్ విసరడంతో 'ఎసిబి' వార్‌కు తెరలేచింది. ఆమ్ ఆద్మీ (ఎ),బిజెపి (బి), కాంగ్రెస్ (సి) ఈ తరహా పోరు ఆ రాష్ట్రంలో తొలిసారి జరుగుతుంది.గతంలో వివిధ రాష్ట్రాల్లో పోటీ చేసి ఢిల్లీ, పంజాబ్‌లలో సక్సెస్ అయిన ఆమ్ ఆద్మీకి ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమైనవి. ఈ దఫా ఆ పార్టీ చూపించే ప్రభావం వచ్చే దేశ సార్వత్రిక ఎన్నికల్లో కొద్దోగొప్పో ప్రభావం చూపే అవకాశాలున్నాయి. జనలోక్‌పాల్ బిల్లు కోసం జరిగిన ప్రజాపోరు నుండి పుట్టిన ఆమ్ ఆద్మీ ఈ రోజు ఢిల్లీలో, పంజాబ్‌లో గణనీయమైన విజయాలు సాధించి ప్రధాని సొంత రాష్ట్రంలో బలంగా సవాల్ విసురుతున్న పోరాటం దేశంలోని ప్రాంతీయపార్టీలకు మార్గదర్శి అయ్యే అవకాశం ఉందా? లేదా అనే చర్చ ప్రధానంగా జరుగుతుంది. అతి తక్కువ కాలంలో దేశంలోనే బలమైన రాజకీయ పార్టీగా ఎదిగిన ఆమ్ ఆద్మీపార్టీ పోరాట స్ఫూర్తి తెలుగురాష్ట్రాల్లో కానరాకపోవడం దురదృష్టకరమే. తెలుగునాట బలమైన సామాజికవర్గాలకు చెందినవారు,నటులు, అత్యంత పేరుగాంచిన ఉన్నతాధికారులు స్థాపించిన పార్టీలు కాలగర్భంలో ఎందుకు కలిసిపోతున్నాయి? ఉన్న పార్టీలు అధికారంలో ఉన్న పార్టీలను ఎదుర్కొనడంలో ఎందుకు ఫెయిలవుతున్నాయనే అంశాన్ని ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆమ్ ఆద్మీ పార్టీకేవలం 70 స్థానాలు ఉన్న ఢిల్లీలో గెలిస్తే ఏముంది చిన్న రాష్ట్రం,అక్కడ పలు ప్రాంతాలకు చెందిన విభిన్న ఓటర్లు ఉన్నారని వారిని ఆకర్షించగలిగి విజయం సాధించిందని తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పార్టీలు ఆ గెలుపును మామూలుగా చూపించే ప్రయత్నం గతంలో చేశాయి.ఆ తర్వాత పంజాబ్‌లో సాధించిన విక్టరీతో అందరి నోళ్లు ఎలా మూయించిందో అందరికి తెలిసిందే. ఢిల్లీ పాలన నమూనాను, సాధించిన ఫలితాల రుచిని ప్రచారాస్త్రాలుగా





చేసుకుంటుంది. ఆమ్ ఆద్మీ కూడా ఆయా రాష్ట్రాల్లో పోటీ చేసిన ప్రతిచోటా గెలవలేదు. ఆ రాష్ట్రాల్లో స్థానికసంస్థల నుండి ఎన్నికల బరిలోకి దిగుతూ సార్వత్రికఎన్నికల నాటికి తమప్రభావాన్ని చాటుకునే ప్రయత్నం చేసుకుంటూ వస్తుంది.ఆ రాష్ట్రాల్లో పార్టీని బలమైన శక్తిగా ఉంచేలా చూసుకుంటూ క్రమేణా ఓటింగ్ శాతాన్ని పెంచుకుంటూ అధికారం వైపు ఆ పార్టీని నడిపిస్తున్న విధానం తెలుగురాష్ట్రాల్లో ఏర్పడిన కొత్త పార్టీలకు పాఠం కావాల్సిన అవసరం ఉంది. ప్రధాన జాతీయ పార్టీపైన బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు ఆయా రాష్ట్రాల్లో ఎదురైన సంక్షోభాలను,సమస్యలను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో ఆమ్ ఆద్మీ కొంతమేరకు సక్సెస్ అవుతుంది. ప్రజాపోరాటం నుండి పుట్టిన ఆ పార్టీకి అప్పట్లో వనరులు, ఫేస్‌వాల్యూ, కోట్లుకుమ్మరించి సాధించుకునే మీడియా, పబ్లిసిటీ లేకపోయినా పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరించిన ప్రజాపోరాటాలు, సామాన్యులలో సంప్రదాయపార్టీల పట్ల సామాన్య జనానికి వైరాగ్యం తీసుకురావడంలోనూ, వారి సమస్యను క్షేత్ర స్థాయిలో గుర్తించడం, నాయకులను అక్కడి నుండే తయారు చేయడంలోనూ, మౌత్ పబ్లిసిటీ ద్వారా చీపురును జనానికి చేరువచేయడంలో కేజ్రీవాల్ ప్లాన్ ఈరోజు ఆ పార్టీని దేశ రాజకీయాల్లో కీలకంగా మార్చింది అనడంలో సందేహం లేదు. మరో వైపు సోషల్‌మీడియాను రూపాయి ఖర్చులేకుండా అద్భుతంగా వినియోగించుకుని తమ లక్ష్యాలకు చేరుకొనే ప్రయత్నంలో ఏఏపి సఫలీకృతమయింది. ఆయా రాష్ట్రాల్లో ఎన్నికలకు కనీసం మూడున్నర, నాలుగు సంవత్సరాల ముందే తన పార్టీ ఐడియాలజీని వివిధ మార్గాల్లో అక్కడ డంప్ చేస్తున్నారు. అక్కడ బలమైన పార్టీలో ఉన్న శూన్యతను, విభేదాలను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఆయా సామాజికవర్గాలు, విభిన్న రంగాల్లోని నిష్ణాతులపై వలవేసి పట్టుకొని వారిని రాజకీయాలవైపు నడపడంలో సక్సెస్ అవుతున్నారు.ప్రధానంగా దిగువ మధ్యతరగతి, అట్టడుగు వర్గాల్లో కేడర్‌ను,యువత, విద్యార్థులను తమ పార్టీ విధానాలవైపు అనుకూలంగా మార్చడంలోనూ తద్వారా వారిలో నాయకత్వ లక్షణాలు ఉన్నవారిని లీడర్లుగా తయారుచేసి ఎన్నికలనాటికి బలమైనశక్తులుగా వారిని తీర్చిదిద్దుతున్నారు.అన్నిటికంటేముఖ్యంగా ఆయా రాష్ట్రాల్లోని అధికార పార్టీల వైఫల్యాలను ఎండగట్టడంలో ప్రజాసమస్యలపై పోరాటం చేయడంలో సఫలీకృతమవుతుంది ఆమ్ ఆద్మీ. ముఖ్యమంత్రి అభ్యర్థులను సైతం జనం నుండే ఎంపిక చేసే కార్యక్రమం చేపట్టడంతో విశేష ఆదరణ లభిస్తుంది. సామాన్య కుటుంబాలకు ఏమి అవసరమో కరెక్ట్‌గా గుర్తించి వాటిని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి విస్తృత ప్రచారంగా చేయడంలో ఆమ్ ఆద్మీ పక్కాగా వ్యవహరిస్తోంది. తెలుగు నాట ఏర్పడిన, ఏర్పడుతున్న పార్టీలకు బలమైన నేపథ్యమే ఉంటూ వస్తుంది. ఆయా పార్టీలు అధినేతలు బలమైన సామాజికవర్గ నేతలుకావడం, మీడియా దన్ను, ఆర్థిక వనరులు బలంగా ఉన్నా ప్రజాబలం గెలుచుకోవడంలో ముందుచూపు లేకపోవడమే ప్రధానలోపంగా కనిపిస్తుంది. అధికారంలో ఉన్న పార్టీలతోపాటు ప్రతిపక్షంలో ఉన్న పార్టీలపై ఉన్న అవినీతి ఆరోపణలు, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలపై పోరాటం చేసే తెగువ లేకపోవడం, క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని గుర్తించకపోవడంతో మెరుగైన ఫలితాలను అందుకోలేకపోతున్నాయి.పోరాడితే పోయేదేమి లేదు. బానిససంకెళ్లు తప్ప అనే వాక్కుని తెలుగునాట పార్టీలు ఆచరించనంత కాలం భూమి గుండ్రంగా తిరిగినట్లు తెలుగునాటే ఇక్కడ ప్రాంతీయపార్టీలుఇక్కడే తిరిగి కాలక్రమేణావాటి ఉనికికూడా కోల్పోయే ప్రమాదంఉంది. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# ప్రపంచదేశాల్లో 65కోట్లకు చేరువగా కరోనా కేసులు
## 66.39 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, నవంబరు 30:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి.వ్యాక్సిన్ సక్రమంగా అందుబాటులోలేని చిన్న దేశాలకు ఈ ఆందోళన మరింతగా ఉంది.ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి మొత్తం 64.76 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.39 లక్షలమంది చనిపోయారు. మరో 36,430 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.58 కోట్లకుపైగా నమోదుకాగామరో 1.52కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 23.84 కోట్లమందికికరోనాసోకితే వారిలో 19.61 లక్షలమంది చనిపోయారు. మరో 7616 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.27 కోట్లకుపైగా నమోదుకాగా 37.20 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.91 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.64 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 11.46 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.56 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.92 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.98 లక్షలమంది చనిపోయారు. మరో 9534 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.04 కోట్లకుపైగా నమోదుకాగామరో 72.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.51కోట్లమందికికరోనాసోకి 13.35 లక్షలమంది చనిపోయారు. మరో 10,.174 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 6.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,74,218 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లమందికికరోనాసోకి వారిలో 2,58,079 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,32,083 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.30 కోట్లమందికి కరోనాసోకి 22,239 మందిచనిపోయారు. రికవరీలు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,14,597 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# రష్యాలోని సైబీరియాలో 48 వేల సంవత్సరాల నాటి
## వైరస్‌ను గుర్తించిన శాస్త్రవేత్తలు



**న్యూఢిల్లీ, నవంబరు 30:** దాదాపు 48,500 సంవత్సరాలుగా మంచు కిందే ఉండిపోయిన అరుదైన వైరస్‌ను శాస్త్రవేత్తలు కనుగొన్నారు. రష్యాలోని సైబీరియా ప్రాంతంలో యకూచి అలాస్ సదస్సులో కొన్ని వేల ఏళ్లుగా గడ్డకట్టుకుపోయి ఉన్న మంచు నుంచి కొన్ని వైరస్ నమూనాలను ఐరోపా శాస్త్రవేత్తలు వెలికి తీశారు. వీటిని 13 రకాల సూక్ష్మజీవులుగా వర్గీకరించారు. వీటికి జాంబీవైరస్ అని పేరు పెట్టారు. వేల ఏళ్లుగా ఇవి మంచులో కప్పిపెట్టి ఉన్నా మరో జీవికి సోకే స్థితిలోనే ఉన్నట్లు గుర్తించారు. వీటిల్లో పాండోరావైరస్ ఎడోమాగా పిలిచే సూక్ష్మజీవి అత్యధికంగా 48,500 ఏళ్ల నాటిదని నిర్ధారించారు. 2013లో ఇదే బృందం దాదాపు 30,000ఏళ్లనాటి వైరస్‌ను గుర్తించింది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ హౌస్ వాయువుల కారణంగా పురాతన హిమఖండాలు కరిగిపోవడంపై శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. వాటి కింద నిద్రాణంగా ఉన్న సూక్ష్మజీవులపై ఈ ప్రభావం ఎలా ఉంటుందో తెలియదని పేర్కొంటున్నారు. రష్యా, జర్మనీ, ఫ్రాన్స్‌కు చెందిన శాస్త్రవేత్తలు ఈ బృందంలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము లక్ష్యంగా చేసుకున్న ఈ వైరస్‌ల వల్ల జీవసంబంధమైన ముప్పులు ఏర్పడే అవకాశాలపై ఆందోళన అక్కర్లేదని పేర్కొన్నారు. అవి అమీబా శ్రేణి సూక్ష్మజీవులకు మాత్రమే సోకగలవని పేర్కొన్నారు. జంతువులు, మనుషులు, మొక్కలకు సోకగల వైరస్ పునరుజ్జీవం సమస్యాత్మకంగా మారే అవకాశం ఉందని ఆ శాస్త్రవేత్తల బృందం పేర్కొంది.

# భారత్‌లో 3 నెలల్లో 17 లక్షల వీడియోలు తొలగించిన యూట్యూబ్



**న్యూఢిల్లీ, నవంబరు30:** ఇటీవల భారత్‌లో ప్రసారమవుతున్న 17 లక్షల వీడియోలను యూట్యూబ్ నుంచి తొలగించారు. మూడు నెలల వ్యవధిలోనే వీటిని తొలగించారు. అశ్లీల, అసత్య కంటెంట్ వ్యాప్తిని అడ్డు కునేందుకు ఈ చర్య చేపట్టినట్లు యూట్యూబ్ నిర్వాహకులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వీడియోలను ఎప్పటికపుడు తొలగిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. 2022 జులై నుంచి సెప్టెంబర్ వరకు యూట్యూబ్ నుంచి 17 లక్షల 7 వేల 204 వీడియోలను తొలగించారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు 13 లక్షల 20 వేల వీడియోలను తొలగించినట్లు యూట్యూబ్ నిర్వాహకులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 56 లక్షల వీడియోలను తొలగించినట్లు యూట్యూబ్ వెల్లడించింది. వీటిలో 36 శాతం వీడియోలను సగటున ఒక్కరు మాత్రమే వీక్షించగా, 31 శాతం వీడియోలను ఒకటి నుంచి 10 మంది వీక్షించకముందే తొలగించినట్లు పేర్కొంది. వాటిని మెషీన్ లెర్నింగ్ సాయంతో తొలగించామని యూట్యూబ్ నిర్వాహకులు తెలిపారు.

# అఫ్ఘానిస్థాన్‌లో పాఠశాలపై బాంబు దాడి
## 17మంది మృతి, పలువురికి గాయాలు

**కాబూల్, నవంబరు 30:** అఫ్ఘానిస్థాన్ మరోసారి బాంబు దాడులతో దద్దరిల్లింది. బుధవారం ఉత్తర సమంగాన్ ప్రావిన్స్ రాజధాని ఐబక్‌లోని అల్ జిహాద్ మదర్సా పాఠశాలపై ముష్కరులు బాంబు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 17మంది విద్యార్థులు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. బాధితులంతా యువ విద్యార్థులేనని స్థానికుడొకరు తెలిపారు. దాడికి పాల్పడినవారిని గుర్తించి కఠినంగా శిక్షిస్తామని తాలిబన్ల అధికార ప్రతినిధి అబ్దుల్ నఫీ టాకోర్ తెలిపారు. ఈ పేలుడు ఘటనకు బాధ్యత వహిస్తూ ఏ సంస్థా ప్రకటన చేయలేదు. అయితే, అఫ్ఘాన్‌లో తాలిబన్లు గతేడాది ఆగస్టులో అధికారం చేపట్టిననాటి నుంచి ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థకు చెందిన అనుబంధ గ్రూపులు ముస్లింలలోని మైనార్టీ వర్గాలే (షియాలు, వగైరా)లక్ష్యంగా దాడులు జరుపుతున్నాయి. తాలిబన్ల అనుకూల వర్గాలపైనా ఐఎస్ ఉగ్రవాదులు దాడులు జరుపుతున్నారు. తాలిబన్లు, ఐఎస్ ఉగ్రవాదులు సున్నీ వర్గానికి చెందినవారన్నది గమనార్హం. అయితే, ఈ రెండు గ్రూపుల మధ్య ఆధిపత్యపోరు సాగుతోంది. తాజా దాడి జరిగిన ఐబక్ నగరంలో ఉజ్బెక్ జాతికి చెందినవారు అధికంగా ఉన్నారు.

# ఓ వ్యక్తి కడుపులో 187 నాణేలు! - శస్త్ర చికిత్సతో తొలగించిన వైద్యులు

**రాయచూర్, నవంబర్ 30:** కర్నాటకలో ఓ వ్యక్తి కడుపులోంచి 187 నాణేలను వెలికితీశారు. తీవ్ర కడుపునొప్పితో బాధపడ్తూ ఆస్పత్రిలో చేరిన వ్యక్తికి వైద్యులు ఆపరేషన్ చేసి సుమారు కిలోన్నర బరువున్న కాయిన్స్‌ను తొలగించారు. ఎక్స్ రే, ఎండోస్కోపీ ద్వారా ఆ వ్యక్తి కడుపులో కాయిన్స్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. వెంటనే శస్త్ర చికిత్స నిర్వహించి వాటిని తొలగించారు. కర్నాటక రాయచూర్ జిల్లా లింగసుగూర్‌కు చెందిన ద్యామప్ప హారిజన్(58) అనే వ్యక్తి గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నారు. వాంతులు చేసుకుంటున్న ద్యామప్ప కడుపు బెలూన్ మాదిరిగ ఉబ్బింది. బాగల్‌కోట్‌లో వైద్యులకు చూపించగా, వారు ఆయనకు ఆపరేషన్ నిర్వహించారు. గ్యాస్ట్రోటమీ శస్త్ర చికిత్స చేసి 187 నాణేలను వెలికితీశారు. ఐదుగురు డాక్టర్ల బృందం ఈ శస్త్ర చికిత్స నిర్వహించింది. వెలికితీసిన వాటిలో ఐదు రూపాయలు, రెండు, ఒక్క రూపాయి నాణేలు ఉన్నాయి. వీటి మొత్తం విలువ రూ.462. బరువు సుమారు కిలోన్నర. తన తండ్రి మానసికంగా బాగాలేరని, స్కిజోఫ్రెనియాతో బాధపడుతున్నారని బాధితుడి కుమారుడు రవికుమార్ తెలిపారు. నాణేలు మింగానని బాధితుడు ఎవరికీ చెప్పలేదు. కడుపు నొప్పి రావడంతో ఆస్పత్రిలో చేర్పించగా ఈ విషయం వెలుగు చూసింది. రెండు,మూడు నెలలుగా నాణేలు మింగినట్లు వైద్యం చేసిన డాక్టర్ ఒకరు తెలిపారు.




# ఎగురుతున్న విమానం డోర్ తీసేందుకు ప్రయత్నించిన మహిళ
## విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేసిన పైలట్



**న్యూఢిల్లీ, నవంబరు 30:** వేల అడుగుల ఎత్తులో విమానం ప్రయాణిస్తుండగా ఓ మహిళ విపరీత చర్యకు పాల్పడింది. దేవుడు చెప్పాడంటూ విమానం డోర్ తీసేందుకు ప్రయత్నించింది. అడ్డుకున్న తోటి ప్రయాణికుడిని గాయపరించింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. విమాన సిబ్బంది, ప్రయాణికులను భయాందోళనకు గురిచేసిన ఈ ఘటన అమెరికాలో చోటుచేసుకుంది. టెక్సాస్‌కు చెందిన 34 ఏళ్ల ఎలోమ్‌అగ్బెనినో ఇటీవల ఒహైయోలోని కొలంబస్ వెళ్లేందుకు టెక్సాస్ నుంచి సౌత్‌వెస్ట్ విమానంలో బయల్దేరింది. అయితే విమానం గాల్లో ప్రయాణిస్తుండగా ఎలోమ్ తన సీటు నుంచి లేచి వెళ్లి ఎగ్జిట్ డోర్‌ను తదేకంగా చూస్తూ నిలబడింది. ఆమెను గమనించిన విమాన సిబ్బంది ఒకరు సీట్లో కూర్చోవాలని సూచించారు. అప్పుడు ఆమె తాను కిటికీ నుంచి బయటకు చూస్తానని చెప్పింది. అందుకు సిబ్బంది అంగీకరించలేదు. వెంటనే ఆమె వారిని నెట్టుకుంటూ వెళ్లి ఎగ్జిట్ డోర్ హ్యాండిల్ పట్టుకుని తెరిచేందుకు ప్రయత్నించింది. దేవుడు నన్ను ఒహైయో రమ్మన్నాడు. విమానం డోర్ తీయమని దేవుడే చెప్పాడు అంటూ గట్టిగట్టిగా అరవడంతో తోటి ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఆ సమయంలో విమానం గాల్లో 37 వేల అడుగుల ఎత్తులో ఉంది. ఎలోమ్‌ను అడ్డుకునేందుకు తోటి ప్రయాణికుడొకరు ప్రయత్నించగా అతడిని ఆమె గట్టిగా కొరికి గాయపరిచింది. ఈ అనూహ్య పరిణామంతో అప్రమత్తమైన పైలట్ వెంటనే విమానాన్ని అర్కన్సాస్‌లోని బిల్ అండ్ హిల్లరీ క్లింటన్ నేషనల్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. విమానం సురక్షితంగా దిగిన తర్వాత ఎయిర్‌పోర్టు పోలీసులు ఎలోమ్‌ను అరెస్టు చేసి తీసుకెళ్లారు. ఆ తర్వాత ఆమెను కోర్టులో హాజరుపరిచారు. అయితే తాను భర్తకు చెప్పకుండానే బయల్దేరినట్లు విచారణలో చెప్పిందట.

# రెచ్చగొడుతున్న రష్యా సైనికుల భార్యలు



**న్యూఢిల్లీ, నవంబరు 30:** తమ దేశంపై సాగిస్తోన్న దండయాత్రలో రష్యా సైనికులు లైంగిక దాడులను ఆయుధంగా వాడుకుంటున్నారని ఉక్రెయిన్ ప్రథమ మహిళ ఒలెనా జెలెన్స్కా ఆవేదన వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ మహిళలపై అత్యాచారాలు చేయడానికి రష్యన్ బలగాలను వారి భార్యలే ప్రోత్సహిస్తున్నారని ఆమె ఆరోపించారు. యుద్ధాలు, అల్లర్ల సమయంలో లైంగిక హింసను అరికట్టాలన్న అంశంపై లండన్ వేదికగా జరుగుతోన్న అంతర్జాతీయ సదస్సులో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సతీమణి జెలెన్‌స్కా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుద్ధం పేరుతో తమ దేశంలో రష్యా సైనికులు సాగిస్తున్న అకృత్యాల గురించి ఆమె మాట్లాడారు. ఈ యేడాది ఫిబ్రవరిలో మాస్కో సైనిక చర్య ప్రారంభమైనప్పటి నుంచి దురాక్రమణదారులు తమ దేశంలో బహిరంగంగానే లైంగిక హింసకు పాల్పడుతున్నారని ఆవేదన చెందారు. ఒకరిపై ఆధిపత్యాన్ని నిరూపించుకోవడానిక లైంగిక హింస అనేది అత్యంత క్రూరమైన మార్గం. యుద్ధాల సమయంలో ఇలాంటివి జరిగినా బాధితులు భయంతో ఆ విషయాలను బయటపెట్టలేరు. ప్రస్తుతం మా దేశంలో రష్యన్ బలగాలు ప్రయోగిస్తున్న మరో ఆయుధం ఇదే. దీన్ని చాలా క్రమపద్ధతిలో, బహిరంగంగానే ఉపయోగిస్తున్నారు. లైంగిక దాడులకు పాల్పడుతున్న విషయాన్ని రష్యన్ సైనికులు వారి బంధువులు, కుటుంబసభ్యులకు ఫోన్ చేసి చెబుతున్నారు. మరో కఠినమైన వాస్తవం ఏంటంటే ఈ దాడులను రష్య సైనికుల భార్యలు ప్రోత్సహించడం. ఉక్రెయిన్ మహిళలపై అత్యాచారాలు చేయాలని వారు సైనికులకు చెబుతున్నారు అని జెలెన్‌స్కా వివరించారు. దీనిపై అంతర్జాతీయ సమాజం స్పందించాల్సిన అవసరం ఉందని ఆమె కోరారు. ఇలాంటి యుద్ధ నేరాలకు పాల్పడేవారిని గుర్తించి శిక్ష విధించడం అత్యంత ఆవశ్యకమని అన్నారు. ఉక్రెయిన్‌లో ఆ మధ్య పలు నగరాలను తమ ఆధీనంలోకి తీసుకున్న మాస్కో బలగాలు అక్కడి మహిళలపై లైంగిక దాడులకు పాల్పడ్డారని గతంలో వార్తలు వచ్చాయి. చిన్నపిల్లలపైనా సాగిస్తున్న ఈ దారుణాలను ఉక్రెయిన్ ఇప్పటికే పలుమార్లు అంతర్జాతీయ సమాజం దృష్టికి తీసుకొచ్చింది.

# జమ్ముకాశ్మీర్‌లో 14చోట్ల సిబిఐ సోదాలు



## అకౌంట్స్ అసిస్టెంట్ పరీక్షల్లో అవినీతి కుంభకోణం

**శ్రీనగర్, నవంబరు 30:** జమ్ముకాశ్మీర్‌లో అకౌంట్స్ అసిస్టెంట్ పరీక్షలకు సంబంధించిన పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న అభియోగాలపై సిబిఐ కేసునమోదుచేసింది. అంతేకాకుండా ఆరాష్ట్రంలో 14 ప్రాంతాల్లో కేసునమోదుచేసింది. జమ్ము, సాంబ జిల్లాల్లోని అనే ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు, సోదాలు నిర్వహించింది. ఈపరీక్షల్లో అవినీతి, అవకతవకలు భారీగాచోటుచేసుకున్నట్లు అభియోగాలు వెల్లువెత్తాయి. అభియోగాలు వెల్లువెత్తినవారిపైనా మరికొందరిఇళ్లల్లో ఈ సోదాలునిర్వహించారు. వారిలో ఆనాడు జమ్ముకాశ్మీర్ రాష్ట్ర సర్వీసెస్‌బోర్డు సభ్యులు ఇళ్లల్లో కూడా సోదాలునిర్వహించారు. అంతకుముందు ఇదేనెలలో సిబిఐ అనేకమందిని అరెస్టుచేసింది. వీరిలో ఒకపోలీస్ అధికారి,
మరొక సిఆర్‌పిఎఫ్ జవాను కూడా ఉన్నారు. జమ్ముకాశ్మీర్ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ నియామకాల కుంభకోణానికి సంబంధించి ఈ అరెస్టులుచేసింది. నాటి బోర్డుసభ్యురాలు నీలమ్ ఖజూరియా ఇంటిలో కూడా సోదాలునిర్వహించారు. సుమారు 20మందిపై కేసులునమోదుచేసింది.



# చైనా మాజీ అధ్యక్షుడు జియాంగ్ జెమిన్ మృతి

**న్యూఢిల్లీ, నవంబరు30:** చైనా మాజీ అధ్యక్షుడు జియాంగ్ జెమిన్ (96) షాంఘైలో బుధవారం కన్నుమూసారు. లుకేమియా, ఇతర ఆరోగ్యసమస్యలతో ఆయన బాధపడుతున్నారు. ఈ విషయాన్ని జిన్హువా న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. ఆయన మృతిని ప్రకటిస్తూ కమ్యూనిస్టుపార్టీ, పార్లమెంట్, మంత్రివర్గం, సైన్యం జారీ చేసిన ఓ లేఖను కూడా ప్రచురించింది. పార్టీకి, సైన్యానికి, చైనా జాతికి జియాంగ్ జెమిన్ మరణం తీరని లోటు. ఆయన మరణం మాకు తీవ్ర వేదన మిగిల్చింది. జెమిన్ మంచి వ్యూహకర్త, గొప్ప దౌత్యవేత్త, పార్టీ అత్యున్నత నాయకుడు అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ భవనాలపైనా చైనా జాతీయ పతకాన్ని అవనతం చేశాస్తరని సిసిటివి పేర్కొంది. 1989లో తియానన్మెన్ స్క్వేర్ ఘటన తర్వాత డెంగ్ షోవోపింగ్ నుంచి జెమిన్ అధికారం చేపట్టారు. అప్పటికే అంతర్జాతీయంగా చైనా పరపతి దెబ్బతింది. దానిని తిరిగి గాడినపెట్టిన ఘనత జియాంగ్ జెమిన్‌కే దక్కుతుంది. హాంకాంగ్‌పై పట్టు సాధించడం, 2008 ఒలింపిక్స్ బిడ్‌ను గెలుచుకోవడం, ప్రపంచ వాణిజ్య సంస్థలో భాగస్వామి కావడం వంటి కీలక పరిణామాలు ఆయన హయాంలోనే చోటు చేసుకున్నాయి.

# స్టేడియాల నిర్మాణంలో 500 మంది కార్మికుల మృతి
## ప్రపంచకప్ ఖతార్ ప్రతినిధి వెల్లడి

**దోహా, నవంబరు30:** ఖతార్‌లో జరుగుతోన్న ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీల కోసం దేశవ్యాప్తంగా అయిదు నగరాల్లో ప్రత్యేక స్టేడియాలు నిర్మించిన సంగతి తెలిసిందే. అయితే వీటి నిర్మాణం క్రమంలో ఎంతో మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారంటూ వార్తలు వచ్చాయి. ఈ సంఖ్య సుమారు 400 నుంచి 500 మధ్య ఉండవచ్చని ప్రపంచకప్ నిర్వహణతో సంబంధమున్న ఓ ఖతార్ ఉన్నతాధికారి వెల్లడించారు. కేవలం పదుల సంఖ్యలో మాత్రమే చనిపోయారని ప్రభుత్వ లెక్కలు చెబుతుండగా తాజాగా సదరు అధికారి వెల్లడించిన మృతుల సంఖ్య ఎక్కువగా ఉండటం గమనార్హం. ఖతార్ స్టేడియాల నిర్మాణంపై వచ్చిన ఆరోపణలు, క్రీడల నిర్వహణకు సంబంధించి ఖతార్ సుప్రీం కమిటీ సెక్రటరీ జనరల్ హాసన్ అల్ థవాడీ ఓ ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు. స్టేడియాల నిర్మాణ క్రమంలో ఎంత మంది కార్మికులు ప్రాణ్యాలు కోల్పోయారనే ప్రశ్నకు సమాధానమిచ్చిన ఆయన ఖచ్చితమైన సంఖ్య లేనప్పటికీ సుమారు 400 నుంచి 500 వరకు ఉండవచ్చని సమాధానమిచ్చారు. ఇప్పటివరకు ఖతార్ అధికారులు వెల్లడించిన గణాంకాల కంటే ఇది చాలా ఎక్కువ. ఖతార్‌కు ఫిఫా ప్రపంచకప్ 2022 నిర్వహణ 2010లో ఖరారయింది. ఇందుకు 2014 నుంచి 2021 వరకు స్టేడియాలు, వేదికలు, మౌలిక సదుపాయాల నిర్మాణాలను చేపట్టింది. ఈ క్రమంలో మొత్తం 40 మంది కార్మికులు మాత్రమే చనిపోయినట్లు వెల్లడించింది. అందులో 37 మంది ఖతార్‌కు చెందినవారేనని తెలిపింది. పని ఒత్తిడి, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, మౌలిక వసతుల లేమి వంటి కారణాలతో చాలా మంది కార్మికులు మరణించారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో దిద్దుబాటు చర్యలు చేపట్టిన ఖతార్ వలస కార్మికుల వేతనాలు, కఫాలా వ్యవస్థ రద్దు వంటి కీలక నిర్ణయాలు తీసుకుంది. మరోవైపు అరబ్ దేశాల్లో పనిచేసే కార్మికుల్లో భారత్, పాకిస్థాన్, శ్రీలంక దేశాలకు చెందినవారే అధికంగా ఉంటున్న విషయం తెలిసిందే.



# టయోటా కిర్లోస్కర్ వైస్‌ఛైర్మన్ విక్రమ్ కిర్లోస్కర్ కన్నుమూత



**బెంగళూరు, నవంబరు 30:** ప్రముఖ పారిశ్రామికవేత్త టయోటా కిర్లోస్కర్ మోటార్ వైస్ ఛైర్మన్ విక్రమ్ ఎస్ కిర్లోస్కర్ అకాలమరణం చెందారు. ఆయన వయసు 64 ఏళ్లు. గుండెపోటు రావడంతో మంగళవారం రాత్రి ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భారత ఆటో మొబైల్ పరిశ్రమ ఈరోజు ఈ స్థాయిలో ఉన్నదంటే ఆందుకు కారకులైనవారిలోవిక్రమ్ కూడా ఒకరు అమెరికా లోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజనీరింగ్‌చేసిన విక్రమ్ జపాన్‌కు చెందిన టయోటా మోటార్‌కార్ప్‌ను భారత్‌కు తీసుకురావడంలో ముఖ్యపాత్రపోషించారు. టయోటా, కిర్లోస్కర్‌భాగస్వామ్యంతో ఏర్పడిందే టయోటా కిర్లోస్కర్ మోటార్‌కంపెనీ. టయోటా బ్రాండ్‌పై కార్లను జాయింట్ వెంచర్ కంపెనీయే మార్కెట్‌చేస్తుంటుంది. కిర్లోస్కర్ పారిశ్రామిక గ్రూపునుంచి విక్రమ్ నాలుగో తరం వ్యక్తి. ఈగ్రూపు 1888లోనే వ్యాపార కార్యకలాపాలుప్రారంభించడం గమనార్హం. కిర్లోస్కర్‌సిస్టమ్స్ లిమిటెడ్‌కు ఛైర్మన్ ఎండిగా కూడా విక్రమ్‌సేవలు కొనసాగుతున్నాయి. కర్ణాటక రాష్ట్రంలో ఆటోమొబైల్‌పరిశ్రమ ఏర్పాటు కావడానికి దోహదంచేసినవారిలో ముఖ్యులు. అందుకే ఆయనకు సువర్ణ కర్ణాటక అవార్డును రాష్ట్రసర్కారు అందించింది. ఇక విక్రమ్‌కు భార్య గీతాంజలి, కుమార్తె మానసిలు ఉన్నారు. హెబ్బెల్ శ్మశానవాటికలో విక్రమ్ అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లుచేసారు. ఆయన మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తంచేస్తూ కంపెనీ ట్విట్టర్‌లోపోస్టుపెట్టింది కర్ణాటక ముఖ్యమంత్రి బస్వరాజ్ బొమ్మై బయోకాన్ ఎండి కిరణ్ మజుందార్‌షా పలువురుప్రముఖులు విక్రమ్ మృతికి సంతాపంతెలిపారు.

# గ్యాంగ్ రేప్ దోషుల విడుదలపై సుప్రీంకోర్టులో బిల్కిస్‌బానో రివ్యూ పిటిషన్
## విచారణకు స్వీకరించిన చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్



**న్యూఢిల్లీ, నవంబర్ 30 :** తనపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన దోషులను గుజరాత్ ప్రభుత్వం విడుదల చేయడంపై బాధితురాలు బిల్కిస్‌బానో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో దోషులకు రెమిషన్(ఉపశమనం) విధానం అనుసరించడానికి గుజరాత్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ఆ ఉత్తర్వులను పున:సమీక్షించాలని కోరుతూ బిల్కిస్‌బానో సుప్రీంకోర్టులో సమీక్ష పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనం ముందుకు వెళ్లిందని బాధితురాలి తరఫు న్యాయవాది బుధవారం వెల్లడించారు. అయితే, ఇప్పటికే దోషుల విడుదలను సవాల్ చేస్తూ ఓ పిటిషన్ సుప్రీంకోర్టు ముందుంది. దాంతో, తాజా పిటిషన్‌ను దానితో కలిపి విచారించేందుకు వీలున్నదా..? లేదా..? అనే అంశాన్ని పరిశీలిస్తామని చీఫ్ జస్టిస్ తెలిపారు. 2002లో గోద్రా రైలును తగులబెట్టిన అనంతరం గుజరాత్‌లో అల్లర్లు చెలరేగాయి. ఆ సమయంలో బిల్కిస్‌బానో వయసు 21 ఏళ్లు. ఐదు నెలల గర్భవతి. ఆమె కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. చనిపోయినవారిలో బిల్కిస్ మూడేళ్ల కూతురు కూడా ఉంది. బిల్కిస్‌పై గ్యాంగ్ రేప్ జరిగింది. ఈ సంఘటన జరిగినపుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రస్తుత ప్రధాని మోడీ ఉన్నారన్నది గమనార్హం. ఈ కేసులో 11మందికి సిబిఐ ప్రత్యేక కోర్టు 2008, జనవరి 21న జవితఖైదు విధించింది. ఆ తీర్పును బాంబే హైకోర్టు సమర్థించింది. దోషులు 15 ఏళ్లు జైలులో గడిపారు. వారిలో ఒకడు తనను విడుదల చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. అతడి విజ్ఞప్తిని పరిశీలించాలని గుజరాత్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిపై గుజరాత్ ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కేసులో దోషులందరికీ రెమిషన్ మంజూరు చేయాలని కమిటీ సిఫారసు చేసింది. ఆ సిఫారసును సుప్రీంకోర్టుకు సమర్పించగా..దోషులకు 1992నాటి రెమిషన్ పాలసీని అమలు చేయడానికి గుజరాత్ ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది. దాంతో, ఈ ఏడాది ఆగస్టు 15న గుజరాత్ ప్రభుత్వం దోషులను విడుదల చేసింది. దోషుల విడుదలను కాంగ్రెస్‌సహా పలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 277, ముగ్గురు మృతి
## దేశంలో మొత్తం కరోనా బాధితులు4,46,72,347

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 277 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,72,347కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,36,872 మంది కోలుకోగా 4855 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,620కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.
మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,757కి చేరగా,79,86,919 మంది వరకు కోలు కున్నారు.1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68, 26,175కి చేరింది.

# యుపిలో రోడ్డు ప్రమాదం ఆరుగురు మృతి,

**లక్నో, నవంబరు30:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని బహ్రాయిచ్‌లో బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించగా, 15మంది తీవ్రంగా గాయపడ్డారు. తప్పె సిపా సమీపంలో రాంగ్‌రూట్‌లో వేగంగా వచ్చిన ట్రక్కు..బస్సును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.
ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితులను ఆస్పత్రికి తరలించారు. బస్సు లక్నో నుంచి బహ్రాయిచ్‌కు, ట్రక్కు బహ్రాయిచ్ నుంచి లక్నోకు వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యాయని అధికారులు తెలిపారు. ట్రక్కు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. ఈ దుర్ఘటనపై యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Lenin Center, Governerpet, VIJAYAWADA -520002 (A.P)

**SHORT TENDER NOTICE**

NIT No.12/CRDA-15021(38)/198/2016-jrASST3-OFFMENT-APCRDA Dated.29.11.2022

Sealed Tenders are invited from Reputed Insurance Companies in Government/Private for Renewal of Comprehensive Standard Fire & Special Perils Policy for the Building cum Assets belongs to O/o.APCRDA, VJA & Commissioner's Quarters at Punnammathota, Vijayawada for a period of One year.

The sealed tenders for renewal of insurance should reach the O/o. Commissioner, APCRDA, Lenin Center, Governorpet, Vijayawada on or before **3.00 PM** on **09.12-2022.** The interested parties can download the tender document from APCRDA website **www.crda.ap.gov.in** from **02-12-2022** to **09-12-2022.**

**Sd/- Commissioner**

## పేద ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**అరకులోయ నవంబర్ 30 ప్రభాతవార్త**



రాష్ట్రంలోని పేద ప్రజలందరూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని అరకలోయ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. బుధవారం అరకులోయ మండలం పద్మాపురం గ్రామ పంచాయితీ సచివాలయం పరిధిలో బొండం గుడ, పింపొలుగుడ, శారద బొందు గుడ గ్రామాలలో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి 122 గడపలను సందర్శించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 100 రోజులు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ముందుగా పంచాయితీ గ్రామస్తుల ఆధ్వర్యంలో నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు కేక్ కట్ చేసి అరకు శాసనసభ్యులకు తమ శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం గ్రామాలలో ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని శాసన సభ్యులు అడిగి తెలుసుకున్నారు. అరకు శాసన సభ్యులను ప్రతి ఒక్క గడపలో ప్రజలందరూ సొంత మనిషిలా ఆప్యాయతగా స్వాగతిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో మేము సంతోషంగా ఉన్నామని విన్నవించారు. ఈ సందర్భంగా అరకు శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రతి పేద ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు వేలి మం డల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు రంజాపల్లి ఉషారాణి, అరకు మార్కెట్ యార్డ్ చైర్మన్ కిల్లో రాజా రమేష్, అరకు వెళ్లి మండలం ఉప ప్రజా పరిషత్ అధ్యక్షుడు కిల్లో రామన్న, పద్మా పురం గ్రామపంచాయితీ సర్పంచ్ పెట్టేలి సుస్మిత, పెదలబుడు సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు బిబి భీమరాజు, అరకులోయ సొసైటీ బ్యాంక్ చైర్మన్ హస్తిన కుమార్, పద్మాపురం గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు ఆశిన్, అరకు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్ని నర సింహమూర్తి, శెట్టి అప్పాలు, జన్ని అర్జున్, నగేష్, ప్రజా ప్రతినిధులు పంచాయితీ ప్రజలు మండల అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు హెచ్ఆర్ఏసిప దుస్తులు పంపిణీ

**అరకులోయ, నవంబర్ 30 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలంలోని పేద మహిళలకు మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర ఏజెన్సీ కమిటీ, ఉమ్మడి జిల్లాల అధ్యక్షురాలు కె.కృష్ణ కుమారి దుస్తులను పంపిణీ చేశారు. అరకు లోయలో ఇటీవల కాలంలో చలి విపరీతంగా పెరగడంతో వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే జీవనో పాధి కొరకు ఇతరత్రా ప్రాంతాల నుండి అరకులోయకు వచ్చిన పేద ప్రజలు దట్టమైన చలికి పలు ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. దీనిని గమనించిన మానవ హక్కుల నిరోధక సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షురాలు వారిని ఆదుకోవాలన్న ఉద్దేశంతో మంగళవారం రాత్రి అలాగే బుధ వారం ఉదయం అరకులోయ నుండి అరకు సంతబయలు వరకు మార్గమధ్యలో ఉన్న పేద మహిళలకు దుస్తులను అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఇప్పటికే అల్లూరి జిల్లా లో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టిన కృష్ణకుమారి, పేద మహిళలను ఆదుకుని, చలి నుండి వారిని కాపాడే ప్రయత్నంలో దుస్తులను పంపిణీ చేయడంతో స్థానికులు ఆమెను అభినందించారు.

## నేవీ డేకు ట్రాఫిక్ ఆంక్షలు

**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**

విశాఖ నగరంలో జరగబోయే భారత నౌకాదళం నేవీ డే-2022 సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ ట్రాఫిక్ పోలీసులు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. రామకృష్ణ బీచ్‌రోడ్‌లో ఎన్.టి.ఆర్ విగ్రహం నుండి పార్క్ హోటల్ జంక్షన్ వరకు నౌకాదళ యుద్ధ విన్యాసాలు జరుపుతున్న సందర్భంగా సదరు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారత దేశ రాష్ట్రపతి, మరికొంతమంది ప్రముఖులు విశాఖ నగరానికి విచ్చేయు సందర్భంగా ఈ నెల 4వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సాధారణ వాహనదారులు పోలీసుల సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.

### ట్రాఫిక్ ఆంక్షలు ఇవే..

కలెక్టరేట్ జంక్షన్ నుండి నేవల్ కోస్టల్ బ్యాటరీ, నేవల్ కోస్టల్ బ్యాటరి నుండి పార్క్ హోటల్ వరకు, సిరిపురం జంక్షన్ నుండి చినవాల్తేరు మీదుగా పార్క్ హోటల్ వరకు, సిరిపురం జంక్షన్ నుండి ఆలిండియా రేడియో జంక్షన్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు, ఆలిండియా రేడియో జంక్షన్ నుండి పాండురంగాపురం డౌన్ వరకు, నేవల్ కాంటీన్ జంక్షన్ నుండి నావెల్ కోస్ట్ బ్యాటరి వరకు, పందిమెట్ట జంక్షన్ నుండి నోవాటల్ హోటల్ వరకు, సెంచరీ క్లబ్ నుండి నోవా టల్ హోటల్ వరకు పాస్ లేని వాహనాలు అనుమతించబడవని ట్రాఫిక్ పోలీసులు ప్రకటనలో పేర్కొన్నారు. కావున ప్రజలు పోలీస్ వారికి సహకరించి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయా ణించ వలసినదిగా కోరడమైనది. ఎంవిపి వైపు నుండి వచ్చు వాహనదారులు వుడా పార్క్ ప్రక్క న గల ఎం.జి.ఎం గ్రౌండ్, ఉడా పార్క్, జయశ్రీ సై కృష్ణ టావెల్స్ పార్కింగ్ ప్లేస్, క్రికెట్ నెట్ ప్రాక్టీస్ గ్రౌండ్, కురుపాం టవర్స్ దగ్గర గల విశాఖ ఫంక్షన్ హాల్, కామత్ హోటల్ వద్ద గల ఆర్.ఆర్ క్వార్టర్స్‌లో తమ వాహనాలను పార్క్ చేసుకొని పార్క్ హోటల్ మీదుగా బీచ్ రోడ్ కి రాకూడదు బీచ్‌రోడ్‌లోన వున్న ఎంక్లోజర్స్‌లోనికి కాలినడకన వెళ్ళవలెను. పార్క్ హోటల్ నుం డి ఎటువంటి వాహనాలను బీచ్‌రోడ్‌లోనికి అనుమతించబడవని పేర్కొన్నారు. జగదాంబ, దండు బజార్ వైపు నుండి వచ్చు వాహనదారులు కలెక్టర్ ఆఫీస్ జంక్షన్, జిల్లాపరిషత్ జంక్షన్ మీదుగా ఆంధ్ర యూనివర్సిటీ మెడికల్ కాలేజ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ గ్రౌండ్, ఆంకోస గ్రౌండ్, ఆంకోస ఎదురుగా గల జూబిలీ హోం గ్రౌండ్‌లలో తమ వాహనాలను పార్క్ చేసుకొని కలెక్టర్ ఆఫీస్ జంక్షన్, నావెల్ కోస్ట్ బ్యాటరీ జంక్షన్ మీదుగా బీచ్ రోడ్‌కి రాకూడదు బీచ్ రోడ్‌లోన వున్న ఎంక్లోజ ర్స్‌లోనికి కాలి నడకన వెళ్ళవలెనని తెలిపారు. సందర్శకుల రద్దీని బట్టి ఋషికొండ జంక్షన్, జోడుగుల్లపాలెం జంక్షన్, కురుపాం జంక్షన్, ఎంవిపి డబుల్ రోడ్, మద్దిలపాలెం జంక్షన్, టైకూన్ జంక్షన్, ఆసీలుమెట్ట జంక్షన్, పందిమెట్ట జంక్షన్, జగదంబ, టౌన్ కొత్త రోడ్, కలెక్టర్ ఆఫీస్ జంక్షన్, జిల్లాపరిషత్ జంక్షన్ల వద్ద మళ్ళింపు చర్యలు తీసుకొన బడు నని తెలిపారు. నేవల్ కోస్టల్ బ్యాటరి నుండి పార్క్ హోటల్ వరకు నివసిస్తున్న వారు పోలీస్ వారికి సహకరించి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసినదిగా కోరారు. అత్యవసర రవాణ పరిస్థితు లలో తప్ప నేవీ డే నాడు ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు వాహన రాకపోకలు జరుపరాదని పేర్కొన్నారు. కలెక్టరేట్ జంక్షన్ సి.ఆర్ రెడ్డి సర్కిల్ వద్ద ఇతర వాహనాలు రాకుండా కట్ అఫ్ పాయింట్స్ ఉన్నందున నేవల్ కోస్టల్ బ్యాటరి నుండి పార్క్ హోటల్ వరకు నివసిస్తున్న వారు పోలీస్ వారికి సహకరించి పోలీసులు తెలిపిన తేదీ, సమ యాలలో వారి రాక పోకలను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు. భీమిలి వైపు నుండి బీచ్ రోడ్ గుండా పార్క్ హోటల్ వైపు వచ్చు సిటీ బస్సులు కామత్ హోటల్ నుండి కుడి వైపుగా వెళ్లి ఉషోదయ జంక్షన్, ఏ.ఎస్ రాజా కాలేజీ, ఎంవిపి డబుల్ రోడ్ మీదుగా ద్వారకా బస్సు స్టేషన్‌కు చేరుకోనవలెనని తెలిపారు. ప్రజలు పోలీసుల సూచనలు పాటించి విశాఖ నగరంలో జరగబోయే నేవీడే కార్యక్రమాన్ని జయప్రదం చేయవాల్సిందిగా కోరారు.

## విశాఖలో విస్తృతంగా తనిఖీలు

### -రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చెక్ పోస్టులు, పికెట్లు ఏర్పాటు

**విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖ పర్యటన నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. నగర పోలీస్ కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు క్రైమ్స్ డి.సి.పి జి.నాగన్న ఆధ్వర్యంలో ఏ.సి.పి(క్రైమ్స్) పెంటారావు నేతృత్వంలో లాడ్జిలలో తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఇప్పటికే విజిటర్స్ మేనేజ్ మెంట్ సిస్టమ్(వి.ఎం.ఎస్) ద్వారా నగరాని కి వచ్చే వ్యక్తులపై నిరంతరం నిఘా వేసిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా బుధవారం రాత్రి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా వస్తే సమాచారం ఇవ్వాలని నిర్వాహకులకు తెలిపారు. అలాగే నగరమంతా చెక్ పోస్టులు, పికెట్లు ఏర్పాటు చేసి, విస్తృతంగా వెహికల్ చెకింగ్స్ నిర్వహిస్తూ, పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.

## ఆశ్రమ విద్యార్థులకు వైద్య పరీక్షలు

### లోచలిపుట్టు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించిన డిఎం అండ్ హెచ్ఓ: జమాల్ భాషా

**పాడేరు, నవంబర్30,ప్రభాతవార్త**



పాడేరు పట్టణం లోచలిపుట్టు గిరి జన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠ శాల, వసతి గృహాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సి.జమాల్ భాష, డిఐఓ డా.ప్రభావతి, ప్రోగ్రాం ఆఫీసర్ సిబ్బందితో కలిసి సందర్శిం చారు. ఈ సందర్భంగా విద్యార్థుల కు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఐదుగురు విద్యార్థులకు టైఫాయిడ్ జ్వరం ఉండటంతో మందులను అందజేశారు. అలాగే మరో 10 మంది విద్యార్థులకు ఒళ్ళు నొప్పులు మోషన్స్ రావడంతో ఓఆర్ఎస్ ప్యాకెట్లను మందులను విద్యార్థులకు అంద జేశారు. అలాగే విద్యార్థులు త్రాగే నీటిని తనిఖీలు చేశారు. వంటగదిని పరిశీలించారు. విద్యా ర్థులు వసతి గృహాన్ని పరిశీలించారు. విద్యార్థుల కు,ఆశ్రమ పాఠశాలయాజమాన్యానికి పలు సూచనలను సిఎం అండ్ హెచ్ఓ జమాల్ భాష చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుడ్ ఇన్ స్పెక్టర్, హెచ్ఎం ప్రసాద్, వార్డెన్ చిట్టిబాబు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాఫీ అమ్మకాలలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చూడండి

### కాఫీ రైతు లాభపడేలా చూడండి -గ్రామాలకు సీనియర్ అధికారులు: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**పాడేరు నవంబర్ 30,ప్రభాతవార్త**



కాఫీ రైతు లాభ పడేలా చూడాలని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చూడాలని, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హుకుంపేట మండలం కాఫీ అమ్మకాలపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కాఫీ లైజన్ వర్కర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు క్షేత్ర స్థాయిలో పర్యటించి కాఫీ రైతులకు తగు సలహాలు సూచనలు అందజేయాలన్నారు. ధరలపై వారికి అవగాహన కల్పించి వారు లాభపడేలా చూడాలని, అవసరమైతే కొంత కాలం స్టాక్ ఉంచుకునేలా చూడటం ద్వారా మనం కోరిన ధరకు అమ్మవచ్చని సూచించారు. కాఫీ పండు స్థాయిలో కిలోకు రూ.50లు, చెర్రీ స్థాయిలో కిలోకు రూ.160లు, పార్చుమేంట్ స్థాయిలో కిలోకు రూ.270లకు తక్కువ కాకుండా అమ్మే విధంగా ప్రోత్సహించాలని ఆదేశించారు. అదే విధంగా మధ్యవర్తులు, వర్తకులు, రైతుల తో సమావేశమై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హుకుంపేట మండ లం కాఫీ లైజన్ వర్కర్‌కు మండల ఫరిధిలో ఎన్ని గ్రామాలున్నాయో తెలియకపోవటం గుర్తించిన కలెక్టర్ అసహనం వ్యక్త పరిచారు. వేరొక కాఫీ లైజన్ వర్కర్ తనకున్న మూడు ఎకరాలలో గత ఏడాది కాఫీ పంట వేసి కిలో పర్చుమేంట్ రకం రూ.350లకు అమ్మినప్పటికీ రైతులతో రూ. 250లకు అమ్మించటం పట్ల కూడా అసంతృప్తి వ్యక్త పరిచారు. ఒక్కో రైతుకు కనీసం 500 కేజీల కాఫీ పండు వస్తుందని, తక్కువ ధరకు అమ్మడం ద్వారా పది వేల రూపా యల వరకు రైతు నష్ట పోతాడని లెక్కలు కట్టి మరీ కలెక్టర్ విశ్లేషించారు. నిర్ణయించిన ధరకు అమ్మించే బాధ్యత సంబంధిత గ్రామ సహాయకులు, కాఫీ లైజన్ వర్కర్ చేపట్టాలని ఆదేశించారు.

### గ్రామాలకు సీనియర్ అధికారులు

పాడేరు, హుకుంపేట, చింతపల్లి, జికె వీధి మండలాలకు రెండు మూడు గ్రామాలకి ఒక అధికారి చొప్పున 10 నుంచి 15 మంది సీనియర్ అధికారులను నియమించాలని డి.ఆర్.ఓ ధయానిధిని కలెక్టర్ ఆదేశించారు. వారు వారికి కేటాయించిన గ్రామాలలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించడంతో పాటు మధ్యవర్తులు, వర్తకులతో సమావేశాలు నిర్వహించి తగు ధరకు కాఫీ అమ్మకాలు జరిగేల చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ శ్రీవాస్తవ, డిఆర్ఓ బి.దయానిధి, కాఫీ బోర్డ్ డిడి, జయంతి ఘోష్, జిల్లా వ్యవసాయ అధికారి బిఎస్ నందు, జిల్లా ఉద్యాన శాఖాధికారి రమేష్ కుమార్, కాఫీ ఎడి. అశోక్, హుకుంపేట మండల వ్యవసాయ, ఉద్యాన అధికారులు, కాఫీ లైజన్ వర్కర్లు, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హక్కులను పరిరక్షించుకునేందుకు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలి

**పాడేరు, నవంబర్30, ప్రభాతవార్త**




ఎన్నో త్యాగాలతో సాధించుకున్న హక్కులను పరిరక్షించుకునేందుకు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాల ని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నరసింగరావు పిలుపునిచ్చారు. సిఐటి యు జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్న య్యపడాల్ అధ్యక్షతన పాడేరు సిటు కార్యాలయంలో సమావేశం జరిగింది. లేబర్‌కోడ్‌లు-కనీస వేతనాలు -కార్మికులు అనే అంశం పైన నరసింగరావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం లేబర్‌కోడ్‌ల పేరుతో కార్మిక హక్కులను నిర్వీర్యం చేసేలా దాడులు చేస్తోందని అన్నారు. సరళీకృత ఆర్థిక విధానాల నేపథ్యంలో కార్మికులపై దోపిడి మరింత పెరుగుతోం దన్నారు. కార్మికులకు అత్యంత ప్రధానమైన కనీస వేతనాలను ఎక్కడా అమలు చేయడం లేదని విమర్శించారు. 1992లో సుప్రీంకోర్టు తీర్పు మేరకు 2015లో 6వ పేకమిషన్ ప్రకారం కనీసవేతనంను రూ.18వేలుగా నిర్ణయించారని, ప్రస్తుత ధరలకు అనుగునంగా కనీసవేతనంగా రూ.26వేలు ఉండాలని చెప్పారు. ఈ వేతనం ఎక్కడా అమలు కావడం లేదన్నారు. దేశంలో జాతీయోద్యమకాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నరేంద్ర మోడి ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడేందుకే కార్మికుల హక్కులన్నింటిని హరించివేశారని అన్నారు. దేశసం పదను కార్పొరేట్‌లకు దోచిపెట్టే ఈ విధానాలను ప్రతిఘటించాలని కోరారు. రాష్ట్రంలో అసం ఘటిత రంగంలోని కార్మికులకే కాదు ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న స్కీమ్‌వర్కర్లకు, కాంట్రా క్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా కనీసవేతనాలు అందడం లేదన్నారు. కనీసవేతనంగా రూ26వేలు ఇవ్వాలని కార్మికులు తమ హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని అన్నారు. వేతనాల సలహాబోర్డును వెంటనే వేయాలని, రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, వి.ఉమామహేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి లింగేరి సుందర్రావు పాల్గొన్నారు.

## జగనన్న శాశ్వత భూహక్కు రీ సర్వే పూర్తయిన వారికి పట్టాల పంపిణీ

**పద్మనాభం నవంబర్ 30 ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం బుడ్డి వలస గ్రామపంచాయితీలో బుడ్డి వలస చిన్నాపురం బుడ్డి వలస అగ్రహారం తిమ్మాపురం నాలుగు గ్రామాల రైతులకు 592 ఎకరాలలో ఉన్న 508 రైతులకు రీ సర్వే పూర్తయిన రైతులకు బుధవారం ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు పత్రాల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ సుమారు 60 ఏళ్ల క్రితం భూ సర్వే జరిగిందని అప్పుడు భూస్వాములు జమీందారులు హవా ఎక్కువగా ఉండడం వల్ల ఇప్పుడున్న సాంకేతిక పరిజ్ఞానం అప్పుడు లేకపోవడం వల్ల భూ సర్వే ఇప్పుడు ఉన్నంత కచ్చితంగా జరగలేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామాల్లో భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని ఉద్దేశంతో 175 నియోజకవర్గాలలో రీ సర్వే చేస్తున్నారని దీని వల్ల రైతులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అధికారులు చుట్టూ కార్యాలయం చుట్టూ తిరగకుండా పట్టాలు, భూ వివరాలు హద్దులు ఇతర అన్ని కూడా ఉచితంగా చేస్తున్నారని గ్రామాల్లో ఇదివరలో చిన్న చిన్న పొలాల వద్ద గట్ల వద్ద తగులు ఉండేవని ఈ సర్వే వల్ల ఎవరు కూడా పక్క వాడి భూమిని ఆక్రమించుకోలేరని రిజిస్ట్రే షన్ కూడా సచివాలయాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని రైతులు బ్యాంకుల్లో రుణాలు పొందడానికి ఈ శాశ్వత భూహక్కు పత్రాలు ఉపయోగపడతాయని పార్టీలకతీకతంగా ఏ రైతు వచ్చిన సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని సభాముఖంగా తెలియపరిచారు. త్వరలో విశాఖ పరిపాలన రాజధాని అవుతుందని మన జన్మనిచ్చిన తల్లి మనకు ఎంత ముఖ్యమో మన భూమి కూడా అంతే ముఖ్యమని రైతులెవ్వరూ భూములు అమ్మకూడదు అని కాపాడుకొని తరతరాలు అభివృద్ధి చెందాలని అదే విధంగా కోరాడ పంచాయతీ గెద్ద పేటకు చెందిన రైతు నాపై జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు తప్పుడు ఫిర్యాదు చేశారని అయినను ఆ రైతు సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని ప్రసంగిస్తున్న సభలో భీమిలి ఆర్డీవోకు సూచనలు చేశారు. ఆర్డీవో భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సర్వే రాళ్ల కోసం ప్రభుత్వం ఎనిమిది వందల కోట్లు ఖర్చుచేస్తుందని 1994-96 మధ్యకాలంలో భూ సర్వే చేయాలంటే మండలానికి ఒక సర్వేరు ఉన్నారని కానీ ఇప్పుడు సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత ప్రతి సచివాలయానికి ఒక సర్వే ఉండడం వల్ల మన మండలంలో 16 సచివాలయాలకు 16 మంది సర్వేలు ఉన్నారని మీకు వెంటనే అందుబాటులో ఉంటారని కాబట్టి భూ సమస్యల త్వరితగతిన పూర్తవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కే లక్ష్మణ మాట్లాడుతూ బుడ్డివలస గ్రామపంచాయితీలో స్మశానమునకు వెళ్లే మార్గమునకు రోడ్డు వేయాలని కోరారు. బుడ్డివలస గ్రామ సర్పంచ్ పిన్నింటి సూర్యనారాయణ సేరికాండం సర్పంచ్ పల్లంటి చిన్నారావు జడ్పిటిసి ఎస్.గిరిబాబు పద్మనాభం తహాశీల్దార్ లోకేశ్వరరావు పద్మనాభ ఇన్‌చార్జ్ ఎంపీడీవో రాధా అవంతి మహేష్ సంబంధిత గ్రామాల వీఆర్వోలు పంచాయితీ సెక్రటరీలు సచివాలయ సిబ్బంది రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## కార్మికచట్టాలు పక్కగా అమలు చేయాలి

**హుకుంపేట, నవంబర్ 30 ప్రభాతవార్త**



కార్మిక చట్టాలను అమలు చేయటంలో ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా ఉందని అనంత గిరి జడ్పీటీసీ గంగరాజు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్ర కేంద్రంలో సీఐటీయూ మూడో మహా సభ, నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. సీఐటీయూ నూతన అధ్యక్ష,కార్యదర్శిగా అప్పలకొండ, కొండమ్మలు ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా అనంతగిరి జడ్పీటీసీ గంగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు నేటి ప్రభుత్వం కనీసం వేతనం ఇవ్వటం లేదని వారికి రూ.26వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యవరస సరుకులు అను గుణంగా బిలుల్ల అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని పని ఒత్తిడి తగ్గించాలని కోరారు. నేటి మోడీ ప్రభుత్వం పలు రంగాలను ప్రవేటీకరణ వైపుకు నడిపిస్తుందని దీనిని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొండలరావు, అల్లూరి సీతారామ రాజు జిల్లా గిరిమహిళ సంఘం జిల్లా కార్యదర్శి హైమావతి, సీఐటీయూ మండల నాయకులు లక్ష్మణ్, రామారవు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను అరెస్ట్ చేయడం సరికాదు: యుటిఎఫ్

**ముంచంగిపుట్టు, నవంబర్ 30 ప్రభాతవార్త**



ఉద్యోగ, ఉపాధ్యాయుల పిఎఫ్ ఏపిజిఎల్ ఐ లోన్సు, సంపాదిత సెలవులు, మెడికల్ రీయింబర్‌మెంట్ చెల్లించాలని శాంతియుతంగా విజయవాడలో ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులను అరెస్టు చేయ డం, నిర్బంధించడం సరికాదని యుటి ఎఫ్ జిల్లా కార్యదర్శి ధర్మారావు తీవ్రంగా ఖండించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల తాము పొదుపు చేసుకున్న వాటిని తమ కుటుంబ అవసరాలకు లోన్లు అడితే ఉపాధ్యాయులను అరెస్టులు చేయడం అన్యాయమని ఆయన మండిపడ్డారు. సుదీర్ఘకాలంగా పేరుకుపోతున్న పిఆర్సిని చెల్లిస్తామని ఇచ్చిన హామీని ఇప్పటివరకు పురోగతి లేకపోవడంతో ఉద్యోగ ఉపాధ్యా యులకు చెల్లించవలసిన బకాయి సుమారు 1826 కోట్లు బకాయికి పేరుకుపోయిందని హెచ్చ రించారు. పీఎఫ్ బకాయిలు గడిచి ఎనిమిది నెలలు కావస్తున్న పెండింగ్లో ఉండగా మిగిలిన అన్ని బకాయిలు సంవత్సరం పైబడి బకాయిగా ఉండడంపై మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఎటువంటి ఢోకా లేదని, ఆర్థికంగా పురోగమి స్తు న్నామని బూటకపు వాక్యలు చేయటం సరికాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ అన్యా యాన్ని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలనీ, ఇటువంటి ప్రభుత్వాలకు భవిష్యత్తులో ప్రజలే గుణపాఠం చెప్పి ఘనమైన చరిత్ర కలిగిన నాయకులే కాల గర్భంలో కలిసి పోయారని అన్నా రు. యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఆర్.పుండరీ, మండల నాయకులు గోపీ, రాజు, ధనుపతి పాల్గొన్నారు.

## ఇదేం కర్మ కార్యక్రమం

### ఇంటింటికీ వెళ్లి విజయవంతం చెయ్యాలి అని కార్యకర్తలకు పిలుపునిచ్చిన మాజీ మంత్రి అరకు నియోజక వర్గ ఇన్‌చార్జీ కిడారి శ్రావణ్ కుమార్

**ముంచంగిపుట్టు, నవంబర్ 30 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలంలో తెలుగదేశం పార్టీ ముఖ్య నేతలతో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ఏ గ్రామంలో పర్యటించిన వైసీపీకి ఎందుకు ఓటు వేశాం రా బాబు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లాల్సిన భాధ్యత నాయకులు కార్యర్తలదే అని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై విస్తృత స్థాయిలో ప్రచారం చెయ్యాలని ప్రతి ఇంటికి వెళ్ళి వివరించాలని తద్వారా ఈ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని రాబోయేది తెలుగు దేశం పార్టీ దే అని రాబోయే ఎన్నికల్లో గెలుపు దిశగా అడుగులు వేయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి శ్రావణ్ కుమార్ వెంట మండల అధ్యక్షుడు కిల్లో బలరాం మహిళా అధ్యకురాలు సన్యసమ్మ పార్లమెంట్ కార్యదర్శి శాస్త్రిబాబు దారేల సర్పంచ్ పాండు రంగ స్వామి వనబసింగి సర్పంచ్ లక్ష్మణ్ మాజీ సర్పంచులు రామస్వామి ములియ ప్రసాద్ లైకోన్ నీలకంతం పాత్రుడు మండి ప్రభ మధు రామదాసు చిన్నబాబు హుస్సేన్ రఘుపతి పడాల్ పరశురామ్ కొమ్ములు రాజు రామచందర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఏజెన్సీ మరో కాశ్మీరం

**విశాఖపట్నం, డిసెంబర్ 24 ప్రభాతవార్త**

చలికాలం... ప్రకృతి సోయగాలకు నిలయం... మరే కాలంలోనూ కనిపించని ప్రకృతి అందాలు ఒక్క శీతా కాలంలోనే కనువిందు చేస్తుంటాయి... జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందిస్తుంటాయి... దట్టంగా అలముకునే పొగమంచు, మన చుట్టూ, చేతికి అందేంత ఎత్తులో తేలియాడే మేఘాలు.. చలికాలంలో మాత్రమే సాధ్యం... ప్రకృతి మధ్యలో నిల్చుంటే... దాని మజానే వేరు... వెన్నులో వణుకుపుట్టించేంతటి చలిని తట్టుకోవడానికి అవసరమైన దుస్తులను ధరించగలిగితేనే అందాలను ఆస్వాదించగలుగుతాం..

### స్వర్గంలా మారిన ఏజెన్సీ...

సూర్యుడి లేలేత కిరణాల వెచ్చదనాన్ని ఆస్వాదిస్తూ... మేఘాల మధ్య తిరుగాడటానికి ఏ పశ్చిమ కనుమలకో... లేదా ఊటికో వెళ్లనక్కర్లేదు... మన విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతం చాలు.మన రాష్ట్రంలో విస్తరించిన తూర్పు కనుమలు సరికొత్త అందాలను పుణికిపుచ్చుకున్నాయి. ఏజెన్సీ స్వర్గధామంలా మారింది అంటే అతిశయోక్తి కాదు. ఇదివరకెప్పుడూ లేనంతగా కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఫలితంగా... దట్టమైన మేఘాలు, పొగమంచు విశాఖ ఏజెన్సీ పర్వత పంక్తులను ఆవరించుకున్నాయి.

### అరుకు, లంబసింగికి తోడుగా....

ఇది వరకు విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతం మొదట గుర్తుకొచ్చేది అరకులోయ... అరకును సందర్శించడానికి పర్యాటకులు పోటెత్తే వారు. క్రమండా అక్కడి అందాలు కనుమరుగవుతున్నాయి. పట్టణీకరణ పెరిగింది. ఫలితంగా... ఇదివరకటి రోజులతో పోల్చుకుంటే... అరకు కొంత సహజ స్వరూపాన్ని కోల్పోయినట్టే కనిపిస్తోంది. ఇదే సమయంలో లంబసింగి వెలుగులోకి వచ్చింది. ఏపీలో అత యంత కనిష్టస్థాయి ఉష్ణోగ్రత నమోదయ్యేది ఇక్కడే అయిదారేళ్లుగా చలికాలంలో లంబసింగిలో పర్యాటకుల తాకిడి పెరిగింది.

### వంజంగి హిల్ స్టేషన్...

ఇప్పుడు మరో కొత్త హిల్ స్టేషన్ పేరు మారుమ్రోగుతోంది. అదే.. వంజంగి. లంబసింగి–అరుకులోయ మధ్యలో ఉంటుంది ఈ కొత్త పర్యాటకప్రాంతం. పాడేరుకు సమీపంలో ఉన్నటువంటి ఈ మండల కేంద్రం ప్రకృతి సోయగాలకు నిలయం. మండలకేంద్రం పాడేరు నుంచి అర కిలోమీటర్ల దూరం. విశాఖపట్నం నుంచి వంజంగి సరిగ్గా వంద కిలోమీటర్లు దూరంలో ఉంది. కార్లు, బైక్స్ ద్వారా రాకపోకలు సాగించడానికి రోడ్డు అనువుగా ఉంటుంది. విశాఖ నుంచి మూడు గంటల్లో వంజంగికి చేరుకోవచ్చు. పాడేరుకు సమీపించిన తరువాత పొగమంచు వల్ల రోడ్డు సరిగ్గా కనిపించదు.

### 3,400 మీటర్ల ఎత్తులో....

సముద్రమట్టం నుంచి 3,400 మీటర్ల ఎత్తులో ఉంటుంది ఈ వంజంగి హిల్ స్టేషన్. సాధారణంగా హిల్ స్టేషన్స్‌ల్లో ఒకటి లేదా రెండు వ్యూ పాయింట్లు ఉంటుంటాయి. వంజంగిలో మాత్రం అయిదుకు పైగా వ్యూపాయింట్స్ ఉన్నాయి. వంజంగి వ్యూపాయింట్, వంజంగి క్లౌడ్ హిల్ టాప్, వంజంగి సన్ వ్యూ, కొత్తవలస వ్యూపాయింట్, ట్రెక్కర్స్ వ్యూ పాయింట్స్ ద్వారా అక్కడి అందాలను చూడవచ్చు. క్లౌడ్స్ ఆఫ్ ఓషన్‌గా పిలుస్తుంటారు ఇక్కడకు వచ్చిన పర్యాటకులు.

### అరకు-లంబసింగి- వంజంగి టూరిస్ట్ సర్క్యూట్...

అరకులోయ నుంచి లంబసింగి మధ్య దూరం సుమారు 90 కిలోమీటర్లు... పాడేరు మీదుగా ఈ రోడ్డు సాగుతుంది. అదే పాడేరుకు అర కిలోమీటర్లు దూరంలో ఉండే వంజంగిని కలుపుకొని టూరిస్ట్ సర్క్యూట్గ్‌ఆ రూపొందించడానికి ఏపీ పర్యాటక మ oత్రిత్వ శాఖ సన్నాహాలు పూర్తి చేసింది. లంబసింగి నుంచి 47, అరుకు నుంచి 50 కిలోమీటర్లు దూరంలో ఉంటుంది వంజంగి. అందుకే ఈ మూడు ఒకే మార్గంలో ఉండటం వల్ల దీన్ని టూరిస్ట్ సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తోంది.

## కంబాల కొండ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం

### ప్రకృతి వరం...

**విశాఖపట్నం, ప్రభాతవార్త**

కంబాల కొండ విశాఖపట్నం సమీపంలో ఉన్న ఒక వన్యప్రాణి సంరక్షణ కేంద్రం. ఇది ప్రకృతి ప్రేమికులకు నిలయం... 1970 నుంచి ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ ఆధ్వర్యంలో నడుస్తుంది. అంతకు మునుపు ఇది విజయనగరం రాజుల ఆధీనంలో ఉండేది. ఇక్కడ చిరుత పులులు ఎక్కువగా కనిపిస్తాయి. ప్రకృతి ప్రేమికులు ఎక్కువగా ఈ ప్రాంతాన్ని సందర్శించడానికి వస్తూఉంటారు. దీని భౌగోళికం విశాఖపట్నానికి ఉత్తర దిక్కు 17.34 డిగ్రీల నుంచి 17.47 ఉత్తర అక్షాంశాల మధ్యన, 93.04 నుంచి 83.20 తూర్పు రేఖాంశాల మధ్యన, ఐదవ జాతీయ రహదారికి పడమర వైపున నెలకొని ఉన్నది. విశాఖపట్నానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఈ ప్రాంతం ఎక్కువగా ఉష్ణమండల సతత హరితారణ్యాలు, పచ్చికబయళ్లు, కొండలు, లోయలతో కూడుకుని ఉంటుంది. ఈ ప్రాంతంలో ఉన్న పచ్చికబయళ్లు, చుక్కల జింకలు, అడవి, ప్రతిబింబాలు, నెమళ్లు, ఎర్రటిపండ్లు, వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఎంతోమందిని ఆకర్షిస్తోంది. ప్రకృతి తల్లి ఒడిలో సేద తీరాలనుకునే ప్రతీ ఒక్కరూ కంబాల కొండ అందాలకు ముగ్ధులవుతూనే ఉంటున్నారు.





# నేడు వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ



-వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద 62.31లక్షల మంది పంపిణీ
-సర్వం సిద్ధం చేసినట్లు డిప్యూటీ సీఎం వెల్లడి

విశాఖపట్నం(అల్లిపురం), నవంబర్ 30, ప్రభాతవార్త

వైయస్ఆర్ పెన్షన్ కానుక కింద 62.31 లక్షల మంది లబ్ధిదారులకు పెన ్షన్ల పంపిణీకి ప్రభుత్వం సర్వం చేసినట్లు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ నెల పెన్షన్ మొత్తాలను డిసెంబర్ 1వ తేదీన నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దే వారి చేతికి అందించాలన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సంకల్పంలో భాగంగా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. గురువారం తెల్లవారుజాము నుంచే వాలంటీర్లు పెన్షనల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అన్నారు. ఈ మేరకు పెన్షన ్ల కోసం ప్రభుత్వం రూ. 1584.87 కోట్ల రూపాయలను ఇప్పటికే విడుదలత చేసిందని తెలిపారు. నవంబర్ 2022 నుంచి 17,173 అమరావతి భూమిలేని పేదల పింఛన్లు వైయస్ఆర్ పింఛను కానుకతో ఏకీకృతం మిగతా11లో

# రూ.32.35 కోట్ల విద్యాదీవెన నిధులు విడుదల



## 47,775 మంది విద్యార్థులకు లబ్ధి

ప్రభాతవార్త, విశాఖపట్నం

రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని విద్యా దీవెన కార్యక్రమం కింద జులై - సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించి విద్యార్థులకు విద్యా దీవెన పథకం కింద నిధులు విడుదల చేశారని జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 11.02లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.694 కోట్లను బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమచేశారన్నారు. దీంతో విశాఖ జిల్లాలోని 47,775 మంది విద్యార్థులకు గాను 32 కోట్ల 35లక్షల 9వేల 615 రూపాయలను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమచేశారన్నారు. దీనికి సంబంధించి ప్రజాప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు మెగా చెక్కురూపంలో అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, పండుల రవీంద్రబాబు, గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ కొండా రమాదేవి, నెడ్క్యాప్ చైర్మన్ కెకె రాజు, ఎపి యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, సంఘీక సంక్షేమశాఖ డైరెక్టర్ రమణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏ విద్యార్థి.. చదువులకు దూరంకాకూడదనే

# జగనన్న విద్యా దీవెన పథం

## ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త

జగనన్న విద్యాదీవెన పథకం జూలై-సెప్టెంబర్ త్రైమాసికం నిధులు రూ.694 కోట్లను సీఎం జగన్మోహన్‌రెడ్డి బుధవారం నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశారని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన ట్విట్టర్ వేదికగా పలు అంశాలపై స్పందించారు. పిల్లల చదువే ఆస్తిగా భావించే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన కింద ఇప్పటివరకు మొత్తం రూ.12,401 కోట్లు అందించారని వెల్లడించారు. ఆర్థిక స్తోమత లేక ఏ విద్యార్థి ఉన్నత చదువులకు దూరం కాకూడదని జగనన్న విద్యా దీవెన పథకం కింద పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంటును ఈ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

### ప్రజారోగ్యమే ధ్యేయంగా.....

ప్రజారోగ్యమే ధ్యేయంగా ప్రభుత్వాస్పత్రుల్లో మానవ వనరుల కొరతకు తావివ్వకుండా ఈ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని విజయసాయిరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే 46 వేలకు పైగా పోస్టులను భర్తీ చేసిందని చెప్పారు. ఈ క్రమంలోనే తాజాగా 461 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ నోటిఫికేషన్ జారీ చేసిందని ఆయన వెల్లడించారు.

# నేవీ డే ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## డాక్టర్ ఎ.మల్లికార్జున



ప్రభాతవార్త, విశాఖపట్నం

డిసెంబర్ 4వ తేదీన జరగనున్న నేవీ డే ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, నేవల్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. మంగళవారం సాయంత్రం ఆర్కెబీచ్ సమీపంలోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ వద్ద ఏర్పాటు చేస్తున్న ప్రధాన వేదిక ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రముఖులు వీక్షించేందుకు అనువుగా వేదిక ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రముఖులు వీక్షించేందుకు అనువుగా వేదిక ఏర్పాట్లకు సంబంధించి పలు సూచనలు చేశారు. వేదిక పరిసర ప్రాంతాలు మొత్తం లైటింగ్ ఏర్పాట్లు చేయాలని జీవీఎంసీ కమిషనర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 4వ తేదీ సాయంత్రం భారత రాష్ట్రపతి 4.25 నిమిషాలకు ప్రధాన వేదిక చేరుకుని నావికా విన్యాసాలను వీక్షిస్తారన్నారు. అదే విధంగా ఏపీకి సంబంధించినమిగతా11లో

# 'మహా' నగరమా? కుగ్రామమా..?

అపరిశుభ్రతతో 8వ వార్డు, చినరుషికొండ ప్రాంతం రోడ్లు

డ్రైనేజీ వ్యవస్థ లేక మురికినీటి నిల్వలతో అనారోగ్యంపాలవుతున్న జనం

ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాఠశాల చిన్నారులు

ఫిర్యాదులు చేస్తున్నా... పట్టించుకోని 'గ్రేటర్' యంత్రాంగం

సదుపాయాల కల్పనకు నిధులు లేవంటూ పొంతనలేని సమాధానాలు



(ప్రభాతవార్త-విశాఖపట్నం)



ప్రజలకు మెరుగైన సేవలందించాల్సిన 'గ్రేటర్'... ఆ ప్రజలకు అనారోగ్యం తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. సకాలంలో పన్నులు చెల్లిస్తున్నా... మౌళిక సదుపాయాలను కల్పించడంలో మాత్రం జీవీఎంసీ యంత్రాంగం విఫలమవు తున ్నట్టు తెలుస్తోంది. జీవీఎంసీ పరిధిలోని 8వ వార్డు పరిధి, చిన రుషికొండ(ప్రభుత్వ పాఠశాల పక్కన) ప్రాంతం కుగ్రామాన్ని తలపిస్తోంది. ఈ ప్రాంతాన్ని కాస్త చూస్తే... ఇంత అధ్వాన్నమైన ప్రాంతం 'మహా' విశాఖ నగరంలో వుందా? అనిపించకమానదు. రోడ్లే కాదు... కనీసం డ్రైనేజీ సదుపాయంలేక.. ఆయా ప్రాంతీయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలుస్తోంది. స్థానిక నివాస ప్రాంతాలకు వెళ్లే వారితో పాటు పక్కన వున్న ప్రభుత్వం పాఠశాలకు వెళ్లేందుకు కూడా విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మట్టిరోడ్డు మార్గమంతా... దుర్గంధం వెదజల్లుతోంది. డ్రైనేజీ నీటితో ఆ మట్టిరోడ్డు ప్రాంతమంతా కూరుకుపోతోంది. అయినా... స్థానిక నివాసులతో పాటు విద్యార్థుల కూడా ప్రత్యామ్నం లేక ఆ మార్గం మీదుగా వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతున్నట్టు మిగతా11లో

# ప్రజలకు సురక్షితమైన నీటిని అందించాలి

## రిజర్వాయర్లను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు

విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త



ప్రజలకు ప్రాణాధారమైన, సురక్షితమైన త్రాగునీటిని అందించాలని జీవీఎంసీ కమిషనర్ కమిషనర్ పి.రాజాబాబు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని పలు రిజర్వాయర్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర ప్రజలకు సురక్షితమై త్రాగునీటిని అందించాలని, రిజర్వాయర్లు ఎప్పటికప్పుడు అధికారులు పంపింగ్‌లో ఎటువంటి లోపాలు లేకుండా పర్యవేక్షించాలని, పంపింగ్‌లో విద్యుత్ ఆటంకం కలిగితే జనరేటర్లు ఎప్పటికప్పుడు సిద్ధంగా వుంచుకోవాలన్నారు. నీటి శుభ్రత విషయంలో రాజీలేకుండా మిగతా11లో



మంగళగిరి, ఏపీ మారిటైమ్ బోర్డు కార్యాలయంలో బుధవారం ఏపీ పోర్టు అభివృద్ధి నిమిత్తం ఐదవ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డితో పాటు పలువురు అధికారులు కూడా పాల్గొన్నారు. (ప్రభాతవార్త-విశాఖపట్నం)

# శ్రీకనకమ్మ ఆలయంలో రెండో గురువారంకు ఏర్పాట్లు పూర్తి

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఉత్తరాంధ్ర జిల్లాల కల్పవల్లిగా పేరొందిన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాల రెండో గురువారంకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లతో పాటు మంచినీటి తదితర సదుపాయలను ఏర్పాటు చేశారు. రెండో గురువారం కావడంతో భక్తులు అధికంగా అమ్మవారిని దర్శించుకొని అవకాశముంది. ఈ నేపథ్యంలో... భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వుండేందుకు దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలంతో పాటు ఈఓ శిరీషా కూడా అధికారులతో సమీక్షించారు. బుధవారం రాత్రి ఆలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లతో పాటు అన్నదానం, ప్రసాద్ కేంద్రాలను

# నేవీ డే రిహార్సల్స్





నేవీ డే కు ట్రాఫిక్ ఆంక్షలు 6లో

# విశాఖలో విస్తృతంగా తనిఖీలు

రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చెక్ పోస్టుల పికెట్లు ఏర్పాటు







6లో

# సమగ్ర భూసర్వే పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ముత్తంశెట్టి

అల్లిపురం, నవంబర్ 30, ప్రభాతవార్త

ఆనందపురం మండలం కనుమాం పంచాయితిలో వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్షణ పథకం మీ భూమి-మా హామీ సమగ్ర భూసర్వే పాస్ పుస్తకములు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కనుమాణం గ్రామంలో మొత్తం 987.091 ఎకరముల భూమి విస్తీర్ణం కలదు అందున 621.60 ఎకర మలు భూమి , 365.491 ఎకరముల ప్రైవేటు భూమి కలదు రీసర్వే జరిగిన తరువాత మిగతా11లో





## మాజీ మంత్రి ముత్తంశెట్టిని మర్యాదపూర్వకంగా కలిసిన పంచకర్ల



11లో

# నేటి నుంచి డాక్టర్స్ టి 20 ప్రీమియర్ క్రికెట్ లీగ్

## కోవిడ్ 19 సమయంలో వైద్యులు సేవలు ఎనలేనివి: ఏపీ చాంబర్స్ కామర్స్ అధ్యక్షులు పైడా కృష్ణప్రసాద్

అల్లిపురం, నవంబర్ 30, ప్రభాతవార్త

వైద్య వృత్తిలో నిత్యం తల మునకలైనం వైద్యులకు కాస్త ఉపశమనం ఎంతైనా అవసరమని ఏపీ చాంబర్స్ అధ్యక్షుడు పైడా కృష్ణప్రసాద్ అన్నారు. డాక్టర్స్ టి20 ప్రీమియర్ క్రికెట్ లీగ్ 2022పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ప్రముఖ హోటల్ నందు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై పోస్టర్ రీలిజ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వంటి విపత్కరమైన పరిస్థితులను సైతం డాక్టర్లు అదిగమించడంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. రెండేళ్ల వరకు కరోనా సేవలందించిన డాక్టర్లు మానసిక, శారీరిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఈ తరహా క్రికెట్ లీగ్స్ ద్వారా వారిలో నూతన ఉత్తేజాన్ని కలిగించేందుకు దోహదం చేస్తాయన్నారు. డిసెంబర్ ఒకటి నుంచి ఆరో తేదీ వరకు మిగతా11లో



## అయ్యప్ప భక్తులు ప్రత్యేక పూజలు



కశింకోట నవంబరు 30,(ప్రభాతవార్త

చింతపాలెం గ్రామంలో మోదకొండమ్మ గుడి వద్ద బుధవారం అయ్యప్ప భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతల పాలెం జే.తుని పంచాయతీ సర్పంచులు అయ్యప్ప స్వామి మాలాధారణ వేసుకుని భక్తులతో పాల్గొని మూడు గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి చేస్తాయని దేవాలయానికి సంబంధించిన నిధులను సమకూర్చుతామని అన్నారు.నేడు అయ్యప్ప భక్తులతో అమ్మవారిని దర్శించుకున్నారు.దేవాలయం వద్ద భక్తులు ఏర్పాటుచేసిన సన్నిధి మాల వేసిన అయ్యప్ప భక్తులు స్వీకరించారు.అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమం మోదకొండమ్మ దేవాలయం వ్యవస్థాపకులు బోని గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చింతలపాలెం సర్పంచ్ గురుస్వామి కొట్టే రాము,జే.తుని సర్పంచ్ కోన నాగేశ్వరరావు(వాలువోదలవతలు) అయ్యప్ప భక్తులతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## తాళ్ళపాలెం శాఖ గ్రంథాలయం ఆకస్మిక జేసీ తనిఖీ



కశింకోట నవంబరు 30,ప్రభాతవార్త

తాళ్ళపాలెం శాఖ గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ జేసీ,రికార్డును పరిశీలిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్య దర్శి ఆర్.వి.వెంకటరావు రికార్డ్స్ చూపిస్తున్న గ్రంథాలయాధికారి కె.జగన్.ధరవత్తు దారును ఎక్కువ సంఖ్యలో చేర్పించాలని సూచనలిచ్చారు.గ్రంథాలయ నిర్వహణ సంతృప్తిగా ఉందని గ్రంథాలయాధికారిని అభినందించారు.

## లింగ వివక్షతపై ర్యాలీ



కశింకోట నవంబరు 30,ప్రభాతవార్త

కశింకోట లింగ వివక్షతపై ర్యాలీ బుధవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు వెంకటేశ్.జ్యోతి మాట్లాడుతూ జెండర్ క్యాంపెన్ లింగ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా గ్రామ స్థాయి లో స్వయం సహాయక సంఘాలలో మహిళలకు, బాలికలకు,బాలురకు వారి ఘయం వివక్ష లేకుండా సమాజంలో గౌరవప్రదమంగా జీవితాలను గడపడానికి వారి శక్తి సామర్ధ్యాలను పెంపొందించి కోవాలి అని అన్నారు.ఆడపిల్లలపై అత్యాచారాలు అక్రమ రవాణా అరికట్టాలి.లింగ వివక్షతను నిర్మూలించాలి.మహిళలపై హింసను అరికట్టాలి.మహిళలపై చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి.మహిళలు రక్షణ మన అందరి బాధ్యత ఆడపిల్లలని 18సం నిండిన తర్వాతే పెళ్లి చేయాలి అన్నారు.ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపల్ ఎ.శ్రీధర్ రెడ్డి వెలుగు సిసి సత్యనారాయణ వెలుగు వి.ఒ.ఏ.లు,ఉపాధ్యాయులు పాల్గొనడం వరిగింది.

## పేదల గడప వద్దకే సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే ధర్మశ్రీ



చోడవరం, నవంబరు 30, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్ పాలనలో పేదల గడప వద్దకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం మండలం దుద్దుపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. మూడేళ్ల పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన అందిస్తూ పేదలకు తోడుగా నిలిచారన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా పారదర్శకంగా అవినీతి లేని విధంగా పథకాలను అందిస్తున్నారని ఈ పథకాలను మరింత సమర్థవంతంగా పటిష్టంగా అమలు చేసేందుకు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ప్రజల నుంచి మంచి సలహాలు సూచనల కోసం జగనన్న నన్ను మీ దగ్గరకు పంపారని ధర్మశ్రీ ప్రజలకు వివరించారు. అర్హత వుండి సాంకేతిక ఇతరత్రా కారణాల వల్ల సంక్షేమ పథకాలు రానివారికి పథకాలు వర్తింప చేయాలని సంబంధిత శాఖాధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతే జగన్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అర్హులైన వారి ఇంటికి సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ పథకాలే పేదల ముఖాలలో చిరు నవ్వులు చిందుతున్నాయన్నారు. భవిష్యత్ రోజుల్లో కూడా సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని ధర్మశ్రీ పిలుపునిచ్చారు.

## వైఎస్సార్ ఇళ్ల నిర్మాణాల్లో కాంట్రాక్టర్ల అవినీతి నశించాలి



చోడవరం, నవంబరు 30, ప్రభాతవార్త

చోడవరం మండలంలో వైఎస్సార్ గృహ నిర్మాణ నిమిత్తం జగన్ కాలనీ ఇల్లు నిర్మాణం చేపట్టడానికి వాలీవాలని డబ్బులను ఇస్తానని హామీ ఇచ్చి ఇల్లు నిర్మాణాలు చేపట్టలేని పరిస్థితి చోడవరం ఎమ్మెల్యే కాంట్రాక్టర్ తీసుకువచ్చి వైఎస్సార్ ఇల్లు లబ్ధిదారుల వేత 25వేల రూపాయలు తీసుకుని దమ్ము కాంట్రాక్టర్ వద్ద అగ్రిమెంట్ చేయించి ఇల్లు నిర్మాణం చేపట్టకుండా లబ్ధిదారులు కాంట్రాక్టర్ ఆఫీస్ వద్ద వెళ్లి అడిగా 25000రు వెనక్కి ఇచ్చేస్తామని చెప్పి గొయ్యులు తీసి 25000 సరిపోవని చెబుతున్నారు. నిర్మాణం చేస్తున్న లబ్ధిదారుల వద్ద పునాదులు రెండు అడుగులు ఎత్తు చేయాలని ఎగస్ట్రా 50వేలు అవుతుందని గవర్నమెంట్ సెన్సెడ్ చేయాలని 25వేల ఎగస్ట్రా అవుతుందని మొత్తం ఆరు లక్షల చెల్లిస్తేనే ఇళ్ల నిర్మాణం చేపడతామని లబ్ధిదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కాన్ఫిడెన్షియల్ ప్రెస్ ఐఏఎస్ జాయింట్ కలెక్టర్ స్పందించి కుమ్ముక్కులు ఇల్లు లబ్ధిదారులు కాంట్రాక్టర్ కు చెల్లించకపోతే వారి యొక్క పట్టాలను వెనక్కి తీసుకుంటామని స్థానిక వైఎస్సార్ చోటా నాయకులు వైఎస్సార్ కాలనీ ఇల్లుల్ని పట్టాలు ఇచ్చి కాంట్రాక్టర్లు చేత లబ్ధిదారుల వద్ద తీసుకున్న సొమ్ములోంచి కట్టి ఇవ్వాలని ప్రతిపాదన పెట్టి సామాన్యుల భయాన్ని గురిచేస్తూ పున్న కాంట్రాక్టర్లపై చర్యలు చేపట్టాలని సీపీఐ డిసెంబర్ 2వ తేదీన స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద ఆనాడుల్లో జిల్లా కార్యదర్శి సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో పెద్దఎత్తున వైఎస్ఆర్ ఇల్లు లబ్ధిదారులు అందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

## ఉద్యోగులు ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకోండి : ఎంపిపి వెంకటపద్మలక్ష్మి



పరవాడ,నవంబర్30, ప్రభాతవార్త

మండలంలో అందరు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకోవా లని ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి అన్నారు. బుధవారం మండల పరిషత్ సర్వ సభ్య సమా వేశాన్ని ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి అధ్యక్ష తన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి, చేపడు తున్న అభివృద్ధి పనులు సభ దృష్టికి తీసుకు వచ్చారు. అయితే కొందరు అధికారుల తీరును వారి ఉద్యోగ బాధ్యతలపై పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకు వచ్చారు.గ్రామాల్లో ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకోకుండా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని వీటి విషయం కొందరికే చెప్పడం వల్ల ఏ విషయాలు ప్రజలకు తెలియడం లేదని సభలో అధికారులను నిలదీసారు.మరో వైపు ప్రభుత్వ పధకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్ళాలని సచివాలయ సిబ్బందిని మండల స్థాయి అధికారులు పర్యవేక్షించాలని సభలో పలువురు అన్నారు.అనంతరం జీవీఎల గ్రామ వాలంటీర్ల ఖాళీల్లో భర్తీ అయిన వారికి నియామక పత్రాలను అందించారు. ఈసమావేశంలో ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి,జెడ్‌పిటిసి పియస్ రాజు, ఎంపిటిసి పైల శ్రీనువాసరావు,సర్పంచ్‌లు సిరపురపు అప్పల నాయుడు, కన్నూరు దేవి,చింతకాయల సుజాత, దేవర మహేష్,ఎండిఓ హేమసుందరరావు, తహశీల్దార్ ప్రకాశరావు, ఎంఈఓ సునీత పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక, నవంబర్30, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవీఎంసీ నిధులు వార్డు పరిధిలోనున్న అభివృద్ధికి మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జీవీఎంసీ ఈఈ, ఏఈ, వైసీపీ నాయకులు బొద్ద గోవింద్, కోమటి శ్రీనివాస్, ప్రసాద వేణుబాబు, దుర్గప్రసాదరావు, టీడీపీ నాయకులు రాజుసోగారు, వర్రె రాంబాబు, దానయ్య, కడిశె ఈశ్వరరావు, సూరిబాబు, జోసఫ్, బొడ్డ సన్యాసి, గెద్దాడ రాంబాబు, మల్ల రాము, దేముళ్ల తదితరులు పాల్గొన్నారు.

## బూత్‌కమిటీల నియామకంలో బిజెపి నేతలు



కొయ్యూరు, నవంబర్30, ప్రభాతవార్త

పార్టీబలోపేతమే లక్ష్యంగా మండలంలోని వివిధపంచాయితీల పరిధిలోని గ్రామాల్లో బూత్ కమిటీల నియామకంలో బిజెపినేతలు బిజీబిజీగా ఉన్నారు. ఇందులోభాగంగా బుధవారం బిజెపిగిరిజనమోర్చా రాష్ట్రప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు, మండలపార్టీ అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు ఆధ్వర్యంలో మండలంలోని బంగారంపేటపంచాయితీ కొత్తూరుగ్రామాన్ని సందర్శించిన బిజెపినేతలు ప్రజలతో మాట్లాడుతూ–భారతదేశ అభ్యున్నతికి, పేదలసంక్షేమానికి ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో కేంద్రంలోని బిజెపిప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించారు. ప్రతీఒక్కరూ బిజెపికి మద్ధతుప్రకటించి మరలా కేంద్ర,రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోనికి వచ్చేలా చొరవతీసుకోవాలని కోరారు. ఈ సంధర్భంగా బూత్‌కమిటీలను నియమించారు. కార్యక్రమంలో గిరిజనమోర్చా జిల్లాప్రధానకార్యదర్శి అరిమెలరాజు, గిరిజనమోర్చా జిల్లాఉపాధ్యక్షులు రీమెలచంద్రరావు, మండల ఉపాధ్యక్షులు కూడాకర్రయ్య, కోపరేటివ్‌జిల్లా కన్వీనర్ పోతురాజు, స్పోర్ట్స్ సెల్ జిల్లాకన్వీనర్ శ్రీనుబాబు, నేతలు కయ్యంరాజేశ్వరి, పాంగి లావణ్య, సెగ్గెనానిబాబు, పాంగిలీలాకృష్ణ, మాదలకుమారి, పలువురు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా..ఉల్లాసంగా..!

### ఆకట్టుకున్న కెజిబివి వనభోజనమహోత్సవం

కొయ్యూరు, నవంబర్30, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో ఆహ్లాదకక వాతావరణంలో నిర్వహించిన వనభోజనమహోత్సవం ఉత్సాహంగా, ఉల్లాసంగా సాగింది. విద్యాలయానికి చెందిన పలువురు బాలికలు క్రమబద్ధంగా, గ్రూపులవారీగా చేసిన నృత్యాలు అతిధులను, చూపరులను ఆకట్టుకున్నాయి. ఎంపిపి బడుగు రమేష్‌బాబు, తహశీల్దార్ తిరుమలరావు, ఎంఇఒ బోడంనాయుడు, కొయ్యూరు ఎస్ఐ రాజారావు, రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం, తదితర మండలప్రముఖులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పలుపాఠశాలలు, కళాశాలకు చెందిన ఉపాధ్యాయులు ఈ వనభోజనమహోత్సవంలో పాల్గొని ఆతిధ్యాన్ని స్వీకరించారు. బాలికలు చేసిన నృత్యాలు అతిధులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సంధర్భంగా అతిధులు ఎంపిపి బడుగు రమేష్ తదితరులు మాట్లాడుతూ–విద్యార్థులు క్రమశిక్షణ కలిగిన విద్యను అభ్యసించాలని, అలాగే విద్యతోపాటు ఆటపాటల్లోనూ రాణించాలని, ప్రావీణ్యంగల రంగంలో ఉన్నతశిఖరాలను అధిరోహించి విద్యనేర్పిన గురువులకు, కన్నతల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కెజిబివి ప్రత్యేకాధికారిణి శాంతి, ఉపాధ్యాయులు లక్ష్మి, ప్రశాంతి, ప్రియాంక, రమణకుమారి, రమణ, సత్యవతి, సుహాసిని తదితరసిబ్బంది పాల్గొన్నారు.

## 90శాతం పదవులు మనవే..

### వచ్చేఎన్నికల్లో గెలుపుకు మరితపతిష్టం కావాలి.. ఎఎంసి చైర్మెన్ అభినందన సభలో.. ఎమ్మెల్యే గణేష్



గొలుగొండ నవంబర్ 30,ప్రభాతవార్త

నియెజకవర్గంలో 90శాతం పదవులు మనవేనని.. తిరికి అధికారంలోకి వచ్చేందకు మరింత పతిష్టంగా పనిచేయాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. అడవిరాజులు బాబు గిడివద్ద ఏర్పాటు చేసిన అభినందన సభలో అయన పాల్గొని రాభోవు ఏన్నికల్లో గెలిచి పదవులను కోనసాగేలా కృషిచేయాలన్నారు. రావణాపల్లి పంచాయితీకి చెందిన కోల్లు సత్యనారాయణ గొలుగొండ మండల వ్యవసాయ సలహామండలి చైర్మెన్ పదవీభాద్యతలు చేపట్టిన సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేసారు. ఈ సభకు హజరైన మఖ్యానాయుకులకు దిశానిర్ధేశం చేస్తు ప్రజాఅదనతో మరలా మనమే అధికారంలోకి వస్తున్నామని దిమా వ్యక్తం చేసారు. ప్రతిపక్షంలో ఉన్న మహిళా ఓటర్లు సమక్షేమ,ప్రజా పాలనకు అకర్షితులై ఏన్నికల్లో తమ సత్తా చూపేందకు సిద్దంగా ఉన్నారని అన్నారు. పేదరికం ఒక్కటే కోల మానంగా అన్ని సంక్షేమ పధకాలు నేరుగా అర్హులకే అందిస్తున్న ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి మరో 30ఏళ్ళు మఖ్యమంత్రిగా కోనసాగుతారని అన్నారు. ఇంతటి పారదర్సికమైన పాలన మునుపెన్నడు లేదు భవిస్యత్‌లో ఏవ్వరు అందిచలేని జోస్యం పలికారు. జెడ్పిటీసి సుర్ల వెంకట గిరిబాబు మాట్లాడుతూ మండల నాయుకులు అంతా సమన్వయంగా పనిచేసి రాభోవు ఏన్నికలకు సన్నద్దం కావాలన్నారు. సర్పంచ్,ఎంపిటీసిలు, నామినెటెడ్ పదవులు అనుభవిస్తు వారు,రాబోవురోజుల్లో మరిన్ని పదవులు పోందేందుకు సమిష్టిగా ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహనరెడ్డి,నర్సీపట్నంలో గణేష్ అన్న గెలుపు తద్యమని దేశంలో ఏపార్టీకి లేనంత సమర్ధవతమైన నాయకత్వం వైసిపికి ఉందన్నారు. అలాగే యువత 90శాతం పార్టీకి ఉన్నారని అన్నా రు. అనతరం నూతన ఎఎంసి చైర్మెన్ కోల్లు సత్యనారాయణను ఎమ్మెల్యే సాలువాతో అభినందించి, మండలంలో రైతులులతో మమేకం అవ్వాలని అన్నారు. నర్సీపట్నం వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మెన్ చిటికెల బాస్కరనాయుడు,మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ,మండల మహిళా విభాగ అధ్యక్షు రాలు లోచల సుజాత,ఎంపిపి గజ్జలపు మణికుమారి,వైస్‌ఎంపిపిలు అదినారాయణ, నాగమణి, పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు,రామకృష్ణ,ఎంపిటీసిలు లెక్కల అప్పలనాయుడు, సర్పంచులు, మఖ్యానాయుకులు పాల్గోన్నారు.

## పాతకృష్ణాదేవిపేటలో..పౌరహక్కుల దినోత్సవం

గొలుగొండ నవంబర్ 30, ప్రభాతవార్త



సమాజంలో ప్రతీ ఒక్కపౌరుడు తమ హక్కులను పొందే అవకాశం రాజ్యాంగం కల్పించిందని పాత కృష్ణాదేవిపేట సర్పంచ్ పందిరి సత్యంనాయుడు అన్నారు. పౌర హక్కుల దినోత్సవం పంచాయితీలో గల దలితవాడలో నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అన్ని తరగతులు వారికి సమానమైన హక్కులు కల్పించబడ్డాయని అన్నారు. అలాగే ఎస్‌సి,ఎస్‌టి అనే భానన లేకుండా సమసమాజంలో ప్రతీ ఒక్కరు సమానమే అన్నారు. తమకు ఏటువంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా తెలియజేవచ్చు అన్నారు. ఈ భేదాలను దూరం చేసేందుకే ప్రతీ నెలలో 30వతేదిన పంచాయితీల్లో ఉన్న దలితవాడల్లో పౌరహక్కుల దినోత్సవం అధికారులు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. తమ కాలనీల్లో ఏటువంటి సమస్యలు,వివక్షతలు ఉన్నట్లు అయితే నేడు అధికారుల వద్దకు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజు, సోషల్ వెల్ఫర్ అధికారి మడ్డు అప్పారావు,అర్ఐ నాగరాజు,కార్యదర్సి కిరణ్మయి,పోలీస్ సిబ్బంది,వైస్ సర్ప ంచ్ దుంపలపూడి సహదేవుడు,స్థానిక నాయుకులు,గ్రామ వాలంటీర్లు,దలిత కాలనీ వాసులు పాల్గోన్నారు.

## చీడిగుమ్మల అర్‌బికేను పరిశీలించిన అర్‌డిఓ



గొలుగొండ నవంబర్ 30, ప్రభాతవార్త


వివాదంతో నిర్మాణ దశంలో నిలిచిపోయిన చీడిగుమ్మల అర్‌బికేను నర్సీపట్నం అర్‌డిఓ హెచ్‌డి జయరామ్ బుదవారం పరిశీలించారు. వివాదంతో కోర్టులో ఉన్న సంగతి పంచాయితీ ప్రజలకు తెలిసిందే అయితే ఈ వివాదంపై అర్‌డిఓ రిపోర్టు,పంచాయితీ,అర్‌అండ్‌బి అభిప్రాయంను కోర్టు కోరడంతో విచారణ చేసారు. అయితే తదుపరి వివరాలు కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు. అయన వెంట జెడ్పిటీసి సుర్ల వెంకట గిరిబాబు, తాహశీల్దార్ జి అనందరావు,పిఎసిఎస్ అధ్యక్షులు రామకృష్ణ,సిబ్బంది పాల్గోన్నారు.

## నక్కపల్లి ఏపీఎన్జీఓ సంఘం ఎన్నికలు ఏకగ్రీవం : అధ్యక్షులుగా మజ్జి గణపతిరావు

నక్కపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త



ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు సమస్యల పరిష్కారానికి కృషిచేస్థామని కొత్తగా ఎన్నికైన సభ్యు లు ఈసంధర్భంగా తెలియచేసారు. పాయక రావుపేట మండలఅభివృద్ధి అధికారివారి కార్యాల యంలో బుధవారం నక్కపల్లి ఏపీఎన్జీఓ సంఘం ఎన్నికలు జరిగాయి. జిల్లాసంఘం సంయుక్త కార్య దర్శి పిఅప్పలరాజు ఎన్నికల అధికారిగా వ్యవహారించిన ఈఎన్నికలలో కార్యవర్గసభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారని ఆయన తెలిపారు. అధ్యక్షులుగా మజ్జిగణపతిరావు, కార్యదర్శిగా కెశ్రీనివాసరావు, వైద్యఆరోగ్య శాఖ ఉపాధ్యక్షులుగా ఎస్ఎస్‌బి ప్రసాద్, మజ్జిశ్రీను పంచాయితీరాజ్, ఆర్‌రాము వెటర్నరీసహాయకులుగా పివి రమణ, ఆరోగ్యశాఖ సంయుక్తకార్యదర్శులుగా బిఅప్పలరాజు, పంచాయితీరాజ్ సౌజన్య ఐసిడిఎస్ సిహెచ్ రామకృష్ణ ఆరోగ్యశాఖ మహిళాసంయుక్త కార్యదర్శిగా ఎసూరీడమ్మ ఆరోగ్యశాఖ తదితరులు ఎన్నుకోబడ్డారని ఎన్నికలఅధికారి పిఅప్పలరాజు తెలియచేసారు.



భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం జిల్లా ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ గాజువాక కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, పావని, నాగేశ్వరరావు, రాజశేఖర్ తదితరులు. గాజువాక, ప్రభాతవార్త



## భారతీయ జనతాపార్టీ యువమోర్చా

### రాష్ట్ర కార్యవర్గసభ్యునిగా శ్రీరంగం రమేష్ నియామకం

పాయకరావుపేటరూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త

భారతీయజనతాపార్టీ యువమోర్చా రాష్ట్రకార్యవర్గసభ్యులు ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీరంగంరమేష్ నియమితులయ్యారు. ఈమేరకు యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు కేతినేని సురేంద్రమోహన్, బీజేపీ రాష్ట్రఅధ్యక్షులు సోమువీర్రాజు, జిల్లా అధ్యక్షులు గండివెంకటసత్యనారాయణ వీరందరికీ కృతజ్ఞతలు తెలియచేసు_ ్తన్నట్లు శ్రీరంగం రమేష్ బుధవారం తెలియచేసారు. గతంలో యువమోర్చాజిల్లాప్రధానకార్యదర్శిగానూ యువమోర్చారాష్ట్ర కార్యవర్గసభ్యులుగా విశిష్టపదవులను అలంకరించిన శ్రీరంగంరమేష్ ప్రస్తుతం పాయకరావుపేట నియోజకవర్గసంయోజక్‌గా నియామక పదవిలో కొనసాగుతున్నారు. యువమోర్చా రాష్ట్రకార్యవర్గసభ్యులు ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులైన శ్రీరంగం రమేష్ ఈసంధర్భంగా మాట్లాడుతూ భారతదేశప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశప్రజలకు దక్షతతో కూడిన పరిపాలన జనరంజకంగా అందిస్తున్నారన్నారు. బీజేపీని ప్రజలంతా ఆదరిస్తున్నట్లు తెలిపారు. తనకు అప్పగించిన భాద్యతలను నెరవేర్చేందుకు శాయశక్తులా శ్రమిస్థానని శ్రీరంగం రమేష్ తెలియచేసారు.

## గీతంలో విదేశీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే సందడి

రుషికొండ, నవంబర్ 30, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ద్వారా నాలుగేళ్ల నర్సింగ్ విద్యను పూర్తిచేసుకుని తమ దేశాలకు తిరిగి వెళుతున్న విదేశి విద్యార్థులకు బుధవారం ప్రత్యేకంగా పట్టభద్రుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన గీతం అకడమిక్ ప్రొవైస్ ఛాన్ ్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్ విద్యార్దులకు ఉత్తీర్ణత పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య రంగంలో నర్సింగ్ వృత్తికి ప్రత్యేక స్దానం ఉందని విద్యార్థులు సేవా దృక్పదంతో ఉన్నత శిఖరాలను ఆధిరోహించాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు. గీతం రిజిస్ట్రార్ ప్రొ.డి గుణశేఖరన్ మాట్లాడుతూ నిర్సింగ్ వృత్తి పట్ల భారత దేశంలో చిన్న చూపు ఉందని ఐతే విదేవీ విద్యార్థులు నర్సింగ్‌కోర్సును కెరీర్‌గా ఎంచుకోవడం ఆభినందనీయమన్నారు. వైద్యులతో పాటు సమానంగా నర్సింగ్ వృత్తి నిపుణులకు డిమాండ్ పెరుగుతోందని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో విదేశీ విద్యార్ధులు సహితం గీతం ఆసుపత్రి ద్వారా ఎనలేని సేవలు అందించారని ప్రశంచారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డా.టి లక్ష్మమ్మ మాట్లాడుతూ భాషా అవరోధాలను అధిగమించి నేపాల్ తదితర దేశాల నుంచి వచ్చిన విద్యార్థులు ఎంతో అంకిత భావంతో కోర్సులు పూర్తి చేసారని తెలిపారు. మొత్తం 22మంది విదేశి విద్యార్థులు నర్సింగ్ విద్యను అభ్యసించిన మొదటి బ్యాచ్ విద్యార్థులుగా తమకు గుర్తుండిపోతారని పేర్కొన్నారు. గీతం అంతర్జాతీయ విద్యార్ది వ్యవహారాల విభాగం డైరక్టర్ డా. కెపిసికిషన్ మాట్లాడుతూ గీతం విశాఖ, హైదరాబాద్ బెంగళూరు ప్రాంగణాలలో 400మందికి పైగా విదేశి విద్యార్థులు వివిధ కోర్సులు అభ్యసిస్తున్నారని తెలిపారు. భారత ప్రభుత్వ స్టడి ఇండియాకార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులకు ప్రభుత్వం స్కాలర్‌షిప్ అందిస్తోందని వెల్లడించారు. కోవిడ్ సమయంలో సహితం ఆన్‌లైన్ ద్వారా బోధన కార్యక్రమాలుకొనసాగించడం విద్యార్థులకు సకాలంలో కోర్సులు పూర్తి చేయడానికి ఉపయోగపడిందన్నారు. నర్సింగ్‌కోర్సులో అధికంగా నేపాలీ విద్యార్థినులు ప్రవేశం పొందడం విశేషం అన్నారు. ఈ సందర్భంగా విదేశీ విద్యార్థులు గీతంలోని సదుపాయాలు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నయని, విశాఖతో తమ అనుబంధం ఎన్నటికి మరిచిపోలేమని పేర్కొన్నారు. విశాఖలో బీచ్‌లు ,అరుకులోని అనంతగిరి విశాఖలోని ఆహారపు రుచులు తమను ఆకట్టుకున్నాయని తెలిపారు.

## ప్రపంచాన్ని నడిపించే శక్తి మహిళల సొంతం

### -ఏయూలో రూ. 2.5కోట్ల వ్యయంతో నిర్మించిన ఎస్‌ఏ ఎల్‌పిజి హాస్టల్ భవనం ప్రారంభం -ఐటి పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

ఏయూ, నవంబర్ 30, ప్రభాతవార్త



ప్రపంచాన్ని నడిపించే శక్తి మహిళల సొంతమని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. బుధవారం శివాజిపాలెంలోని ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సౌత్ ఏషియా ఎల్‌పిజి కంపెనీ ప్రవేట్ లిమిటెడ్ రూ. 2.5కోట్ల వ్యయంతో నిర్మించిన హాస్టల్ భవన సముదా యాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇంజనీరింగ్ పూర్తిచేసిన ప్రతీ విద్యార్థి ఉద్యోగం చేయాలని తద్వారా వారు స్వశక్తితో ఎదగడం సాధ్యపడుతుందన్నారు. తద్వారా విద్యాకు సార్ధకత వ్యక్తిగత అభివృద్ధి సాధ్యపడతాయన్నారు. ఏయూ కల్పిస్తున్న వసతులను సద్విని యోగం చేసుకుంటూ విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఏయూకే గర్వకారణంగా మారాలన్నారు. దేశంలో ఏ నాయకుడు చేయని ఆలోచన రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు నాడు–నేడు పథకంతో అభివృద్ధి చేయడం రూ.15వేల కోట్లు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి వెచ్చించడం జరుగుతోం దన్నారు నేటి తరానికి మనం అందించే నిజమైన ఆస్తి విద్య అని ముఖ్యమంత్రి బలంగా విశ్వసిస్తారన్నారు. డిజిటల్ క్లాస్‌రూమ్ ్స అత్యాధునిక సదుపాయాలు ఆంగ్ల మాధ్యమం అమలు, మౌళిక వసతుల అబివృద్ధి చేసిన విధానం ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. గత మూడు సంవత్సరాలు ఏయూ సాధిస్తున్న ప్రగతి అబివృద్ధి గర్వకారణంగా నిలుస్తున్నాయన్నారు. జాతీయ విద్యాసంస్థలైన ఐఐటీలతో పోటీపడే విధంగా విభిన్న అంశాలలో ప్రగతిని సాధిస్తోందన్నారు. ఎస్‌ఏ ఎల్‌పిజి సంస్థ సామాజిక బాధ్యతగా ఏయూలో హాస్టల్ భవనం నిర్మించడం శుభ పరిణామమన్నారు. త్వరలో శతాబ్ది వేడుకలకు సిద్ధమవుతున్న ఏయూకు మరో హాస్టల్ భవనం నిర్మించి ఎస్‌ఏ ఎల్‌పిసి సంస్థఅందించాలని సూచించారు. రాష్ట్రంలో మరింత పెట్టుబడులు పెట్టాలని పూర్తి సహకారం ప్రభుత్వ పరంగా అందిస్తామన్నారు.సౌత్ ఏషియా ఎల్‌పిజి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సిఈఓ సంజయ్‌కుమార్ గుహ మాట్లాడుతూ ఆంద్రవిశ్వవిద్యాలయం సాధిస్తున్న అభివృద్ధి గర్వకారణమని భవిష్యత్తులో మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత, ప్రాతినిధ్యం పెరగాల్సిన అవస రం ఉందన్నారు ప్రపంచానికి అవసరమైన ఆవిష్కరణలను యువత చేయాలని సూచించారు. పేటెంట్ లు సాదించే దిశగా పనిచేయాలని కోరారు మహిళల భద్రత సంక్షేమం ఆరోగ్యానికి అత్యంత ప్రాధ్యానత ఇస్తూ హాస్టల్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ వర్సిటీకి ఒక ఆభరణంగా మహిళా హాస్టల్ నిలుస్తుందన్నారు. స్వార్గీయ ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ఏయూ మహి ళా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు అందించారని గుర్తుచేసుకునా న్నరు. ఈ కళాశా లలో రపతీ విద్యార్థిని ఉత్తీర్ణత సాధించడం, ఉపాధి అందుకోవడం కళాశాలకు ప్రత్యేక గుర్తింపు ను తెస్తు న్నాయన్నారు. సిఎస్‌ఆర్ నిధులను పుర్తిసాయిలో సార్ధకత చేకూర్చే విధంగా ఎస్‌ఏ ఎల్‌పిజి సంస్థ ఉన్నత ఆశ యంతో ఈ హాస్టల్ నిర్మించి అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్ కె భట్టి, ప్రిన్సి పాల్ ్స ఆచార్య పేరి శ్రీనివాసరావు, వై రాజేంద్ర ప్రసాద్, వి విజయలక్ష్మి, టిశోభశ్రీ, ఎస్‌ఏఎల్‌పిజి సిఎఫ్ఓ జి ఎస్ గిరిధరన్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ ఆర్ రవికుమార్ చీప్ టెక్నికల్ మేనేజర్ ఏ వి కె జగదీష్‌కుమార్, మేనేజర్ ఇ ఆర్ కె వెంకటేశ్వర్లు, సిఎస్‌ఆర్ విభాగం సమన్వయకర్త ఏ ఎస్ వి కొండల రావు తదితరులు పాల్గొ న్నారు. అనంతరం విద్యార్థినులతో స్వయంగా ఏయూ వీసీ హాస్టల్ భవనంలోని గదులును ప్రారంభింపచేశారు.

## నిత్య బుధవారం అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శంకరస్వామి

గాజువాక, నవంబర్30, ప్రభాతవార్త



శ్రీ మణికంఠ జ్యోతి భక్త సేవా సంఘం చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో బుధవారం శ్రీశ్రీశ్రీ శృంగేరి పీఠాధిపతి శంకరస్వామి ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఇక్కడ జరిగిన అన్నదాన కార్యక్రమంనకు ఆశీర్వదించడం జరిగింది. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి చేతుల మీదుగా అన్నదానన్నాని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు తృప్తి చెందేది ఒక్క అన్నప్రసాదం దగ్గరేనని అన్నారు. కార్యక్రమంలో అయ్యప్పస్వామి ఆలయం ప్రధాన అర్చకులు కృష్ణనంబూద్రి, సంఘ ప్రతినిధులు చరపాక నాగార్జునరాజు, నూకనాయుడు, నంబారు రాజు, అప్పలస్వామి, విశ్వేశ్వరరావు, భద్రాచలం పాల్గొన్నారు.

## భారతదేశంలో అతి పెద్ద కార్మిక సంఘం బీఎంఎస్ బీజెపి నేత కెఎన్‌ఆర్

### ఉక్కు కర్మాగారాన్ని కాపాడుతున్న ఎంపీ జీవీఎల్‌కి ధన్యవాదాలు



గాజువాక, నవంబర్30, ప్రభాతవార్త

ఉక్కునగరం సెక్టార్–2లో గల భారతీయ మజ్దూర్ సంఘ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారతీయ జనతా పార్టీ గాజువాక కో–ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు పాల్గొన్నారు. నరసింగరావు మాట్లాడుతూ భారతదేశంలో అతిపెద్దకార్మిక సంఘం బీఎంఎస్ అని అన్నారు. స్దానిక నాయకులు తాను కలిసి విశాఖ ఉక్కు కర్మాగారంకి మూలధనం, సొంతగనులు, బొగ్గు, కేటాయింపు ఉద్యోగస్తుల వేరివిజన్ వంటి సమస్యలను రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు దృష్టికి తీసుకొని వెల్లగా వారు కేంద్ర మంత్రితో మాట్లాడి సానుకూలంగా అన్ని సమకూర్చేవిధంగా జీవీఎల్ కృషి చేసారని, నిర్వాశితులకు భవిష్యత్‌లో జరిగే రిక్రూట్‌మెంట్‌లో 50శాతం ఉద్యోగ అవకాశాలు కలిపిస్తామని కేంద్ర మంత్రి నుండి లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చారని ఉక్కు కర్మాగారం ఎట్టి పరిస్దితుల్లోనూ ప్రైవేటుపరం కాదని భరోసా కూడా ఇచ్చిన జీవీఎల్‌కి ధన్యవాదాలు తెలిపారు.

## వైభవంగా ప్రారంభమైన విశాఖ పూరి మేరీ మాత మహోత్సవం



అల్లిపురం, నవంబర్ 30, ప్రభాతవార్త

స్థానిక వన్‌టౌన్‌లోని ప్రముఖ మేరీ మాత పుణ్యక్షేత్ర ప్రార్ధనలు భక్తులు భక్తి ప్రపత్తులతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నవదీన ప్రార్ధనలు విశాఖ పూరి మహోత్సవ కమిటీ కన్వీనర్ రెవరెండ్ ఫాదర్ భవిరి సురేష్‌బాబు పతాకావిష్కరణతో ప్రారంభమయ్యాయి వివిధ ప్రాంతాల్లోనే నలుమూలల నుంచి భక్తులు మొదటి దినాలు పాల్గొని మేరీమాతను దర్శించుకున్నారు. మేరీమాత గుహ దగ్గర జరిగిన ప్రనార్ధనలను జ్ఞానాపురం విచారణ కర్తలు జాన్‌ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవాలయంలో జరిగిన ప్రధాన ప్రార్ధనను ఫాదర్ భవిష్ సురేష్ బాబు నిర్వహించారు. రెండోరోజు జరిగిన ప్రార్ధనలను మహారాణిపేట విచారణ కర్త ఫాదర్ బాలశౌరి ఆధ్వర్యంలో బుచ్చిరాజుపాలెం క్రైస్తవ విచారణ గురువులు వడ్లపూడి విచారణ క్రైస్తవులు పూజలు నిర్వహించారు., అదేవిధంగా ఉదయం ఆరు గంటలనుంచి పూజ ప్రతి రెండు గంటలకు ఒకసారి భక్తుల సౌకర్యార్థం ప్రార్ధనలు నిర్వహిస్తున్నారు. మేరీమాత భక్తులు వేలాదిగా సందర్శిస్తూ ఈ నవదిన పాల్గొని దర్శించుకుంటూ మేరీమాత తల్లికానులకు మొక్కుబడులు చెల్లించుకుంటున్నారు. ఈకార్యక్రమంలో మేరీమాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ రెవరెండ్ కొండల జోసెఫ్ సహాయక గురువులు ఫాదర్ సాల్మన్ రాజు ప్రబదర్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ నవదిన ప్రార్ధనల్లో పుణ్యక్షేత్ర కోకన్వీనర్ ఫాదర్ గాదె భాస్కర్ రెడ్డి, ప్రొవైన్షియల్ కార్యదర్శి ఫాదర్ రాజేష్ మీడియా ఇన్‌చార్జి జేఎల్ రవికుమార్ తదితరులు పాల్గొని భక్తుల సౌకర్యాలను ప్రార్ధనలు పర్యవేక్షించారు.

## మౌలిక వసతుల కల్పనే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

### నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి

ప్రభాతవార్త, విశాఖపట్నం



నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె 4వ జోన్ 30వ వార్డు పరిధిలోని కేజీహెచ్, తాడి వీధిలో సుమారు రూ. 39.64 లక్షలతో సిసి రోడ్డు తారు రోడ్ల నిర్మాణానికి దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్, వార్డు కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నంతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు కల్పించడంలో జగనన్న ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. వార్డు అభివృద్ధి ప్రణాళిక నిధులు రూ.34లక్షలతో కేజీహెచ్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకూ తారు రోడ్డు నిర్మాణానికి, అలాగే తాడి వీధిలో గడప గడప మన ప్రభుత్వం నిధులతో రూ.5.64 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని అవి అంచెలంచెలుగా పూర్తి చేస్తామన్నారు. ముఖ్యంగా ప్రజలకు తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, రోడ్లు, కాలువల నిర్మాణం తదితర పనులకు నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని, ప్రతి పేదవాడిని ఉన్నత స్థితికి తీరుకురావాలనే లక్ష్యంతో జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని అందుకు ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టలేని విధంగా సంక్షేమ పథకాలు మన ప్రభుత్వం ప్రవేశపెడుతుందన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా వైయస్సార్ ప్రభుత్వం పనిచేస్తుందని దక్షిణ నియోజకవర్గ పరిధిలో ప్రతి వార్డును ఒక మోడల్ వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, కార్యనిర్వాహణ ఇంజనీర్ రమణమూర్తి, సచివాలయం కార్యదర్శులు, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మధురవాడ జోన్ 4,5,6,7 వార్డుల మాస్టర్ ప్లాన్ విషయంపై చర్చించిన ముత్తంశెట్టి



అల్లిపురం, నవంబర్ 30, ప్రభాతవార్త

మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మధురవాడ జోన్ 4, 5, 6, 7, వార్డు సంబంధించిన మాస్టర్ ప్లాన్ విషయమై జీవీఎంసీ సి సి పి సురేష్‌బాబు, వుడా ఎస్‌ఈ భవాని శంకర్ తో చర్చించి కొన్ని ప్రాంతాల్లో టిడిఆర్ చెల్లించకరోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని త్వరలో పూర్తి చేసి మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని ఎవరికి ఇబ్బందికరంగా లేకుండా అధికారులు నాయకులు చూడాలని తెలిపారు ఈకార్యక్రమంలో మదురవాడ జోన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రేపటి నుండే ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

### మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నిరంకుశ పాలనను చూసి రాష్ట్ర ప్రజలందరూ తమకు ఇదేం కర్మ అని అనుకుంటున్నారని మాజీ శాసన సభ్యులు నియోజకవర్గం ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. రేపటి నుండే ఇదేం కర్మ మన రాష్ట్రానికీ కార్యక్రమాల ద్వారా ప్రజలలోకి వెళ్తామని అన్నారు. ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వ నిరంకుశ పాలనను ప్రజలకు వివరిస్తామని అన్నారు. బుధవారం పెందుర్తి లోని వారి స్వగ్రహంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పోస్టర్లను విడుదల చేశారు. రాష్ట్రంలో వైకాపా పాలనలో ఏ వర్గం ప్రజలు కూడా ఆనందంగా లేరని అన్నారు. 50రోజుల పాటు నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో పర్యటిస్తామని అన్నారు. చెత్తపై పన్ను వేయడంతో ప్రజలు ఇదేం కర్మ రా బాబూ అని అంటున్నారని అన్నారు. ప్రజలందరూ దీనిలో భాగస్వామ్యం అవ్వాలని పిలుపు నిచ్చారు.

## అన్ని నియోజకవర్గాల్లో మాటా-మంతీ ప్రజల్లోకి తీసుకువెళ్లాలి : బుద్ధ నాగజగదీష్



అనకాపల్లి , ప్రభాతవార్త


తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా పార్లమెంట్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు అధ్యక్షత న మాట-మంతి కార్యక్రమం జరిగింది ఈసమావేశంలో నాగ జగదీష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా మహిళా సంఘం సభ్యులు పర్యటనలు చేసి ప్రజలకు వివరించాలని అలాగే నిత్యవసర వస్తువులు పెరుగుదల పెట్రోలు డీజిల్ గ్యాస్ కరెంటు చార్జీలు ఆర్టీసీ చార్జీలు బడుగు బలహీన హరిజన గిరిజన కుటుంబాలపై ఆర్థిక భారం మోపి గుదిబండల తయారైందని జగన్‌రెడ్డి పరిపాలన తుగ్లక్ పరిపాలన కంటే ఘోరంగా ఉందని అన్ని కులాలల కార్పొరేషన్ రద్దు చేశారని మహిళలపై నిత్యం దాడులు అత్యాచారం హత్యలు జరుగుతున్న వైసీపీ ప్రభుత్వంలో చర్యలు లేవని మహిళలకు రక్షణ కరువైందని చట్టము లేని దిశా చట్టాన్ని అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. పార్లమెంట్ పరిదిలో అన్ని నియోజకవర్గాలలో ఇసుక గ్రావెల్ మట్టి మైన్ దోపిడీ చేస్తున్నారని భూకబ్జాలకు అంతే లేదని ఇదేమి కర్మ మన రాష్ట్రానికి ప్రజలు గగ్గోలు పెడుతున్నారని నాగజగదీష్ అన్నారు. చౌకబారు మద్యాన్ని అమ్మి అనారోగ్యానికి గురి చేస్తున్నదని ఆసుపత్రి పాలు చేసి ఆర్థిక ఇబ్బందులు పడుచున్నారని అన్నారు. మాట మంత్రి కార్యక్రమాన్ని పాయకరావుపేట నియోజకవర్గం నుంచి మొదలు పెట్టాలని నర్సీపట్నం మాడుగులు చోడవరం, ఎలమంచిలి అనకాపల్లి, పెందుర్తి నియోజకవర్గాలలో మాట మంతి కార్యక్రమాన్ని నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది ఈసమావేశంలో మహిళా కమిటీ రాష్ట్ర కార్యదర్శిబొర్రా విజయరాణి, జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి సుకల రమణమ్మ, పార్లమెంట్ కమిటీ సభ్యులు దేవి పుష్పలత, శాంతి కుమారి, చిన్నమ్ములు, ఈశ్వరమ్మ, పూడి పుష్పలత మలపురెడ్డి రమాకుమారి ఆకేటి శాంతి వంగలపూడి మంగ కొట్టారు ధనమ్మదేవి పాల్గొన్నారు.

## జిల్లాలో జగనన్న విద్యాదీవెన రూ. 24.4కోట్లు

### -బీసీ సంక్షేమ అధికారి కె రాజేశ్వరి

అనకాపల్లి, ప్రభాతవార్త

జిల్లాలో జగనన్న విద్యా దీవెన 4వ త్రైమాసికంగా మొత్తం 42,755మంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలకు రూ. 24కట్లో 40లక్షల 67వేల 821లు ముఖ్యమంత్రి మంగళగిరిలో మీటనొక్కి ప్రారంభించారని బీసీ సంక్షేమ శాఖ అధికారి కె రాజేశ్వరి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంక్షేమ అదికారి టి అజయ్‌బాబుతో కలిసి ఆమె విద్యార్థులకు వారి తల్లులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సొమ్ము నాలుగవ త్రైమాసికానిదని తెలిపారు. 38.526మంది బీసీ విద్యార్ధులకు రూ. 22,24,14,192లు 3,375 ఎస్సీ విద్యార్థులకు రూ. 1,74,23,517 లు, 594మంది ఎస్‌టి విద్యార్థులకు రూ. 26,09,250లు 260మంది మైనారిటీ విద్యార్థులకు రూ. 16,20,862, లు నేరుగా బ్యాంకు ఖాతాలకు వేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినలు, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.



## జిల్లా అధ్యక్షులు పంచకర్లకు పరిచయ సమావేశం నిర్వహణ





అల్లిపురం, నవంబర్ 30, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమించబడిన జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు అధ్యక్షతన నియోజకవర్గం శాసన సభ్యులు, సమన్వయకర్తలు, పరిశీలకులు పరిచయ సమావేశం బుధవారం జరిగింది. ఈసమావేశంలో శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, శాషన సభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్, సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, పరిశీలకులు వీసం రామకృష్ణ , పార్టీ ముఖ్య నాయకులు, ముత్తంశెట్టి మహేష్, తిప్పల దేవన్‌రెడ్డి, రవిరెడ్డి, పక్కి దివాకర్, అక్కరమాని అవినాష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా పార్టీ అధ్యక్షులుగా నియమించిచడిన పంచకర్ల రమేష్‌బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ పార్టీ అదిష్టానం సూచనలు , సలహాలు మేరకు అందరు కష్టపడి వైసీపీ పార్టీ తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత ం సంక్షేమ పధకాలు నేరుగా ప్రజలకు అందేటట్లు కృషి చేయాలని ప్రతి ఒక్కరూ ప్రజల వద్దకు వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలని కోరారు. 2024ఎన్నికలలో రాష్ట్రామంతా వైసీపీ విజయదుంధిబి మ్రోగాలని తిరిగి ముఖ్యమంత్రి పదవి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలని ఆదిశగా ప్రతి ఒక్కరూ సైనికునివలే పనిచేయాలని కోరారు.

## 45వ వార్డు టిడ్కో ఇళ్ళు నిర్మాణ పనులను పరిశీలించిన కె కె రాజు





అల్లిపురం, నవంబర్ 30, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 45వ వార్డు ఏఎస్ఆర్ నగర్‌లో జరుగుతున్న టిడ్కో ఇళ్ళు నిర్మాణ పనులను డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్, తో కలిసి పరిశీలించిన విశాఖ ఉత్తర నియోజకవర్గం రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఈకార్యక్రమంలో ఏఈ అర్చన, 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, కె వి బాబా, హరిపట్నాయక్, బాబూరవు, రాజు యాదవ్, దుర్గా సన్నీ, నాయుడు, నాని, శ్రీనివాస్, రత్నం అమ్మాజమ్మ, మహేష్, మాతేసు, సతీష్, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు సవ్యంగా అందేలా చేసే పోస్ట్‌మాన్‌లా పనిచేస్తా...

### రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



అల్లిపురం, నవంబర్ 30, ప్రభాతవార్త



ఆంధ్రరాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి కి ప్రజలు జేజేలు కొడుతున్నారని ఉపముఖ్యమంత్రి పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. బుధవారం ఉదయం మండలంలో పింద్రంగి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. పింద్రంగి గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు జాగరపు రామలక్ష్మి, లెక్కల గోపి, ఆధ్వర్యంలో పాఠశాల చిన్నారులతో సాధన స్వాగతం పలికారు. చిన్నారుల స్వాగతంతో మంత్రి బూడి ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్ధులను ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలో గడపగడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా కావలసిన మౌలిక సదుపాయాలు స్వయంగా నాకు గాని అధికారులు గాని తెలియజేయవచ్చునని మంత్రి అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన అందిస్తున్నారని అన్నారు. మారుమూల గ్రామాల సైతం అన్ని వసలతులు సమకూరాలని అప్పడే ఆంధ్ర రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. దాని కనుగొనంగానే అత్యధిక శాతం మారుమూల జరుగుతుందని అన్నారు. పింద్రంగి గ్రామంలో ఇప్పటివరకూ మౌలిక వసతుల కల్పనకు కోటి రూపాయలు అభివృద్ధి పనులు జరిగాయిఅన్నారు. అలాగే ఇంటింటి కొళాయిలలు 366మంజూరు చేయడం జరిగిందన్నారు. దీనికి అదనంగా ప్రజాప్రతినిధుల అభ్యర్ధన మేరకు మరో 20వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ మంజూరు చేసిన్నట్లు ఈసందర్భంగా ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్వో ఎంపీడీవో జె రమేష్‌బాబు, కె సచ్చిదేవి, ఎంపీపీ జగన్మోహన్, వైయస్సార్సీపీ నాయుకులు, లంకవానిపాలెం సర్పంచ్ వేచలకు దొరబాబు, వైఎస్సార్సీపీ పార్టీ శ్రేణులు ప్రజలు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్వాసితులకు శాశ్వత ఉపాధి కల్పించాలి అని 5వ మహాసభలో డిమాండ్

### -సిఐటియు ప్రధాన కార్యదర్శి వై టి దాస్


అగనంపూడి ప్రభాతవార్త



అగనంపూడి సిడబ్లుసి లో జరిగిన అగనంపూడి 5వ మహాసభలో సిఐటియు ప్రధాన కార్యదర్శి వై టి దాసు పాల్గొని మాట్లాడుతూ వేతన ఒప్పందం వెంటనే అమలుచేయాలని చెప్పాడం జరిగింది ఇప్పటికే సేయిల్ లో నూతన వేతనాలు అమలు జరిగి సంవత్సరం పైన గడుస్తున్న విశాఖ ఉక్కులో నూతన వేతనాలు అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం అక్టోబర్ ఎన్‌జెసిఎస్ సమావేశంలో క్లాజ్ 8కారణంగా విశాఖ ఉక్కులో నూతన వేతనాలు వఅమలుకాకుండా ఇప్పుడు ఉన్న గుర్తింపు యూనియన్ అడ్డుపడిందని ఈసభలో చెప్పడం జరిగింది. ఇప్పటికైనా గుర్తింపు యూనియన్ అందరినీ కలుపుకొని యాజమాన్యం మీద ఒత్తిడి తీసుకురావాలని కోరడం జరిగింది లేని పక్షంలో కార్మికులు ఆగ్రహానికి గురవుతారని చెప్పడం జరిగింది. ఈసమావేశంలో ఆర్గానైజింగ్ సెక్రటరీ యు రామస్వామి మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో 650రోజులు పైడా స్టీల్ ప్లాంట్ ప్రైవేటి కరణ కు వ్యతరేకంగా స్టీల్ కార్మికులు ఉద్యమం చేయడం జరుగుతుందని ప్రైవేటికరణవ్యతిరేక ప్రతిపాదన వెంటనే కేంద్రం ప్రభుత్వ ం వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వం మీద వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఈ సభలో పిలుపునివ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఏకైక పెద్ద పరిశ్రమను కాపాడుకోవాల్సిన అవసరమైతే ఈ పరిశ్రమ కోసం ఆంధ్రప్రదేశ్ ఉన్న 25మంది ఎంపీలు రాజీనామా లు చేయాలని చెప్పాడం జరిగింది. లేని పక్షంలో ఈబీజేపీ ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు తరిమి కొడతారని ఈ సభలో చెప్పడం జరిగింది. యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి నీలకంఠం మాట్లాడుతూ నిర్వాసితులు త్యాగ ఫలితంగా ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అయింది అని చెప్పడం జరిగింది కానీ నేటి వరకు నిర్వాసితులకు న్యాయం జరగలేదని చెప్పడం జరిగింది. అలాగే ఈ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణం అయితే నిర్వసితులు పూర్తిగా అన్యాయమైపోతారని తెలిపడం జరిగింది. ఈస్టీల్ ప్లాంట్ ప్రభుత్వం రంగంలోనే కానసాగించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి యు మరిడయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సిహెచ్ అబ్బాయి పట్టా రమేష్, ఎర్రయ్య, అట్టరామకృష్ణ, శశిరెడ్డి, అప్పాలరాజు, కోటి , 40మంది తో నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది.

## 'పంచకర్ల'ను మర్యాదపూర్వకంగా కలిసిన 'కొల్లి'

విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త



వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా నూతన అధ్యక్షులుగా నియామకమైన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబును బుధవారం ఉదయం మద్దిలపాలెం సమీపంలో వున్న వైసీపీ కార్యాలయంలో శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం చైర్మన్, 39వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కొల్లి సింహాచలం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులు బెహరా వెంకటరత్నం, అనురాధ, వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతలు తిత్తి కృష్ణ, బాబ్జి, సతీష్,పైడిరత్నం, విజయ్, బంగారి, ఆది, శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరాపల్లిలోని అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షించిన డిప్యూటీ సీఎం బూడి





దేవరాపల్లి (అల్లిపురం), నవంబర్ 30, ప్రభాతవార్త

దేవరపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిస్తూ కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేసి దేవరాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ నుంచి రైవాడ రోడ్డు, ప్రభుత్వ కార్యాలయాల రోడ్డు విస్తరణ పనుల వంటి అభివృద్ధి కార్యక్రమాలను పంచాయితీరాజ్ శాఖ మంత్రి ముత్యాలనాయుడు స్వయంగా వెళ్లి పనులను పరిశీలించారు. గ్రామ సివారు కల్లాలకు వైపు వెళ్ళే ఇంటర్నల్ లింక్ రోడ్డు పనులు కాలినడకన, ద్విచక్ర వాహనాలపై వెళ్లి నాణ్యత ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు.

## కృష్ణా ప్రభుత్వ కళాశాలలో డిసెంబర్ 10న విద్యార్థులకు స్నాతకోత్సవం

అల్లిపురం, నవంబర్ 30, ప్రభాతవార్త

డాక్టర్ వివిఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వయం ప్రతిపత్తి మద్దిలపాలెం నందు డిసెంబర్ 10వ తేదీన 2018-21, 2019-22బ్యాచ్ విద్యార్థులకు స్నాతకోత్సవం ఉదయం 9గంటలకు నిర్వహించబడును. ఈ బ్యాచ్ విద్యార్థులకు ఒరిజనల్ డిగ్రీ సర్టిఫికేట్లును ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పివిజిడి ప్రసాద్ రెడ్డిచే ప్రధానం చేయబడును ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కళాశాల విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్, ఏయూ రిజిస్ట్రార్ వి కృష్ణమోహన్, రెక్టార్ ఆచార్య కె సమత, పాల్గొంటారని, విద్యార్థులు తమ పేర్లును డిసెంబర్ 6వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలసిందిగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయబాబు తెలిపారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మోడల్స్ కూడా ఇవ్వబడును రిజిస్ట్రేషన్, వివరాలకు కళాశాల వెబ్సైటు డబ్ల్యూడబ్ల్యు డబ్ల్యూ. డిఆర్‌విఎస్‌కృష్ణాజిడిసి.ఈడు.ఇన్, 949089 6369/ 964003 9899/ 7799216263లకు సంప్రదించాల్సిందిగా కోరారు.

**CHANGE OF NAME**

I, **MAADU TANUJA**, W/o. Maadu Anil Kumar, resident of D.No: 3-20, Ramalayam Street, Yendada Village, Visakhapatnam -530 045 do hereby declare that my parental name is **JAKKAPU TANUJA** subsequently after my marriage my name was changed as **MAADU TANUJA** by virtue of marriage. I submit that in my husband Passport (No:N989192) my name was wrongly mentioned as **JHANSI MADHU.** Henceforth I declare that the names **MAADU TANUJA** and **JHANSI MADHU** are one and the same belongs to same person i.e, myself only true and correct and I will be known as **MAADU TANUJA** for all purposes in future.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
చిన్నవాల్తేరు బ్రాంచి

**సవరణ**

తేది.25.11.2022 న వార్తా దినపత్రికలో ప్రచురించబడిన మినీ వ్యాన్ రిజిస్ట్రేషన్ నెం.AP 31 TH 3250 ఇ-వేలం ప్రకటనలో రిజర్వు ధర : రూ.1,600,000/- అని తప్పుగా ప్రచురించబడినది. కావున రిజర్వు ధర: 1,60,000/- గా చదువుకోగలరు. మిగిలిన వివరములలో ఎటువంటి మార్పులేదు.

తేది : 30.11.2022 సం/-అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

## మహాకవి గురజాడ సేవలు చిరస్మరణీయం

ఎస్.రాయవరం, నవంబర్30, (ప్రభాతవార్త



మహాకవి గురజాడ వెంకట అప్పారావు సేవలు చిర స్మరణీయమని జెడ్పీటిసి కారదేవి అన్నారు. బుధ వారం ఉదయం గురజాడ జన్మస్థలం ఎస్.రాయ వరంలో ఆయన వర్ధంతి కార్యక్రమంలో ఆమె పాల్గొ న్నారు. గురజాడ ఫౌండేషన్ నేతృత్వంలో గ్రామ నాయకులు బొలిశెట్టి గోవిందరావు బృంద సభ్యులు గురజాడ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గురజాడ విరచిత కావ్యమైన కన్యాశుల్కం నాటి సమాజంలోని పరిస్థితులను నేటికీ కళ్ళకు కట్టినట్లు చూపిస్తుందన్నారు. గురజాడ బాల్యవివాహాల పట్ల తన యొక్కభావాలను తెలి పారన్నారు. అటువంటి మహనీయుడు జన్మించిన గ్రామంలో జన్మించడం పూర్వజన్మ సుకృత మన్నారు. కొణతాల శ్రీనివాసరావు, గిరి ధనరెడ్డి, బొలిశెట్టి శ్రీనివాసరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తైక్వాండోకు మహర్దశ

మధురవాడ, నవంబర్ 30 (ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ తైక్వాండోకు గత కొన్నేళ్లుగా అధికారిక అధ్యక్షులు లేకుండా పోయారు. దీంతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందాన ఎక్కడ పడితే అక్కడ ఎవరు పడితే వారు టోర్నమెంట్ల పేరుతో ఫీజుల వసూలు చేసి అక్రమ సంపాదనకు పాల్పడుతుండటం జరిగేదని ఇక మీదట అలా జరిగే అవ కాశం లేకుండా కట్టడి చేసే క్రమంలో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు ఈనెల 14వ ఢిల్లీలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన 19 మంది సభ్యులతో జనరల్ బాడీ ను తయారుచేశారు. ఇందులో విశాఖకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఫ్యూజన్ ఫుడ్స్ హోటల్ అధినేత టి హర్షవర్ధన్ ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్గా ఎన్నికయ్యారు. తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ప్రెసిడెంట్గా టి.హర్షవర్ధన్ ప్రసాద్ ఢిల్లీ నుండి విశాఖలో అడుగు పెట్టిన సం దర్భంలో విశాఖ విమానాశ్రయం వద్ద రాష్ట్ర వ్యాప్తంగా ఆయన అభిమాన బృందం, ఆంధ్ర ప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు, విద్యార్థులు, కోచ్లు ఘనంగా స్వాగతం పలికారు. తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్గా బాధ్యతలు చేపట్టి ఢిల్లీ నుండి విశాఖ పట్నం జిల్లా ఎయిర్ పోర్ట్కు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.హర్ష వర్ధన్ప్రసాద్కు ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు బిఎస్ఎన్ ప్రసాద్, ఎలీటి చంద్రమౌళి, డివి చారి, సలామ్, లక్ష్మణ్, ఉమ్మడి జిల్లా అసోసియేషన్ ఇన్ఛార్జ్, వైస్ ప్రెసిడెంట్ పల్లం మురళీకృష్ణ, సెక్రెటరీ పాట్నూరు గణేష్ కుమార్, ట్రెజరర్ చవల చంద్ర శేఖర్, జాయింట్ సెక్రెటరీ ఎస్ రఘు, సూర్యలు, కోచ్లు డివి రమేష్, ఎస్.మిలింద్ కుమార్, రంగ, రఘు, హిమజ, షేక్ ఆలీ, శేఖర్, చిట్టి బాబు, గోపాల్, సింహాచలం, సంతోష్లక్ష్మి, పూజిత, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ నెల 25 నుండి 28 తేదీ వరకు కర్నూల్ జిల్లా నంద్యాల్లో 2వ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలు జరిగాయి. ఉమ్మడి జిల్లాకు 18 బంగారు, 16 రజత, 12 కాంస్య పతకాలు సాధించారు. ఈ పతకాలు క్యోరిగి, పూమ్సే డివిజన్లలో గెలిపొందారు.

## విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ

### చదువుతోపాటు ఆటపాటల్లోను రాణించాలి: సిఐ అశోక్ కుమార్



గూడెంకొత్తవీధి నవంబర్ 30 (ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ 234 బెటాలియన్ కమాండెంట్ సంజీవ్ ద్వివేది వారి ఆదేశాల మేరకు గూడెంకొత్తవీధి పోలీస్ స్టేషన్ పరిధిలో గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో జరిగిన సివిక్ యాక్షన్ కార్యక్రమం లో భాగంగా విద్యార్థినిలకు బ్యాడ్మింటన్ రాకెట్స్ నెట్, కాక్ బాక్స్, ఫుట్ బాల్ క్యారం బోర్డు, చదరంగం క్రీడా సామాగ్రి, వాలీబాల్ క్రీడా సామాగ్రి, ఇతర క్రీడా సామాగ్రిని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ అశోక్కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లోనూ రాణించాలని అన్నారు. ఆటపాటల్లో మెళకువగా రాణించినట్లయితే క్రీడల కోటలో ఉద్యోగాలు పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఉన్నత విద్య అభ్యసిస్తూ క్రీడారంగంలోనూ నైపుణ్యం కలిగి ఉండటంవల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఒత్తిడిని ఎదుర్కొని ధైర్యంగా ఉండటానికి అవకాశం ఉంటుందని సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 234 బెటాలియన్, కంపెని అసిస్టెంట్ కమాండెంట్ బీరేంద్ర కుమార్, జీకేవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్కుమార్, ఎస్ఐ అప్పలసూరి, పాఠశాల యాజమాన్యం, 234 బెటాలి యన్ కంపెని సిబ్బంది పాల్గొన్నారు.

## సీతంలో గురజాడ వర్ధంతి

మాధవధార, నవంబర్ 30 (ప్రభాతవార్త



గురజాడ రచనలు నేటికి ఆదర్శ ప్రాయమని, వారు తన రచన ద్వారా సమాజంలో మార్పు తీసుకొని రావడానికి ఎంతో కృషి చేశారని, ముఖ్యంగా బాల్య వివాహాలను వ్యతిరేకిస్తూ రచించిన పుత్తడిబొమ్మ హృదయాలకు హత్తు కుంటుందని, వారు తన రచన ద్వారా ఇప్పటికీ జీవించే ఉన్నారని, గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా సీతం కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి.రామమూర్తి అన్నారు. కళాశాల డైరెక్టర్ డా శశిభూషణ రావు మాట్లాడుతూ వారి ఆయన వారి అడుగుజాడలలో నడవాలని, వారి రచనలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అధ్యాప కులు, విద్యార్థులు గురజాడ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నమస్కరించుకున్నారు.

## వైసిపి ప్రభుత్వం వ్యతిరేక విధానాలే టీడీపీకి శ్రీరామరక్ష : శెవేరి అబ్రహం



హుకుంపేట, నవంబర్ 30 (ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వం వ్యతిరేక విధానాలే తెలు గుదేశం పార్టీకి శ్రీరామరక్ష అని ఎస్టీ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు శెవేరి అబ్రహం అన్నారు. బుధవారం ఇదేమి కర్మరా బాబో య్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్ర కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వైసిపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి గిరిజన ప్రాంతం అంధ కారంలోకి వెళ్లిపోయిందని ఇటువంటి ప్రభుత్వాన్ని గిరిజనులు నమ్మే స్థితిలో లేరని ఆయన తెలిపారు. వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చి ఏళ్ళు గడుస్తున్న గిరిజన ప్రాంతంలో ఒక్క ఇంటిని కూడా నిర్మించలేదని ఇప్పుడు ఇంటిని కాలనీగా పరిగణించడం చేస్తూ నిర్మాణాలు మిగిల్చారని తెలిపారు. గ్రామాలలో కనీస మౌళిక సదుపాయాలకు నోచుకోలేని స్థితిలో ఉన్నారని గ్రామాలు అభివృద్ధి సాధించాలంటే అది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వం వల్లే సాధ్యపడుతుందని ప్రజలు దరూ తెలుగుదేశం కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. సీనియర్ నాయకులు ఇంటింటి ఇ, కొర్ర తులసిరావు, బాకూరు వెంకటరమణ, ఎంపిటిసి కొమ్మ రమ, టి.సత్యనారాయణ, సాగరీ సత్యవతి, సిరిగం సూర్యకాంతం, పాడి బాలన్న, కే.జ్ఞాన ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 2024 సార్వత్రిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి

### బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు

పాడేరు, నవంబర్ 30, (ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మం డల కుజ్జెలి, వనుగుపల్లి, బంగారు మెట్ట బూత్ కమి టీ ల అధ్యక్షులు, ఒక కార్య దర్శి 13 మంది సభ్యులతో కమిటీ వేయ డం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ఉద్దే శించి బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో బూత్, మండల, జిల్లా ప్రతిష్టంగా వేసుకొని వచ్చే ఎన్నిక లకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఉన్న సమస్యలు గురించి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని కోరారు. అలాగే దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రవేశ పెట్టిన పథకాలు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచిం చారు. బీజేపీ ఉత్తరాంధ్ర గిరిజన మోర్చా జోనల్ ఇన్ఛార్జ్ కురుసా రాజారావు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య, జిల్లా ట్రైడ్ సెల్ కన్వీనర్ అబ్బులు, బీజేపీ జిల్లా విస్తరక్ అనంత మంతి, మండల ఉపాధ్యక్షులు సింహాచలం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వనభోజనాల కార్యక్రమం



చింతపల్లి నవంబర్ 30 (ప్రభాతవార్త

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షు రాలు దురియా పుష్పలత ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, వైకాపా నాయకులు బుధ వారం వనభోజనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపిపి కోరాబు అనుషాదేవి పాల్గొన్నారు. ఈ వనభోజన కార్య క్రమం ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పలత మాట్లా డు తూ నిడారి పేదవాదా పంచాయితీలోని సమస్యలను సతమతమయ్యే మనకు ఈ రోజు ఆట విడుపున్నారు. తమ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆహ్వానించిన వెంటనే విచ్చేసిన ప్రతి ఒక్కరికీ ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పిల్లలందరూ బాగా చదవాలి

### ఆంగ్ల భాషపై ప్రత్యేక దృష్టి సారించండి: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, నవంబర్30, (ప్రభాతవార్త



పాఠశాల పిల్లలందరూ బాగా చదవాలని, ఆంగ్ల భాషపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హితబోధ చేశారు. బుధవారం పాడేరు మండలం కొత్తాబు, బర్సింగి, డొకు లూరు, బొడ్డు మామిడి గ్రామాలలో స్థానిక శాస న సభ్యులు కే.భాగ్యలక్ష్మితో కలసి పర్యటిం చారు. ముందుగా గబ్బంగి పంచాయితి కొత్తా బు చేరుకున్న కలెక్టర్ అక్కడ జిల్లా కలెక్టర్ నిధు లు రూ.1.50 లక్షలు, మండల పరిషత్ నిధులు రూ.1.50 లక్షలతో కలిపి మూడు లక్షల రూపా యలు వినియోగించి గ్రామస్తులు శ్రమదానంతో పునర్నిర్మించిన పాఠశాల, అంగన్వాడీ భవనాన్ని శాసనసభ్యులతో కలసి ప్రారంభించారు. పాఠశాల విద్యార్థి ఒకరు కలెక్టర్ చిత్రపటాన్ని పెన్సిల్ డ్రాయింగ్ చేసి కలెక్టర్కు బహూకరించటంతో కలెక్టర్ ఆ విద్యార్థి ప్రతిభకు మురిసిపోయి విద్యా ర్థినిని అభినందించారు. తలసేమియాతో బాధ పడుచున్న ఆరు సంవత్సరాల చిన్నారి సీదిరి దీక్షితకు మూడు నెలల పాటు పింఛన్ వచ్చి తరువాత రావటం లేదని తెలుసుకున్న కలెక్టర్ క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వివరాలు అందజేస్తే సిఎఫ్ఎంఎస్ అధికారులతో చర్చించి పెన్షన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామన్నారు. బర్సింగి గ్రామం లో జిల్లా కలెక్టర్ నిధులు రూ.2.50 లక్షలు, గ్రామస్తుల శ్రమదానంతో పునర్నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని కలెక్టర్, శాసనసభ్యులు ప్రారంభించారు. భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ మరో విడత పెయింట్స్ ఆకట్టుకునే విధంగా వేయించాలని ఎంపిడిఓ నవీన్ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆ భవనంకు గేటు ఏర్పాటుకు కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం డోకులూరు చేరుకున్న కలెక్టర్ అక్కడ రూ.130 లక్షలతో, గ్రామస్తుల శ్రమదానంతో పునర్నిర్మించిన భవ నాన్ని కూడా శాసన సభ్యులతో కలసి ప్రారంభించారు. అక్కడ ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల సందర్శించి ఆ ప్రాంగణంలో శాసన సభ్యులతో కలసి మొక్కలు నాటారు. కొత్తాబు, బర్సింగి, దొకులూరు లాంటి పాఠశాలలు గుర్తించి వివరాలు అందజేయాలని ఎంపిడిఓ నవీన్ను ఆదేశిస్తూ గ్రామస్తులు సహకారంతో పునర్నిర్మాణ చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. చివరగా బొడ్డు మామిడి గ్రామంలో గడప గడపకు మన ప్రభు త్వం క్రింద సచివాలయ నిధులు మూడు లక్షల రూపాయలతో ఆ గ్రామంలో నిర్మిస్తున్న రహ దారి నిర్మాణం పనులకు కలెక్టర్ శాసన సభ్యులు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. సర్పంచ్ రాంబాబు విజ్ఞప్తి మేరకు ఆ గ్రామం నుండి ప్రధాన రహదారికి మిషన్ కనెక్ట్ పాడేరు కింద మంజూరుకు గల అవకాశాలు పరిశీలిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో పాడేరు ఎంపిడిఓ నవీన్, ఎంపిపి ఎస్.రత్నకుమారి, ఆయా పంచాయితీల సర్పంచులు ఎస్.రాం బాబు, బి.చిట్టిబాబు, ఎ.సన్నిబాబు, జి.నీలకంఠం, వి.రాంబాబు, ఎంపిటిసిలు డి.సన్యాసిరావు, చిట్టమ్మ, పార్వతమ్మ, కే.కనకలమ్మ, మాజీ ఎంపిపిలు మంగందొర, రమణమూర్తి, ఎంఇఓ సరస్వతి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పేద పిల్లల చదువు బాధ్యత నాది : సీఎం జగన్మోహన్ రెడ్డి

పాడేరు నవంబరు30, ప్రభాతవార్త



పేద పిల్లల చదువులకు బాధ్యత నాదని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా మదన పల్లి నుండి జూలై, సెప్టెంబర్ త్రై మాసా నికి చెందిన జగనన్న విద్యా దీవెన నిధు లను బటన్ నొక్కి తల్లుల ఖాతాలకు బుధవారం జమ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం వలన చదువులు అగకూడదని జగనన్న విద్యాదీవెన క్రమం తప్పకుండా అమలు చేస్తున్నామని చెప్పారు. ఐటీడీఏ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, శాసన సభ్యురాలు కె.భాగ్యలక్ష్మి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 12939 మంది విద్యార్థులకు రూ.5 కోట్ల 13 లక్షల విద్యా దీవెన నిధులు జమ చేయడం జరిగిం దన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలకు వెళ్లి ఫీజులు చెల్లించాలని చెప్పారు. 97 శాతం మంది విద్యార్థులకు విద్యా దీవెన జమైందని, మూడు శాతం మందికి వివిధ కారణాల వలన జమ కాలేదని అన్నారు. విద్యార్థులు గ్రామ సచివాలయాలకు వెళ్లి సమస్యలను పరిష్కరించుకోవాల న్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా దీవెనను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా చదువు కోవాలన్నారు. పాడేరు శాసనసభ్యురాలు కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూడు న్నర ఏళ్లలో రూ.30 కోట్ల 45 లక్షల 76 వేలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించిందన్నారు. ముఖ్య మంత్రి విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అమ్మ ఒడి, విద్యా దీవెన, జగనన్న విద్యా కానుక, గోరుముద్ద, సంపూర్ణ పోషణ, మనబడి నాడు నేడు కార్యక్రమాలు అమలు చేస్తున్నార న్నారు. అనంతరం జగనన్న విద్యాదీవెన చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో గిరిజన సంక్షేమ శాఖ డిడి ఐ.కొండలరావు, డిఈవో డా.పి రమేష్, ఏటిడబ్ల్యుఓ ఎల్.రజిని, విద్యార్థులు, తలిదండ్రులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదలను ఆర్థికంగా ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

### పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, నవంబర్30, ప్రభాతవార్త

పేదలకు సంక్షేమ పథకాలను అందించి వారి ని ఆర్థికంగా ఆదుకోవడమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పాడేరు శాసనసభ్యులు కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆమె తెలిపారు. పాడేరు మండలంలోని వీస మామిడి, కోట్ల గరువు వంతాడపల్లి 1, వంతాడపల్లి 2 గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై 126 గడపలను సందర్శించారు. శాసనసభ్యులు సందర్శించిన ప్రతి గడపలోనూ సాదర స్వాగతం లభించింది. ఈ సందర్భంగా లబ్దదారులతో భాగ్యలక్ష్మి నేరుగా మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని కొన్ని సమస్యలకు అక్కడకక్కడే సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పరిష్కారం చూపారు. ఆర్థిక పరమైన అంశాలతో కూడినటువంటి సమస్యలను ఉన్నతాధికారులకు సిఫారసు చేసి పరి ష్కారానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల ద్వారా చేకూరాలని లబ్ధిని ఏ విధంగా ఉపయోగించుకొని ఆర్థిక పురోభివృద్ధికి కృషి చేశారన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల ద్వారా వచ్చిన డబ్బులతో కొందరు పిండి మిల్లులు మరికొందరు ఆవులు మేకలు, గొర్రెలను కొనుగోలు చేసుకుని స్వయం ఉపాధి పొందడం చూసి శాసనసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఒంటరి మహిళలు, వితంతువులు తమకొచ్చే పింఛను సొమ్ముతో ధైర్యంగా బతకగలుగుతున్నారని ఆమె పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోనాలి రత్నకుమారి, స్థానిక సర్పంచ్ మాదెల రమ ణమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.సరస్వతి, మండలాధ్యక్షులు సీదరి రాంబాబు, వైస్ ఎంపీపీ కనకాలమ్మ, ఎంపీటీసీలు దూసూరు సన్యాసిరావు, లకే రామకృష్ణ పాత్రుడు, సల్లా చిట్టెమ్మ, కుంతూరు నరసింహమూర్తి, సర్పంచులు వంతాల రాంబాబు, సోమలి లక్ష్మణరావు, గొల్లూరి నీలకంఠం, లకే పార్వతమ్మ, వనుగు బసవన్న దొర, కే సన్నీ బాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్న దొర, సూరిబాబు, సుశీల, సోనారి రమణమూర్తి, మినిములూరు కన్నాపాత్రుడు, పశువుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర తెదేపా మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట మంచి కార్యక్రమం

పద్మనాభం నవంబర్ 30 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం తునివలస గ్రామ పంచాయితీలో జరిగిన మాట మంతి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్న నివాస గృహాలకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పై వేస్తున్న పన్నుల భారం గురించి తెలుసుకొని అనంతరం నిర్వహించిన సభలో ప్రసంగిస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వంపై విరుచుకుపడ్డారు. ఈ ప్రభుత్వంలో సామాన్యుడు బతకలేడని ప్రతి నిత్యావసర వస్తువులపై వేసిన ధరల భారం వలన పేద మధ్య తరగతి కుటుంబాలు జీవితాలు గడపలేక విలవిల్లాడుతున్నారని గ్యాస్ పెట్రోలు వంటనూనెలుల్లా చెత్తల పై పన్నులు వేసి ప్రజల నడ్డి విరుస్తున్నారని రాష్ట్రంలో నిరు ద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రాక చెడుదారుల పట్టి నానా ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఈ ప్రభుత్వం పట్టించు కోలేదని పెట్టుబడులు పెట్టడానికి ఏ కంపెనీలు ముందుకు రావడంలేదని ఆడవాళ్లు స్వేచ్ఛగా తిరగలేకపోతున్నారని మానభంగాలు ఎక్కువైపోయాయని ప్రశ్నించే వారిని పోలీసు కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని తన సొంత కంపెనీలకు కాసులు కలిసే వచ్చేటట్లు నాణ్యతలేని మందును బ్రాందీ షాపుల్లో అమ్మి వేలకోట్ల పోగేసుకుంటున్నారని ఈ కల్తీ మద్యం తాగి రాష్ట్రంలో వేల మంది చనిపోయారని ప్రతిదానికి డిజిటల్ పే ఉంటే బ్రాందీ షాపుల దగ్గర మాత్రము డిజిటల్ పే ఉండదని అందించే వేల కోట్లను జగన్ యొక్క సొంత కంపెనీలు దోచుకుంటున్నాయని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వాన్ని మరో సంవత్సరంలో ఇంటికి పంపాలని సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భీమిలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోరాడ రాజబాబు, రాష్ట్ర తెలుగు మహిళా సభ్యులు పద్మనాభం మండల టిడిపి అధ్యక్షులు కోరాడ రమణ మాజీ జడ్పీటీసీ కే దాము మాజీ ఎంపీపీ కురిమిన లీలావతి తుని వలస ఎక్స్ సర్పంచ్ ఆర్వీఎన్ మూర్తి ఎక్స్ ఎంపిటీసీ ఆవాల గంగరాజు ఎక్స్ సర్పంచ్ పాండ్రంగి అప్పలనాయుడు సర్పంచ్ ఆర్ సన్యాసిరావు సీనియర్ నాయకులు కంటుబోతు ఎర్రి నాయుడు తుని వలస నరసాపురం గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## లబ్బారిలో తారు రోడ్డు సౌకర్యం కల్పించాలి : మాజీ మంత్రి కిడారి

పాడేరు, నవంబర్30, ప్రభాతవార్త



పెదబయలు మండలం సికరీ పంచా యితీ పరిధిలో గల లబ్బారి గ్రామం లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్య క్రమాన్ని మండల అధ్యక్షురాలు సికరి సుకుమారి అధ్వర్యంలో జరి గిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్ఛార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్కి వన్నెడ జంక్షన్లో మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పివిటిజి గ్రామమైన లబ్బారి గ్రామంలో గత తెలుగుదేశం పార్టీ హయంలోనే సీసీ రోడ్డు సౌకర్యం కల్పించారని నేడు కనీసం లబ్బారి గ్రామానికి వెళ్ళాడానికి తారు రోడ్డు సౌకర్యం కూడా కల్పించలేదని దుస్థితిలో వైసిపి ప్రభు త్వం ఉందని ఇది చాలా దుర్మార్గమని ఏ గ్రామంలో వెళ్లిన సమస్యలే దర్శనం ఇస్తున్నాయని గతంలో తెలుగుదేశం పార్టీ స్వర్గీయ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు హయాంలో గ్రామాలలో తారు రోడ్లు సౌకర్యం కల్పించారని కానీ నేడు వైసిపి ప్రభుత్వంలో ఎక్కడ అభివృద్ధి లేదని కొత్త గా అభివృద్ధి చేసిందేమీ లేదని ఏ గ్రామంలో పర్యటించిన ప్రజలందరూ ఈ వైసిపి ప్రభుత్వానికి ఓటు వేసి తప్పుచేసేమని ఇదేం ఖర్మ అనే దీనస్థితికి రాష్ట్ర వైసిపి ప్రభుత్వం దిగజారిపోయింది. అయితే పన్నెడ జంక్షన్లో మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మోటర్ సైకిల్పై సీకరి గ్రామం మీదుగా లబ్బారి చేరుకున్నారు. అంతకు ముందు శికరి గ్రామంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు స్వర్గీయ సికారి సన్యాసిదొర ఘాట్ వద్దకు వెళ్ళి కాసేపు మౌనం పాటించి నివాళులు అర్పించిన అనంతరం లబ్బారి చేరుకుని తెలుగుదేశం పార్టీ జెండా ఆవి ష్కరించడం జరిగింది. మండల అధ్యక్షురాలు సికారి సుకుమారి, మండల ప్రధాన కార్యదర్శి కొర్ర నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి పాంగి సోనే, మాజీ ఎంపీపీ వెచ్చంగి కొం డయ్య, మాజీ సర్పంచ్ టీడీపీ సీనియర్ నాయకులు తైసభు త్రినాథ్, అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నరాంజీ ప్రసాద్, అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సికారి వెంకటేష్, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కూడ భూషణం రావు, వనభంగి సర్పంచ్ కొర్ర రాజు, వనభంగి మాజీ సర్పంచ్ సూరిబాబు, పెడకొదపల్లి మాజీ ఎంపిటీసీ ఉల్లి సింహా చలం, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ కోశాధికారి సల్లంగి రవి కుమార్, దారెల సర్పంచ్ పాంగ పాండు రంగస్వామి, మండల మహిళా అధ్యక్షురాలు కీముడు మహేశ్వరి, టిఎన్టియుసి మండల కార్య దర్శి బత్తిరి రామారావు, టీడీపి సీనియర్ నాయకులు కోడా కోటి, లకే రామన్న దొర, లకే రాజా రావు, సీకరి వెంకరమణ, వార్డు నంబర్ కిముడు తిరుపతిరావు, టీడీపి నాయకులు పాంగీ దన్ను, మండల టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి కకారి గిరిబాబు, యువ నాయకులు జవాన్, మెగద్రి, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కొర్ర శేషు, ఎంపీటీసి అభ్యర్థి శేషాద్రి, టీడిపి సీనియర్ నాయకులు మర్రిచెట్టు అప్పాలనాయుడు, కొర్ర లక్ష్మణ్, కొర్ర సురేష్, కొర్ర రాజారావు, షేక్ అబ్దుల్లా, బిశ్వా స్, బాలు, లక్ష్మణ్, కొర్ర మితయి, బాబూరావు, కొర్ర కామేష్, కొర్ర సత్తిబాబు, కొండ బాబు, నాగేంద్ర, కోటి, మర్రి మత్యారజు, కిలో లైకోన్, మండి కిషోర్, అరకు నియోజవర్గ ఐటిడిపి కో కన్వీనర్ శివసాగర్, మురళి, రాజు టీడీపీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## హాకీ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే



యలమంచిలి, నవంబర్ 30 ప్రభాతవార్త

ఈ నెల 28న తారీఖున ఉత్తరాంధ్ర స్థాయిలో విశాఖపట్నంలో జరిగిన రాజ్ మెమోరియల్ హాకీ టోర్నమెంట్లో యలమంచిలి బాలికల హాకీ జట్టు విజయం సాధించింది. ఈ పోటీలలో శ్రీకాకుళం, విశాఖ, అనకాపల్లి జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా బుధవారం నాడు పోటీలో గెలుపొందిన యలమంచిలి బాలికల హాకీ జట్టును నియోజకవర్గ ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు), మున్సిపల్ చైర్మన్ పి.రమా కుమారి, ఎంపిపి బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా పట్టణ వైసీపీ అధ్యక్షులు బి.ఎర్రయ్య దొరలు అభినందించారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ సభ్యులు జి.వి.రెడ్డి, నరేష్, రాంబాబు, ఆడారి వీరునాయుడు తదితరులు ఉన్నారు.

### అనంతపద్మనాభ స్వామిని దర్శించుకున్న

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత

పద్మనాభం నవంబర్ 30 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభంలో వెలసిన శ్రీ అనంత పద్మ నాభ స్వామి ఆలయాన్ని బుధవారం తెలు గుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఆలయ విశిష్టతను చెప్పారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఇచ్చారు. ఈ సందర్భంగా పద్మనాభం ఎంపీటీసీ కే లక్ష్మి శాలువాతో సన్మానించి శ్రీ అనంతపద్మనాభ స్వామి చిత్రపటాన్ని బహుక రించారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ మాజీ ఎంపీపీ కే లీలావతి మాజీ జడ్పిటిసి కేదాము పద్మనాభం మాజీ సర్పంచ్ సర్పంచి ఆర్ సన్యాసిరావు రేవిడి ఎక్స్ ఎంపీటీసీ ఆవాల గంగరాజు రేవిడి మాజీ సర్పంచ్ పాండ్రంగి అప్పల నాయుడు వెంకటాపురం సర్పంచ్ రమణ పద్మనాభం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంటుబోతు ఎర్నా పాల్గొన్నారు.

## నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు



భీమునిపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త

స్థానిక పండిట్ నెహ్రూ జీవీఎంసీ హైస్కూ ల్లో నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు వర్ధంతి స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా అప్పారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. అనంతరం మహాకవి తెలుగుజాతి కి, భాషా సాహిత్య రంగంలో అత్యాధునిక అభ్యుదయం మార్గాన్ని చూపించిన మహా మనిషి గుర జాడ అప్పారావు అని అన్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న అభ్యు దయ అద్భుత గీతం కన్యాశుల్కం నాటకం ద్వారా సమాజంలో చిన్నతనపు చేష్టలను ప్రజల ముందుంచి తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి అన్నారు. ఈనా టికీ ప్రజల మన్ననలను పొందుతున్నాయని అభ్యుదయ కవితా పితామహుడు అని బిరుదు పొం దిన అప్పారావు గురించి కేఎస్ కృష్ణారావు విద్యార్థులకు తెలియచెప్పారు. ఆదర్శ హిందీ ప్రేమి మండలి అధ్యక్షులు కె.ఎస్. కృష్ణా రావు, తిరుమల శ్రీదేవి ప్రధానోపాధ్యాయుని మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో వాడుక భాష వరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యులు గుర జాడ అప్పా రావని అతనకు కవి శేఖర్ అనే బిరుదు కూడా ఉందని తెలియ చెప్పారు. గురజాడ అప్పారావు విశాఖ జిల్లా రాయవరం యలమంచిలిలో మేనమామ ఇంట్లో 1862 సెప్టెంబర్ 21న వెంకట రామదాసు కౌసల్యం దంపతులకు జన్మించారని తెలియచెప్పారు. విజయనగర సంస్థా నం పూస పాటి గజపతి రాజులతో అతనికి మంచి సంబంధాలు ఉండేవని తెలిపారు. బ్రాహ్మణ కుటుం బం నేపథ్యంలో పుట్టి పెరిగిన వ్యక్తిగా స్త్రీల స్థితిపై సానుభూతిని చూపడం గురజాడకు సాహస మైన పరిణామమని బాల్యవివాహాలు నిర్బంధ వైద్యువ్యాలు అతి కఠినమైన నైతిక చట్టాలు ఆర్థిక పరాధీనతతో నలిగిపోతున్న స్త్రీలకు మద్దతుగా నిలవడం ప్రధాన కర్తవ్యంగా స్వీకరించార న్నారు. ఆయన సాహిత్యం ముఖ్యంగా కన్యాశుల్కం ఈనాటికీ కూడా ప్రాచుర్యం పొందిందని తెలి పారు. పాఠశాల సిబ్బంది పి శ్రీనివాస్, వెంకటేష్, తెలుగు భాష ఉపాధ్యాయిని భారతి మహా లక్ష్మి పాల్గొన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ సంస్థలో పొందుతున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం విజయవంతం

చింతపల్లి నవంబర్ 30 ప్రభాతవార్త



అశోక చక్ర అవార్డు గ్రహీత కరణం వరప్రసాద్ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బుధవారం అల్లూరు జిల్లా కాపు సంక్షేమ సంఘ అధ్య క్షుడు, వినియోగదారుల హక్కుల సంస్థ జిల్లా కన్వీనర్ దూనబోయిన రమణ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద నిర్వహించిన వైద్య శిబిరానికి సుమారు 250 మంది రోగులు హాజరయ్యారు. ముందుగా చింతపల్లి ప్రభుత్వ ఆసు పత్రి సూపరింటెండెంట్ కీర్తి, సిఐ కె రమేష్, సర్పంచ్ పుష్పలత, స్వర్గీయ వరప్రసాద్ చిత్ర పటానికి జ్యోతి వెలిగించి పూలమాల వేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో గీతం, మెడికవర్ ఆసుపత్రులకు చెందిన వివిధ విభాగాల వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కంజ్యూమర్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడు గొర్ల శ్రీనివాస్ నాయుడు, ఎస్సీ ఎస్టీ సెల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ రెబాక మధుబాబు, వరప్రసాద్ తల్లి కరణం కళావతి, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, ఎస్సై మహమ్మద్ అలీ, గిరి, శేఖర్, లోవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేడే వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ

7వపేజీ తరువాయి

చేయబడ్డాయి అన్నారు. ఈ పింఛనలను గ్రామ వార్డు వాలంటీర్ల ద్వారా పింఛను మొత్తం పంపిణీ చేయబడుతుందన్నారు. ఈ మొత్తాలను గ్రామ వార్డు సచివాలయాలకు పంపిణీ చేశామని సచివాలయాల ద్వారా వాలంటీర్లు పెన్షనర్లకు వారి ఇంటి వద్ద నేరుగా పెన్షనర్ల చేతికే పెన్షన్ మొత్తాను అందజేస్తారని అన్నారు. ఇందుకోసం 2.66లక్షల మంది వాలంటీర్లు సిద్ధంగా వున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు పెన్షన్ అందజేసే సందర్భంగాలో గుర్తింపు కోసం బయోమెట్రిక్ ఐరిస్ విధానాలను అమలు చేస్తున్నామని, అలాగే ఆర్‌బిఐఎస్ విధానంను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల ఏ ఒక్కరికీ పెన్షన్ అందలేదనే ఫిర్యాదు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. పెన్షన్ మొత్తాలను ఐదు రోజుల్లో నూరుశాతం పంపిణీ పూర్తి అయ్యేలా వాలంటీర్లను అదేశించామని అన్నారు. డిసెంబర్ 1న వైయస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ కి సర్వం సిద్ధం అని, 62.31లక్ష మంది పెన్షనర్లకు 1584.87కోట్లు విడుదల, 17.173అమరావతి భూమిలేని పేదల పింఛన్లు, వైయస్ఆర్ పింఛను కానుకతో పంపిణీ , 2.66లక్షల మంది వాలంటీర్లు ద్వారా ఇంటింటికి పెన్షన్ల పంపిణీ, ఐదు రోజుల్లో నూరుశాతం పెన్షన్లను పంపిణీ చేయాలి, డిఆర్‌డిఎ కాల్ సెంటర్ల ద్వారా పర్యవేక్షణ, ఆర్‌బిబిఎస్ ద్వారా పెన్షనర్ల ఫేషియల్ అథెన్టికేషన్, లబ్ధిదారులకు బయోమెట్రిక్ ఐరిస్ విధానం, వంటివి పెన్షన్ల పంపిణీ ప్రక్రియలో 15వేల మంది వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ వార్డు వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సెక్రటరీలు, భాగస్వాములు అవుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 26జిల్లాల డిఆర్‌డిఎ కార్యాలయాల్లోని కాల్ సెంటర్ల ద్వారా పెన్షన్ల పంపిణీ ని పర్యవేక్షిస్తామని తెలిపారు.

## 'మహా' నగరమా? కుగ్రామమా..?

7వపేజీ తరువాయి

తెలుస్తోంది. ఈ అపరిశుభ్రతతో పాటు దోమలు వృద్ధి చెందదడంతో.. స్థానిక ప్రజలు అనరోగ్యపాలవుతున్నారు. ఇదే అంశంపై పలుమార్లు అధికారులకు తెలియజేసినా... తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తోంది. మట్టిరోడ్డు మీదుగా డ్రైనేజీ లేక ఆ మురికినీటి నిల్వలు పేరుకుపోతుండడంతో... ఆ నీటి నిల్వల్లోనే పందులు సంచారంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### ఫిర్యాదులు చేస్తున్నా... పట్టించుకోని వైనం

తమ సమస్యలను పట్టించుకోవాలంటూ జీవీఎంసీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేస్తున్నా... ఆ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. ఏడాది కాలంగా ఆయా అధికారులు.. మౌళిక సదుపాయాలు కల్పనకు నిధులులేమి అంటూ కాలాయపన చేస్తున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదులు చేస్తున్న ప్రతీసారి... స్థానిక సచివాలయ సిబ్బందితో పాటు ఇంజనీరింగ్ అధికారులు ఆయా ప్రాంతాన్ని సందర్శించడమే జరుగుతుంది తప్ప.. అభివృద్ధి చేసేది మాత్రం కనిపించడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి... తాము అనారోగ్యపాలుకాకుండా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## నేవీ డే ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

7వపేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఆరు పథకాలను వర్చ్యువల్‌గా ప్రారంభిస్తారని పేర్కొన్నారు. 2వ తేదీన పూర్తిస్థాయిలో డెమో రిహార్సల్స్ జరుగుతాయన్నారు. అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. కార్యక్రమంలో నావెల్ అధికారులు, పోలీసు, జీవీఎంసీ, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు సురక్షితమైన నీటిని అందించాలి

7వపేజీ తరువాయి

ఎప్పటికప్పుడు రీడింగ్ తీసి రికార్డుల పుస్తకాల్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని అగనంపూడిలోని కెబీఆర్ పంపింగ్ హౌస్‌ను, విస్కో వాటర్ ప్లాంట్, గోదావరి పైపులైన్, నరవ, రైవాడ 15 ఎంజిడి, 33 ఎంజీడి ప్లాంట్ మేఘాద్రిగెడ్డ, పద్మనాభపురం రిజర్వాయర్లను పరిశీలించారు. నరవ ప్లాంట్‌లో తాగునీటి రీడింగ్ నమోదు సరిగా నిర్వహించలేదని, చాలా ప్లాంట్లలో సిబ్బంది హాజరు, డ్రెస్ కోడ్ లాంటివి సరిగా అమలయ్యేలా చూడాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇకపై సిబ్బంది హాజరు, త్రాగునీటి రీడింగ్ డ్రెస్‌కోడ్ తదితరులు సిరగా అమలయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఏ షిఫ్ట్‌లో ఎంతమంది విధులు నిర్వహిస్తున్నారో, వారు పని చేస్తున్న విధి విధానాలు అడిగి తెలుసుకొని.. ఇంకా మెరుగైన విధంగా ఎలా పనిచేయాలో సూచనలు ఇచ్చారు. ఈ పర్యటనలో ఎస్ఈ కెవిఎన్ రవి, ఈఈలు ఏడుకొండలు, వెంకటేశ్వరరావు, మాధవరావు, డిఈలు కామేష్, ఎఈ అప్పారావు, రాజ్‌కుమార్‌రెడ్డి, విస్కో మేనేజర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకమ్మ ఆలయంలో రెండో గురువారంకు ఏర్పాట్లు పూర్తి

7వపేజీ తరువాయి

సందర్శించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. వీఐపీల తాకిడి కూడా అధికంగా వుండే అవకాశముండడంతో.. భక్తులకు అసౌకర్యం లేకుండా ఆ వీఐపీలకు అమ్మవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు.

## సమగ్ర భూసర్వేపాస్ పుస్తకములు పంపిణీ కార్యక్రమంలో ముత్తంశెట్టి

7వపేజీ తరువాయి

418 ఈ బి పట్టా దారులకు గానూ వారి భూమి యొక్క ల్యాండ్ పార్సిల్ మ్యాప్ నిర్ధారించడం జరిగింది సదరు పట్టాదారులకు వారి పట్టాదారు పాస్ పుస్తకములు గానూ వారి భూమి యొక్క ల్యాడ్ పార్సిల్ మ్యాప్ నిర్ధారించడం జరిగింది. సదరు పట్టాదారులకు వారి పట్టాదారు పాస్ పుస్తకములు శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈనేపధ్యంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమగ్ర భూసర్వే ముఖ్యఉద్దేశం మునుపు ఉన్న భూములు హద్దులు ఇప్పుడు జరిగిపోవడం జరుగుతుంది దీని వలన సమస్యలు ఎదుర్కొంటున్నారు. అలాంటివి మరి పునరావృత్తం కాకుండా హద్దులు కొలిచి శాశ్వత భూహక్కు అందించడం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన అని ఇప్పటి వరకూ డిప్ ద్వారా ఆనందరపురం లో 5గ్రామాలకి సర్వే చేసాం 2024 ఏప్రిల్ నెలలోపు పూర్తి చేసి అందరికి పట్టాలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ చెప్పిన విధంగా త్వరలో ఆనందపురం, మండలంకి రెండు పెద్ద యూనివర్సిటీ లు రావడం జరుగుతుందని అంతేకాకుండా 300ఎకరాల్లో ఎంఎస్‌మి 3 పార్కులు కూడా వస్తాయి. రూరల్ పరంగా చూసుకుంటే వైజాగ్ జిల్లాలో ఆనందపుపరం, మొట్ట మొదటి అభివృద్ధి చెందిన ప్రాతంగా ఉంటుంది. కనుక ఎవరూ భూమిని అమ్ముకోవద్దని కోరుతూ అలాగే దబ్బందతోపాటు కొన్ని గ్రామాలు సెల్ టవర్ లేక సమస్యలు ఎదుర్కొంటున్న విషయాన్ని ఏజి తో పరిష్కారం జరుగుతుందని మాట్లాడారు. అనంతరం దబ్బందలో 4150ఎకరాలు భూమి ఇకోజన్ (గ్రీన్ జెన్) లో పడిపోయాయి వాటిని గ్రీన్‌జోన్ నుంచి తొలగించాలని కలెక్టర్‌కి శాశధసభ్యులు కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో కలెక్టర్ మల్లికార్జునరావు ఆర్డీవో భాస్కర్‌రెడ్డి, యంఆర్వో రామారావు, మండలం యంపిపి వైస్ యంపిపిలు జెడ్పిటిసిలు యంపిటిసి లు సర్పంచ్ లు ఆయా పదవుల్లో ఉన్న వారు నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి డాక్టర్స్ టి 202022ప్రీమియర్ క్రికెట్ లీగ్

7వపేజీ తరువాయి

విశాఖ వేదిక గీతం, వాల్తేర్ రైల్వే క్రికెట్ గ్రౌండ్స్ లో క్రికెట్ నిర్వమించడం ఆనందకరమన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి హాజరై ప్రారంభిస్తారని తెలియజేశారు. ఇందులో ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. డ్రీమ్స్ అధినేత అనిల్ పెండ్యాల మాట్లాడుతూ టి 20 నిర్వహణ డ్రీమ్స్ స్పోర్ట్స్ డాక్టర్ టి డి ఆర్ రెడ్డి ఆర్తో కేర్ సంయుక్త ఆధ్వర్యంలో చేపడుతున్నామన్నారు. మొత్తం రెండు రాష్ట్రాల 8ప్రధాన టీములు ఇందులో ఈ తరహా కార్యక్రమాలు ద్వారా మరింతగా సేవలందించేలా చేయడమే తమ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆయా టీం షెడ్యూల్ ప్రకారం పోటీలు జరుగుతాయి అన్నారు. డిసెంబర్ 6న గీతం క్రికెట్ గ్రౌండ్స్‌లో గ్రాండ్ ఫినాలే జరుగుతుందని దీనికి రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖామంత్రి గుడివాడ అమర్నాధ్ ముఖ్య అతిధిగా హాజరుకానున్నారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి ముత్తంశెట్టిని మర్యాదపూర్వకంగా కలిసిన పంచకర్ల

అల్లిపురం , నవంబర్ 30, ప్రభాతవార్త

భీమిలి శాసనసభ్యులు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావును బుధవారం ఉదయం సీతమ్మధార లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు కలిసారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు.

## పంచకర్లను కలిసిన వీసం

నక్కపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులుగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబును రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ఇటీవల దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ మర్యాదపూర్వకంగా బుధవారం విశాఖలో కలిశారు. పలు రాజకీయ పరమైన విషయాలపై చర్చించారు. అందరం కలిసి కట్టుగా విజయానికి కృషి చేద్దామని, అందుకు సహకరించాలని వీసం పంచకర్లను కోరారు.

## బాధ్యతగా ఉండాలి : కేజిబివి ఆకస్మిక తనిఖీ

### జెసిడివో వెంకటలక్ష్మీ

నక్కపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త



ప్రతీ ఒక్కరూ పాఠశాల నిర్వాహణ విషయం బాధ్యతగా ఉండాలని సర్వశిక్ష అభియాన్ జీసీడీవో వెంకటలక్ష్మి సూచించారు. బుధవారం నక్కపల్లి కేజీబీవి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల పరిసరాలను, మరుగుదొడ్లను పరిశీలించి ఎప్పుడూ శుభ్రంగా ఉండాలని, నిర్లక్ష్యం వద్దని, శీతాకాలంలో విద్యార్థులకు త్రాగేందుకు వేడి నీళ్లు అందజేయాలని హాస్టల్ నిర్వాహకులకు చెప్పారు. విద్యార్థినులకు మధ్యాహ్నం తయారు చేసిన భోజనాన్ని రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినుల విద్యాపట్ల సబ్జెక్టుల వారీగా బాధ్యత తీసుకుని బోధించాలన్నారు. రికార్డులు తనిఖీ చేసిన జీసీడీవో ప్రిన్సిపాల్ త్రివేణి తోటి ఉపాధ్యాయులను అభినందించారు. అనుమతి లేనిదే ఏ ఒక్కరిని పాఠశాలలోకి అనుమతించవద్దని, బాలికల రెసిడెన్షియల్ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఆమె ఉపాధ్యాయులకు సూచించారు.



## హమాలీలకు పెరిగిన రేట్ల జీవో వర్తింపచేయాలి



ముంచంగిపుట్టు, నవంబర్ 30 ప్రభాతవార్త

సివిల్ సప్లై ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద పనిచేస్తున్న హమాలీలకు పెరిగిన కూలి రేట్లు జీవోను వెంటనే వర్తింపచేయాలని ఏఐటియేసీ మండల అధ్యక్షులు బి.బలరాం డిమాండ్ చేశారు. కూలిరేట్ల జీవో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియూసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిసిసిలో పని చేస్తున్న హామలీలు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగాఏఐటియూసి మండల అధ్యక్షులు బలరాం మాట్లాడుతూ 2022 జనవరి నెల నుంచి ఎగుమతులు, దిగుమతులు క్వింటా బస్తాకు 3 రూపాయల చొప్పున పెంచుతామని రాష్ట్ర సివిల్ సప్లై అధికారులు నిర్ణయించి నేటికి అమలు చేయకపోవడంపై అన్యాయం అని తక్షణమే జీవోను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీలు కె.శివగణేష్, పి.సుబ్బారావు, కె.బిశ్వనాథం, కె.పోడ్లం, ఎం.జటన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న మండల సర్వసభ్య సమావేశం

ముంచంగిపుట్టు, నవంబర్ 30 ప్రభాతవార్త

ఈ నెల 5న మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ఎన్.కిరణ్‌కుమార్ తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ అధ్యక్షతన ఉదయం 11 గం.కు సమావేశం మొదలు అవుతుందని, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీ, సర్పంచ్‌లు హాజరు కావాలని, శాఖల వారీగా అధికారులు పూర్తి సమాచారంతో విధిగా హాజరుకావాలని, గైర్హాజరైతే శాఖపరమైన చర్యలు తప్పవని ఎంపీడీవో కిరణ్‌కుమార్ అన్నారు.

## సంవత్సరానికి చేరిన మత్స్యకారుల శాంతియుత ధర్నా

### నేడు భారీ సభ -ప్రముఖుల రాక- పోరాటం ఆగదు : మత్స్యకారులు




నక్కపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త

ఔషధ పరిశ్రమ వ్యర్థజలాలు సముద్రంలోనికి విడిచిపెట్టేందుకు నెలకొల్పే పైపులైన్ల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన శాంతియుత మత్స్యకారుల ధర్నా గురువారం నాటికి సంవత్సరం కాబోతుంది. గత ఏడాది డిసెంబర్ ఒకటవ తేదీని పైపులైన్ల నిర్మాణాలను వ్యతిరేకిస్తూ రాజయ్యపేట గ్రామ మత్స్యకారులతో పాటు చుట్టు ప్రక్కల మత్స్యకారులు శాంతియుత ధర్నా చేపట్టిన విషయం తెలిసిందే. ఔషధ పరిశ్రమ తీరును నిరసిస్తూ వినూత్న రీతిలో పోరాటాలే కాకుండా తహశీల్దార్ మొదలుకొని ముఖ్యమంత్రి వరకు ప్రతీ ఒక్కరికి వినతిపత్రాలు అందిస్తూ వచ్చారు. ఈ పైపు లైన్లు నెలకొల్పితే పూర్తిగా మత్స్య సంపద దెబ్బతింటుదని, ఎట్టి పరిస్థితుల్లో పైపులేన్లు అదనంగా నెలకొల్పి వద్దయని గతంలో నెలకొల్పిన పైపులైన్లు కారణంగా మత్స్య సంపద పూర్తిగా దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేస్తూ అనుమతులు లేకుండా పైపులైన్లు నెలకొల్పుతున్నారని శాంతియుత ధర్నాకు పిలుపు నిచ్చి ఆందోళన చేపట్టారు. ఆ ఆందోళన సంవత్సరానికి చేరుకుంది. యాజమాన్యం మాత్రం పైపులైన్లు



ఫైల్ ఫోటో

తొలగించామని ఎటువంటి పైపు లైన్లు నెలకొల్పడం లేదని, ఇప్పటికే వేసిన పైపు లైన్లను స్వచ్ఛందంగా తొలగించామని చెబుతున్న నేపధ్యంలో ప్రభుత్వం ఈ పైపులైన్లు పూర్తిగా నెలకొల్పమని, ఎటువంటి అనుమతులు ఇవ్వమని చెప్పినప్పుడే ఈ శాంతియుత ధర్నాను విరమిస్తామని భీష్మించడంతో ఈ ఆందోళన సంవత్సరానికి చేరిందంటే అశ్చర్యం ఈ పైపులైన్లు విషయమై నిబంధనలు పాటించలేదని, పర్యావరణం విషయం ఎటువంటి అనుమతులు లేకుండా పైపులైన్లు మూడు అంగుళాలు అక్టోబర్ 2021-21న గుర్తించిన మత్స్యకారులు జిల ఆల అధికారులను సంప్రదించడం, యాజమాన్యం పైపు లైన్లకు ధరఖాస్లు చేయడం, ఆ అనుమతులతో పనులు పూర్తి చేయడం ఇది నిబంధనలకు లోబడి జరగలేదని ఆందోళనకు మత్స్యకారులు సిద్ధమయ్యారు. అ సిద్ధమైన ఆందోళన నేటికి సంవత్సరానికి చేరుకుంది. ఇది ఒక భాగమైతే పర్యావరణాన్ని సక్రమంగా పాటించలేదని వాడిన రసాయనాలు శుద్ధి చేయకుండా సముద్రంలోకి విడిచిపెడుతున్నారని ఆరోపణలతో జాతీయ హరిత ట్రిబ్యునల్‌ను సంప్రదించగా ఒక అత్యున్నత కమిటీని నియమించడం, ఆ కమిటీ మత్స్యకారులను, చుట్టుప్రక్కల గ్రామాలను, ఫ్యాక్టరీ పరిసరాలను కలెక్టర్ రెవెన్యూ, కాలుష్య నియంత్రణ మండలి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, మత్స్యశాఖ అధికారులు ఆంధ్రా మెడికల్ కళాశాల వైద్యులతో కలిసిన కమిటీ మార్చి 29,30 2022లో పరిశీలించి 311 పేజీల నివేదికను హరిత ట్రిబ్యునల్‌కు అందించడం, ఎన్జీటీ అపరాధ రుసుం విధించడం జరిగిన విషయం తెలిసిందే. ఈ మేరకు నిబంధనలు పూర్తి స్థాయిలో పాటించలేదని పైపులైన్లు పలు గ్రామాల మత్స్యకారులకు నష్టం కలుగుతుందని చెబుతూ ఉద్యమానికి తెరలేపిన విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో మత స్యకారులు వెనుకడుగు వేయకుండా శాంతియుత ధర్నాకు పక్కగోడను నిర్మించుకుని ఉద్యమిస్తూ వచ్చారు. ఏనాటికైనా ఎన్ని రోజులైనా పోరాటం శాంతియుతంగా కొనసాగిస్తూ మే తప్ప పూర్తిస్థాయిలో హామీలు వచ్చే వరకు ఉద్యమం కొనసాగుతుందని మత్స్యకారులు చెపుతున్న మాట. డిసెంబర్ ఒకటి 2021లో ప్రారంభమైన మత్స్యకార ఎపిజెఎసి ధర్నాకు మధ్యలో పలికిన రాజకీయ పక్షాలు గురువారం జరిగే సభకు మద్ధతుగా పాల్గొన్నట్లు తెలిసింది. స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, టీడపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జనసేన నాయకులు గెడ్డం బుజ్జి, శివదత్తు, సుందరపు శిడియ కుమార్, బీజీపీ రాష్ట్ర నాయకులు తోటనగేష్, లతో పాటు మత్స్యకార జెఏసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొనేటట్టు మత్స్యకార నాయకులు చెబుతున్నారు. మరి సంవత్సరం శాంతియుత ధర్నా కొనసాగుతుందో, పోరాట పంథా మార్చుతారో వేచిచూడాల్సిందే...




ఫైల్ ఫోటో

# అద్భుతంగా వంజంగి మేఘాల కొండలు

### తన్మయం చెందుతున్న పర్యాటకులు -వంజంగి హిల్స్..కొత్తపల్లి జలపాతం పర్యాటక ప్రదేశాలకు పోటెత్తిన వేలాది మంది పర్యాటకులు -పర్యాటకులతో కిటకిటలాడుతున్న వంజంగి మేఘాల కొండలు

పాడేరు,నవంబర్ 20,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యం ప్రకృతి అందాలకు పుట్టినిల్లు..ఎక్కడ చూసినా ప్రకృతి ప్రసాధించిన సహజ అందాలు పచ్చటి కొండలు..లోయలు,,జలపాతాలు.వలిశపూల అందాలు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ప్రకృతి సోయగాలు ఇలా అనేక అందాలతో పర్యాటకులను మంత్రముగ్ధుల్ని చేస్తూ మన్యం అందాలు పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి.భారత దేశంలో రెండవ కాశ్మీర్‌గా రెండవ ఊటీగా ఖ్యాతి సంపాదించిన మన్యంలో ఉన్న అందాలు ఎంత వర్ణించినా తక్కువే.ఈ చలికాలంలో సీజన్‌లో అయితే మంచు కురుస్తూ..అలాగే వలిశపూల అందాలు పర్యాటకులను మరింత మంత్రముగ్ధుల్ని చేస్తూ ప్రకృతి అందాలు సోయగాలు కనువిందు చేస్తూ మన్యం అందాలు దర్శనం ఇస్తాయి.చలికాలంలో చింతపల్లి మండలం లమ్మసింగి అందాలతో పాటు ఈ ప్రాంతం జీరో డిగ్రీ ఉష్ణోగ్రత నమోదు అవుతూ పర్యాటకులను వింత అనుభూతిని కలిగిస్తూ ఉండటంతో లమ్మసింగి అందాలను తిలకించడానికి రాష్ట్ర నలుమూలల నుంచి పర్యాటకులు వస్తూ వింత అనుభూతిని పొందుతారు.లంబసింగి సమీపంలో పాలసముద్రంలా కొండల మధ్య నుంచి మేఘాలు వెళుతూ కనువిందు చేస్తూ ఉంటాయి.దీంతో లమ్మసింగి ప్రాంతానికి పర్యాటక ప్రదేశంలో ఒకటిగా గుర్తింపు వచ్చింది.అక్కడ పర్యాటకులకుఉండటానికి కాటేజీలు సైతం ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఉదయం పూట మాత్రమే చలికాలంలో దర్శనం ఇచ్చే పాలసముద్రంలా ఎంతగానో పర్యాటకులను అలరిస్తూ ఉంది.ఇదిలా ఉండగా పాడేరు మండలం వంజంగి గ్రామ శివారు పోతురాజు కొండ కళ్లాలబైలు ప్రదేశంలో పాలసముంద్రంలా దర్శనం ఇస్తూ పర్యాటకులను ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తూ ఉంది.వేకూవజామున మంచు మేఘాల అందాలతో పాటు కిండలు మద్య నుంచి మంచు మేఘాల నుంచి ఉదయించే సూర్యడు కిరణాలు ఉదయించే సమయంలో ఆకాశంలో రంగుల వెదజల్లుతూ ఎంతో ఆకర్షణీయంగా దర్శినం ఇస్తూఉంది.దీంతో వంజంగి మేఘాల కొండను సందర్శించడానికి ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోఉన్న వివిద ప్రాంతాల నుంచి పర్యాటకులు వేలాదిగా రావడంతో శని,ఆదివారాల్లో వంజంగి మేఘాల కొండ ప్రాంత మంతా పార్యటకులతో కిక్కిరిసిపోతుంది.ఎంతో అందంగా ఆకర్షణీయంగా కశ్మీర్ కొండల్లో కనిపించే మంచు దృశ్యాలుగా మాదిరిగా మేఘాలు పాల సముద్రంలా వెళుతూ ఎంతో ఆకర్షణీయంగా దర్శనం ఇస్తూ అందర్ని ఆకట్టుకుంటున్నాయి.లమ్మసింగి అందాలకు తలదన్నేలా కళ్లాలబైలు వద్ద దీవుల్లా కొండలు కనిపిస్తూ యద్యలో పాలసముద్రం మాదిరిగా వెండి మబ్బులు జారువారేలా వెళుతూ కనిపింస్తున్న అందాల దృశ్యాలు చూస్తున్న పర్యాటకులకు వింత అనుభూతితో పాటు ఇంత ప్రకృతి అందాలు తిలకించడం తో జన్మ దన్మమయిందని పర్యాటకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ వంజంగి కొండలు అందాలను తనివితీరా చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు.పాలసముద్రంలా కనిపిస్తున్న ఈ ప్రకృతి అందాలను తిలకరించడానికి యువత ఈ కళ్లాలబైలు కొండ ప్రదేశానికి పర్యాటకులు బారులు తీరుతున్నారు. పర్యాటకులు రాష్ట్రంలో ఉన్న పలు ప్రాంతాల నుంచి తరలివస్తున్నారు.ఎంతో అహ్లాధకరంగా ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్న పాలసముద్రం దృశ్యాలు,చూపరులకు వింత అనుభూతిని కలిగిస్తున్నాయి.మేఘాలు..నీలిరంగు ఆకాశం రెండూ కలస్తే కనిపించే అందాలు తిలకిస్తే రెండు కళ్లూ చాలదు.అంతేకాకుండా ఒక్కోక్క సారి మంచు మేఘాలతో ఆకాశం భూము కలిసిపోయేలా దర్శనం ఇస్తూ ఉంటూ వంజంగి మేఘాల కొండ ఎంతగానో పర్యాటకులను అలరిస్తూ ఉంది.దీవిలో మద్యమద్యలో కనిపించేలా కొండల అందాలు వింత అనపుభూతిని ఇస్తుంది.రానున్న రోజులన్నీ చలి కాలం రోజూ మంచు కురిసే కాలం కాబట్టీ ఈ పాలసముద్రాన్ని తిలకించడానికి పర్యాటకులు సంఖ్యలో రాను రానూ పెరగనుంది. వంజంగి మేఘాల కొండల అందాలు పాలసముంద్రంలా కనిపించే మంచు దృశ్యాలను తిలకించి ఎంజాయ్ చేయడానికి పర్యాటకులు సుదూర ప్రాంతాల నుంచి వస్తూ వెళుతున్నారు.అయితే ఇక్కడ పర్యాటకులు అనుకూలంగా ఉండేలా రహదారి సదుపాయాలు మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిసే ఈ ప్రాంతం పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందటమే కాకుండా స్థానిక గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు రానున్నాయి.గత ఏడాది తెల్లవారు జామునుంచే రాష్ట్రంలో నలుమూలల నుండి వంజంగి కొండలు, మేఘాల అందాలను తిలకించి ఎంజాయ్ చేయడానికి వేలాది మంది పర్యాటకులు వచ్చివెళ్లినట్టు ఈ ప్రాంతీయులు



తెలియజేస్తున్నారు. వంజంగి కొండలు, పాలసముద్రంలా కనిపించే మంచు, మేఘాల దృశ్యాలను సెల్ కెమెరాల్లో బంధీస్తున్న ఎంజాయ్ చేస్తున్నారు.పర్యాటకులు ఈ ప్రాంతానికి కారుల్లో,టూరిస్టు బస్సుల్లో,ద్వీఛక్రవాహనాల్లో పర్యాటకులు రావడంతో వంజంగి రహదారి అంతా పర్యాటకుల వాహనాలతో రద్దీగా మారింది.అయితే పర్యాటక శాఖ లేదా పాడేరు ఐటిడిఎ అధికారులు ఈ ప్రాంతానికి వచ్చే పర్యాటకులకు సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది. కాటేజీలు నిర్మాణాలు చేపడితే అల్లూరి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వంజంగి కొండల అందాలు ఖ్యాతి చెంది ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి లో దూసుకుపోనుందని పర్యాటకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వంజంగి మేఘాల కొండలు తిలకించడానికి వచ్చిన పర్యాటకులు పాడేరు పట్టణానికి టిఫిన్లు,భోజనాలకు రావడంతో కాంపెక్లు రోడ్డు అంతా హోటళ్లు వద్ద రోడ్డు అంతా పర్యాటకులతో కిటకిటలాడుతూ ఉంది.

### కొత్తపల్లి జలపాతం వద్ద పోటెత్తిన పర్యాటకులు

జి.మాడుడుల మండలం కొత్తపల్లి జలపాతాన్ని ఆదివారం వేలాది మంది పర్యాటకులు సందర్శించడంతో జలపాతం ప్రదేశంఅంతా పర్యాటకులతో కిక్కిరిసిపోయింది.జలపాతం అందాలను తిలకిస్తూ పర్యాటకులు తన్మయం చెందుతూ ఎంజాయ్ చేసారు.ఈ ఒక్క రోజే రెండువేల మందికి పైగా పర్యాటకులు సందర్శించినట్టు నిర్వాహాకులు పేర్కొంటున్నారు.కొత్తపల్లి జలపాతం వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేలా కట్టుదిట్టమైన భారీ భద్రతా ఏర్పాట్లను చేసినట్టు నిర్వాహాకులు మేనేజర్ బి.నవీన్,సూపర్‌వైజర్ వి.అభి,రాజు,మొత్తం 21 మంది సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు.

## విశాఖపట్నం - అరకు మధ్య ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, నవంబర్ 30 ప్రభాతవార్త

డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, పర్యాటకులను సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి, ఈస్ట్ కోస్ట్ రైల్వే విశాఖపట్నం అరకు విశాఖపట్నం మధ్య 3 డిసెంబర్ నుంచి 22 వరకు ప్రతీ శని, ఆది వారాల్లో ప్రత్యేక రైళ్లను నడపనున్నట్టు సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ ఎకె త్రిపాఠి తెలిపారు. రైలు నెం.08501 విశాఖపట్నం - అరకు ప్రత్యేక రైలు 3 డిసెంబర్ నుంచి 22 డిసెంబర్ వరకు శని ఆదివారాల్లో 8.30 గం.కు విశాఖపట్నంలో బయలు దేరి 11.30 గం.కు అరకు చేరుకుంటుంది. తిరుగు దిశలో రైలు నెం.08502 అరకు విశాఖపట్నం ప్రత్యేక రైలు 3 డిసెంబర్ నుంచి 22 జనవరి వరకు శని ఆది వారం మధ్యాహ్నం 2 గం.కు అరకులో బయలుదేరుతుంది. ఇది విశాఖపట్నం సాయంత్రం 6 గం.కు చేరుకుంటుంది. ఈ జంట రైళ్లలో ఐదు సెకండ్ క్లాస్ కోచ్‌లు, ఏడు జనరల్ క్లాస్ కోచ్‌లు రెండు సెకండ్ క్లాస్ కమ్ లగేజీ కోచ్‌లు ఉంటాయి. ఈ జంట రైల్లు విశాఖపట్నం అరకు స్టేషన్ల మధ్య సింహాచలం, కొత్తవలస, బొర్రాగుహలు వద్ద ఆగుతాయి అని ఆయన తెలిపారు.

## జర్రెల పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన

**గూడెంకొత్తవీధి, నవంబర్ 30 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో జర్రెల గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో బుధవారం విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో 25 పాఠశాలల నుండి ఉపాధ్యాయులు, సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొని వివిధ మోడల్స్‌ను ప్రదర్శించి విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సింహా చలం, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

## భూ రక్షణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**హుకుంపేట, నవంబర్ 30 ప్రభాతవార్త**



ప్రభుత్వం అమలు చేస్తున్న శాశ్వత భూ రక్షణ పథకం ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ సమిడి వెంకట పూర్ణిమ కోరారు. బుధవారం హుకుంపేట పంచాయితీ రెవెన్యూ గ్రామమైన డి.చింతల వీధిలో రైతులతో రీ సర్వే గ్రామసభ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబంలో ఉన్న భూమిని వేరు చేసే విధంగాను, తల్లి కానీ తండ్రి అయిన చనిపోయినప్పటికీ వాళ్ల వారసులకు మ్యుటేషన్ కొరకు గాను, పట్టాదారుని పాస్ పుస్తకంలో సర్వే నెంబర్ అవకతవ కలు ఉంటే ఈ సర్వే ద్వారా సరిచేసుకునే కొనుటకు, వీలు కలుగుతుందని ఆమె తెలిపారు. పూర్వం నుంచి సాగు చేస్తున్న భూములకు సర్వేలు జరిపించుకొని తమ సొంత భూమి హక్కు పొందాలని తెలిపారు. దీని రైతులు పొందిన భూమి సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంగారావు, మండల సర్వేయర్ శ్రీనివాస్, ఎంపిటిసి కోమ్మ రమ, వీఆర్వో కొండబాబు సచివాలయ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### స్వామివారిని దర్శించుకుని పంతం నెగ్గించుకున్న

## వై.వి.బి రాజేంద్రప్రసాద్, లక్ష్మీ ముత్యాలరావు, సర్పంచులు



**పాడేరు, నవంబర్30, ప్రభాతవార్త**

మంగళవారం స్వామివారి దర్శనానికి అలిపిరి నుంచి మెట్ల మార్గాన పాదయాత్రకు వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వందలాదిగా తరలివచ్చినటువంటి సర్పంచులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి రాత్రి వరకు పోలీస్ స్టేషన్లో నిర్భంధించి కేసులు పెట్టారు. అయినా పట్టుదలతో నేడు తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని రాజేంద్రప్రసాద్, లక్ష్మిల ఆధ్వర్యంలో సర్పంచులు స్వామివారిని దర్శించుకొని తమ పంతం నెగ్గించుకున్నారు. సర్పంచుల 12 డిమాండ్లు నెరవేర్చే విధంగా ముఖ్యమంత్రికి సద్బుద్ధిని ప్రసాదించాలని, గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించాలని, సర్పంచుల ఉద్యమం, ఆందోళన కార్యక్రమాలు విజయవంతం చేయాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని రాజేంద్ర ప్రసాద్, లక్ష్మీ తదితర సర్పంచులు ప్రార్థించారు. ఎట్టకేలకు ప్రభుత్వ నిర్బంధాలను పోలీసుల దౌర్జన్యాలను అధిగమించి సర్పంచులు తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించుకొని తమ పంతం నెగ్గించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం నాయకులు బిర్రు ప్రతాప్ రెడ్డి, సింగం శెట్టి సుబ్బ రామయ్య, కొత్తపు ముని రెడ్డి, రావెల్ల సుధాకర్, ఏరుక నాయుడు, శ్రీనివాస యాదవ్, కొండయ్య, డేగల కృష్ణ మూర్తి, పార్థ సారథి రెడ్డి, ముత్యాల రావు, బొర్రా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ నాయకుల అరెస్టులు తీవ్రంగా ఖండిస్తున్నాం : రాష్ట్ర కార్యదర్శి వి.మహేష్

**పాడేరు, నవంబర్30,ప్రభాతవార్త**



ఉద్యోగ, ఉపాధ్యాయుల పిఎఫ్ ఏపిజిఎల్ఐ లోన్లు, సంపాదించి సెలవులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని విజయవాడలోని ధర్నా చౌక్‌లో శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులను అరెస్టు చేయడం, నిర్బంధించడం తీవ్రంగా ఖండిస్తున్నామని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.మహేష్ అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తాము పొదుపు చేసుకున్న వాటిని తమ కుటుంబ అవసరాలకు లోన్లు అడితే ఉపాధ్యాయులను అరెస్టులు చేయడం అన్యాయమని ఈ అన్యాయాన్ని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని కోరుతున్నామన్నారు. ఇటువంటి ప్రభుత్వాలకు భవిష్యత్తులో ప్రజలే గుణపాఠం చెపుతారని ఘనమైన చరిత్ర కలిగిన నాయకులే కాల గర్భంలో కలిసిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు సిహెచ్ నాగేశ్వరరావు పాడేరు మండల నాయకులు ఎస్ఎస్ క్రిబాబు ఎన్ కొండబాబులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు : డి.ఎల్.పి.ఓ కుమార్



**పాడేరు, నవంబర్30, ప్రభాతవార్త**

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని డివిజనల్ పంచాయితీ అధికారి పి.ఎస్.కుమార్ సూచించారు. జిల్లా గ్రామ పంచాయితీ అధికారి టి.కొండలరావు ఆధ్వర్యంలో మండల స్థాయి శిక్షణ కుటుకు రెండురోజుల శిక్షణ కార్యక్రమం లో డివిజనల్ పంచాయితీ అధికారి పి.ఎస్. కుమార్ మాట్లాడుతూ జనవరి 31వ తేదీలోగా పాడేరు డివిజన్‌లోని 244 గ్రామ పంచాయితీలలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ శాఖల సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సహకారంతో గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి, గ్రామ సభలలో తుది ఆమోదం పొంది ఈ-గ్రామస్వరాజ్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయితీలకు బదలాయించిన 29 అంశాలను, ప్రభుత్వం నిర్దేశించిన 9 థీమ్స్‌ను సమ్మిళితం చేసి ప్రణాళికలు రూపొందించాలని, సిపాలుట్లలో నిబంధనలను అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా గ్రామ పంచాయితీ అధికారి కొండలరావు మాట్లాడుతూ డిసెంబర్ 15వ తేదీ లోపు మండల స్థాయి శిక్షణలు పూర్తి చేయాలని సూచించారు. 11 మండలాల నుండి ఈఓఆర్డీ లు, పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, డి.ఎల్.సి. రవికుమార్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల అరెస్టులకు ఖండన

**పాడేరు, నవంబర్30, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చెల్లించాల్సిన పిఎఫ్, డి ఎ అరియర్స్ తదితర ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని బుధవారం విజయవాడ ధర్నాచౌక్ లో ఉపాధ్యాయులు తల పెట్టిన ధర్నాను అడ్డుకొని అరెస్టు చేయడాన్ని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స పేర్కొన్నారు. పిఆర్సీ చర్చల సందర్భంగా ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సుమారు 650 కోట్లు మార్చి 2022నాటికి క్లియర్ చేస్తామని మంత్రివర్గం ఉపసంఘం సమక్షంలో ఆర్థిక శాఖ అధికారులు హామీ ఇచ్చారు. కానీ నేటి వరకు పూర్తి బకాయిలు చెల్లించలేదని మంజూరైన పిఎఫ్, తదితర లోన్లు జమ చేయకపోవడం, సిపిఎస్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించకపోవడం, రిటైర్ అయిన వారి బెనిఫిట్స్ చెల్లించకపోవడం తదితర సమస్యలపై యుటిఎఫ్ ఆధ్వర్యంలో శాంతియుతంగా ధర్నా చేస్తున్నారు. పోలీసులు ఈ ధర్నాను అడ్డుకొని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.ఎస్.ఎ.ప్రసాద్, అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లుతో సహా 250 మందికి పైగా అరెస్టు చేశారు. ముందురోజు జిల్లాల్లో ఉపాధ్యాయులకు నోటీసులు ఇచ్చారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు న్యాయంగా చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా వారిపై నిర్బంధాన్ని ప్రయోగించడం గర్హనీయమన్నారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగస్వాముల చర్చలు మానుకుని హామీ ఇచ్చినట్లుగా ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల డిమాండ్స్‌కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు.

## అనాథలకు అల్పాహారం పంపిణీ

**యలమంచిలి, నవంబర్ 30 ప్రభాతవార్త**



యలమంచిలి మండలంలో కొక్కిరాపల్లి ప్రేమ సమాజంలో వృద్ధులకు, పిల్లలకు, అంగవైకల్యం కలవారికి కె.శ్రీను, కె.వెంకటలక్ష్మిల ఆర్థిక సహాయంతో బుధవారం బి.ఎస్. నాయుడు, కె. తాతబాబుల చేతుల మీదుగా అల్పాహారాన్ని పంపిణీ చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.

## పేద విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన ఒక వరం : ఎంపీపీ బోధపు గోవింద్

**యలమంచిలి, నవంబర్ 30 ప్రభాతవార్త**



పేద విద్యార్థులు పెద్ద చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన అండగా నిలుస్తోందని యల మంచిలి నియోజకవర్గానికి 3.20కోట్ల రూపా యలు విడుదల అయ్యానని బుధవారం స్థానిక కొణతాల కళాశాలలో నిర్వహించిన లబ్దిదారుల సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపిపి బోదెపు గోవింద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దేశం అభివృద్ధి చెందాలం టే ప్రతీ పిల్లవాడు అత్యున్నత చదువుకోవడంతోనే సాధ్యమవుతుందని కానీ అటువంటి పిల్లలను చదివించుకోవడం కోసం వారి తల్లిదండ్రులు అప్పులు పాలు కాకూడదు, పొలాలు అమ్ముకునే పరిస్థితి రాకూడదని గొప్ప ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. పిల్లల చదువులకు ఏదీ అడ్డం కాకూడదనే ప్రధాన ఉద్దేశ్యంతో పేద విద్యార్థులకు ఒక్క విద్యారంగంలోనే అమ్మ ఒడి, సంపూర్ణపోషణ, గోరుముద్ద, విద్యాకానుక, మన బడి నాడు-నేడు, ఇంగ్లీషు మీడియం, బైజూస్‌తో ఒప్పందం ఇవి మాత్రమే కాకుండా ఉన్నత విద్యలో కూడా విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చార న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, అరేపు గుప్తా, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నాగేశ్వరరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు బి.ఎర్రయ్యదొర లబ్దిదారులైన విద్యా ర్థులు, తల్లిదండ్రులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనరంజక పాలన జగన్‌కే సాధ్యం

**యలమంచిలి, నవంబర్ 30 ప్రభాతవార్త**



గడపగడపు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే యూ.వి.రమణ మూర్తి రాజు(కన్నబాబు) ఆధ్వర్యంలో యలమంచిలి మున్సిపాలిటీ పెద గొల్లల పాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత కలిగిన వారందరికీ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ తమకు అర్హత ఉన్నప్పటికీ పథకాలు అందకపోయినట్లయితే కౌన్సిలర్‌కు, తనకు తెలియజేయాలన్నారు. అనంతరం భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు వాటర్ ప్రూఫ్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబీ చైర్మన్ సుకుమార్ వర్మ, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా, ఎంపిపి బోదెపు గోవింద్, ఎంపిడిఓ ప్రసాద్‌రావు, మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, ఎమ్మార్వో రాణి అమ్మాజి, పట్టణ వైసిపి అధ్యక్షుడు బి.ఎర్రయ్య దొర, వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము, కౌన్సిలర్లు, వెలుగు ఏపీఎం, మెప్మా సిబ్బంది, పంచాయితీ రాజ్ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి నియోజకవర్గం సర్వం సిద్ధం

**యలమంచిలి, నవంబర్ 30 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం వల్ల ప్రజలు పడుతున్న కష్టాలను తెలుసుకునేందుకు టీడీపీ చేపట్టిన ఇదేం ఖర్మ అనే వినూత్న కార్యక్రమంపై యలమంచిలి టీడీపీ కార్యాలయంలో బుధవారం టిడిపి సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు డిశెంబర్ 2న యలమంచిలి మున్సిపాలిటీ నుంచి కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లడం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును మళ్లీ రాష్ట్రానికి సీఎంగా చేయడం అనే అంశంపై నాయకులకు సమావేశంలో దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలికులు బొండా జగన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి దూళి రంగనాయకులు, రాంబిల్లి మండలాధ్యక్షులు వి.దిన్‌బాబు, యలమంచిలి పట్టణ కార్యదర్శి ఎ.రమణబాబు, పార్టీ కార్యకర్తలు, క్లస్టర్ల ఇన్‌చార్జిలు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## అనధికార లేఅవుట్లను గుర్తించి బోర్డులు ఏర్పాటు చేయాలి

### కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రమాకుమారి

**యలమంచిలి, నవంబర్ 30 ప్రభాతవార్త**





యలమంచిలి పట్టణ మున్సిపాలిటీలో సాధారణ సమావేశాన్ని వివిధ అంశాలపై బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ పిల్లా రమాకుమారి అధ్యక్షతన సమావేశం జరిగింది. మున్సిపల్ కార్యాలయంలో వివిధ విభాగాలలో ఓపెన్ ర్యాక్‌లు కొనుగోలు చేయటకు రూ.లక్షలను అదే విధంగా మున్సిపాలిటీలో జగనన్న మహిళా మార్ట్‌లు పి.వి కాంప్లెక్స్ మొదటి అంతస్థులో హాలును నిర్మించి ఏర్పాటు చేయుటకు మున్సిపాలిటి సచివాలయ పరిధిలో ఉన్న అనధికారిక లే అవుట్లను గుర్తించి అటువంటి లే అవుట్లలో బోర్డులు ఏర్పాటు చేయుటకు మున్సిపల్ సాధారణ నిధుల నుంచి మంజూరు చేయుటకు కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. అనంతరం చైర్మన్ పిల్లా రమాకుమారి మాట్లాడుతూ అనధికారిక లేఅవుట్లు వినియోగదారులు కొనుగోలు చేయడం వలన నష్టపోతున్నందున వుడా అప్రూవల్ ఉన్న లే అవుట్లలో మాత్రమే ఇంటి స్థలం తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో కమీషనర్ తోట కృష్ణవేణి, డిఈ వీరయ్య, వైస్ ఛైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా, మున్సిపల్ సిబ్బంది, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, మెప్మా సిఎంఎం పద్మావతి, పాల్గొన్నారు.

## ఉచిత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి



**చింతపల్లి నవంబర్ 30 ప్రభాతవార్త**

పోలీస్ వారు కల్పిస్తున్న ఉచిత ఉపాధి అవకాశాలను అర్హులైన గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలని సిఐ రమేష్ అన్నారు. బుధవారం చింతపల్లి వారపు సంతలో గిరిజన యువతతో ఆయన ఇష్టాగోష్ఠి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వివిధ పోలీస్ శాఖలలో 25 వేల పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. తమ శాఖ ద్వారా ఉచిత ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేసి సాధారణ పరీక్షలో గెలుపొందిన అభ్యర్థులకు ఉచిత శిక్షణ, భోజన, వసతి సౌకర్యం కల్పించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. గిరిజన యువత డబ్బులకు ఆశపడి గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారు కుటుంబాలకు దూరమవ్వడమే కాకుండా వారి బంగారు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకున్న వారవుతారన్నారు. మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడపడం,ముగ్గురు ప్రయాణించడం, మితిమీరిన వేగం వంటి వాటి వలన పలు ప్రమాదాలు సంభవించి అంగవైకల్యం, ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్‌కు బంగారు బాట వేసుకోవాలని ఆయన హితవు పలికారు.

## పుట్‌పాత్ ఆక్రమణలపై ప్రత్యేక డ్రైవ్

**మాధవధార, నవంబర్ 30 ప్రభాతవార్త**



కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి సచివాలయ సిబ్బంది జోన్-5 జీవీఎంసీ సంబంధిం చిన స్పెషల్ స్క్వాడ్ సిబ్బంది, కంచ రపాలెం ట్రాఫిక్ పోలీసులు, కంచర పాలెం ట్రాఫిక్ సిఐ మల్ల అప్పారావు ఆధ్వర్యంలో కంచరపాలెం మెట్టు నుంచి ఊర్వశి జంక్షన్ వరకు బి ఆర్ టి ఎస్ రోడ్డుకు రెండువైపులా ఉన్న సర్వీస్ రోడ్లో ఉన్నటువంటి ఫుట్‌పాతులు ఆక్రమించి ఉన్నటువంటి షాపులు తొలగించి ఖాళీ చేయించారు. అలాగే టాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న ఫుట్‌పాతు ఆక్రమణలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అడ్డంగా ఉన్నటువంటి ఆక్రమణలను తొలగించారు. కొంతమంది వ్యాపారులు రెండు బండ్లు పెట్టుకొని వ్యాపారం నిర్వహిస్తున్నట్లుగా గమనించి అలాంటి రెండు బండ్లు ఉన్న వాటిలో వెనక ఉన్న రెండో బండిని తొలగించి ఒక బండి తోటే వ్యాపారం నిర్వహించేటట్టుగా ఆక్రమణలు లేకుండా ఉండేటట్టుగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జ్ఞానపురం నుంచి ఎన్ఏడి వరకు ఉన్న సచివాలయ సిబ్బంది టౌన్ ప్లానింగ్ సిబ్బంది జివిఎంసి సిబ్బంది, కంచరపాలెం టాపిక్ సిఐ మల్ల అప్పారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించారు.

## సంస్కృతికి చిహ్నంగా చేనేత

**విశాఖపట్నం, నవంబర్ 30 ప్రభాతవార్త**

మన సంస్కృతికి చిహ్నంగా చేనేతల సొగసును కలబోసి, స్వదేశీ చేనేతలను కాపాడేందుకు కృషి చేయాలని మీడియా విభాగం ఒక ప్రకటనలో తెలిపింది. అదే సమయంలో అవి అత్యంత ఆధునికంగా ఉండేలా వస్త్రాల ఆత్మను సజీవంగా ఉంచడాన్నే సుస్థిరమైనవిగా ఉంటాయని అమిత్ అగర్వాల్ నమ్ముతారని నురుకరీం పొనెంట్ పాజిటివ్ డిజైన్ ఫిలాసఫీతో పాటు ప్రకృతి నుంచి ప్రేరణ పొందిన అద్భుతమైన సెట్ డిజైన్ ద్వారా వచ్చింది. ఫ్యాషన్ మరింత పర్యావరణ అనుకూలంగా ఉండేలా ట్రెండ్లను మార్చడం ఈ ఫ్యాషన్ షో ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. ఎఫ్‌డిసిఐ పవర్ చేసిన ఫ్లైండర్స్ గ్రెడ్ గ్లాస్ వేర్ ఫ్యాషన్ టూర్‌ను చాప్టర్‌లో ఫ్యాషన్ సస్టైనబిలిటీని ఈ ఏడాది సెలబ్రేట్ చేసుకుందన్నారు.

## సోడి యాజమాన్య పద్ధతులపై శిక్షణ తరగతులు

**ఆనందపురం, నవంబర్ 29, ప్రభాతవార్త**



చిరు ధాన్యాలు అభివృద్ధి - చోడి పంటలో యాజమాన్య పద్ధతులపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం మండల కాంప్లెక్స్ లోని వెలుగు సమావేశ మందిరంలో నిర్వహించారు. విశాఖపట్నం జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ పథక సౌజన్యంతో ఏర్పాటు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆశాదేవి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చొడి పంటలో రైతులు మేలైన యాజమాన్య పద్ధ తులను అనుసరించి అధిక దిగుబడిని సాధించేందుకు ఆర్.బి.కే స్థాయి అధికారులు కృషి చేయాలన్నారు. ఎద పద్ధతిలో కాకుండా ఉడుపు పద్ధతిలో పండించిన చోడి పంటలో కనీసం ఒక అంతర కృషిని ( గొప్పు) ఉడిచిన 20 రోజులకు చేసినచో ఎక్కువగా పిలకలు తొడిగి అధిక దిగుబడి సాధించవచ్చున న్నారు. ఈ కార్యక్రమంలో చోడి పంటలో క్షేత్ర ప్రదర్శన చేస్తున్నటు వంటి పదిహేను మంది రైతులకు ఆత్మ పథకం ద్వారా ఉపకరణాలు (ఎకరాకు చోడి విత్తనాలు 3 కేజీలు, డి.ఎ.పి 40 కేజీలు, ఏం.ఓ.పి 15 కేజీలు, కలుపు నాశిని - 1200 గ్రాములు, కార్బెండా జిం - 250 గ్రాములు) రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు బి.విజయ్ ప్రసాద్, వ్యవసాయ అధికారులు సి.హెచ్.సంధ్య రత్న ప్రభ, ఏం. వి.సింహాచలం, పి.శ్రీకాంత్, బి.శశికళ, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామిపటం నుండి కారుతున్న తేనే

**భీమునిపట్నం, నవంబర్, 30, ప్రభాతవార్త**



తగరపువలస నల్లి రవికిరణ్ గృహంలో అమ్మ భవాని పీఠంలో అమ్మ భవాని, అయ్యప్ప స్వామిపటం నుండి తేనే కారడంతో భక్తులు పోతేరారు. నల్లి రవి కిరణ్ భార్య ఆదిలక్ష్మి బుధవారం ఉదయం అమ్మభవాని పీఠం శుభ్ర పరుస్తుండగా పటం నుంచి తేనే కారడం గుర్తించారు. అయ్యప్పమాలలో ఉన్న తన కుమారుడు అయ్యప్ప స్వామికి పూజ చేస్తుండగా అయ్యప్ప పాదాల నుంచి 18 మెట్లగుండా తేనే కారణం గుర్తించారు. పళ్లాల నిండా తేనే నిండి పోయింది. ఈ విషయం తెలుసుకున్న భక్తులు విచ్చేశారు. ఈ సందర్భంగా నల్లి రవి మాట్లాడుతూ గతంలో 10 సంవత్సరాల క్రితం ఇలాగే జరిగిందని విలేకరులు తెలిపారు.

## ఆర్థిక సంక్షోభంలో ఆంధ్రప్రదేశ్.. ఇదేమి కర్మఈ రాష్ట్రానికి...

### -టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త**

ప్రభుత్వ సంస్థల నిర్వీర్యం, రాష్ట్ర ప్రజల ఆర్థిక ఇబ్బందులు, సామాన్యులు నుండి అన్ని వర్గాల ప్రజలు సైతం పడుతున్న తంటాలతో రాష్ట్రం కుదేలవుతుందని, ఎన్నడూలేని పాలన వైఫల్యాలతో ఇదేమి కర్మ ఈ రాష్ట్రానికి అనే మీమాంసలో రాష్ట్ర ప్రజలు ఉన్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాష్ట్రంలోగాని, దేశంలోగాని ఇలాంటి ప్రభుత్వాన్ని ఎన్నడూ ఎవరూ చూసి ఉండరని గంటా నూకరాజు వ్యాఖ్యానించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల తంటాలు తప్పా ఏ ఒక్కరిలో కూడా ఆనందం లేదని వాపోయారు. పెరిగిన నిత్యావసర ధరలు ఒకపక్క కుంటు పడుతున్న ఉపాధి అవకాశాలు మరోపక్కతో ప్రజలు నానా తంటాలు పడుతుంటే అదీకాక అధికార పార్టీ నేతలు చేస్తున్న అరాచకాలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. ఆంగ్లేయుల పాలనలో ప్రజలు ఎన్ని బాధలు పడ్డారోగాని ఈ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజల యొక్క బాధలకు అంతేలేదని వాపోయారు. యువతకు ఉద్యోగ అవకాశాలు లేకపోవడం, మహిళలకు రక్షణ లేకపోవడం దేనికి సంకేతమని అన్నారు. మద్యపానం నిషేదం అంచెలంచెలుగా అమలు చేసి ఆడపడుచుల కళ్ళల్లో ఆనందం నింపుతామని చెప్పిన ముఖ్యమంత్రి నేడు మద్యం దుకాణాలు తెరవకపోతే పాలన సాగదు అనే స్థితికి తీసుకొచ్చిన ఘనత జగన్ రెడ్డిదని ఆన్నారు. ఇలాంటి సమయాల్లో మద్యపానం నిషేదం ఎప్పుడు చేస్తారని గంటా నూకరాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ రాష్ట్రానికి ఇదేమి కర్మ అని అన్నారు. అందుకే యువత, మహిళలు ముఖ్యంగా ఆలోచించి రాష్ట్ర భవిష్యత్తుపై మంచి ఆలోచన చేయాలని కోరారు. ప్రజల యొక్క బాధలు తొలగి, రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేయాలంటే మరలా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని యావత్ రాష్ట్ర ప్రజలు అందరూ కోరుకుంటున్నారని అన్నారు. అందుకే రాష్ట్ర ప్రజల యొక్క మనోభావాలను తెలుసుకొని వారు పడుతున్న బాధలకు అనుగుణంగా ఎన్నికల మ్యాన్ పెస్టో తయారు చేసేవిధంగా తెలుగుదేశం పార్టీ అధినేత రూపొందించిన ఇదేమి కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా మీ అందరినీ కలుసుకుని మీనుండి సమాచారం రాబట్టే ప్రయత్నం చేస్తున్నామని అందరూ సహకరించాలని గంటా నూకరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జ్యూట్ మిల్ ఆవరణలో కార్మికుల సమావేశం

**భీమునిపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త**



చిట్టి వలస జ్యూట్ మిల్ ఆచరణ కమిటీ మారుపేరు సమస్యలపై జ్యూట్ మిల్ ఆవరణలో 260 మంది కార్మికుల సమావేశం జరిగింది. ఐక్య కార్యచరణ కమిటీ నాయకుల ఆధ్యర్యంలో కార్మికుల దగ్గర నుంచి వారి తాలూకా పత్రాలను యూనియన్ నాయకులు సేకరించారన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు జేసీ కైలాసరెడ్డి, దల్లి అప్పలరెడ్డి, ఎం.ఆదినారాయణ, జి.అప్పా రావులు, ఐఎన్‌టియుసీ నాయకులు చిల్ల, రమణ, జీరు వెంకటరెడ్డి, ఎస్.సూరిబాబులు ఏఐటి యుసి నాయకులు కొండపు ఈశ్వర్‌రావు, అల్లు బాబురావు, చిల్ల అప్పలసూరిలు, టిఎన్‌టియు సి నాయకులు ఎస్.అచ్చారావు, ఎం.దేవుళ్ళు, ఎన్.రామారావులు కొన్ని ప్రతిపాదనలు చేసుకొని లాయర్ దృష్టిలో పెడతామని, విజయవాడ మారుపేర్లు కార్మికులతో వెళ్లి సంబంధిత అధికారు లకు యూనియన్ నాయకులకు వినతి పత్రం ఇవ్వాలని, వాటికి ఐన ఖర్చులు యూనియన్ నాయకులు భరిస్తారని చెప్పడం జరిగిందన్నారు. వైఎస్సార్ పార్టీ భీమిలి ఎంఎల్ఏ మాజీ మంత్రి విశాఖ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఇంతవరకు కార్మికులకు రావల్సిన బకాయిల విషయంలో సుమారు రూ.36కోట్లు యాజమాన్యం వారితో ఇప్పించారని ఇంకా మిగిలి ఉన్న కార్మికులకు యాజమాన్యం వారు చెల్లించకుండా నాటకాలు ఆడుతున్నారని ఈ సమస్య పరిష్క రించాలని తెలియజేస్తున్నామన్నారు. యాజమాన్యం వారిపై ఏమి చేయాలో ఐక్య కార్యా చరణ కమిటీ ద్వారా నిర్ణయం చేసుకుంటామన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వాన్ని ఆదరించిన అందరికీ కృతజ్ఞతలు



### ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

**అరకులోయ, నవంబర్ 30 ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ నియోజకవర్గ పరిధిలోని గిరిజన గ్రామాల్లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయా గ్రామాల ప్రజలు ఎంతగానో ఆదరించారని, వారందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అరకులోయ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. అరకులోయ మండలం పద్మాపురం పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపనూ సందర్శిస్తూ, ప్రతి గుండె తలుపు తడుతూ సంక్షేమ పథకాలు సక్రమంగా చేరుతున్నాయా అని ఆరాతీస్తూ గ్రామ సమస్యలను పరిష్కరిస్తూ ప్రగతికి బాటలు పరుస్తూ సాగించే ఒక అద్భుతమైన ప్రజా ప్రయోజన కార్యక్రమం గడపగడపకు మన ప్రభుత్వం అన్నారు. ఈ మహోత్తరమైన కార్యక్రమం చేపట్టి నేటికి 100 రోజులు ద్విగ్విజయంగా పూర్తి అయిన శుభసందర్భంగా ఇంతటి గొప్ప కార్యక్రమం నకు అంకురార్పణ చేసిన దార్శనికుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి హృదయం పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఇంతటి మహత్తర కార్యక్రమంలో నాతో అడుగులు వేసిన ప్రజా ప్రతినిధులు జడ్పీటీసీలు, ఎంపిపిలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్‌లు చైర్మన్‌లు, పార్టీ మండల అధ్యక్షులు మండల శాఖ, పార్టీ సోషల్ మీడియా సభ్యులు, కార్యకర్తలు, అధికారులు, అనాధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్‌లు, ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ప్రతి గడపలో నన్ను కన్న బిడ్డల ఆదరించి ఒక పండుగలా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన నా ఆదివాసీ సోదర, సోదరీమణులకు అవ్వ-తాతలకు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుకొంటున్నానని ఈ బృహత్తర కార్యక్రమం ఎన్నో మధురానుభూతులు మరెన్నో అనుభవాలు మిగిల్చిందని, ప్రజల కోసం ఇంకా ఏమి చెయ్యాలో నేర్పించిందని, ప్రజల కష్టాలు కన్నీళ్లు తుడిచే అవకాశం కల్పించిందన్నారు. మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు, ప్రజా సమస్యలు తీర్చేందుకు ఒక దిక్సూచిలా ఉపయోగపడిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించాలని చూసిన ప్రజల ఆశీర్వాదబలం, దేవుని ఆశీస్సులతో విజయవంతంగా కొనసాగిందని, అభివృద్ధికి దిశా నిర్దేశం చేసిందని, మరల అందరి ఆశీస్సులతో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సమన్వయంతో నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాటిచ్చారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### – ఎమ్మెల్యే కళావతి



**సీతంపేట,ప్రభాతవార్త నవంబర్ 30 :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడ మరింత రాణించాలని పాలకొండ ఎమ్మెల్యే వి.కళావతి అన్నారు. బుధవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా,రాష్ట్ర స్థాయి గిరిజన బాల,బాలికల సాంస్కృతిక,క్రీడల్లో గెలుపొందిన విజేతలకు అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గిరిజన విద్యార్థుల్లో ఉత్తమమైన క్రీడాకారులు ఉన్నారన్నారు.వీరికి మరింత శిక్షణ ఇస్తే జాతీయ స్థాయిలో రాణిస్తారని అన్నారు.గిరిజన విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో మంచి శిక్షణలు ఇవ్వాలని సూచించారు.గిరిజన విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు.అనంతరం విజేతలుగా నిలిచిన గిరిజన విద్యార్థులకు ఎమ్మెల్యే,ఐటిడిఎ పీవో బి నవ్యలు షీల్డ్‌లను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రోస్‌రెడ్డి,డిడి నగేష్,జెడ్‌పిటిసి సవరలక్ష్మి,ఏఎంసి డైరెక్టర్ హెచ్ మోహనరావు,జిల్లా సైన్స్ అధికారి లక్ష్మణరావు,స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జాకబ్ దయానంద్,హెచ్ఎంలు లిల్లీరాణి, సుబ్బారావు, ఆరిక భాస్కరరావు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు



**రేగిడి, నవంబర్ 30 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఇటీవల నిర్వహించిన ప్రభావవంతమైన విద్యార్థి, సంఘ సేవ మరియు ఉత్తమ విద్యార్థి అవార్డుల పోటీలోల రాష్ట్రవ్యాప్తంగా 68 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 16 మంది జాబితాలో మొదటి నాలుగు స్థానాలు సాధించిన విజేతలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో రాజాం జిఎంఆర్ ఐటి కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన పొట్నూరు దీపిక ప్రభావవంతమైన విద్యార్థి అవార్డు కేటగిరిలో 3వ స్థానంలో నిలిచి 30వేలు రూపాయల నగదు బహుమతి మరియు ప్రశంసాపత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా అందుకుంది. దీపిక మాట్లాడుతూ ఇటువంటి అవార్డు సాధించడానికి కావల్సిన ప్రోత్సాహాన్ని, అవకాశాన్ని కలిగించిన జిఎంఆర్ ఐటి కళాశాల డైరెక్టర్ జె.గిరీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ సిఎల్‌విఆర్ఎస్‌వి ప్రసాద్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ అట్టాడ వెంకటరమణలకు మరియు ఇతర సిబ్బందికి కృతజ్ఞతలను తెలిపింది. తాను జిఎంఆర్‌ఐటి కళాశాలలో స్టూడెంట్ కౌన్సిల్ ప్రెసిడెంట్‌గా ఉన్నందున ఇటువంటి అవార్డు పొందే అర్హత కలిగిందని ఆమె తెలిపింది. ఈ అవార్డు గెలుచుకున్నందుకు జిఎంఆర్‌ఐటి కళాశాల డైరెక్టర్ డాక్టర్ జె.గిరీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ సిఎల్‌విఆర్ఎస్‌విప్రసాద్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ అట్టాడ వెంకటరమణ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థి దీపికకు అభినందనలు తెలిపారు.

## పాఠశాలను సందర్శించిన ఎంఇఓ



**సంతకవిటి, నవంబర్ 29 ప్రభాతవార్త :** మండలంలో బుధవారం శ్రీహరి నాయుడుపేట ఎంపిపి స్కూల్‌ను ఎంఇఓ శాంతికుమారి సందర్శించడం జరిగింది. విధుల్లో ఉపాధ్యాయులు ఉన్నారు. పిల్లలు విద్యాస్థాయి ఎలా ఉందో వారిని పరీక్షించారు. విద్యాస్థాయి ఇంకా మెరుగు పరచాలని అందరు ఎ గ్రేడ్‌లో ఉండాలని తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజన పథకంలో బుధవారం రుచి చూశారు. మెనూ కూరగాయలు, అన్నం, బంగాళాదుంప కుర్మా గుజ్జు, చిక్కి వేశారో లేదో చూశారు. కూరగాయల అన్నం తిని రుచికరంగా ఉందో లేదో చూస్తానని భోజనం పెట్టాలని ఆమె సూచించారు.

## మందసలో జెటిఆర్ పర్యటన



**మందస, నవంబర్ 30 ప్రభాతవార్త :** మందస మండలం పర్యటనలో భాగంగా పూర్వ గ్రూప్‌వన్ అధికారి, ప్రతిభావంతులు, మత్స్యకార సామాజిక వర్గ అధినేత జుత్తు తాతారావు బుడారిసింగి గ్రామంలో మురళీమోహన్ మాలి అనే అబ్బాయికి రెండుకిడ్నీలు పాడైపోయి శ్రీకాకుళం మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం స్థానిక యువత, పెద్దలు ద్వారా తెలుసుకుని ఆ కుటుంబాన్ని పరామర్శించిన జుత్తు తాతారావు అక్కడికి వెళ్లిన తర్వాత స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు, ఉపాధ్యాయులు ద్వారా వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకుని 50వేల రూపాయలు ఆర్థికసహాయం ప్రకటించారు. అదే విధంగా పలాస మండలం సుమ్మాదేవి గ్రామంలో పోతనపల్లి వారి కుటుంబంలో పది సంవత్సరాలు పాపకు ఆరోగ్యం బాగోలేదని తెలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచారు. అదే విధంగా మందస మండలం బహడపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన సాలిన దుర్యోధనరావు కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మత్స్యకార సామాజికవర్గానికి చెందిన తాతారావుకి పలాస నియోజకవర్గపు టిడిపి టికెట్ ఇవ్వాలని మత్స్యకార మేధావులు తెలిపారు.

## రాగోలు జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



**కొత్తూరు, నవంబర్ 30 ప్రభాతవార్త :** కొత్తూరు మండలం ఓంద్రుజోలలో రాగోలు జెమ్స్ ఆసుపత్రి వారిచే స్థానిక సర్పంచ్ గంధవరపు ఈశ్వరి నాగేంద్రల ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మేరకు జెమ్స్ వైద్యాధికారులు డాక్టర్ సమీర్, డాక్టర్ గోవింద్‌లు ఉచిత వైద్య శిబిరానికి హాజరైన 80 మందికి ఆరోగ్యపరమైన అన్ని తనిఖీలతో పాటు టెస్టులు కూడా చేపట్టారు. ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న రోగులకు ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంధవరపు ఈశ్వరి నాగేంద్రలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న జెమ్స్ ఆసుపత్రి యాజమాన్యానికి జెమ్స్ వైద్యాధికారులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో ఓంద్రుజోల సర్పంచ్ గంధవరపు ఈశ్వరి, గంధవరపు నాగేంద్ర, జెమ్స్ వైద్యాధికారులు డాక్టర్ సమీర్, డాక్టర్ గోవింద్, సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ ఇళ్లకు భూమి పూజ



**సంతబొమ్మాళి, నవంబర్ 30 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి మండలం భావన పాడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలందరికీ సొంత గృహం కల నెరవేర్చే భాగంలో బుధవారం గ్రామ సర్పంచ్ బుడ్డ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న కాలనీ గృహాల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్క పేదవాడికి సొంత ఇంటికల నెరవేర్చడమే జగనన్న ధ్యేయమని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క పేదవాడికి పక్కా గృహం ఉండాలని ఉద్దేశ్యంతో పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చడానికే జగనన్న కాలనీలో గృహాల నిర్మాణాల్లో భాగమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీ రాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ దేవిక, బత్తిన పకీరు, కె.చిన్నబాబు, బై.రామారావు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎస్‌బిఎం1:

## కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలి



**ఆమదాలవలస, నవంబర్ 30 ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సక్రమంగా లేకుంటే బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం అన్నారు. పట్టణంలో గల ఐసిడిఎస్ కేంద్రంలో దత్తత మాసోత్సవాల అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్రాల్లో చిన్నారులు ప్రభుత్వం నుంచి సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని సమయానికి అందజేయాలని సూచించారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందజేస్తే చిన్నారుల్లో ఉన్న పౌష్టికాహార లోపాన్ని సరిచేయగలమని స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న చిన్నారులను తల్లిదండ్రులు కంటే ఎక్కువగా ఆదరించి రక్షణగా నిలిచే కార్యకర్తలుగా గుర్తింపు పొందాలన్నారు. కేంద్రాలు సమయపాలన పాటిస్తూ చిన్నారుల సంరక్షణపై శ్రద్ధ చూపే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు వాకముల్లు రమణమూర్తి, మండ గన్నెప్పడు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయి టీడీపీ విస్తృతస్థాయి సమావేశం



**పాతపట్నం, నవంబర్ 30 ప్రభాతవార్త :** పాతపట్నం మండల కేంద్రంలో శ్రీనీలమణి దుర్గ అమ్మతల్లి పరిసర ప్రాంతాల్లో శ్రీనివాస వెంచర్ తోట నందు గురువారం నాడు తాజా మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు పాతపట్నం మండల టీడీపీ అధ్యక్షులు బాబ్జి మరియు పట్టణ అధ్యక్షులు సైలాడ సతీష్ తెలిపారు. మండలానికి చెందిన టీడీపీ క్యాడర్ హాజరు కావాలని పిలుపునిచ్చారు. గురువారం నాటి టీడీపీ కార్యక్రమానికి శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అలాగే మాజీ ఎమ్మెల్యే కోన రవికుమార్ శివరామకృష్ణ, రాష్ట్ర పార్టీ కార్యదర్శి కలమట సాగర్‌బాబు హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గ పార్టీ పటిష్టత, బలోపేతానికి కృషి చేసి వైసిపి పాలన ఎండకట్టాలని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

## వెలుగు కార్యాలయంలో వ్యవసాయ ఎగ్జిబిషన్



**మెళియాపుట్టి, నవంబర్ 30 ప్రభాతవార్త :** సెంచూరియన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో డిగ్రీ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఆర్ఎడబ్ల్యుఇ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ ఎగ్జిబిషన్ మెళియాపుట్టి వెలుగు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సెంచూరియన్ యూనివర్శిటీ డీన్ డాక్టర్ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యంతో కూడిన విద్య నేర్చుకోవడం వల్ల సమాజానికి మేలు చేసిన వారవుతారని రైతాంగాన్ని కాపాడిన వారవుతారని తెలిపారు. ఆర్ఎడబ్ల్యుఇ కార్యక్రమం విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధికి, వారి వృత్తి రీత్యా ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాణా ఈశ్వరమ్మ, ఉదయ్‌కుమార్, జెడ్పీటిసి గూడ ఎండయ్య, వ్యవసాయ అధికారులు శరత్‌రెడ్డి, యమున త్రివేణి, ఎపిఎం లలిత, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా 11వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**కోటబొమ్మాళి, నవంబర్ 30 ప్రభాతవార్త :** డిసెంబర్ 3, 4 తేదీల్లో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు, శ్రీనులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కార్యాలయంలో సిఐటియు 11వ జిల్లా మహాసభల పోస్టర్లును ఆవిష్కరించారు. ఈ మహాసభల్లో సిఐటియు రాష్ట్ర నాయకులు ఎం.ఎ.గపూర్, సిహెచ్.నర్సింగరావులు హాజరవుతారన్నారు. ఈ మహాసభల్లో గత మూడు సంవత్సరాలుగా జరిగే కార్యకలాపాలపై చర్చ జరిపి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎస్.ఆనంద్, డి.రామారావు, సిహెచ్.వెంకటరావు, సిహెచ్.కాంతారావులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : ఎంపిపి పైల



**కంచిలి, నవంబర్ 30 ప్రభాతవార్త :** విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఎంపిపి పైల దేవదాసురెడ్డి పేర్కొన్నారు. బుధవారం కంచిలి మండలం పెద్ద శ్రీరాంపురం గ్రామంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు బత్తుల జగదీశ్వరరావు అధ్యక్షతన మండలస్థాయి అంతర పాఠశాలల క్రీడాపోటీలను ఎంపిపి పైల దేవదాసురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బల్లెడ సుమన్, మాజీ సర్పంచ్ మాదిన రామారావు, ఎంపిటిసి మాదిన విమల మాట్లాడుతూ పాఠశాలలో అభివృద్ధి జరిగిన క్రీడాపోటీల్లో స్నేహభావమే కాకుండా పోటీతత్వం ఏర్పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంఇఓ సప్పటి శివరాంప్రసాద్, జెడ్పీటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, తల్లిదండ్రుల పాఠశాల కమిటీ చైర్మన్ జోగారావు పాల్గొన్నారు. జరిగిన కబడ్డీ పోటీల్లో విన్నర్‌గా కంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రన్నర్‌గా మకరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ బాలురు కబడ్డీ పోటీలో విన్నర్‌గా కంచిలి రన్నర్‌గా బాలయోగి గురుకులం, సీనియర్ గర్ల్స్ కబడ్డీ పోటీల్లో విన్నర్‌గా మకరాంపురం జెడ్పీహెచ్ఎస్, రన్నర్‌గా పెద్దశ్రీరాంపురం జెడ్పీహెచ్ఎస్, జూనియర్స్ గర్ల్స్ పోటీల్లో విన్నర్‌గా బిఎస్ఆర్‌పురం జెడ్పీహెచ్ఎస్, రన్నర్‌గా జెడ్పీహెచ్ఎస్ మకరాంపురం, వాలీబాల్ పోటీల్లో విన్నర్‌గా కంచిలి గురుకులం, రన్నర్‌గా జెఎల్‌కోట, జూనియర్ బాలురు పోటీల్లో విన్నర్‌గా జెడ్పీహెచ్ఎస్ బిఎస్ఆర్‌పురం, రన్నర్ జెఎంజె కంచిలి, సీనియర్స్ గర్ల్స్ మధ్య జరిగిన పోటీల్లో విన్నర్‌గా జెడ్పీహెచ్ఎస్ బూరగాం, రన్నర్‌గా జెడ్పిహెచ్ఎస్ జెఎల్‌కోట, జూనియర్ గర్ల్స్ పోటీల్లో విన్నర్‌గా బూరగాం జెడ్పీహెచ్ఎస్, రన్నర్‌గా జెఎల్‌కోట జెడ్పీహెచ్ఎస్. అలాగే ఖోఖో పోటీలు జరిగాయని తెలిపారు.

## యాసిడ్ సేవించి యువకుడు మృతి

**వీరఘట్టం, నవంబర్ 30 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన కెల్ల నవీన్ (25) యాసిడ్ సేవించి బుధవారం మృతి చెందాడు. పోలీసులు, తల్లిదండ్రులు తెలిపిన వివరాలు ఇలా ఉనాన్యఇ. నవీన్ తాపీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం తల్లి పంటాలమ్మ నీ వలన మా పరువు పోయిందని మందలించడంతో మద్యం సేవించిన మత్తులో బాత్రూంలో ఉన్న యాసిడ్ తాగి అస్వస్థకు గురయ్యాడు. తక్షణమే వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం తరలించారు. ఇక్కడ నుంచి 108 సహాయంతో పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందినట్లు వారు తెలిపారు. అక్కడే పోలీసులు, రెవెన్యూ అధికారులు శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకి అప్పగించారు. తండ్రి లక్ష్మనాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఎస్ఐ పి.కృష్ణంనాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years
గురువారం, 01 డిసెంబర్ 2022

## ప్రభుత్వ ఆసుపత్రి పనితీరు మారకపోతే కఠిన చర్యలు



**ఇచ్ఛాపురం, నవంబర్ 30 ప్రభాతవార్త :** ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి పని తీరు మారకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ హోదాలో సమావేశానికి హాజరయ్యారు. పోస్టుమార్టం నిర్వహించడానికి గది కూడా లేదని వైద్యులు చెప్పారు. అనస్తీషియా వైద్యులు లేకపోవడంతో డెలివిరికీ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చెప్పారు. ఆక్సిజన్ సిలెండర్లు ఖాళీగా ఉండడంపై ప్రశ్నించారు. రోగులను ఎందుకు రిఫర్ చేస్తున్నారని ప్రశ్నించారు. డెలివిరిలకు ప్రైవేటు వైద్యులను తీసుకువస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని రెండో షిఫ్ట్‌లో వైద్యులు అందుబాటులో ఉండడం లేదని ఎమ్మెల్యే నిలదీశారు. ఈ సమావేశంలో వైద్యులు వెచ్చా చలమాజీ, అనూష, నీలిమ, ప్రేమ్‌కుమార్ జెన్నా, రమేష్‌నాయుడు, ఆశి లీలారాణి, కొండ శంకర్‌రెడ్డి, నందిగాం కోటి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి...ముగ్గురికి గాయాలు



**బూర్జ, నవంబర్ 30 ప్రభాతవార్త :** మండలంలోని మర్రిపాడు జంక్షన్ వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పాలకొండ పట్టణం చిన్నబల్లంకివీధికి చెందిన నాదెళ్ల సంతోష్ కుమార్ (30) అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయ పడడంతో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. పోలీసుల కథనం ప్రకారం మంగళవారం రాత్రి శ్రీకాకుళం నుంచి ముగ్గురు వ్యక్తులు ఒకే బైక్‌పై పాలకొండ వెళ్తుండగా అదే సమయంలో బూర్జ మండలం మదనాపురం గ్రామానికి చెందిన గొర్లె గోవిందరావు తన ద్విచక్ర వాహనంపై పాలకొండ నుంచి మదనా పురం వైపు వస్తుండగా మర్రిపాడు జంక్షన్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఈ ప్రమాదం జరిగింది. పాలకొండ మండలం చిన్నబల్లంకివీధికి చెందిన నాదెళ్ల సంతోష్ కుమార్‌కు తలకు బలమైన గాయాలు తగలడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందగా దుర్గాప్రసాద్, సింహాద్రి, మధుసూదనరావు తీవ్రంగా గాయపడడంతో వారిని శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. మదనాపురం గ్రామానికి చెందిన గొర్లె సింహాద్రి కోమాలో ఉన్నారని పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహానికి పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందించారు. భార్య అమృత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎస్సై రాఘవేంద్ర తెలిపారు.

## ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సమీక్ష సమావేశం

**పలాస, నవంబర్ 30 ప్రభాతవార్త :** ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సమీక్ష సమావేశం రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు బుధవారం నిర్వహించారు. జల జీవన్ మిషన్, ఉద్దానం వాటర్ ప్రాజెక్టు గ్రిడ్‌కు సంబంధించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి డాక్టర్ సీదిరి అధికారులకు సూచించారు. అంతేకాకుండా ఇంటింటికి కుళాయిలు (ఎఫ్‌హెచ్‌టిసి) కనెక్షన్‌కు సంబంధించి మరింత అధికంగా శ్రమించాలని, అధికారులెవరూ నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరితో పాటు ఎస్ఇజిఎస్ ప్రసాద్, ఇఇ జాన్ బెహాన్, డిఇలు ఆశాలత, మదు, దుర్యోధన, ఎఈలు ప్రసన్నకుమార్, రాజేష్, సతీష్‌కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉపక్రమిస్తే చర్యలు తప్పవు : డిఎస్‌పి క్రిష్ణారావు



**పాలకొండ, నవంబర్ 29 ప్రభాతవార్త :** పాలకొండ పట్టణంలోని రాజాం రహదారిలో మంగళరవారం డిఎస్‌పి క్రిష్ణారావు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలు వాహనాలను పట్టుకని అపరాధరుసుం విధించారు. వాహనాలకు తప్పనిసరిగా ధృవీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు విధిగా వుండాలన్నారు. పత్రాలు లేని పలు వాహనదారులకు, డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలు గట్టిగా పాటించాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఆయనతో పాటు ఎస్ఐ బి.శివప్రసాదరావు, పోలీస్‌సిబ్బంది వున్నారు.

## నగరపంచాయతీ అభివృద్ధిపై దృష్టిసారించండి

### – కౌన్సిల్ సమావేశంలో ఎంఎల్‌సి విక్రాంత్‌బాబు



**పాలకొండ, నవంబర్ 30 ప్రభాతవార్త :** పాలకొండ నగరపంచాయతీ అభివృద్ధిపై ప్రతి ఒక్కరు దృష్టిసారించాలని, ప్రస్తుతం కమిషనర్‌ను కూడా నియామకం చేయడం జరిగిందని వార్డు కౌన్సిలర్లు, నగరపంచాయతీ సిబ్బంది ఉమ్మడిగా సహాయసహకారాలు చేసుకొని నగరపంచాయతీను సుందరంగా మార్చేందుకు చూడాలని ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నగరపంచాయతీ కార్యాలయంలో నగరపంచాయతీ చైర్మన్ యందవ రాధాకుమారి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని విక్రాంత్ మాట్లాడారు. మంచినీటి, డ్రైనేజీ, పారిశుద్ధ్య, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు వార్డుల్లో కలియతిరిగి ప్రజా సమస్యలు తీర్చిననాడే ప్రజలకు నమ్మక కలుగుతుందన్నారు. నెలరోజులుగా పారిశుద్ధ్య నిర్వహణ పట్ల పత్రికల్లో వచ్చిన కథనాలు తాను చూస్తున్నానని ఇక నుండి ఇలాంటివి తిరిగి రాకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రాధాకుమారి మాట్లాడుతూ ఇటీవల తాను వార్డుల్లో పర్యటనలో వచ్చిన ప్రజాసమస్యలను కౌన్సిల్ సమావేశం ముందు వుంచారు. వాటిని తక్షణమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంఎల్‌సి కమిషనర్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో మూడు రాజధానులకు మద్దతుగా ఎంఎల్‌సి విక్రాంత ప్రతిపాదించగా పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. అలాగే కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టిన అయిదు తీర్మానాలను కూడా ఆమోదం తెలిపారు. ప్రతి వార్డులో రహదారులు, డ్రైనేజీ నిర్మాణాలకు ఎక్కువగా ప్రాముఖ్యతనివ్వాలని ఎంఎల్‌సి తెలిపారు. కార్యక్రమంలో నగరపంచాయతీ కమిషనర్ ఎస్.సర్వేశ్వరరావుతో పాటు వైస్ చైర్మన్లు రౌతు హనుమంతరావు, పల్లా ప్రతాప్, వార్డు కౌన్సిలర్లు, ప్రతినిధులు వెలమల మన్మధరావు, కిల్లారిమోహనరావు, దుప్పాడ పాపినాయుడు, తూముల లక్ష్మణరావు, పల్లా భాను, బి.లక్ష్మి, ఆకుల మల్లేశ్వరి, కొంచాడ అరుణ్‌కుమార్, కోఆప్షన్ మెంబర్లు కొండదాడి చిట్టిబాబు, కైలాష్‌సాహు, నగరపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# 'వారసుడు' నుంచి ఫస్ట్ సింగిల్

దళపతి విజయ్, సెన్సేషనల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి క్రేజీ కాంబినేషన్‌లోభారీ అంచనాల మధ్య వారసుడు, వారిసుచిత్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. టైటిల్ అనౌన్స్‌మెంట్ నుంచి ఫస్ట్‌లుక్‌తో పాటు ఇతర పోస్టర్లు ఆకట్టుకుంటున్నాయి.. ఫస్ట్‌సింగిల్ రంజితమే తమిళ్‌లో చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. 75 మిలియన్ వ్యూస్‌ను క్రాస్ చేసి సెన్సేషనల్ అయ్యింది.. తెలుగు అభిమానులను ఆనందపరిచేవిధంగా మేకర్స్ రంజితమే పాట తెలుగు వెర్షన్‌ను విడుదల చేశారు.. థమన్ ఈ పాటను మాస్‌ఫుల్ ట్యాపింగ్ నంబర్‌గా స్కోర్ చేశారు. రామజోగయ్యశాస్త్రి సాహిత్యం, అనురాగ్ కులకర్ణి, మానసి వోకల్స్ మాస్‌ని మెస్మరైజ్ చేశాయి.. ఈ పాటలో విజయ్ రష్మికల కెమిస్ట్రీ



చూడముచ్చటగా ఉంది.. ఈ అవుట్‌అండ్‌అవుట్ ఎంటర్‌టైనర్‌ను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, పివిపి సినిమా బ్యానర్స్‌పై ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్, పరమ్ వి.పొట్లూరి, పెరల్‌వి పొట్లూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రభు, శరత్‌కుమార్, ప్రకాష్‌రాజ్, జయసుధ, శ్రీకాంత్, షామ్, యోగిబాబు , సంగీత, సంయుక్త ఈసినిమాలో నటిస్తున్నారు. ఈచిత్రానికి వంశీ పైడిపల్లితోపాటు హరి అహిషోర్ సల్మాన్ కథను అదించారు.. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానుంది.

# అయోధ్య ఆలయాన్ని సందర్శించిన 'హను-మాన్' యూనిట్

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఫస్ట్ ఒరిజినల్ ఇండియన్ సూపర్‌హీరో చిత్రం హను-మాన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతునానరు. ఇందులోతేజ సజ్జా టైటిల్ రోల్ పోషిస్తున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్‌యూనివర్స్ నుంచి వస్తున్న తొలి సినిమా ఇది.. ఇటీవలే విడుదలైన ఈక్రేజీ పాన్‌ఇండియా సినిమా టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. హను-మాన్ టీజర్ యూవత్ దేశం హనుమంతుని నామం జపించేలా చేసింది.. నిన్న దర్శకుడు ప్రశాంత్ వర్మ, హీరోతేజ సజ్జాతో సహ



హను-మాన్ టీమ్ శ్రీరాముని ఆశీర్వాదం కోసం అయోధ్య ఆలయాన్ని సందర్శించారు.. టీజర్‌కు వచ్చిన స్పందనతో ఆనందంలో ఉన్న టీమ్, ప్రమోషనల్ క్యాంపెయిన్‌ను ప్రారంభించటానికి ఆధ్యాత్మిక యాత్రకు బయలుదేరారు.. అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఈ క్రేజీ పాన్ ఇండియా చిత్రాన్ని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండగా, శ్రీమతి చైతన్య సమర్పిస్తునానరు.. వరలక్ష్మీశరత్‌కుమార్, వినయ్ రాయ్ అండ్ రాజ్ దీపక్ శెట్టి కీలకపాత్రల్లో కన్పించనున్నారు. టాప్‌గ్రేడ్ టెక్నీషియన్లు ఈచిత్రానికి పనిచేస్తున్నారు. గౌరహరి, అనుదీప్ దేవ్, కృష్ణ సౌరబ్ ఈచిత్రానికి సౌండ్ ట్రాక్‌లను అందిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్‌రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్‌జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు.. ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌పొడక్షన్ దశలోఉంది.. మేకర్స్ త్వరలో విడుదల తేదీని ప్రకటించనున్నారు.

# 'డర్టీ ఫెలో' మూవీ ఫస్ట్‌లుక్ రిలీజ్

రాజ్ ఇండియా ఎంటర్‌టైనమెంట్ బ్యానర్ శాంతి చంద్ర, దీపిక సింగ్, మిస్ ఇండియా 2019 శి మ్రితతీ బతీజా, నిక్కిషా రంగ్ వాల హీరోహీరోయిన్లుగా నటిస్తునా న్నరు. ఆడారిమూర్తి సాయి దర్శకత్వంలోజీఎస్ బాబు నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి డర్టీ ఫెలో టైటిల్‌ను ఫిక్స్‌చేశారు.



ఈసందర్భంగాయూనిట్ మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు వీరశంకర్, సంగీత దర్శకుడు డాక్టర్ సతీష్, హీరో శాంతి చంద్ర, హీరోయిన్ శ్మ్రితీ బతీజా, చిత్ర దర్శకుడు ఆడారి మూర్తిసాయి, నటుడు కుమరన్ తదితరులు పాల్గొన్నారు. దర్శకుడు నక్కిన త్రినాధరావు మాట్లాడారు.. మోషన్ పోస్టర్ బాగుందని అన్నారు. టైటిల్ విషయంలో ఎక్కువ కాన్స ంట్రేట్ చేసి జనాలకు రీచ్ అయ్యేలా ఉండాలన్నారు. ఆ విధంగా ఈ డర్టీఫెలో టైటిల్ ఈ కథకి యాప్ట్ అన్నారు హీరో శాంతి చంద్ర కొన్నిసినిమాల్లో నటించాడని, ఫైర్ ఉన్న నటుడు అన్నారు. సినిమాపట్ల ప్యాషన్‌తో ఎంతో డెడికేషన్‌గా వర్క్‌చేస్తాడని అన్నారు. దర్శకుడు చక్కగా తెరకెక్కిం చారని అన్నారు.. మోహన్‌రావుకు ఈసినిమా పెద్ద హిట్ అయ్యి మరిన్ని సినిమాలు చేయాలని అనానరు. హీరో శాంతి చంద్రమాట్లా డుతూ, అరకు, వైజాగ్, హైదరాబాద్‌లో సినిమా షూటింగ్‌చేశామన్నారు.. మాకు బలమైన నమ్మకం ఈసినిమా కథ అన్నారు. చిత్ర దర్శకుడు ఆడారి మూర్తి సాయి మాట్లాడుతూ, ప్రేక్షకులు మెచ్చే అంశాలు ఇందులో ఉంటాయన్నారు. దర్శకుడు వీర శంకర్ మాట్లాడుతూ, మంచి కథనంతో వస్తున్న ఈ చిత్రం ఘన విజయంసాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ శ్మ్రితీ బతీజా, సంగీత దర్శకుడు డాక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి మనసుల్లో గుర్తుండిపోయే మూవీగా నిలుస్తుంది

## -'గుర్తుందా శీతాకాలం' నిర్మాత చింతపల్లి రామారావు

చాలామంది తమ జీవితంలోసెటిల్ అయిన తర్వాత వెనక్కు తిరిగి చూసుకుంటే కొన్ని జ్ఞాపకాలను ఎప్పటికీ మరిచిపోరు.. ముఖ్యంగా టీనేజ్ కాలేజ్ తర్వాత వచ్చే యూత్‌లైఫ్‌లో జరిగే సంఘటనలు జీవితాంతం గుర్తుకువస్తూనే ఉంటాయి.. ఇలాంటి సంఘటనలు ప్రేక్షకులకుగుర్తుచేసే ఉద్దేశ్యంతో తెరకెక్కిన ఈచిత్రమే గుర్తుంతా శీతాకాలం.. చినబాబు ఎం. సుబ్బారెడ్డి సమర్పణలో వేదాక్షర ఫిల్మ్స్ నాగశేఖర్ మూవీస్ మరియు మణికంఠ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్లపై టాలెంటెడ్ వెర్సటైల్ యాక్టర్ యంగ్ హీరో సత్యదేవ్, మిల్కీ బ్యూటీ తమన్నా. కావ్యశెట్టి , మేఘా ఆకాష్ , ప్రియదర్శి , సుహాసిని తదితరులు నటిస్తు న్నారు.. కన్నడలో సక్సెస్‌ఫుల్ దర్శకుడు, మరియు నటుడైన నాగశేఖర్‌ను తెలుగుకి దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. ఈచిత్రాన్ని భావన రవి, నాగశేఖర్, రామారావు చింతపల్లి, ఎంఎస్ రెడ్డి, చినబాబు సంయుక్తంగా నిర్మించారు.. కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 9న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసందర్భంగా నిర్మాత చింతపల్లి రామారావు మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. మాది గుంటూరుజిల్లా. నాకు చిన్నప్పటి నుంచి సినిమా అంటే ఇష్టం.. చిన్నపుడు చిరంజీవిగారి నెగటివ్ సినిమాలు తీసుకుని తెరమీద వేయటం అలాగే ఆ నెగిటివ్ ఫిల్మ్ షర్ట్ కిందా పెట్టి ఐరన్ చేస్తే షర్ట్‌మీద చిరంజీవి బొమ్మ పడేది ..ఇలా సినిమాపై ప్యాషన్



అనేది అపుడే ఏర్పడింది.. నా చదువంతా కూడ గవర్న మెంట్ హైస్కూల్, కాలేజ్‌లోనే చదివాను.. ఆ తర్వాత బెంగళూరు టాప్ టెన్‌లో కాలేజ్‌లో ఇంజనీరింగ్ చదివాక కన్‌స్ట్రక్షన్‌ఫీల్డ్‌లో ఉంటూ ఎలివేటర్స్ బిజినెస్‌లోరాణించి సినిమామీద మక్కువతో ఇండస్ట్రీకి వచ్చాను.. సుబ్బారెడ్డితో కలిసి ఆడు మగాడ్రా.. బుజ్జీ కి అసోసియేట్‌గా వర్క్‌చేశాను.. ఆతర్వాత గజకేసన్, సమంతతో టెన్, వంటి సినిమాలు డబ్బింగ్ సినిమాలు చేసిన తర్వాత ఇపుడు గుర్తుందా శీతాకాలం వంటి స్ట్రెయిట్ సినిమాను చేస్తున్నాను.. ఇది నేనుసెలక్ట్ చేసుకున్న సినిమా కాదు.. ఈసినిమాను ముందే కమిట్‌అయ్యి వాల్లు సినిమా స్టార్ట్‌చేశారు.. అయితే వారు ఫైనాన్షియల్‌గా ఇబ్బంది పడుతుంటే వీరు నాకు తెలిసిన వారు కావటంతో నేను టేకోవర్ చేసుకున్నాను.. వారి భాగస్వామ్యంతోనే సినిమాను పూర్తిచేశాను.. ఈసినిమాలో భాగస్వామ్యంగా ఉన్న సుబ్బారెడ్డి 120 సినిమాలు డిస్ట్రిబ్యూటరగా చేశారు.. వారి సలహాలు తీసుకున్నాను.. ప్రతినిర్మాతకు మొదట కొంత ఇబ్బంది అన్పించినా అనుభవంతో అంతా సెట్ అయ్యి అలవాటు అవుతుంది. సత్యదేవ్ మంచి వ్యక్తి మొదటి నుంచి చివరి వరకు కూడ నేను సెట్సకు సరిగా వెళ్లకపోయినా అకౌంట్స్‌తోసహా ప్రతి విషయంలో మాకు అన్ని విషయాల్లో సహాయ సహకారాలు అందిస్తూ మమ్మల్ని ముందుండి నడిపించారు. తమన్నాగారు ప్రొఫెషనల్ యాక్టర్.. అంతా కొత్త వారితో చేస్తే మా సినిమా బిజినెస్ కూడ జరగాలి.. కాబట్టి తనును తీసుకోవటం జరిగింది.. ఇందులో తను ఇందులో బాగా చేసింది. డిసెంబర్ 9న సుమారు 12 సినిమాలు రిలీజ్ ఉన్నా కూడ మా సినిమాను మాత్రం రెండు రాష్ట్రాల్లో 600 థియేటర్లలోరిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమా తర్వాత కృష్ణ వంశీ గారి రంగమార్తాండ సినిమాకు ఫైనాన్షియల్ అసోసియేట్ అయ్యాం.. సినిమా పూర్తి అయ్యింది. ఎన్టీఆర్ బావమరిదితో శ్రీశ్రీశ్రీ రాజావారు సినిమా చేస్తున్నాం.. డబ్బింగ్ కూడ అయిపోయింది.. రెండు సాంగ్స్ మినహా పూర్తి అయ్యింది. డిసెంబర్‌లోపూర్తిచేసుకుని ఫిబ్రవరిలో రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నాం.. ఇవి కాకుండా ఇంకా కొన్ని కొత్త కతలు, లైనప్‌లోఉన్నాయి..

# మరో పాన్‌ఇండియా మూవీతో దిగ్గజ నిర్మాణ సంస్థలు

పద్మజ ఫిల్మ్స్ ప్రై.లి ఓల్డ్ టౌన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పి ఫిల్మ్‌సంయుక్త నిర్మాణంలో సత్యదేవ్, డాలీ ధనుంజయ, సత్యరాజ్ ప్రధాన పాత్రల్లో ఫైనాన్షియల్ క్రైమ్‌యాక్షన్ థ్రిల్లర్ రాబోతోంది.చెన్నై బేస్డ్ ప్రొడక్షన్ హౌస్, ఓల్డ్ టౌన్‌పిక్చర్స్, హైదరాబాద్ బేస్డ్ పద్మజ ఫిల్మ్స్ ప్రై.లి చేతులు కలిపి







సినిమా ప్రొడక్షన్ , డిస్ట్రిబ్యూషన్, అన్ని ఫార్మాట్లలో సహకారం అందించనున్నారు.. పెంగ్విన్ ఫేమ్ ఈశ్వర్ కార్తీక్ రచన,దర్శకత్వంలో హైదరాబాద్, కోల్‌కతా, ముంబై ప్రాంతంలో షూటింగ్ జరుపుకునే ఈ చిత్రం డెవలప్‌మెంట్ నిర్మాణ భాగసా ్వమ్యాన్ని ప్రారంభించారు.. ఇంకా టైటిల్ ఖరారుకాని ఈ పాన్‌ఇండియా చిత్రంలో తెలుగు నుంచి సత్యదేవ్,కన్నడ నుంచి ధనుంజయ, తమిళం నుంచి సత్యరాజ్ నటిస్తున్నారు. ఈచిత్రం విజయవంతంగా మొదటి షెడ్యూల్ చిత్రీకరణ పూర్తిచేసుకుంది. ఈసందర్భంగా పద్మజ ఫిల్మ్స్ ప్రై.లి ఎస్ఎన్‌రెడ్డి మాట్లాడుతూ, క్వాలిటీ జానర్‌చిత్రాలను ప్రేక్షకులకు అందించటం కోసం ఓల్డ్ టౌన్ పిక్చర్స్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ టీమ్‌తో కలిసి పనిచేయటం ఆనందంగాఉందన్నారు. బాల సుందర్ 'ఓల్డ్ టౌన్ పిక్చర్స్' మాట్లాడుతూ, మా అసోసియేషన్ నాణ్యమైన అతు ్యన్నత చిత్రాలను అందించటానికి పాజిటివ్‌మైండ్‌సెట్‌ను అందించిందన్నారు. ఇటీవల కాలంలో మంచి స్క్రిప్టులు హద్దులుచెరిపాయన్నారు. మేం కూడఅదిశగా కలిసి పనిచేస్తామన్నారు.

# 'బెదురులంక 2012' ఫస్ట్‌లుక్

కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న సినిమా బెదరులంక 2012 ..ఇందులో డీజే జిల్లు ఫేమ్ నేహాశెట్టి హీరోయిన్.. క్లాక్స్ దర్శకత్వం వహిస్తున్నారు.. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రొడక్షన్ నెంబర్ 3గా రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి సి.యువరాజ్ చిత్ర సమర్పకుడు.. ఉత్తమ తెలుగు చిత్రంగా జాతీయ పురస్కారం అందుకున్న కలర్ ఫొటో నిర్మించిన బెన్నీ ముప్పనేని



నిర్మిస్తున్న తాజా చిత్రమిది.. నాచురల్ స్టార్ నాని ఈ రోజు బెదురులంక 2012 ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. సోషల్‌మీడి యాలో మంచి స ్పందన వస్తోంది.. వినూత్నంగా ఉందని పలువురు ప్రశంసిస్తు న్నారు.. ఈసంద ర్భంగా చిత్ర నిర్మాత బెన్నీ ముప్పానేని మాట్లాడారు. మోషన్ పోస్టర్‌నుచూస్తుంటే చిత్రం విభిన్నంగా ఉంటుందని తెలుస్తోంద న్నారు. ఒక పల్లెటూరిలో 2012 యుగాంతం నేపథ్యంలో జరిగే కథతో తీసిన చిత్రమన్నారు.. అవుట్ అండ్ అవుట్ ఫన్‌ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. ఇందులో ఓ పాటు దివంగత సిరివెన్నెల సీతారామశాస్త్రి రాశారు. కొత్త కానె ్సప్ట్‌తో రూపొందుతున్న ఈచిత్రాన్ని కొత్త ఏడాదిలో ప్రేక్షకులముందుకు తీసుకొస్తున్నా మన్నారు. దర్శకుడు క్లాక్స్ మాట్లాడుతూ, డ్రామెడీ (డ్రామాప్లస్ కామెడీ) జానర్ చిత్రమన్నారు. ఇందులో స్ట్రాంగ్ కంటెంట్ ఉంది..అలాగే కడుపుబ్బా నవ్వించే వినోదం ఉందన్నారు. అజయ్‌ఘోష్, రాజ్‌కుమార్ కెసిరెడ్డి, శ్రీకాంత్ అయ్యంగార్, ఆటో రామ్‌ప్రసాద్ తదితరులు నటిస్తున్నారు.

# అరుణ్ విజయ్ 'ఆక్రోశం'

విజయ్ హీరోగా సిహెచ్ సతీష్‌కుమార్‌అసోసియేషన్‌తో శ్రీమతి జగన్మోహిని సమర్పణలో విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్ మూవీ స్లయిడర్స్ ప్రై.లి. బ్యానర్లపై



జీఎన్ కుమారవేలన్ దర్శకత్వంలో ఆర్ విజయ్‌కుమార్‌నిర్మాతగా రూపొందిన చిత్రం ఆక్రోశం.. యాక్షన్‌క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన తమిళచిత్రం సినంను తెలుగులో ఆక్రోశం పేరుతోడిసెంబర్ 9న విడుదల చేస్తున్నారు. ఈమేరకు నిర్మాత ఆర్ విజయ్ఉమార్ సన్నాహాలుచేస్తున్నారు..నిర్మాతలు సిహెచ్ సతీష్‌కుమార్ , ఆర్ విజయ్ఉమార్ మాట్లాడుతూ,మంచిసినిమాలు, డిఫరెంట్ కాన్సెప్ట్ సినిమాలను తెలుగుప్రేక్షకులు ఎపుడూ ఆదరిస్తారని అనానరు. అరుణ విజయ్‌గారు తెలుగు ప్రేక్షకులకు సుపరిచితులే అన్నారు. ఆయన హీరోగా నటించిన సినిమాలు కూడ ఇక్కడ మంచి ఆదరణ పొందాయన్నారు. ఈచిత్రాన్ని తెలుగులో ఆక్రోశం పేరుతో డిసెంబర్ 9న విడుదల చేస్తున్నామన్నారు.. పల్లక్ లల్వానిహీరోయిన్ గా నటిస్తున్న ఈచిత్రంలో కాళీ వెంకట్, ఆర్ఎస్ఆర్, మనోహర్, కెఎస్‌జివెంకటేష్ తదితరులు నటిస్తున్నారు.

# 'చెప్పాలని ఉంది' యూత్ చూడాల్సిన మూవీ

ప్రతిష్టాత్మక సూపర్‌గుడ్‌ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆర్‌బి చౌదరి సమర్పణలో రూపొందిన 94వ చిత్రం చెప్పాలని ఉంది.. ఒక మాతృభాష కత అనేది ఉప శీర్షిక.. యష్ పూరి, స్టెఫీ పటేల్ ప్రధాన పాత్రలో ఆరుణ్‌భారతి ఎల్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రానిన వాకాడ అంజన్‌కుమార్, యోగేష్ కుమార్ నిర్మించారు.. అస్లాంకీ సంగీతం అందించారు.. డిసెంబర్ 9న థియేటర్లలోవిడుదలకానున్న



ఈచిత్రం ఆడియో రిలీజ్ వేడుక గ్రాండ్‌గా జరిగింది.. తెలంగాణమంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, హీరోనిఖిల్ ఈ వేడుకకు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. యష్ పూరి, స్టెఫీ పటేల్ అల్బమ్‌లోని పాటలకు వైదికఫైడాన్స్ చేయటం అలరించింది.. మంత్రి తలసాని మాట్లాడుతూ, యువత ఎంతో సంతోషంగా చూడదగ్గచిత్రమన్నారు. హీరోగా పరిచయం అవుతున్న యష్ పూరికి అభినందలు అన్నారు. యష్ పూర్తితల్లిదండ్రులు సంతోషపడే రోజిది అన్నారు. తెలుగుచిత్ర పరిశ్రమలో యువతకు గొప్పఅవకాశం ఉందనానరు. వారికి అవకాశం వస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. యువతను ప్రోత్సహించటానికి తమ వంతు కృషిచేస్తామన్నారు. నిఖిల్ మాట్లాడుతూ, చెప్పాలని ఉంది..ట్రైలర్ చాలా బాగుందన్నారు. యష్ పూరి మాట్లాడుతూ, ఈసినిమా కోసం మా టీం అంతా కష్టపడిందన్నారు. మంచి సినిమా కచ్చితంగా అడుతుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమలో స్టెఫీ పటేల్, దర్శకుడు అరుణ్ , సంగీత దర్శకుడు అస్లాంకీ , సి.కల్యాణ్ తదితరులు మాట్లాడారు.



## ట్రాఫిక్ సమస్యతో తప్పని తిప్పలు



**శృంగవరపుకోట, నవంబర్ 30 ప్రభాతవార్త :** ఎస్.కోటలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. దీవి బొమ్మ జంక్షన నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు అలాగే దేవీబొమ్మ జంక్షన్ నుంచి వన్‌వే‌ట్రాఫిక్ జంక్షన్ వరకు అదేవిధంగా దేవిబొమ్మ జంక్షన్ నుంచి అరుకు వెళ్ళే రోడ్డులో శ్రీనివాస సినిమాహాల్ వరకు పెద్దఎత్తున ట్రాఫిక్ స్తంభించుకుపోతుంది. ఆయా ప్రాంతాల్లో రోడ్డు కిరువైపులా అక్రమంగా టికొట్లు, పండ్లు దుకాణాలు, కూరగాయల దుకాణాలు ఏర్పాటు, అలాగే ఆటోలు, పెద్ద ఎత్తున లోడ్ వాహనాలు తదితర వంటివి నిలిపివేయడంతో విపరీతమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. దీంతో వచ్చేపోయే వాహనాల రాకపోకలలో ట్రాఫిక్ సమస్య ఎదురవ్వడంతో ఎక్కడకక్కడే వాహనాలు స్తంభించుకు పోతున్నాయి. నిత్యం ట్రాఫిక్ సమస్యతో వాహన దారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా దేవిబొమ్మ జంక్షన్ నుంచి వన్‌వే ట్రాఫిక్ జంక్షన్ వరకు అయితే విపరీతమైన ట్రాఫిక్ సమస్య ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలు అధికంగా ఉంటుంది. దీంతో ఎక్కడికక్కడే ట్రాఫిక్ స్తంభించుకుపోతుంది. రోడ్డు కిరువైపులా అనధికారి షాపులు ఏర్పాటు వలన ఈ ట్రాఫిక్ సమస్య ఎదురైంది. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యలను తెరదించాలని, తగిన చర్యలు తక్షణమే చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



**గుర్ల, నవంబర్ 30 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సాగుతున్న ఆరాచక పాలనకు నిరసనగా టిడిపి శ్రేణులు మంగళవారం రాత్రి దేవుని కనపాక, పకీరుకిత్తలి గ్రామాలలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ టిడిపి అద్యక్షులుగా నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు జిల్లా టిడిపి పార్లీమెంటరీ అద్యక్షులు కిమిడి నాగార్జున ఆదేశానుసారం గ్రామాల్లో కరపత్రాఉల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో నేటి రపభుత్వంలో ప్రజలపై పడుతున్న బారాన్ని వ్యత్యాసం చూపుతూ బాదుడే బాదుడు కార్యక్రమంలో ఇంటింటికి వివరించారు. గ్యాస్‌పైన బాదుడే బాదుడు వంట నూనెలపైన బాదుడే బాదుడు, పెట్రోల్ పైన బాదుడే బాదుడు, అంటూ టిడిపి శ్రేణులు నినాదాలు చేశారు. ప్రభుత్వం చేస్తున్న నిరంకుశత్వానికి ప్రజలు జాగ్రత్త పడాలని పిలుపు నిచ్చారు. వైసిపిని సాగనంపేందుకు అన్ని వర్గాల వారు కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసిసెల్ టిడిపి ఆర్గనైజింగ్ కార్యదరఇశ వెన్నె సన్యాసినాయుడు, మండల పార్టీ అద్యక్షులు చనమళ్ళ మహేష్, మాజీ సర్పంచ్ లు కెల్ల గోవింద, పున్నపురెడ్డి శ్రీను, సర్పంచ్ సూరినాయుడు, ప్రసాద్ తదితర కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నాడు-నేడు పనులను పరిశీలించిన డివిఇఒ



**కురుపాం, నవంబర్ 30 ప్రభాతవార్త :** కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న పనులను డివిఇఒ మంజుల వీణ పరిశీలించారు. గురువారం కళాశాలను ఆకస్మాత్తుగా పరిశీలించారు. రెండవ ఫేజ్‌లో మంజూరైన నాడు-నేడు నిధులుతో జరుగుతున్న పనులు పరిశీలించి నాణ్యతతో చేయాలని సూచించారు. ఆహ్లాదకరమైన వాతావరణం కళాశాల నాడు-నేడు పనులతో ఎంతగానో విద్యార్థులు చదువుకోవటానికి వీలుగా ఉంటుందన్నారు. అలాగే కాలేజి రికార్డులను పరిశీలించి సంతృప్తి చెందారు. కళాశాల ప్రిన్సిపాల్, అద్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నా కొడుకు చేసిన వర్క్‌లకే బిల్లులు లేవు : చైర్‌పర్సన్



**సాలూరు, నవంబర్ 30 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ మున్సిపల్ అధికారులు పనితీరు ఏ మాత్రం బాగోలేదని కమిషనర్ శంకరరావుపై చైర్‌పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ మండిపడ్డారు. బుధవారం ఉదయం చైర్‌పర్సన్ అద్యక్షతన కౌన్సిల్ సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈశ్వరమ్మ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు, అలాగే టౌన్ ప్లానింగ్ అధికారులు పనితీరు అధ్వన్నంగా ఉందని, ప్రతి సమావేశంలో అధికారులు దృష్టిలో పెట్టిన పట్టణంలో ఉన్న వార్డులలో సమస్యలు అలాగే ఉన్నాయని తీవ్ర స్వరంతో అడిగారు. దీనికి కమిషనర్ ఏ పనులు అవ్వలేదో అని చైర్‌పర్సన్‌కు ఎదురు ప్రశ్న వేయగా చైర్‌పర్సన్ అసంతృప్తి తెలియజేస్తూ పలు వార్డుల్లో అభివృద్ధి పనులు లేక అలాగే ఉన్నాయ న్నారు. దానికి కమిషనర్ కాంట్రాక్టర్‌లు ఎవరు ముందుకు రావడం లేదని చెప్పగా నా కుమారుడు భరత్ శ్రీనివాస్ చేసిన కాంట్రాక్ట్ పనులకు ఇంతవరకు బిల్లులు లేవని ఇలాగైతే ఏ కాంట్రాక్టర్ ముందుకు వస్తారని చైర్‌పర్సన్ మండి పడ్డారు. ప్రతి సమావేశంలో కౌన్సిలర్లు వార్డుల్లో సమస్యలు తెలియజేసిన అధికారులు పట్టించుకోవడం లేదని, టౌన్ ప్లానింగ్ అధికారులు ఉద్యోగం చేయకుండా నిద్రపోతున్నారని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే బయోమెట్రిక్ కూడా వేయడం లేదని ఇలా అయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్లు జరజాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, గిరి రఘు, వెంకటరమణ లక్ష్మణ, గొర్లె జగన్, ఎ.ఇ సూరినాయుడు, మేనేజర్ రామవాచార్య, శానటరి ఇన్‌స్పెక్టర్ మురళీధర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్



**బాడంగి, నవంబర్ 30 ప్రభాతవార్త :** ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ సి.హెచ్ అప్పల స్వామి, రేజేరు రైతుభరోసా కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులు నుంచి ధాన్యం కొనుగోలు చేసినప్పుడు ధాన్యం నాణ్యత ప్రమాణాలు ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ధాన్యం కొనుగోలు రికార్డ్స్ పరిశీలించారు. అనంతరం రతు కళ్లాల్లో దాన్యం తుకాలు పరిశీలించి దాన్యం కొనుగోలు గుర్తించి రైతుల్ని అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో డిఎఎ సాయికుమార్, ఎఫ్‌సిఐ సిబ్బంది శేఖర్, సివిల్ సప్లయి ఆఫీసర్ హరీశ్‌శంకర్, వాసు, ధాన్యం కొనుగోలు సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు అధిక ప్రాధ్యాత



**రామభద్రపురం, నవంబర్ 30 ప్రభాతవార్త :** అభివృద్ధి పనులకు అధిక ప్రాధ్యాత నిస్తున్నామని ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్‌లు రామకృష్ణ, రవ్వా ఈశ్వర రావులు అన్నారు. మండలంలోని కొన్నేళ్లుగా నిలిచిపోయిన కాలువలు, వీధి రోడ్లు తదితర అభివృద్ధి పనులను ప్రణాళిక చేపడుతున్నామన్నారు. నిర్మించి కాలువలలో పూడిక తీయించడం జరుగుతుందని, ప్రజల కష్టాలను, మనోభావాలను గుర్తించి నిర్మానాలను చేపట్టినట్లు ఎగ్జిక్యూటివ్ అధికారిణి ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ చెప్పారు. గ్రామ ప్రజలు తమను ఎన్నుకోవడం వలన వారికి సేవ చేసే భాగ్యం మాకు కలిగిందన్నారు. నిధులకు కొంత అడంకులు ఉన్నా వెనుకాడకుండా నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు.

## ఏఎంసీ చైర్‌పర్సన్‌ను పరామర్శించిన డిప్యూటీ సీఎం



**వేపాడ, నవంబర్ 30 ప్రభాతవార్త :** కొత్తవలస వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి కుటుంబాన్ని బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మూకల అప్పల సత్యం నాయుడు అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. దివంగత సత్యంనాయుడు భార్య కొత్తవలస మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, వారి పిల్లలను పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సత్యంనాయుడు మృతికి గల కారణాలను కూడా వాకబు చేశారు. ఈ పరామర్శలో ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ చినరాము నాయుడు, ఎంపిపి సత్యవంతుండు, వైసిపి నాయకులు రామ్మూర్తినాయుడు, గండి శ్రీరామ్మూర్తి, రుద్ర వెంకటరావు, వేచలపు ఈశ్వరరావు, పైడంనాయుడు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బకాయిలు అడిగితే అరెస్టులు చేస్తారా!



**గరివిడి, నవంబర్ 30 ప్రభాతవార్త :** బకాయిలు చెల్లించాలని అడిగితే ప్రభుత్వం ఉపాధ్యాయులు అరెస్టు చేయడం దారుణ మని యుటిఎఫ్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ దుశ్చర్యలను వారు ఖండించారు. ఉపాధ్యాయుల న్యాయ మైన బకాయిలు చెల్లించాలని కోరితే ఉక్కుపాదంతో అణిచి వేయాలన్న కుటిల యత్నాలపై ఉపాధ్యాయ లోకం గర్జించింది. అరెస్టు చేసిన ఉపాధ్యాయుల్ని విడచి పెట్టకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఉపాధ్యాయులను అణచి వేసే దోరణిని విడనాడకపోతే భవిష్యత్‌లో ఉపాధ్యాయుల సత్తా ఏమిటో ప్రభుత్వం చవిచూడాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. దర్నాకు అనుమతి ఇచ్చిన ప్రభుత్వం జిల్లాల్లో ఉపాధ్యాయ నాయకుల్ని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య ఉపాధ్యాయ సంఘనేతలు ఆక్షేపించారు. విజయనగరం జిల్లా యుటిఎఫ్ అద్యక్ష, ప్రదాన కార్యదర్శులు, జి.రమేష్ చంద్రపటానయక్, జె.ఎ.వి ఆర్.కె.ఈశ్వరరావుల అరెస్టులను ఖండించిన నేతలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ చర్యలపై దుమ్మెత్తి పోసిన నాయకులు బకాయిపడ్డ కరువు భత్యం, పి.ఎఫ్ లోన్ల పార్ట్ పేమెంట్లను ఇవ్వాలని, ఎపిజిఎల్ఐ లోన్లు సరెండర్ లీవ్ బకాయిలు మంజూరు చేయాలని యుటిఎప్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్, గరివిడి మండలశాఖ ప్రతినిదులు మీసాల రవికుమార్, నూరు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులపై నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు.

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : డిప్యూటీ సీఎం



**పాచిపెంట, నవంబర్ 30 ప్రభాతవార్త :** ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని డిప్యూటీ సిఎం పీడక రాజన్నదొర అన్నారు. మండలంలోని గడపగడప కార్యక్రమంలో భాగంగా బుధవారం పాంచాలి గ్రామానికి రెండురోజుల నుంచి గడప గడపకు వెళ్ళి సంక్షేమ ఫలాలు అందినవి లేనివి లబ్దిదారుల అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజలు అవసరాల నిమిత్తం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం అమ్మఒడి అమ్మదీవెన రైతుభరోసా పింఛన్లు అనేక సంక్షేమ ఫలాలు అందించిందని ఆయన అన్నారు. ప్రజలు కష్టసుఖాలు తెలుసుకున్నందుకే ముఖ్యమంత్రి ఈ కార్యక్రమం చేపట్టారని ఆయన తెలిపారు. ఇంతవరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా పార్టీల కతీతంగా తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు ఎస్.నారాయణరావు ఆధ్వర్యంలో జరిగింది. మాజీ మండల వైస్ ఎంపిపి గౌరీశ్వరరావు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## ఘనంగా జరుపుకున్న ఇరుముడి కార్యక్రమం



**మక్కువ, నవంబర్ 30 ప్రభాతవార్త :** మండలంలో మార్కొండపుట్టి గ్రామంలో అయ్యప్ప భక్తులు దీక్ష పూజ చేసుకుని ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరుపు కొన్నారు. అయ్యప్ప మాల దీక్ష ప్రారం భించి 41 రోజులు భక్తిశ్రద్దలతో నిర్వహించి అయ్యప్ప దర్శనానికి బుధవారం పయనమ య్యారు. భక్తులు తమ కుటుంబ సభ్యులు మధ్య వేదమంత్రాలతో వేద పండితులు అయ్యప్ప పూజలు నిర్వహించి ఇరుముడి కార్యక్రమం చేపట్టారు. గ్రామానికి చెందిన 35 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ దీక్ష చేయడం వలన భక్తులు అనుకున్న కోరికలు నెరవేరుస్తాయనే నమ్మకం భక్తులు విశ్వాసం.

## అభివృద్ధి చేయలేదనడం సమంజసం కాదు

### - మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశంలో చైర్మన్



**బొబ్బిలి నవంబర్30 ప్రభాతవార్త :** బొబ్బిలిమున్సిపల్ చరిత్రలో ఇలా అభివృద్ధి చేస్తేవార్వలేక అభివృద్ధి ఎక్కడ జరిగిందని తెలుగుధేశంపార్టీ కౌన్సిలర్లు శ్రీనివాసరావు, రాంబర్కి శరత్ , కాకల గొవిందమ్మ మాట్లాడడం సమంజసంగా లేదని బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణరావు అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయలంలో సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో దాసరి అప్పలరాజుల అడ్వికేట్‌ను మున్సిపల్ వైస్ చర్మన్ మురళీ కృష్ణ ప్రతిపాదించగా, పాలవలస ఉమా గౌరీశంకర్ బలపరిచారు. అనంతరం పట్టణంలో సిసిరోడ్లు వేస్తున్నారని, దీనికి కొత్త కొత్త వారు కాంట్రాక్టర్లుని నియమిస్తున్నారని, వారు చేసే పనులపై పర్యవేక్షణ చేయవలసి ఉందన్నారు. మన ఆఫీసులో సిబ్బందిని నియమించాలని కౌన్సిలర్ చోడిగంజి రమేష్‌నాయుడు తెలియజేసారు. దీనికి అన్ని తమ పరిదిలో అవుతున్నాయని కమీషనర్ ఎస్.శ్రీనివాసరావు వివరణ ఇచ్చారు. 8వ వార్డులో ఇప్పుడు అవ్వలేదని గెంబలి శ్రీనివాసరావు, రాంబార్కి శరత్, కాకల గొవిందమ్మ తెలియజేయగా అన్ని వార్డులను సమానంగా యుద్ద ప్రాతి పదికన పనులు చేపట్టామని చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణ రావు అభివృద్ధి ఇంక ఎప్పుడు చూస్తారన్నారు. ఈ విషయంపై చైర్మన్ గొంతు బాగులేక కౌన్సిర్లు ఇంటి గొవింద, మురళీకృష్ణ వివరణ ఇస్తే మీరు ఈసమాదానం చెప్పడానికి కాదని తెలుగు దేశం పార్టీ కౌన్సిలర్లు ఎదురుదాడికి దిగారు. చైర్మన్ కల్పించుకుని తన గొంతుబాగులేకపోవడంతో తాను వారికి అనుమతిచ్చానని చేసిన అభివృద్ధి కనిపించదాఅ ని తనదైన శైలిలో వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్, ఎస్ శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ సిబ్బంది. ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కించపరిచే రాందేవ్‌బాబాపై చర్యలు తీసుకోవాలి




**కొత్తవలస, నవంబర్ 30 ప్రభాతవార్త :** అంతర్జాతీయ హింసా వ్యతిరేకదినం నుంచి హింసా వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకుని ఐద్వా ఆద్వర్యంలో సదస్సులు ర్యాలీలు జరుగుతున్నాయి. నిన్న రాందేవ్‌బాబా మాట్లాడుతూ మహిళలు బట్టలు లేకుండానే అందగా ఉంటారని అనడం మహిళని అవమానపరచడమే కాకుండా సభ్యసమాజం తలదించుకునేలా మాట్లాడారు. వెంటనే మహిళలుకు క్షమాపణ చెప్పాలని ఐద్వా విజయనగరం జిల్లా కార్యదర్శి పి.రమణమ్మ డిమాండ్ చేశారు. ఐద్వా ఆలిండియా పిలుపు మేరకు కనపాకలో జరిగిన హింసా వ్యతిరేక ర్యాలీ ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రోజురోజుకి మహిళలపై రకరకాల రూపాల్లో దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయ న్నారు. మరో పక్క మద్యం డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలు ప్రభావం వలన యువత పక్కదారి పడుతున్నారు. వీటిని ఐద్వా జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. హింస అరికట్ట డంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఐద్వా నాయకులు వి.లక్ష్మి, కృష్ణ, ఈశ్వరమ్మ, రాజేశ్వరి, గాడి అప్పారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
గురువారం, 01 డిసెంబర్ 2022

## వైసీపీ పాలనలో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు

### - కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు



**విజయనగరం (ప్రభాత వార్త) :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ చేపడుతున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా బుధవారం విజయ నగరం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అశోక్ గజపతిరాజును కలుసుకున్నారు. బి.వి.రామ్ తన యాత్ర వివరాలను అశోక్ గజపతిరాజుకి వివరించారు. అనంతరం అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా బి.వి.రామ్ చేపడుతున్న ప్రజా చైతన్య యాత్రను అభినందించారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో ఓటమి చెందడం ఖాయమన్నారు. అతను అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలే గద్దె తించుతాయన్నారు. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులే పట్టించుకోని పరిస్థితులలో రాష్ట్ర ప్రజలకు ఆయన అవసరం ఏముందన్నారు. తన సోదరి షర్మిలకు హైదరాబాద్‌లో ఇబ్బందులు ఎదురవుతుంటే వైఎస్ జగన్ ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అనే సంగతి అలా ఉంచితే.. ఒక బాధ్యత గల అన్నయ్యగా వెంటనే అక్కడికి వెళ్లి బాసటగా నిలవాల్సి ఉందన్నారు. కానీ జగన్ అలా చేయలేదంటే.. వారి మధ్య అనుబంధం ఏపాటితో అర్థం చేసుకోవచ్చునన్నారు. అధికారంలోకి రాకముందు వరకు తల్లి, చెల్లి సేవలను ఉపయోగించుకోవాలో అంతవరకు ఉపయోగించుకున్న జగన్.. ఆ తర్వాత వారిని పక్కన పెట్టేశారన్నారు. ఇదే క్రమంలో వైఎస్ విజయమ్మ, వైఎస్ షర్మిల కూడా కనీసం జగన్ పేరు ఎత్తేందుకు కూడా ఇష్టపడని పరిస్థితిని తెచ్చుకున్నారన్నారు. రక్తసంబంధీకులు అక్కర్లేదనుకున్న జగన్‌ని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎందుకు భరించాలన్నారు. వైసీపీ స్థానంలో తెలుగుదేశం ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తేనే ప్రజలు సుఖశాంతులతో జీవిస్తారని రామ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో మూడు రాజధానులకు అవాంతరాలు తొలగిపోయాయని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం తప్పుదోవపట్టిస్తోందన్నారు. మూడు రాజధానుల బిల్లును ఉప సంహరించుకున్న రాష్ట్ర ప్రభుత్వం మూడు రాజధానుల తీసుకొస్తామవని ఎలా చెబుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఐ.బి.రాజు, బి.దొరబాబు, డి.పరమేశ్వరరావు, డి.వెంకటరమణ, జె.రమణ, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు సాఫీగా జరగాలి!



**పార్వతీపురం, నవంబర్ 30 ప్రభాతవార్త :** జిల్లాలో ధాన్యం కొనుగోలు సాఫీగా జరగాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరి జన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. బుధవారం ధాన్యం కొను గోలు అంశంపై జిల్లా కలెక్టర్ కార్యాల యంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, సంబందిత అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలులో పార్వతీపురం మన్యం జిల్లా ఆదర్శంగా నిలవాలన్నారు. జిల్లాలో ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కొనుగోలు ప్రక్రియ వేగంగా జరుగుటకు అందరూ పూర్తి సహకారం అందించాలని కోరారు. సమస్యలు ఉంటే వాటిని ముఖ్యమంత్రి సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళతానని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ ఓ ఆనంద్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ ఎం.దేవుళ్ళ నాయక్, ఈ సమావేశంలో రైస్ మిల్లర్ అసోసియేషన్, జిల్లా టాక్స్ అడ్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ స్పీకర్‌ను కలిసిన ఎస్.సి సంక్షేమ కమిటీ సభ్యులు



**విజయనగరం, కార్పొరేషన్, నవంబర్ 30 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎస్.సి సంక్షేమ కమిటీ సభ్యులు బుధవారం సాయంత్రం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. డిప్యూటీ స్పీకర్‌కి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల తన కుమార్తె కోలగట్ల శ్రావణి, అల్లుడు ఈశ్వర్‌కౌశిక్‌లను సభ్యులకు పరిచయం చేశారు. డిప్యూటీ స్పీకర్ కలిసిన వారిలో కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు, కమిటీ సభ్యులు కంబాల జోగులు (రాజాం ఎమ్మెల్యే), అలజంగి జోగారావు (పార్వతీపురం ఎమ్మెల్యే), కొండేటి చిట్టిబాబు (గన్నవరం ఎమ్మెల్యే)లతో పాటు వివిధ విభాగాల అధికారులు కలిశారు.

## పేకాట శిబిరాలపై పోలీసుల మెరుపుదాడులు



**గజపతినగరం, నవంబర్ 30 ప్రభాతవార్త :** మండలంలోని పలు పేకాట శిబిరాలపై గజపతి నగరం ఎస్ఐ హెచ్.గంగరాజు ఆద్వర్యంలో పోలీసు సిబ్బంది మెరుపు దాడులు చేస్తున్నారు. బుధవారం గజపతి నగరంలోని బహిరంగ ప్రదేశాలలో దాడి చేయగా ఆరుగులు పేకాట రాయుళ్ళను పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి 540 నగదు, జూద పరికరాలు స్వాదీనం చేసుకున్నారు. అలాగే మంగళవారం నిర్వహించిన వరుస దాడుల్లో కె.ఎస్.ఆర్.పురంలో 2,590 తో ఆరుగురిని, కొత్తవలస రంగుపురం గ్రామాల మధ్య పట్టుకున్నామని వారి నుంచి 910 రూపాయలు స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు పేకాట రాయుళ్ళపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు.

## సచివాలయాల ద్వారా పారదర్శక సేవలు

### - నగర మేయర్ విజయలక్ష్మి



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 30 ప్రభాతవార్త :** సచివాలయాల ద్వారా పారదర్శకమైన సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. బుధవారం పూల్‌బాగ్‌లోని 2వ నెంబర్ సచివాలయాన్ని బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుతెన్నులపై ఆరా తీశారు. సచివాల యాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కార్యదర్శులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవి, కార్పొరేటర్ బండారు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# వన్డేసిరీస్ న్యూజిలాండ్ సొంతం!

## వర్షంతో రద్దయిన మూడో వన్డే







**ఆక్లాండ్:** న్యూజిలాండ్ భారత్ మధ్య జరిగిన చివరి వన్డే వర్షం కారణంగా ఫలితం రాకుండానే రద్దయింది. టాస్ మోడీ ముందుగా బ్యాటింగ్‌చేసిన భారత్ 47.3 ఓవర్లలో 219 పరుగులకు ఆలౌట్‌కాగా బదులుగా కివీస్‌జట్టు 18 ఓవర్లలో ఒక వికెట్‌నష్టపోయి 104 పరుగులుచేసింది. ఈ దశలో వర్షం రావడంతో మ్యాచ్‌ను నిలిపివేసారు.ఎంతకీ వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. డక్‌వర్త్‌లూయిస్ నిబంధనలప్రకారం ఫలితం తేలడానికి కనీసం 20 ఓవర్లు ఆడాల్సి ఉండగా మ్యాచ్ 18ఓవర్లుమాత్రమే సాగడంతో కివీస్ 50 పరుగులు ఎక్కువచేసినప్పటికీ కివీస్‌ను విజేతగా ప్రకటించలేదు. అయితే భారత్ సిరీస్‌ను మాత్రం చేజిక్కించుకోలేకోయింది. 18 ఓవర్లకే న్యూజిలాండ్ భారత్‌కంటే 50 పరుగులు తేడాతో నలిచింది. ఫిన్ అలెన్ 54 బంతుల్లో 57 పరుగులు ఎనిమిదిఫోర్లు, ఒకసిక్స్ సాధించాడు. డేవాన్‌కాన్వే 51 బంతుల్లో 38 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. అలెన్‌కు మంచి సహకారం ఇచ్చాడు. సిరీస్‌ను న్యూజిలాండ్ 1:0తేడాతో కైవసంచేసుకుంది. అంతకుముందు టీమిండియా సాధారణ స్కోరుకే పరిమితం అయింది. కివీస్‌బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ వేయడంతో 47.3 ఓవర్లలో 219పరుగులకే ఆలౌట్ అయింది. వాషింగ్టన్‌సుందర్ 64 బంతుల్లో 51పరుగులుచేసాడు. ఐదుఫోర్లు, ఒకసిక్స్‌సాధించాడు. శ్రేయస్ అయ్యర్ 59 బంతుల్లో 49 పరుగులు ఎనిమిది ఫోర్లుతో రాణించారు. శిఖర్‌దావన్ 45 బంతుల్లో 28 పరుగులుమూడుఫోర్లు ఒకసిక్సర్ పర్వాలేదనిపించాడు. రిషబ్‌పంత్ పది, శుభ్‌మన్‌గిల్ 13, సూర్యకుమార్‌యాదవ్ ఆరు దీపక్ హుడా 12 పరుగులకే విఫలం అయ్యారు. ఆడమ్ మిల్నే డారిల్‌మిచెల్ చెరోమూడు వికెట్లతో టీమిండియా పతనం శాసించారు. టిమ్‌సౌదీ రెండు వికెట్లతో ఆకట్టుకున్నాడు. లూకీ ఫెర్గుసన్ మిచెల్ శాంట్నర్‌లకు చెరోవికెట్ దక్కింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు మంచి ఆరంభం అందించారు. బౌలింగ్‌కు అనుకూలించడంతో శిఖర్‌ధావన్, గిల్ ఆచితూచి ఆడారు. వీలు చిక్కినపుడల్లా బౌండరీలుబాదారు. అయితే సెట్ అవుతున్న జోడీని మిల్నే విడదీశాడు. 13 పరుగులుచేసిన గిల్ మిల్నే బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. 39 పరుగులవద్ద టీమిండియా తొలివికెట్‌నష్టపోయింది. తర్వాత శిఖర్‌ధావన్ కూడా ఔట్ అయ్యాడు.మిల్నేబౌలింగ్‌లోనే 28 పరుగులుచేసి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దీనితో 55 పరుగులవద్ద రెండో వికెట్‌నష్టపోయింది. తర్వాత పంత్ పదిపరుగులతోమరోసారి తన చెత్తఫాం కొనసాగించాడు. టి20ల్లో రెచ్చిపోయిన సూర్యకుమార్ వన్డేల్లో మాత్రం మరోసారి నిరాశపరిచాడు. వాషింగ్టన్‌సుందర్ టీమిండియాను ఆదుకున్నాడు. వీలున్నపుడల్లా కబౌండరీలు బాదుతూ టెయిలెండర్లసాయంతో స్కోరు బోర్డును ముందుకుతీసుకువెళ్లాడు. ఈ క్రమంలో టీమిండియా స్కోరు 200 దాటింది. వాషింగ్టన్‌సేఉందర్ తన అర్ధసెంచరీకూడా పూర్తిచేసుకున్నాడు. అయితే అర్ధసెంచరీ తర్వాత భారీ షాట్‌కు ప్రయత్నించి ఔట్ అయాడు. దీనితో 219 పరుగులవద్ద టీమిండియా ఇన్నింగ్స్ ముగిసింది. తొలివన్డేలో విజయం సాధించడంతో న్యూజిలాండ్ ఇపుడు 1:0తో వన్డేసిరీస్‌ను సొంతంచేసుకుంది. టి20 సిరీస్‌లోనూ తొలిమ్యాచ్ వర్షం కారణంగా రద్దుకాగా రెండో టి20లో భారత్ విజయం సాధించింది. మూడోమ్యాచ్‌లోభారత్ లక్ష్యఛేదనలో ఉన్న సమయంలో వర్షం కురవడంతో డక్‌వర్త్‌లూయిస్ నిబంధనలప్రకారం మ్యాచ్‌టైగా ప్రకటించారు. దీనితో టి20 సిరీస్‌ను టీమిండియా 1:0తేడాతో గెలిచింది.

## అట్టహాసంగా అర్జున క్రీడా అవార్డులు ప్రధానం

### తెలంగాణనుంచి నిఖత్‌జరీన్‌కు అర్జున అవార్డు



**న్యూఢిల్లీ:** రాష్ట్రపతిభవన్‌లో జాతీయ క్రీడాపురస్కారల ప్రధానం వైభవంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వివిధక్రీడల్లోప్రతిభచూపించిన క్రీడాకారులకు పురస్కారాలు అందించారు. ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డును టేబుల్‌టెన్నిస్ లెజెండ్ ఆచంట శరత్‌కమాల్ అందుకోగా అర్జున అవార్డును 25 మంది క్రీడాకారులు స్వీకరించారు. భారత స్టార్ బాక్సర్ తెలంగాణ బిడ్డ నిఖత్‌జరీన్ అర్జున అవార్డు అందుకుంది. ఆమెతోపాటే టెన్నిస్‌ప్లేయర్ ఆకుల శ్రీజ కూడా ఉంది. రోహిత్‌వర్మ చిన్ననాటికోచ్ దినేష్ లాడ్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ఇచ్చారు. అర్జున అవార్డుల్లో అథ్లెటిక్స్ లో సీమా పూనియా, ఆల్డస్‌పాల్, అవినాష్ సాబుల్, బ్యాడ్మింటన్‌లో లక్ష్యసేన్; హెచ్‌ఎస్‌ప్రణయ్, బాక్సింగ్‌లో అమిత్, నిఖత్‌జరీన్, చెస్‌లో భక్తి కులకర్ణి, ఆర్‌ప్రజ్ఞానంద, హాకీలో దీప్‌గ్రేస్ ఇక్కా, జూడోలో సుశీలాదేవి, కబడ్డీలో సాక్షికుమారి, లోన్‌బాల్‌లో నయన్‌మోని సైకియా, మల్కాంబ్‌లో సాగర్ ఓవల్కర్, షూటింగ్‌లో ఎలవెనిల్ వలరివన్, ఓంప్రకాష్ మిథర్వాల్, టేబుల్ టెన్నిస్‌లో శ్రీజ ఆకుల, వెయిట్‌లిఫ్టింగ్ వికాస్ ఠాకూర్, రెజ్లింగ్ అన్షు, సరిత, వుషులో పర్వీన్, పారా బ్యాడ్మింటన్‌లో జోషి, తరుణ్‌థిల్లాన్, పారా స్విమ్మింగ్‌లో స్వప్నిల్‌పాటిల్, చెవిటి బ్యాడ్మింటన్‌లో జెర్లిన్ అనికాజె లు అర్జున అవార్డులు అందుకున్నారు. ఇక ద్రోణాచార్య అవార్డుల్లో కోచ్‌లకు జీవన్‌జోత్‌సింగ్ తేజ(ఆర్చరీ), బాక్సింగ్‌లో మహ్మద్ అలీకమర్, పారాషూటింగ్‌లో సుమా షిరూర్, రెజ్లింగ్‌లో సుజిత్‌మాన్‌కు పురస్కారాలు అందాయి. జీవితకాలపురస్కారం కింద దినేష్ లాడ్(క్రికెట్) ఫుట్‌బాల్ బిమల్‌ఘోష్, రెజ్లింగ్ రాజ్‌సింగ్‌లకు దక్కింది. ధ్యాన్‌చంద్ లైఫ్‌టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డు అథ్లెటిక్స్‌లో అశ్విని అక్కుంజీ, హాకీలో ధరమ్‌వీర్‌సింగ్; కబడ్డీలో బిసి సురేష్, పారా అథ్లెటిక్స్‌లో నీర్‌బహాదూర్‌గురుంగ్‌లకు దక్కాయి. నేషనల్ క్రీడా ప్రమోషన్ అవార్డు ట్రాన్స్ స్టేడియా ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ సంస్థకు, కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, లడక్ స్కీ అండ్ స్నోబోర్డు అసోసియేషన్‌లకు దక్కాయి.

## బిసిసిఐ సెలక్టర్‌రేసులో సన్‌రైజర్స్ ఫీల్డింగ్‌కోచ్




**న్యూఢిల్లీ:** బిసిసిఐ కొత్త సెలక్షన్‌కమిటీ ఏర్పాటుకోసం దరఖాస్తులుపిలిస్తే గడువు ముగిసేనాటికి 50 దరఖాస్తులు వచ్చినసంగతి తెలిసిందే. సెక్షన్ ప్యానెల్ లోపనిచేసేందుక సన్‌రైజర్స్ ఫీల్డింగ్‌కోచ్ హేమంగ్ బదానిసహా పలువురు మాజీలు దరఖాస్తుచేసారు. మాజీ కీపర్ నయాన్ మోంగియా, శివ్‌సుందర్‌దాస్; మనిందర్ అమర్‌నాథ్, అజయ్‌రాత్రా తదితరులు సెలక్టర్ రేసులో ఉన్నారు. ఐదుగురుసభ్యులతో కొత్త సెలక్షన్ కమిటీ ఏర్పాటవుతోంది. శివ్‌సుందర్‌దాస్‌ప్రస్తుతం పంజాబ్‌జట్టు బ్యాటింగ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. నేషనల్ క్రికెట్ అకాడమీలోపనిచేసిన ఆయన భారత మహిళల జట్టు బ్యాటింగ్‌కోచ్‌గాను పనిచేసారు. ఐపిఎల్‌లోసన్‌రైజర్స్ హైదరాబాద్ ఫీల్డింగ్‌కోచ్‌గా ఉన్న హేమంగ్‌బదానిసైతం సెలక్టర్‌పోస్టుకోసం పోటీపడుతున్నాడు. తమిళనాటు ప్రీమియంర్‌లీగ్‌లో వరుసగా మూడుసార్లు టైటిల్‌గెలిచిన చెపాక్‌సూపర్ లీగ్‌కు ఆయన హెడ్‌కోచ్‌గా వ్యవహరించాడు. సెలక్టర్‌రేసులో ఉన్న అభ్యర్థుల్లో సీనియర్ నయన్‌మోంగియా ఒకరు. ఆయన 44 టెస్టులు 140 వన్డేల్లోభారత్‌కు ఆడారు. బరోడా టీమ్‌కు సీనియర్, జూనియర్‌స్థాయిల్లో ఆయన సెలక్టర్‌గా ఉన్నారు.మాజీ క్రికెటర్ అజిత్ అగార్కర్‌పేరుకూడా వచ్చినా ఆయన దరఖాస్తుచేయలేదని తెలుస్తోంది. 2023లో శ్రీలంకజట్టు భారత్‌కు రానుండగా ఈ పరిమిత ఓవర్ల సిరీస్‌కు ఆటగాళ్లఎంపిక కొత్తసెలక్షన్‌ఖమిటీకి తొలి టాస్క్ అవుతోంది. అప్పటి వరకూ చేతన్‌శర్మ నాయకత్వంలోని సెలక్షన్‌ప్యానెల్‌మాత్రమేపనిచేస్తుంది. ప్రస్తుత ప్యానెల్ సభ్యులు విజయ్ హజారే ట్రోఫీ, కుచ్‌బిహార్‌ట్రోఫీల్లో ఆటగాళ్ల ప్రతిభను నిశితంగాపరిశీలిస్తున్నారు. ప్రస్తుత కమిటీ సభ్యులు కూడా మళ్లీ దరఖాస్తుచేసుకోవచ్చు. ముంబైకి చెందిన సమీర్ దీఘే, సలైల్ అంకోలా, యుపికి చెందిన జ్ఞానేంద్రపాండే,పంజాబ్‌కు చెందిన రీతిందర్‌సోదీసైతం సెలక్టర్‌పోస్టుపట్ల ఆసక్తిచూపారని తెలుస్తోంది. సెలక్టర్‌పోస్టుకు దరఖాస్తుచేసే అభ్యర్థులు కనీసం ఏడు టెస్టులు లేదా 30 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు లేదంటే పది వన్డేలు 20 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు ఆడి ఉండాలనే షరతు విధించింది. కనీసం ఐదేళ్లముందు రిటైర్ అయి ఉండాలి. 50 ఏళ్లలోపువారై ఉండాలి. ఐదు జోన్లనుంచి ఒక్కొక్కరిని ఐదుగురు సెలక్టర్లను ఎంపికచేయనున్నారు.

## ఐసిసి ర్యాంకుల్లో గిల్, శ్రేయస్‌కు ర్యాంకులు




**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో వన్డేసిరీస్‌లో మంచి ప్రదర్శనకుగాను టీమిండియా యువ ఆటగాళ్లశ్రేయస్ అయ్యర్, శుభమన్‌గిల్‌లు మరోఘనత సాధించారు. ఐసిసి బుధవారం ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో ఈ బ్యాటర్లు తమ స్థానం మెరుగుపరుచుకున్నారు. 129 పరుగులుసాధించిన శ్రేయస్ అయ్యర్ ఆరుస్థానాలు దాటి 27వ స్థానంలోకి వచ్చాడు. 108పరుగులుచేసి మూడు స్థానాలు ఎగబాకిన శుభమన్‌గిల్ 34వ ర్యాంకులో నిలిచాడు. 0:1 సిరీస్‌ను న్యూజిలాండ్ జట్టుసాధించిన సంగతి తెలిసిందే.కివీస్‌తో మ్యాచ్‌లో అర్ధసెంచరీ సాధించినా కెప్టెన్‌శిఖర్‌ధావన్ రెండుస్థానాలు దిగజారిపోయాడు. సిరీస్‌కు దూరంగా ఉన్న విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మ ఒక్కోస్థానం కిందకు దిగి 8,9 ర్యాంకుల్లో నిలిచారు. న్యూజిలాండ్ బ్యాటర్లు, టామ్ లాథమ్, కేన్ విలియమ్సన్‌సైతం ఒకస్థానం పురోగతినిసాధించారు. తొలి వన్డేలో ఆ జట్టు 300పరుగుల లక్ష్యం సాధించడంతో లాథమ్ కీలకపాత్రపోషించిన సంగతి తెలిసిందే. కేన్‌సైతం టాప్‌పదోస్థానంలో చేరాడు.

## పాక్‌లో ఇంగ్లండ్ క్రికెటర్లకు వైరస్!




**కరాచి:** పాకిస్థాన్ గడ్డపై పర్యటిస్తున్న ఇంగ్లండ్‌క్రికెటర్లకు వైరస్‌సోకింది. ఇస్లామాబాద్‌లోని టీమ్ హోటల్‌లో ఉండగా వారంతా వైరస్ బారినపడ్డారు. రావల్పిండి స్టేడియంలో శిక్షణ సెషన్‌కు కూడా ఇంగ్లండ్‌క్రికెటర్లు దూరంగా ఉండిపోయారు. తొలి టెస్టుకు ముందురోజు ఇంగ్లండ్ జట్టులోని జోరూట్ జాక్‌క్రాలే, హ్యారీబ్రూక్, ఓలీపోప్, కీటన్ జెన్నింగ్స్ మాత్రమే ట్రెనింగ్‌లో పాల్గొన్నారు. మిగతా వాళ్లందరినీ విశ్రాంతితీసుకోవాలనిసూచించారు. అంతకుముందు రోజు గాయం బారినపడిన మార్క్‌వుడ్ మినహా మిగిలిన వారందరినీ విశ్రాంతితీసుకోవాలని సూచించారు. ముందురోజు గాయపడిన మార్క్‌వుడ్ మినహా అందరూ ట్రెనింగ్‌లోపాల్గొన్నారు. ఇంగ్లీష్ ఆటగాళ్లకు సోకిన వైరస్ లక్షణాలతో కొవిడ్19 వైరస్‌కు సంబంధం లేదని చెపుతున్నారు. ఎలాంటి ఇన్ఫెక్షన్ బారినపడ్డారు? ఎంతమందికి ఈ వైరస్‌సోకిందన్న అంశంపై జట్టు ప్రతినిధి డ్యానీ ర్యూబెన్ వెల్లడించలేదు. కానీ అనారోగ్యంపాలైన ఆటగాళ్లను హోటల్‌లోనే విశ్రాంతి తీసుకోవాలనిసూచించినట్లు చెప్పాడు. బెన్‌స్టోక్స్ సహా ఇంగ్లండ్ ఆటగాళ్లు ఇన్ఫెక్షన్ బారినపడటంతోట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం తొలిటెస్టుకు టాస్‌కుముందు నిర్వహిస్తారు. రెండునెలలక్రితమే ఇంగ్లండ్‌జట్టు టి20 సిరీస్ ఆడటంకోసం పాకిస్థాన్‌కురాగా ఆహారంతో సమస్యలురావడంతో ఈసారి పర్యటనకు తమతోపాటు సొంతంగా చెఫ్‌ను కూడా వెంటతెచ్చుకుంది. కాబట్టి ఇంగ్లండ్‌క్రికెటర్లు అనారోగ్యం బారినపడటానికి ఆహారం కారణం కాదనిభావిస్తున్నారు. పాకిస్థాన్‌తో టెస్టుసిరీస్‌లో విజయంకోసమే తాము ఆడతామని ఇంగ్లండ్‌పేసర్‌జేమ్స్ ఆండర్సన్ వెల్లడించాడు. తాము డ్రాకోసం ఆడబోమని తమకోచ్‌కెప్టెన్‌డ్రాకోసం ఆడరన్నాడు. రావల్పిండి వేదికగా జరిగే తొలిటెస్టులో ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్‌ను ఆడించేందుకు ఇంగ్లండ్ నిర్ణయించింది. జట్టు చివరిసారిగా 2005లో పాకిస్థాన్‌లోపర్యటించింది. అప్పటిజట్టులో ఆండర్సన్ సభ్యుడే. మరోవైపు పాక్‌కు చెందిన టిటిపి ఉగ్రవాదసంస్థ ప్రభుత్వంతోకుదుర్చుకున్న కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘించింది. రద్దుచేసుకుంటున్నట్లుప్రకటించింది. దాడులకు తెగబడాలని పిలుపునిచ్చింది. దీనితో పాకిస్థాన్‌క్రికెట్‌ఫ్యాన్స్ ఆందోళనలోపడ్డారు.

# వాణిజ్యం

## టాప్ ఐటి కంపెనీలు ఇవే..

**ముంబై, నవంబరు 30:** ప్రముఖ ఐటి కంపెనీ అయిన హైపర్ లింక్ ఇన్ఫో సిస్టమ్స్ వివిధ రకాల డిజిటల్ సేవలను అందిస్తూ టాప్ లిస్ట్‌లో నిలిచింది. సాఫ్ట్‌వేర్ డెవలప్ మెంట్ అండ్ మొబైల్ యాప్ డెవలప్ మెంట్, సేల్స్ ఫోర్స్ డెవలప్‌మెంట్ వంటి సేవలను కంపెనీ అందిస్తోంది. 2011లో ప్రారంభమైన హైపర్‌లింక్ ఇన్ఫోసిస్టమ్ సర్వీస్ కంపెనీ ఉంది. ఇది బ్లాక్ చెయిన్ టెక్నాలజీ సొల్యూషన్స్ సైతం అందిస్తోంది. ఇంజి నీరింగ్ పరిశ్రమలకు సేవలు అందిస్తున్న సైపేజ్ సాఫ్ట్‌వేర్ జాబితాలో రెండవ స్థానంలో ఉంది. బ్యాంకులు, ఆర్థిక సేవలు, ఇన్సూరెన్స్, హెల్త్ కేర్ సేవలు, టెలికమ్యూనికేషన్స్, మీడియా, వినోదం, రవాణా వంటి రంగాలకు సేవలను అందిస్తున్న వెర్టుసా కార్పొరేషన్ కూడా టాప్ కంపెనీల జాబితాలో నిలిచింది. ఈ జాబితాలో వాలేంమ లేబ్స్, పెర్సి స్టెన్స్ సిస్టమ్స్, ఐటిసి ఇన్ఫో టెక్, టిసిఎస్, క్యాట్ జెమిని ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, టు ది న్యూ వంటి సంస్థలు ఉన్నాయి. యూరప్, యుఎస్‌లలో ఆర్థిక మందగ మనం భారత ఐటి రంగంపై ప్రభావం చూపుతుందని అందరూ భావించినప్పటికీ, అది జరగలేదు. దీనికి విరుద్ధంగా మెజారిటీ ఐటి సేవల సంస్థలు ఐరోపాలో కూడా బలమైన వృద్ధిని నమోదు చేశాయి. పరిస్థితులు అస్థిరంగా ఉన్నప్పటికీ, కంపెనీలు విజయవంతంగా వృద్ధి బాటలో ముందుకు సాగగలమని నమ్మకంగా ఉన్నాయి. మార్కెట్ కేపిటల్ టాప్ గెయినర్స్‌లో మొదటి రెండు స్థానాల్లో టిసిఎస్, ఇన్ఫోసిస్ నిలిచాయి. ఈ క్రమంలో టిసిఎస్ మార్కెట్ విలువ రూ.17,215.83 కోట్ల నుంచి రూ.12,39,997.62 కోట్లకు పెరిగింది. ఇదే క్రమంలో ఇన్ఫోసిస్ మార్కెట్ విలువ రికార్డు స్థాయిలో రూ. 15,946.6 కోట్లు పెరిగి రూ.6,86,211.59 కోట్లకు చేరుకుంది. సూచీలోని టాప్-10 కంపెనీల్లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ మినహాయిస్తే, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్‌తో పాటు టాప్ కంపెనీల వ్యాల్యుయేషన్ పెరిగింది.



## రికార్డులు సృష్టిస్తున్న ఝున్‌ఝున్‌వాలా షేర్లు

**ముంబై, నవంబరు 30:** రాకేష్ ఝున్‌ఝున్‌వాలా మరణించిన తర్వాత ఆయన భార్య రేఖా ఝున్‌ఝున్‌వాలా పెట్టుబడులను కొనసాగిస్తున్నారు. దేశంలోని చాలా మంది చిన్న ఇన్వెస్టర్లు ఇప్పటికీ వారి పోర్ట్‌ఫోలియోను ఫాలో అవుతున్నారు. తాగా ఇందులోని ఒక స్టాక్ మార్కెట్లో విజృంభించింది. రేఖా పోర్ట్‌ఫోలియోలోని నాగార్జున కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ స్టాక్ ఎన్‌ఎస్‌ఇలో యేడాది గరిష్టానికి చేరింది. చాలా కాలం నెమ్మదిగా ఉన్న స్టాక్ ప్రస్తుతం జోరును కొనసాగిస్తోంది. గడచిన 6 నెలల్లో స్టాక్ 30 శాతం ర్యాలీ చేసింది. గతంలోని రికార్డులను అధిగమిస్తూ కొత్త గరిష్టమైన రూ.84 మార్కుకు చేరింది. ప్రస్తుతం కంపెనీ మంచి ఆర్డర్ బుక్ కలిగి ఉందని తెలుస్తోంది. రానున్న బడ్జెట్‌లో కేంద్రం మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టిసారించవచ్చని తెలుస్తోంది. ఇది కంపెనీకి కూడా పరోక్షంగా కలిసొచ్చే అంశమని నిపుణులు అంటున్నారు. వీరి అంచనా ప్రకారం ప్రీ-బడ్జెట్ టార్గెట్‌గా రూ.110ని స్టాక్ టార్గెట్‌గా ఇచ్చారు. ఈ క్రమంలో స్టాప్ లాస్ రూ.75గా సూచించడం జరిగింది. ఇన్వెస్టర్లు కూడా కంపెనీపై మంచి అభిప్రాయాన్ని కలిగి ఉన్నారు. ఎన్‌సిసి షేర్లు యేడాది గరిష్టస్థాయికి చేరుకున్నాయని ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్ రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ అనూజ్ గుప్తా అన్నారు. కంపెనీ షేర్లు రూ.88కి చేరువైతే, ఆ తర్వాత అవి రూ.98 స్థాయికి వెళ్లవచ్చని అంచనా వేశారు. 2023 యూనియన్ బడ్జెట్‌కి ముందు కంపెనీ షేర్లు రూ.110 స్థాయిని చేరుకుంటుందని తాము భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో రేఖా వాటాలను హోల్డ్ చేస్తున్నారు. జులై-సెప్టెంబర్ త్రైమాసికం వివరాల ప్రకారం ఆమెకు కంపెనీలో 7,99,33,266షేర్లు ఉన్నాయి. అంటే కంపెనీలో రేఖాకు ఏకంగా 12.64శాతం వాటాఉంది.



## ఎల్‌ఐసి సొమ్ము గల్లంతు.. నిండా ముంచిన అనిల్ అంబానీ సంస్థ!

**ముంబై, నవంబరు 30:** ఆసియా కుబేరుడు ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ దివాలా తీసిన విషయం విదితమే. అప్పుల ఊబిలో కూరుకుపోయిన పారిశ్రామికవేత్త వల్ల ఎల్‌ఐసి భారీ మొత్తంలో సొమ్మును కోల్పోనుంది. రిలయన్స్ కేపిటల్ ఎల్‌ఐసికి రూ.3,400 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే ఈ మొత్తంలో కేవలం రూ.782 కోట్లు మాత్రమే ప్రస్తుతం రికవీ కానున్నట్లు తెలుస్తోంది. అంటే మొత్తం సొమ్ములో 73శాతం ప్రజల సొమ్ము మునిగిపోవచ్చు. రిలయన్స్‌లోని తన రుణాన్ని విక్రయించేందుకు ఎల్‌ఐసి స్విస్ ఛాలెంజ్‌ని ఆశ్రయించింది. అయితే దీనిని కొనుగోలు చేసేందుకు ఎవ్వరూ ముందుకు రాలేదని తెలుస్తోంది. అయితే దీని కోసం ఎల్‌ఐసి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. స్విస్ ఛాలెంజ్ అనేది బిడ్డింగ్ పద్ధతి. ఇందులో ఒక పార్టీ ఆస్తి కోసం వేలం వేస్తుంది. దీని వివరాలు బహిరంగపరచబడతాయి. ఇతర వ్యక్తుల నుంచి బిడ్లు కోరబడతాయి. కానీ రిలయన్స్ క్యాప్ విషయంలో మాత్రం ఎవరూ వేలం వేయలేదు. ప్రాసెస్ అడ్వైజర్ ఐడిబిఐ ట్రస్టీషిప్ ఎల్‌ఐసి రుణాన్ని విక్రయించడానికి ఎటువంటి బిడ్‌ను స్వీకరించలేదు. ఎల్‌ఐసి, అక్రె ఎస్‌ఎస్‌జి రెండూ రిలయన్స్ కేపిటల్ క్రెడిటర్స్ కమిటీలో సభ్యులు. అక్రె కంపెనీపై రూ.1,350 కోట్ల అప్పు ఉంది. డఫ్ అండ్ ఫెల్ప్స్ రిలయన్స్ క్యాప్ స్వతంత్ర వాల్యుయేషన్ చేసింది. ఎల్‌ఐసి-అక్రె లావాదేవీ కంటే స్వతంత్ర వాల్యుయేషన్ ఎక్కువగా ఉంటే, ఎల్‌ఐసి రుణ విక్రయం తక్కువ విలువను ప్రశ్నించవచ్చని బ్యాంకర్ చెప్పారు. రిలయన్స్ కేపిటల్ దాదాపు 20 ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీలను కలిగి ఉంది. వీటిలో సెక్యూరిటీల బ్రోకింగ్, ఇన్సూరెన్స్, ఎఆర్‌సి ఉన్నాయి. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రిలయన్స్ కేపిటల్ బోర్డును ఆర్‌బిఐ నవంబరు 30, 2021లో రద్దు చేసింది.





## ఐపిఒకు సిగ్నేచర్ గ్లోబల్

**న్యూఢిల్లీ, నవంబరు 30:** రియాల్టీ రంగ కంపెనీ సిగ్నేచర్ గ్లోబల్ ఇండియా లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకి రానుంది. ఇందుకు తాజాగా కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి నుంచి అనుమతి పొందింది. ఇష్యూలో భాగంగా రూ.750 కోట్ల విలువైన ఈక్విటీని కొత్తగా జారీచేయనుంది. వీటికి జతగా ప్రమోటర్ సంస్థ సర్వ ప్రియా సెక్యూరిటీస్, ఇన్వెస్టర్ సంస్థ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ విడిగా రూ.125 కోట్ల విలువైన షేర్లను విక్రయానికి ఉంచనున్నాయి. తద్వారా కంపెనీ రూ.1000 కోట్లు సమీకరించే సన్నాహాల్లో ఉంది. మధ్యస్థాయి, చౌక గృహ విభాగంపై దృష్టి పెట్టిన కంపెనీ ఈక్విటీ జారీ నిధులను అనుబంధ సంస్థల రుణ చెల్లింపులు, భూముల కొనుగోలు, ఇతర కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది. 2014లో ఏర్పాటైన సిగ్నేచర్ గ్లోబల్ ఐపిఒ చేపట్టేందుకు జులైలోనే సెబీకి ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. కంపెనీ ప్రధానంగా హర్యానాలో కార్యకలాపాలపై దృష్టికేంద్రీకరించింది.




## ఏడు బ్యాంకులపై రూ.1.25 కోట్ల జరిమానా

**ముంబై, నవంబరు 30:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిబంధనలు పాటించని బ్యాంకులపై చర్యలు చేపడుతోంది. లైసెన్స్‌లను కూడా రద్దు చేస్తూ కఠినమైన నిర్ణయాలు తీసుకుంటోంది ఆర్‌బిఐ. ఇప్పటికే చాలా బ్యాంకులపై భారీగా జరిమానాలు విధిస్తూ కఠినమైన చర్యలు చేపట్టింది. ఇక తాజాగా ముంబైలోని జొరాస్ట్రియన్ కో-ఆపరేటివ్ బ్యాంకుపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్‌ఇండియా రూ.1.25కోట్ల జరిమానా విధించింది. బ్యాంకుల పని తీరును ఆర్‌బిఐ పర్యవేక్షిస్తుంది. సెంట్రల్ బ్యాంకు ఒక బ్యాంకు నిశ్చలంగా లేదా నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించి జరిమానాను విధిస్తుంది. ఈ నేపథ్యంలో జొరాస్ట్రియన్ కో-ఆపరేటివ్ బ్యాంకు కొన్ని మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు ఆర్‌బిఐ రూ.1.25 కోట్ల జరిమానా విధించింది. ఇందులో బిల్లుల రాయితీకి సంబంధించి కూడా కొన్ని నిబంధనలు పెట్టారు. ఆర్‌బిఐ తెలిపిన వివరాల ప్రకారం, అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు కోసం జారీచేయబడిన బిల్లల తగ్గింపుకు సంబంధించిన నిబంధనలను జొరాస్ట్రియన్ బ్యాంకు పాటించడంలో విఫలమైంది. ఈ నియమాలు బ్యాంకులకు క్రెడిట్ లెటర్లను జారీచేయడానికి సంబంధించిన వివిధ పరిమితులను పరిష్కరిస్తాయి. ఎనిమిదేళ్లపాటు వారి లావాదేవీలు, పత్రాల రికార్డులను నిర్వహించడంలో బ్యాంకు విఫలమైంది. అందుకే పెనాల్టీ విధించినట్లు తెలిపింది. సెంట్రోల్ బ్యాంకులు మరో 5 సహకార బ్యాంకులపై కూడా జరిమానా విధించింది. అయితే వీటన్నింటి గురించి పెద్దగా వివరాలు ఇవ్వలేదు. వివిధ నియంత్రణ నిబంధనలను పాటించకపోవడం ఆర్‌బిఐ మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు బ్యాంకులపై ఈ జరిమానాలు పడింది.




## ఉద్యోగులను పెంచుతున్న 'నెక్స్‌జి అపెక్స్'

**ముంబై, నవంబరు 30:** బిజినెస్‌కన్సల్టెన్సీ సేవల్లోనినెక్స్ జి అపెక్స్ తన ఉద్యోగుల సంఖ్యను పెద్దఎత్తున పెంచుకోనున్నట్లు ప్రకటించింది. వచ్చే రెండేళ్లలో ఎఫ్‌ఎంసిజి, హెల్త్, ఎఫ్‌అండ్‌బి తదితర విభాగాల్లోకి విస్తరించాలన్న తమ ప్రణాళికల మేరకు అదనపు ఉద్యోగులను తీసుకోనున్నట్లు తెలిపింది. ప్రస్తుతం ఈ సంస్థకు 543 మంది ఉద్యోగులు ఉండగా, 2023 మార్చి చివరికి 902కు తీసుకెళ్లనున్నట్లు ప్రకటించింది. అదే విధంగా 2025 మార్చి నాటికి రూ.5,361కి పెంచుకోనున్నట్లు తెలిపింది. ప్రధానంగా తమకు 80శాతం వ్యాపారం వస్తున్న పట్టణాల నుంచి నియామకాలు ఎక్కువగా ఉంటాయని,తదుపరి 40-50శాతం ద్వితీయ, తృతీయ పట్టణాల నుంచి తీసుకోనున్నట్లు పేర్కొంది. 70శాతం మంది ఫీట్ ఆన్ స్ట్రీల్ ఫ్లీట్ నుంచి ఉంటారు. 20శాతం మంది మధ్యస్థాయి పర్యవేక్షక విభాగాల్లో, 5శాతం నిర్వహణ స్థాయిలో, 3శాతం బ్యాక్ ఎండ్, 2శాతం టాప్ మేనేజ్‌మెంట్ కోసం ఉద్యోగులను తీసుకుంటాం అని సంస్థ సిఇఒ అమర్‌నాథ్ హెలెంబర్ ప్రకటించారు.

## ఎఫ్‌ఎంసిజికి పెరుగుతున్న డిమాండ్

**న్యూఢిల్లీ, నవంబరు 30:** చలి పెరగడంతో చర్మ, ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తుల కొనుగోళ్లు పెరిగాయి. ఈ సీజన్‌తో అయినా గ్రామీణ ప్రాంతాల్లో తమ ఉత్పత్తుల అమ్మకాలు పుంజుకుంటాయని ప్రముఖ ఎఫ్‌ఎంసిజి కంపెనీలు అంచనా వేసుకుంటున్నాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గుముఖం పట్టనుండడంతో వినియోగం మరింత పెరుగుతుందని, గ్రామీణ ప్రాంతాల నుంచి వృద్ధి రికవరీ ఉంటుందని భావిస్తున్నాయి. డాబర్, ఇమామీ, మారికోస కంపెనీలకు సంబంధించి చర్మ సంరక్షణ, రోగ నిరోధక శక్తిని పెంచే ఉత్పత్తుల అమ్మకాలు గ్రామీణ ప్రాంతాల్లో, ఇ-కామర్స్ వేదికలపై పెరిగాయి. ఈ యేడాది సాగు బలంగా ఉండడం, ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతున్నందున, రానున్న త్రైమాసికాల్లో గ్రామీణ ప్రాంత అమ్మకాలు బలపడతాయన్న అంచనాలు కంపెనీల్లో ఉన్నాయి. తమ ఉత్పత్తుల్లో బాడీ లోషన్, సఫోలా ఇమ్యూనివేద శ్రేణి తదితర అమ్మకాలు శీతాకాలం కీలకమని మారికో ఇండియా బిజినెస్ తెలిపింది. ఈ యేడాది కూడా అమ్మకాలు బలంగా ఉంటాయని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే హెయిర్ ఆయిల్ అమ్మకాలు పెరిగాయని తెలిపారు. గత కొన్ని నెలలుగా చూస్తే బాడీ లోషన్ అమ్మకాలు రెండంకెల స్థాయిలో పెరిగాయన్నారు. కనుక అంతకుముందు యేడాది ఇదే కాలంతో పోలిస్తే బాడీలోషన్ అమ్మకాల్లో 50శాతానికిపైనే వృద్ధి నమోదు చేయగలమని భావిస్తున్నట్లు మిశ్రా చెప్పారు. ఈ యేడాది పండుగల సీజన్ తమకు రికవరీపై ఆశలు కలిగించినట్లు డాబర్ ఇండియా తెలిపింది. డాబర్ చ్యవన్ ప్రాశ్, డాబర్ హనీ, గులాబరితో పాటు, చర్మ సంరక్షణ ఉత్పత్తులతో వింటర్ పోర్ట్‌ఫోలియోను రూపొందించామని చెప్పారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.